**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో 14 మండల లెవిల్ సివిల్ సప్లయిస్ గోడౌన్లకు సకాలంలో నిత్యావసర వస్తువులు చేరడానికి ముందు నిల్వ చేయడానికి మూడు బఫర్ గోడౌన్లు అవసరమని ఉన్నతస్థాయి అధికారులకు ప్రతిపాదనలను పంపామని జిల్లా సివిల్ సప్లయిస్ డియం గణేష్ కుమార్ అన్నారు. మంగళవారం సాయంత్రం రాజవొమ్మంగి మండలం జెడ్డంగిలో ఉన్న మండల లెవిల్ సివిల్ సప్లయిస్ గోడౌన్‌ను డియం గణేష్‌కుమార్, జిల్లా పౌరసరాల అధికారి ఆర్.శివప్రసాద్ తనిఖీలను నిర్వహించారు. అన్ని డిపోలు, స్కూల్స్, అంగన్వడీ కేంద్రాలకు పంపడానికి అవసరమైన నిత్యావసర వస్తువులు నిల్వ, నాణ్యతలు చూసి రికార్డులను పరిశీలించారు. 28 తేదీలోపు మండలంలో గల అన్ని డిపోలకు నిత్యావసర సరుకులు చేరాలని గోడౌన్ సూపరిండెంట్ రౌతు శ్రీనివాసరావును డిసియస్‌ఓ ఆదేశించారు. జెడ్డంగి సచివాలయాన్ని డిసియస్‌ఓ శివప్రసాద్ తనిఖీ చేసి రేషన్‌కార్డుల కోసం వచ్చే అర్జీలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయాలని, సమస్యలను జిల్లాస్థాయికి రాకుండా సచివాలయ పరిధిలో పరిష్కరించేలా చూడాలని జెడ్డంగి విఆర్వో సీతారపు నానాజీను ఆదేశించారు. అనంతరం ప్రభాత వార్తతో డియం గణేష్‌కుమార్ మాట్లాడుతూ రంపచోడవరం, పాడేరు, అరకు ప్రాంతాల్లో ఒక్కో ప్రాంతంలో మూడు ఎకరాల విస్తీర్ణంలో 3వేల టన్నుల సివిల్ సప్లయిస్ నిత్యావసర వస్తువులను నిల్వచేసే విధంగా బఫర్ గోడౌన్ల నిర్మించడానికి



జెడ్డంగిలో సివిల్ సప్లయిస్ గోడౌన్‌ను తనిఖీ చేస్తున్న జిల్లా అధికారులు

ప్రతిపాదనలను పంపామన్నారు. అల్లూరి జిల్లా పౌరసరఫరా అధికారి ఆర్.శివప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో గల 22 మండలాల్లో 2లక్షల 93 వేల రేషన్‌కార్డులు ఉన్నాయని అన్నారు. జిల్లాలో 671 డిపోలు, స్కూల్స్, అంగన్వాడీ కేంద్రాలకు కలిపి6వేల మెట్రిక్ టన్నుల బియ్యం, 160టన్నుల పంచదార, 280 టన్నుల కందిపప్పును అందిస్తున్నామన్నారు. జిల్లాలో 6 వేల మెట్రిక్ టన్నుల బియ్యంకు 3 వేల మెట్రిక్ టన్నుల బియ్యం యం.యల్. యస్.పాయింట్లకు చేరిందన్నారు. మార్చి ఒకటో తేదీ నుండి ప్రతీ కార్డుదారుని కిలో గోధుమ పిండి రూ.16లు వంతున ఇస్తామన్నారు. ప్రతీ విద్యార్థికి వారానికి మూడు రోజులు వంతున రాగి జావను ఇచ్చే కొత్త కార్యక్రమం మార్చి 2 తేదీ నుండి ప్రారంబమవుతుందని అన్నారు. ఒక్కో విద్యార్థికి 10 గ్రా.రాగి పిండి, 10 గ్రా.బెల్లం, 130 యం.యల్ నీటితో కలిపి తయారు చేసిన రాగి జావను అందించడం జరుగుతుందన్నారు. వారానికి మూడు రోజులు వేరుశనగఅచ్చులు, మరో మూడు రోజులు రాగి జావ అందిస్తారన్నారు. ఇప్పటికే 21 వేల టన్నుల రాగి పిండి పెందుర్తి గోడౌన్‌కు వచ్చిందన్నారు. జిల్లాలో 22 పెట్రోల్ బంకు ఉన్నాయన్నారు. పెట్రోల్ బంకులు వద్ద త్రాగునీరు, మరుగుదొడ్లు, పెట్రోల్ బంకు పనితీరుని ప్రతీ మండల తహశీల్దారు, పెట్రోల్ బంక్ సేల్స్ మేనేజర్ సంయుక్తంగా తనిఖీ చేసి ప్రత్యేక యాప్‌లో గుర్తించిన అంశాలను తహశీల్దారు అప్‌లోడ్ చేయాలన్నారు. జిల్లాలో 221 యం.డి.యు వాహనాల ద్వారా అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి అవసరమైన నిత్యావసర వస్తువులను అందించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో డియం గణేష్‌కుమార్, డియస్‌సిఓ ఆర్. శివప్రసాద్, గోడౌన్ సూపరిండెంట్ రౌతు శ్రీనివాసరావు, విఆర్వో సీతారపు నానాజీ పాల్గొన్నారు.

## గృహసారథులు బాధ్యతగా పని చేయండి: మంత్రి అంబటి రాంబాబు

**సత్తెనపల్లి (పల్నాడుజిల్లా), ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** ఎన్నికలకు ఇంకా చాలా సమయం ఉండగానే వైఎస్సార్‌సీపీ అని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా వ్యూహాత్మకంగా పని చేస్తుందని, సుశితులైన సైన్యం ఇందుకు సమర్థవంతంగా పని చేయాలని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని కట్టమూరు గ్రామంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల ఒక రోజు శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్లు, ప్రజా ప్రతినిధులను, నాయకులను, పార్టీని గృహసర్దులను సమిష్టి కృషితో సమన్వయం చేయాలన్నారు. గృహసారథులు చిత్తశుద్ధితో పని చేసి గత మూడేళ్ళలో ఈ ప్రభుత్వం అన్ని వర్గాలకు పారదర్శకంగా అందించిన సంక్షేమ పథకాలను క్షుణ్ణంగా వివరించి వారిని చైతన్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మార్చి నెల 18వతేదీ నుంచి ఇంటింటికి వెళ్ళే కార్యక్రమం ప్రారంభంఅవుతుందని అందుకు సిద్ధంగా ఉండాలన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఈ స్థాయిలో సంక్షేమ పథ కాలను



ఇంత పారదర్శకంగా అందించలేదని ఈ విషయాన్ని గమనించాల న్నారు. సమావేశంలో రూరల్ మండల పార్టీ కన్వీనర్ రాయపాటి పురుషోత్తం, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కర్‌రెడ్డి, ఎంపిపి షేక్.ఎలవర్తిపాటి జైబూన్‌బి, జెడ్పీటీసీ సభ్యురాలు సంకటి నాగే శ్వరమ్మ, జేసిఎస్ మండల ఇన్‌చార్జి చిలకా జైపాల్, కర్లకుంట్ల వెంకటేశ్వర్లు, నందిగం ఎలమంద, మందడపు పృధ్వీరాజ్, గాబ్రియేల్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రాహుకేతుదోష నివారణ పూజలు జరుపుకుంటున్న హోంమంత్రి తానేటి వనిత

## శివయ్య సేవలో హోంమంత్రి వనిత

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలను మంగళవారం రాహుకాల సమయంలో రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత జరిపించుకున్నారు. ఆమె రాక సందర్భంగా డివైయస్‌పి విశ్వనాథం, సిఐ అంజూ యాదవ్‌లు పకడ్బందీగా బందోబస్తును ఏర్పాటు చేసారు.ఆలయంలో నిర్వహించే ప్రత్యేక రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు ఆమెకు సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద వేదపండితులు పూజలు జరిపించారు.హోం మంత్రికి స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఏర్పాట్లు చేసారు. ఆయనే స్వయంగా ఏర్పాట్లు పర్యవేక్షించారు.పూజల అనంతరం ఆమెకు అంతరాలయ దర్శనాలు, గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ఆశీర్వదించారు.ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరుతారక శ్రీనివాసులు, ఆలయ ఇఓ వికె సాగర్‌బాబులు స్వాగతం పలికారు. ఏర్పాట్లును ఎఇఓ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, నాగభూషణం తదితరులు పర్యవేక్షించారు.

# కమనీయం గౌరీ శంకరుల కల్యాణం

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** మహాశివరాత్రి అంటే శ్రీకాళహస్తిలో పండగ వాతావరణమే. ప్రతి ఒక్కరు తమ ఇంటిలో ఉత్సవంలా నిర్వహించటం ఆనవాయితి. ఈ ఏడాది శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఇఓ వి కె సాగర్‌బాబుకు గతంలో కన్నా భిన్నంగా నిర్వహించాలని భావించారు. అందుకు చర్యలు తీసుకున్నారు. ప్రణాళికలు రచించుకున్నారు. విజయం సాధించారు. శ్రీకాళహస్తిలో వెలసిన గౌరీ శంకరుల కళ్యాణోత్సవం సంప్రదాయబద్ధంగా మంగళవారం వేకువజామున జరిగింది. వేలాది మంది భక్త జనులు విఐపిలు వీక్షిస్తుండగా దేవదేవుని కళ్యాణం కన్నుల పండువగా సాగింది. వేద పండితుల మంత్రోచ్చారణలతో ఆలయ ప్రాధానార్చకుల మంత్రాలతో భోళాశంకరుని మాంగల్యధారణ శాస్త్రోక్తంగా భావి తరాలకు హిందూ సంప్రదాయంలో వివాహానికి గల ప్రాధాన్యతను తెలియజేస్తూ కార్యక్రమాలను నిర్వహించారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో స్వామి అమ్మవార్ల కళ్యాణానికి ఎంతోప్రాముఖ్యత ఉంది. ఈ కళ్యాణంతో పాటు అనాదిగా నిరుపేదలు,మొక్కులు కల్గిన వారు ప్రేమజంటలు రెండవ పెళ్ళి చేసుకోవాలనుకునే వారు పాల్గొని స్వామి అమ్మవార్ల మాంగల్య ధారణ సందర్భంగా వివాహం చేసుకోవటంఆనవాయితి. ఈ అనవాయితిఈ ఏడాది కూడా సాగింది. అయితే కొంత కాలం దొంగపెళ్ళిళ్ళు విచ్చల విడిగా జరుగుతున్నాయని గగ్గోలు పుట్టింది. తరువాత బాల్యవివాహాలకు సంబంధించి రభస చెలరేగటంతో స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవానికి వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా తగ్గింది. 2005వ సంవత్సరం సరాసరి ఇక్కడకు మానవహక్కుల కమీషన్ రావటంతో ఈ సమస్యకు ప్రత్యేక ప్రాధాన్యత చోటు చేసుకుంది.అప్పటి నుంచి ఇక్కడ బాల్య వివాహాల నిర్మూలనకు జిల్లా రెవెన్యూ,పోలీసు, దేవదాయశాఖ అధికారులు కృషి చేస్తున్నారు. మంగళవారం వేకువజామున జరిగిన కళ్యాణోత్సవంలో బాల్యవివాహాలు దాదాపుగా కనబడలేదనే చెప్పాలి.వివాహాలు చేసుకున్న వారంతా రెవెన్యూశాఖ అధికారుల వద్ద ధృవీకరణ పత్రాలు తెచ్చుకున్నారు. దాంతో సమస్య కనబడలేదు.

**కల్యాణం ఇలా సాగింది:** కైలాసనాధుని కళ్యాణోత్సవం అంటే శ్రీకాళహస్తి చుట్టుపక్కల జనానికి ఎంతో సంబరం



తమ ఇంటిలో వివాహ సంబరం ఉన్నట్లు భావిస్తారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి తండోపతండాలుగా భక్త జనం కళ్యాణోత్సవం రాత్రి కదలి వచ్చారు. దాంతో పట్టణంలో ఎటు చూసినా భక్తజనుల సందడికనబడింది. ఈ నేపథ్యంలో బాల్యవివాహాల పీట ముడి స్వామి అమ్మవార్ల కళ్యాణానికి వచ్చే జనం తగ్గారు. అయినా స్వామి అమ్మవార్ల కళ్యాణం చూడటానికి భక్తులు సంబరవడుతుంటారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అలంకారమండపంలో శ్రీకాళహస్తీశ్వరుడుగా వెలసిన కైలాసనాధుని వధువుగా ముస్తాబు చేసారు. దేవేరి జ్ఞాన ప్రసూనాంబఅమ్మవారిని వధువుగా కన్నుల మిరుమిట్లుగోల్పునట్లు,ఇట్టె ఆకట్టుకునే విధంగా శోభాయమానంగా ముస్తాబు చేసారు.పట్టణంలోని తేరువీదిలో గల వాహనాల మండపం వద్ద స్వామి వారిని అంబారి వాహనంపై, అమ్మవారిని సింహవాహనంపై ప్రతిష్టించారు. ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. మొదట పూజల్ని ఆలయ కార్యనిర్వహణాధికారి వి కె సాగర్‌బాబు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మొదటి పూజలు అందించి శ్రీకారం చుట్టారు. ముందుస్వామి వారిని పట్టణంలోని నెహ్రూవీధి వద్దకుచేర్చి తరువాత అమ్మవారి పురప్రదర్శన ప్రారంభమైంది. ముందు మేళ తాళాలు, మంగళవాయిద్యాలు కోలాటాలు గెరిగెనృత్యాలు, పంచవాయిద్యాలు, బుట్టబొమ్మల నాట్యాలు, మయూరాల ఆటలు, కీలుగుర్రాల,లంబాడ నృత్యాలు ఒక్కటేమిటే ప్రతి ఒక్కటీ ప్రత్యేకంగా కళ్యాణ మండపం వద్దకు సాగించారు.వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా, అంబారి వాహనంపై అశీనుడైన వరుడు శ్రీకాళహస్తీశ్వరుడు, సింహవాహనంపై ఆశీనురాలైన వధువు జ్ఞాన ప్రసూనాంబ దేవిల ముస్తాబు చూడటానికి వేయి కళ్ళు చాలవంటే అతిశయోక్తి కాదేమో.నాటి రాజులు అందించిన ఏడు వారాల నగలతో అలంకార గురుకుల్ రాజేష్ స్వామి అమ్మవార్లను ముస్తాబు చేయగా పరిచారకులు వింజామరలు వీస్తుండగా రాజసంగా గరళకంఠుడు కళ్యాణ వేదిక వద్దకు చేరుకున్నారు.

**చండికేశ్వరుని రాయభారం ఆకర్షణీయం:** స్వామి అమ్మవార్ల కళ్యాణం జరిగే పెండ్లిమండపం వద్ద కళ్యాణోత్సవానికి ముస్తాబు చేసారు.సంప్రదాయబద్ధంగా మామిడి తోరణాల, అరటి చెట్లు కట్టారు.వేదిక వద్ద హోమం ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. స్వామి వారి అంబారి వాహనాన్నివివాహ వేదికలో నిలిపారు. స్వామి అమ్మవార్ల కళ్యాణానికి రాయబారిగా చండికేశ్వరుని రాయభారం సాగింది. చండికేశ్వరుడుగా ఆలయ పూజారి చంటి వ్యవహరించారు. దేవేరి అడవిరాజు పుత్రిక శ్మశానాధీశుని వరించటం ఆ విషయాన్ని అడవిరాజు తిరస్కరించటం లాంటి సంఘటనలను కళ్ళకు కట్టినట్లు చండికేశ్వరుడు చదివి వినిపించారు. అడవిరాజు తిరస్కరించినప్పటికీ పార్వతీ దేవి వినకుండా తాను పరమేశ్వరుని వివాహ మాడటానికి నిర్ణయించుకొనగా ఆ నిర్ణయానికి పరమేశ్వరుడు తాను శ్మశానాధీశుడని కపాలు, పాములు తనకు పూల మాలలని వివరించటం అందుకు పార్వతీ దేవి అంగీకరించే కథను మూడుసార్లురాయబారిగా వెళ్ళి రావటం కథను పండిత పామరులకు అర్థమయ్యేటట్లు చదివి వినిపించారు.

**మూడున్నర గంటలకు మాంగల్యధారణ:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి కళ్యాణంలో మాంగల్యధారణ ఘడియలు వేకువజాము ఖరారు చేసారు.ఈ మేరకు శాస్త్రోక్తంగా వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా ఆలయప్రధానార్చకులు వరదా గురుకుల్ అమ్మవారి పల్లకిపై డాక్టర్ స్వామి నాధన్ గురుకుల్ స్వామి పల్లకిపై ఉంటూ స్వామి వారు అందించిన మాంగల్యాన్ని అమ్మవారి మెడలో ధరింపజేసే కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఉభయదారులు కైకాల వారి సంఘం, తమిళనాడులోని తిరవళ్ళూరు జిల్లాలోని కొళవెళత్తూరుకు చెందిన సెంగుందర్ సంఘానికి చెందిన వారు,ఆలయ కార్యనిర్వహణాధికారి వి కె సాగర్‌బాబు దంపతులు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా మంత్రి ఆర్‌కె రోజా బిజెపికి చెందిననాయకులు ఉత్సవాల ఇన్‌చార్జి లోకేష్‌రెడ్డి, ఇఇ మురళీధర్‌రెడ్డి, ఎఇఇ,రాజేశ్వరి ఇన్స్పెక్టర్ రఘునాధరెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్స్ హరియాదవ్, సుదర్శనం పాల్గొన్నారు. కళ్యాణోత్సవం అంగరంగవైభంగా సాగింది. ఈసందర్భంగా డివైయస్‌పి విశ్వనాధం, సిఐ అంజూ యాదవ్,ఎస్ఐ తిమ్మయ్య వారి సిబ్బంది బందోబస్తుతో పాటు బాల్యవివాహాల నిర్వహణను ప్రత్యేకంగా పర్యవేక్షించారు.



## రుద్రాక్షల పల్లకిలో స్వామి అమ్మవార్ల దర్శనం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం స్వామిఅమ్మవార్లు రుద్రాక్షల పల్లకిలో భక్త జనులకు దర్శనమిచ్చారు.సోమవారం రాత్రి నుంచి పట్టణంలో ఎటు చూసిన భక్తులే స్వామి అమ్మవార్ల వివాహ వేడుకల్లో పరవశించారు. మంగళవారం వేకువ జామున జరిగిన వివాహానికి భారీ ఎత్తున కానుకలు సమర్పించారు. ఉదయం నూతనవధూవరులు భక్తుల నీరాజనాల్ని అందుకుంటూ హారతులందుకుంటూ ముందుకు సాగారు.బాబూ అగ్రహారం, నగరి వీధి, బజారు వీదుల్లో భక్తుల నుంచి హారతులందుకుంటూ ఉదయం 9గంటలకు బిక్షాల గాలిగోపురం పక్కనే ఉన్నఏనుగుల మండపం వద్దకు చేర్చారు. అక్కడ సంప్రదాయ డోలు, సన్నాయి కళాకారులు ఆదమరచి నాట్యాలు చేస్తూ ఆలయానికి చేర్చారు. ఆలయం నుంచి బోయిలు మోసుకుంటూ పట్టణంలో ఊరేగింపు సాగించారు. స్వామి అమ్మవార్లు రుద్రాక్షలపల్లకిల్లో పయనిస్తుండగా రుద్రాక్షల కదలిక శివ శివా అన్నట్లు' వినబడింది. ఉత్సవాల్ని నాలుగుమాడావీధులతో పాటు బాబూఅగ్రహారం మీదుగా సాగించారు.

## ముదిరాజ్‌లను ఓటు బ్యాంకుగా చూస్తున్న పార్టీలు

### అఖిల భారత ముదిరాజ్ మహాసభ మండిపాటు



**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రాజకీయ పార్టీలన్నీ ముది రాజ్ కులస్తులను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నాయి తప్ప తమ సామాజిక వర్గానికి చేసిన మేలంటూ ఏమీ లేదని అఖిల భారత ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు గూడల వెంకటాచలం ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ జనాభాలో అత్యధికంగా ఉంటూ బిసిల జనాభాలో నాల్గవ స్థానంలో ఉన్న ముదిరాజ్‌లకు ఏ రాజకీయపార్టీ నుండి ఆదరణ లభించడంలేదని వాపోయారు.ముదిరాజ్‌లు విద్యపరంగా,ఆర్థికంగా, సామాజికంగా,రాజకీయంగా వెనుకబడిఉన్నారన్నారు. జిల్లాలోని సత్యవేడు నియోజక వర్గం లో 45వేల జనాభా ఉన్నా,స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి అది ఎస్సీ రిజర్వ్‌గానే ఉందన్నారు. జనాభా దామాషా ప్రకారం అతి తక్కువ జనాభా కలిగిన కొన్ని బిసివర్గాలకు ఎమ్మెల్సీలు,నామినేటెడ్ పదవులు ఇచ్చి గౌరవిస్తున్నారన్నారు. రాష్ట్రంలో 29లక్షలు ఉన్న ముదిరాజ్‌లకు ఏ పదవి ఇచ్చి మా జాతి గౌరవాన్ని కాపాడారో ఇప్పుడున్న ప్రధాన రాజకీ పార్టీలు చెప్పాలన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో తమను ఏ పార్టీ గౌరవిస్తుందో వారికేపూర్తి సహకారమన్నారు.

22-2Pg4 :Layout 1 2/22/23 11:50 PM Page 1



వార్త

మనలో లోపాలే లేవనుకోవడానికి మించిన తప్పిదం మరొకటి లేదు.

-కార్లైల్

# ఐరాస ప్రక్షాళనే విశ్వశాంతికి మార్గం!

రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం మరింత తీవ్రరూపం దాల్చే అవకాశాలు కన్పిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సోమవారం అకస్మాత్తుగా ఉక్రెయిన్‌లో ప్రత్యక్షమయ్యారు. రష్యా, ఉక్రెయిన్‌పై దాడి ఆరంభించి దాదాపు యేడాది కావస్తున్న ఈతరుణంలో సంఘీభావం సంకేతాలు ఇచ్చేందుకే జోబైడెన్ ఉక్రెయిన్ రాజధాని కీవ్ చేరుకున్నట్టు చెప్తున్నారు. కీలకమైన యుద్ధ సమయంలో అమెరికా అధ్యక్షుడు ఉక్రెయిన్‌లో పర్యటించడం వెనుక ఆ దేశానికి మద్దతు ఇస్తున్న దేశాలను ఐక్యంగా ఉంచడం కోసం ఈ పర్యటన ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు. రానున్న రోజుల్లో రెండువైపుల నుంచి యుద్ధం తీవ్రం అవుతున్న అంచనాలు వెలువడుతున్నాయి. గత యేడాదిగా సాగుతున్న ఈ పోరును అత్యంత కిరాతకం, అన్యాయమైన యుద్ధంగా అభివర్ణించారు. అమెరికా ఉక్రెయిన్‌తో కలిసి ఉందని ప్రకటిస్తూ హోవిట్జర్ షెల్స్ యాంటీ ట్యాంకు మిసైల్స్ ఎయిర్ సర్వైలెన్స్ రాడార్లు తదితర యుద్ధసామాగ్రితోసహా 50 మిలియన్ డాలర్ల అదనపు సహాయాన్ని కూడా ప్రకటించారు. తమకు చేసిన వాగ్దానాల మేరకు ఆయుధాలను అందించాలని జెలెన్‌స్కీ మిత్రపక్షాలను కోరారు. అన్నింటికంటే ముఖ్యంగా యుద్ధ విమానాలను అందించాలని విజ్ఞప్తి చేశారు. ఇక ఉక్రెయిన్‌కు త్వరగా ఫిరంగిగుళ్లను అందించేందుకు యూరోపియన్ యూనియన్ మార్గాలను అన్వేషించాలని ఈయూ దౌత్యాధికారులు కోరారు. ఇందులో ఏమాత్రం లోపం జరిగినా ఈ యుద్ధంలో ఉక్రెయిన్ ఓటమిపాలయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. మొత్తం మీద ఉక్రెయిన్‌లో జోబైడెన్ పర్యటన యుద్ధమేఘాలను మరింత కమ్ముకునేలా చేస్తాయని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. అయితే ఇంత జరుగుతున్నా విశ్వశాంతికోసమే ఆవిర్భవించిన ఐక్యరాజ్యసమితి యుద్ధనివారణ విషయంలో పటిష్టమైన చర్యలు, చొరవ చూపలేకపోతున్నదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పుడేకాదు ఎన్నో విషయాల్లో ఐక్యరాజ్యసమితి తన నిస్సహాయతను వ్యక్తం చేస్తూ మౌనంగా ఉండిపోవడం పట్ల అసలు ఐరాస లక్ష్యానికి దూరమవుతుందనే వాదనలు వినిపిస్తున్నాయి. భారత సరిహద్దులను పలుప్రాంతాలను చైనా ఆక్రమించినప్పుడు ఐక్యరాజ్యసమితి మౌనం వహించిందనే చెప్పొచ్చు. అఫ్ఘాన్ పరిణామాలు, కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాక్ దుశ్చర్యల గురించి స్పష్టంగా తెలిసినా మౌనంగానే ఉండాల్సివస్తున్నది. అన్నింటికంటే ముఖ్యంగా వీటో అధికారం కలిగిన దేశాలు తమ రాజకీయ, ఆర్థిక ప్రయోజనాల కోసం వివిధ సందర్భాల్లో మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతున్న దేశాలకు తమ మద్దతును అందిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా రోహింగుల సమస్యకు మద్దతు ఉన్నా పరిష్కరించడంలో ఐరాస వైఫల్యాన్ని చైనా, రష్యా, మయన్మార్ మద్దతు ఇవ్వడమే కారణమనేది జగమెరిగిన సత్యం. ప్రపంచ శాంతే లక్ష్యంగా ఆవిర్భవించిన ఐరాస క్రమేణా అందుకు దూరమవుతున్నదేమోననిపిస్తున్నది. రెండోప్రపంచ యుద్ధ సమయంలో ఐరోపాపై జర్మనీ దాడిని నిరసిస్తూ అప్పటి అమెరికా అధ్యక్షుడు రూజ్‌వెల్ట్, బ్రిటన్ ప్రధాని చర్చిల్ సంయుక్తంగా 1941లో అట్లాంటిక్ చార్టర్‌ను ప్రకటించారు. ఐరాస పునాదికి ఇది మొదటి అడుగుగా చెప్పొచ్చు. 1945జూన్26న యాభై దేశాల ప్రతినిధులు అగ్రరాజ్యంలోని శాన్‌ఫ్రాన్సిస్కో ఐరాస్ చార్టర్‌పై సంతకాలు చేశారు. ఎట్టకేలకు 1945 అక్టోబరు 24న న్యూయార్క్‌లో ఐరాస ఆరంభమైంది. అంతర్జాతీయ శాంతి, యుద్ధనివారణ వంటి సిద్ధాంతాలతో ఈసంస్థ ఆవిర్భవించింది. ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా ఏమేరకు లక్ష్యాన్ని సాధించిందంటే ఆలోచించాల్సిందే. ఐరాసలో మొత్తం 193 సభ్యదేశాలున్నాయి. భద్రతామండలిలో ఐదుశాశ్వత సభ్యదేశాలు, పది తాత్కాలిక సభ్యదేశాలకు చోటుకల్పించారు. రెండో ప్రపంచ యుద్ధం విజేతలు అయిన అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్, రష్యా, ఫ్రాన్స్‌లతోపాటు చైనాకు సైతం భద్రతా మండలిలో వీటో అధికారం కల్పించారు. ఈ అధికారాలను ఉపయోగించుకొని ఆ ఐదుదేశాలు ఐరాస రూపొందించిన బిల్లునుకానీ, తీర్మానాన్ని కానీ చెల్లకుండా చేయగలుగుతున్నాయి. సైనిక బలగాలను పంపడానికి, వివిధ దేశాలపై ఆంక్షలు విధించడానికి ఈవీటో అధికారం ఉపయోగపడుతుందనేది ఎన్నోసార్లు రుజువు అయింది. శాంతిభద్రతలు పరిరక్షించడమే ధ్యేయంగా ఆవిర్భవించిన ఐరాసకు ఈ వీటో అధికారం ఆటంకంగా తయారైంది. ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా తలెత్తిన ఎన్నో సంక్షోభాలను శాంతియుత మార్గాల ద్వారా పరిష్కరించడానికి ఐరాస ఎన్నోసార్లు ప్రయత్నం చేసింది. కానీ వాటి అమలుకోసం భద్రతామండలి సకాలంలో చర్యలు తీసుకోవడానికి నిరాకరించడంతో ఫలితం లేకుండాపోయింది. వీటో అధికారం కలిగిన దేశాలు తమతమ సొంత ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నాయి. రష్యా అత్యధికంగా వీటో అధికారాన్ని ఇప్పటివరకు ఉపయోగించుకున్నది. ఆ తర్వాత స్థానంలో అమెరికా నిలుస్తుండగా ఇటీవల కాలంలో చైనా కూడా ఎక్కువగానే ఉపయోగించుకుంటున్నది. ప్రస్తుతం ప్రపంచాన్నే దిగ్భ్రాంతికి గురి చేస్తూ ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న బాంబుల వర్షాన్ని నిలువరించలేకపోతున్నది. అలాగే అమెరికా పూర్తి మద్దతు ఉండడం వల్ల పాలస్తీనా భూభాగంపై సాగుతున్న ఇజ్రాయిల్ దాడులను భద్రతామండలి నివారించలేకపోతున్నది. ఆనాడు పరిస్థితులకు అవసరాలను దృష్టిలోఉంచుకొని ఏర్పాటు చేసిన ఐరాసాను ప్రక్షాళన చేయాల్సిన తరుణమిది. అప్పుడే విశ్వశాంతి పరిరక్షణకు ఐరాస అడుగులు వేస్తుంది. లక్ష్యానికి చేరువవుతుంది.

> రాజకీయం అనేది గొప్పకళ. పేదల నుండి ఓట్లు, సంపన్నుల నుండి నోట్లు తీసుకొని ఒకరి నుంచి మరొకరిని రక్షిస్తామని చెప్పడమే రాజకీయం.



ఆస్కార్ అమెరింగల్

> మానవ మేధాశక్తి విజ్ఞానానికి సంబంధించిన సమస్యలన్నింటినీ పరిష్కరించగలదు. కాని అది మానవతా విలువల విషయంలో ఎదుర్కొనే సమస్యలకు మాత్రం సమాధానం ఇవ్వలేదు.



జిడ్డు కృష్ణమూర్తి

## ప్రజావాక్కు



### ఆగని రుణయాప్‌ల వేధింపులు

మనిషి జీవితంలో డబ్బుకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. అది అవసరాన్ని బట్టి ఎంతటివారినైనా మార్చేస్తుంది. పేద, మధ్య తరగతి ప్రజలు వారితక్షణ, స్వల్పకాలిక అవసరాలకు అప్పులను రుణయాప్‌ల ద్వారా తీసుకుంటున్నారు. సకాలంలో డబ్బులు చెల్లించినా వాళ్లని ఆ సంస్థలు వేధించడం ఏమాత్రం తగ్గడంలేదు. వాటిఆగడాలురోజురోజుకుమరింత పెరుగుతున్నాయి. యాప్‌ల ఉచ్చులో చిక్కుకొని సామాన్యులు, యువత ఎందరో బలవన్మరణాలకుపాల్పడుతున్నారు. తీసుకున్న డబ్బుకు వడ్డీతో సహా చెల్లించినా మరింత మొత్తం చెల్లించాలని బెదిరిస్తుండటంతో మానసికఒత్తిడితో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఆరు వేల రుణానికి 60వేలు చెల్లించినా ఇంకా కట్టాలని బెదిరించడంతో ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలానికి చెందిన భూక్య ఆకాష్ అనే ఇరవై ఏళ్ల యువకుడు పురుగుల మందు తాగిఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించిన తాజా ఘటనే లోన్‌యాప్ వేధింపులకు నిదర్శనం.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### మళ్లీ రాజధాని రచ్చ మొదలైంది

మళ్లీ రాష్ట్రంలో రాజధాని రగడమొదలైంది. ఈ సమస్య కోర్టులో ఉండగానే మంత్రులు తలా ఒకరకంగా హడావుడి ప్రకటనలు చేస్తున్నారు. తాటి చెట్టు ఎందుకు ఎక్కావు అంటే దూడ మేత కోసంఅన్నట్లు పొంతనలేని సమాధానాలు చెబుతున్నారు. గత ప్రభుత్వహయాంలో రాజధాని ఏర్పాటు విషయంలో అక్రమాలు జరిగాయి. కనుక రాజధానిని ఎక్కడో రాష్ట్రానికి మారుమూలన ఉన్న విశాఖపట్నంలో పెడతామంటే కుదరదు. అక్రమాలు జరిగితే తగిన చర్యలు తప్పక తీసుకోవాలి. కానీ లేడికిలేచిందే పరుగు అన్నట్లు ఇలా తొందరపాటు తరలింపుతో వేట కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేయరాదు.

-తిరుమలశెట్టి సాంబశివరావు, నరసరావుపేట

### సముచిత నిర్ణయం!

రాష్ట్రంలో పాలకపక్ష తిరోగమన, నిరంకుశ విధానాలకు అడ్డుకట్ట వేయాలన్న లక్ష్యంతో ఎంతో అనుభవం ఉన్న చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడానికి సీనియర్ నేత కన్నా లక్ష్మీనారాయణ నిర్ణయంతీసుకోవడం తప్పనిసరి. ఆహ్వానించదగిన పరిణామం. ప్రజాస్వామ్యవ్యవస్థల మనుగడప్రశ్నార్థకం అయిన ప్రస్తుత పరిస్థితుల్లోరాష్ట్రంలోని ప్రజాస్వామ్య, మౌలికశక్తులన్నీ తమ సిద్ధాంతాలను పక్కనపెట్టి రాష్ట్ర శ్రేయస్సు కోరి ఐక్యం కావాలి. ఇందుకుసానుకూలంగా ప్రతిఒక్కరూ ముందుకు రావాలి. సర్దుబాటు ధోరణితో లక్ష్య సాధనకు కృషి చేయాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### బెదిరింపులు సరికాదు!

రాష్ట్రంలో అధికారపార్టీఎమ్మెల్యేలు, మంత్రులు ఇటీవల కాలంలో వలంటీర్లను బెదిరిస్తూ మాట్లాడుతున్నారు. ప్రజలు కట్టే పన్నులతో వారికి వేతనాలు ఇస్తున్నారు. వారు అందుకు తగిన సేవలు అందిస్తున్నారు. అధికార పార్టీకి పనిచేయమని, అధికార పార్టీకి మద్దతుగా లేని వారిని గుర్తించి నయానో భయానో వారిని దారికి తీసుకురావాలని హుకుం జారీ చేయడం సిగ్గుచేటు. ప్రజలకు మేలు చేస్తే వారే ఓట్లు వేస్తారు. ఇందుకు వలంటీర్ల ద్వారా బెదిరింపులకు దిగడం వలన ఎటువంటి ప్రయోజనం ఉండదు. ఎన్నికల నాటికి ఎవరు ఏ పార్టీలో ఉంటారో ఎవరికి పార్టీ టికెట్ ఇస్తుందో, ఎవరు జైలుకు పోతారో తెలియదు. వలంటీర్లు కట్టుబానిసలు కాదు. వారికి ఆత్మాభిమానం ఉంది. తగిన సమయంలో బుద్ధి చెప్పగలరు.

-ఉప్పలపాటి రాజా, ఏలూరుజిల్లా

### ప్రభుత్వ స్థలాల కబ్జా!

పేదలకు సెంటు భూమి ఇవ్వాలంటే అధికారులు సవాలక్ష ప్రశ్నలు అడుగుతారు. కాళ్లరిగేలా కార్యాలయాల చుట్టూ తిప్పుకొంటారు. అయితే కొందరు అక్రమార్కులు ప్రభుత్వ భూములను దర్జాగా ఆక్రమించేస్తుంటే చూసి చూడనట్లు వ్యవహరించడం అధికారులకు ఆనవాయితీగా మారింది. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ భూములు బడాబాబుల కబ్జా కోరల్లో చిక్కుకున్నాయి. అధికారుల అండ, పాలకుల దండ ఉంటే చాలు ఆక్రమణకు కాదేది అనర్హం అన్నట్లుగా ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేసి సాగు చేసుకుంటున్నా పట్టించుకునే దిక్కు లేకుండాపోయింది. శివారు ప్రాంతాలు ఇప్పుడు అక్రమాలకు నెలవుగా మారుతున్నాయి. వీటిని కబ్జాదారుల కబంధహస్తాల నుండి విడిపించి అందులో ప్రభుత్వనిధులతో స్కూలు, పార్కులు, ప్రార్థనా మందిరాలు వంటి అభివృద్ధి పనులు చేపట్టాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ధాన్యం రైతులను ఆదుకోవాలి!

రాష్ట్రవ్యాప్తంగా ఇంకా రైతుల వద్ద 40 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. మరో నెలరోజులో దాళ్వాధాన్యం నూర్పిళ్లు మొదలవుతాయి. మిల్లర్లఅక్రమాలకు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం చేతులెత్తేయడంతో చాలా ప్రాంతాల్లో రైతులు దాళ్వా సాగు చేపట్టకుండానే పొలాలను బీడు పెట్టారు. ఇందువలన వ్యవసాయ కూలీలకు పని లేకుండా పోవడం, ప్రభుత్వం పరోక్షంగాఎంతోఆదాయాన్ని కోల్పోతున్నది. పాలకుల అనుభవరాహిత్యం రాష్ట్రాన్ని కోలుకోలేని దెబ్బతీసింది.

-జి. కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# శ్రీభాగ్ ఒప్పందంలో రాజధాని ప్రస్తావన లేదు!

**నాటి సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న నేటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎటువంటి సవరణ ప్రతిపాదించకుండానే సంపూర్ణంగా మద్దతు ప్రకటించారు. ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఎటువంటి అభ్యంతరం తెలపని జగన్మోహన్‌రెడ్డి తాను ముఖ్యమంత్రి అయిన తర్వాత మూడు రాజధానుల పేరిట 1953 నాటి రాయలసీమ నేతల రాజకీయాలను గుర్తు చేస్తూ మరల రాజధాని విషయం వివాదస్పదం చేశారు. ఈ విషయాలు ప్రస్తావించకుండానే మంత్రి బుగ్గన రాజేంద్రప్రసాద్ శ్రీభాగ్ ఒప్పందంలో విశాఖపట్నం రాజధా నిగా ఉందని పేర్కొనడం ప్రజలను తప్పుతోవ పట్టించడమే అవు తుంది. అయినా శ్రీభాగ్ ఒప్పందం 80ఏళ్లకిందటి మాట. ఇప్పుడు ఆ ఒప్పందాన్ని నేటిరాజధాని ఎంపికతో ముడిపెట్టడం మొకాలికి, బోడుగుండుకి ముడివేసే ప్రయత్నం చేయడమే అవుతుంది.**



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ జర్నలిస్టు

ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రప్రసాద్ విశాఖపట్నం ఏకైక రాజధానిగా ఉంటుందనడమే కాకుండా శ్రీభాగ్ ఒప్పందంలో విశాఖపట్నం ఆంధ్రరాజధానిగా నిర్ణయించారని వ్యాఖ్యానం చేయడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు ప్రస్తావన వస్తే ముందుగా గుర్తుకు వచ్చేది శ్రీభాగ్ ఒప్పందమే. అయితే నిజానికి శ్రీభాగ్ ఒప్పందంలో ప్రధానంగా ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఏర్పాటుకు సంబంధించిన అంశంపైనే చర్చ జరిగింది. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోరడంలో ఆంధ్రప్రాంత నాయకుల విభేధాలు తలెత్తకూడదనే లక్ష్యం 1937 నవంబరు 16వ తేదీన ఇరు ప్రాంతాల నాయకులు ఆంధ్రపత్రిక స్థాపకులు కాశీనాథుని నాగేశ్వరరావు ఇంట్లో సమావేశమయ్యారు. కాశీనాథుని నాగేశ్వరరావు భవనం పేరు శ్రీభాగ్. మద్రాసు రాష్ట్రం నుంచి ప్రత్యేక ఆంధ్ర ఏర్పాటుకు సంబంధించి రాయలసీమ తీరప్రాంత జిల్లాలతో సహకరించాలంటే నెరవేర్చాల్సిన షరతులపై వీరు చర్చించారు. ఈ సమావేశంలో ఆనాటి ప్రముఖ నాయకులు కోటిరెడ్డి (కడప), కల్లూరు సుబ్బారావు (అనంతపురం), ఎల్. సుబ్బిరామిరెడ్డి (నెల్లూరు), కొండా వెంకటప్పయ్య (గుంటూరు), పట్టాభి సీతారామయ్య (మచిలీపట్నం), సీతారామిరెడ్డి (కర్నూలు), వెంకటప్పనాయుడు (నెల్లూరు) తదితరులు చర్చలో పాల్గొని ఒక ఒప్పందానికి వచ్చారు. దీనిని శ్రీభాగ్ ఒప్పందం అంటారు. పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం, ఆ తర్వాత ఆంధ్ర ప్రాంతంలో చెలరేగిన అలజడి నేపథ్యంలో నాటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ స్పందించి 1952 డిసెంబరు 19వ తేదీన ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. కొత్త రాష్ట్రానికి ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు విషయమై సాంకేతిక అంశాలను నిర్ణయించడానికి భారత ప్రభుత్వం నాడు రాజస్థాన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న కె.ఎన్.వాంఛూను నియమించింది. ప్రధానమంత్రి ప్రకటన అనంతరం మాత్రమే రాజధాని నగరం గురించిన వార్తలు వెలువడ్డాయి. మద్రాసు నుంచి విడిపోయి కొత్తగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు మొదట రాజధానిగా విజయవాడనే నిర్ణయించారు. కాని, రాజధాని విజయవాడలో ఏర్పాటు చేయడం వల్ల ఒక సామాజికవర్గం ప్రాబల్యం పెరగడమేకాకుండా వారు ఆర్థికంగా స్థిరపడతారనే కారణంగా రాయలసీమలో ప్రబలంగా ఉన్న మరో సామాజికవర్గానికి చెందిన కొంతమంది ఆనాటి నాయకులు రాయలసీమలో రాజధాని ఏర్పాటు చేయాలని పట్టుపట్టారు. మద్రాసు నుంచి విడిపోయి కొత్తగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పుడు ముందుగా నిర్ణయించినట్లుగా విజయవాడ కాకుండా కర్నూలులో ఏర్పాటు చేయడంలో వివిధ రాజకీయ కారణాలతోపాటు సామాజిక వర్గాల రాజకీయపోరు కూడా ఉందని నాడు ఆంధ్రపత్రికతో పాటు పలు పత్రికల్లో వార్తాకథనాలు వచ్చాయి. కారణాలు ఏమైనా ఆది నుంచి రాయలసీమ నేతలకు విజయవాడ పట్ల వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. మద్రాసు నుంచి విడిపోయి ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పుడు కేంద్రప్రభుత్వం ప్రత్యేకంగా రాజధాని ఎంపిక నిమిత్తం చేసిన సర్కారియా కమిషన్ కూడా విజయవాడ పేరును రాజధానిగా సూచన చేసింది. కాని రాయలసీమ నేతలు విజయవాడ రాజధానిగా చేయడానికి ఏమాత్రం అంగీకరించకపోగా రాజధానిగా కర్నూలు పట్టణం పేరునుముందుకు తెచ్చారు. చివరకు రాజధాని ఎక్కడ ఏర్పాటు చేయాలనే అంశంపై నాటి మద్రాసు రాష్ట్ర అసెంబ్లీలో ఓటింగ్ వరకు వచ్చింది. 1953 జులై 24న అసెంబ్లీలో విభజన చట్టానికి వివిధ పార్టీలు సవరణలు ప్రతిపాదించాయి. ఈ సవరణల్లో ప్రధానమైన అంశం రాజధాని మార్పునకు సంబంధించినదే. మద్రాసు అసెంబ్లీలోని తెలుగు శాసన




సభ్యుల వరకే ఓటింగులో పాల్గొనాలని సంజీవరెడ్డి చెప్పారు. అన్ని పార్టీలూ అదేమాటకు కట్టుబడి ఉండాలని ఉద్ఘాటించాయి. ఆనాటి మద్రాసు రాష్ట్రంలో తెలుగు శాసనసభ్యులు మొత్తం 138 మంది. గౌతులచ్చన్న తిరుపతి రాజధానిగా ప్రతిపాదించగా ఆయన సవరణకు అనుకూలంగా కేవలం 13మంది సభ్యులు మాత్రమే ఓటేయడంతో అది వీగిపోయింది. ఉత్తరాంధ్ర, సాలూరు నియోజకవర్గ శాసనసభ్యులు కూనిశెట్టి వెంకటనారాయణ దొర కర్నూలు బదులు విశాఖ పట్టణాన్ని రాజధాని చేయాలని ప్రతిపాదించగా ఆ సవరణకు అనుకూలంగా 16ఓట్లు మాత్రమే వచ్చాయి. అదీ వీగిపోయినట్టు ప్రకటించారు. ఇక తరిమెల నాగిరెడ్డి విజయవాడ పేరును ప్రతిపాదించారు. వావిలాల గోపాలకృష్ణయ్య విజయవాడ, గుంటూరుల మధ్య రాజధాని ఉండాలని ప్రతిపాదించారు. చర్చ తర్వాత తరిమెల నాగిరెడ్డి తన ప్రతిపాదనను విరమించుకుని, వావిలాల ప్రతిపాదనకు మద్దతు ప్రకటించారు. వావిలాల ప్రతిపాదనపై ఓటింగ్ జరిగింది. వావిలాల సవరణకు అనుకూలంగా 62 మంది ఓటు వేశారు. వ్యతిరేకంగా 63మంది ఓటు వేశారు. వ్యతిరేకంగా చేసినవారిలో ఐదుగురు ఆంధ్రేతర ఎమ్మెల్యేలు ఉన్నారు. చెన్నపురికి చెందిన ఆంథోనీ పిళ్లై, హూసూరుకు చెందిన మునిరెడ్డి, విలాత్తిక్కులంకు చెందిన శల్లాదొరై, కేరళ ప్రాంతానికి చెందిన మరో ఇద్దరు అనాలోచితంగానో, ఉద్దేశపూర్వకంగానో ఓటింగులో పాల్గొన్నారు. వారిలో ఇద్దరు కాంగ్రెస్ వారు. ఒకరు సోషలిస్టు. ఒకరు ముస్లింలీగ్కు చెందినవారు. వారి ఓట్లను పరిగణనలోకి తీసుకోరాదని అన్ని పక్షాల నాయకులూ కోరారు. నిబంధనల ప్రకారం కేవలం ఆంధ్రప్రాంత సభ్యులు మాత్రమే ఓటింగులో పాల్గొనాల్సి ఉంది. అందువల్ల ఈ అయిదుగురు ఓట్లు మినహాయిస్తే వావిలాల ప్రతిపాదన విజయం సాధించిందని ప్రకటించాలి. కానీ స్పీకర్ వీరి వాదనలు పట్టించుకోకుండా వావిలాల సవరణ వీగిపోయినట్టుగా ప్రకటించారు. నాటి కమ్యూనిస్టు ఎమ్మెల్యే తరిమెల నాగిరెడ్డి, ఈ అన్యాయాన్ని సరిదిద్దాలని కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. వావిలాల సవరణకు ఓటేసిన వారిలో ఆంధ్ర నాయకులున్నారు. రాయలసీమ నాయకులున్నారు. ఉత్తరాంధ్ర వారూ ఉన్నారు. అర్హత లేని సభ్యుల ఓట్లను పరిగణనలోకి తీసుకుని నాటి మద్రాసు రాష్ట్రఅసెంబ్లీలో ఒక ఓటు తేడాతో రాజధాని విజయవాడ నుంచి కర్నూలుకు తరలివెళ్లింది అంటూ నాటి పత్రికల్లో వార్తా కథనాలు వచ్చాయి. తరిమిల నాగిరెడ్డి తదితర సభ్యులు రాజధాని విషయంలో ఉద్యమించాలని నిర్ణయించిన స్థితిలో నాటి ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ కోస్తానేతలను ఢిల్లీ పిలిపించి 'రాజధాని కోసం అంతగా పట్టుపట్టవద్దని' త్వరలో భాషా ప్రాతిపదికన రాష్ట్రాల పునర్విభజన జరుగుతుంది. అప్పుడు హైదరాబాద్ రాష్ట్రాన్ని, ఆంధ్రరాష్ట్రాన్ని విలీనంచేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడుతుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రాజధానిగా హైదరాబాద్ ఉంటుంది అని వివరించి, సమస్య జఠిలం కాకుండా చూశారు. ఆయన చెప్పినట్లుగా భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా తెలంగాణ, ఆంధ్రప్రాంతాలు కలిసి ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దశాబ్దంపాటు సవ్యంగానే కొనసాగినప్పటికీ ఆ తర్వాత ప్రత్యేక తెలంగాణ వాదన ముందుకు వచ్చింది. ప్రత్యేక తెలంగాణ కోరుతూ 1969లో ఒక ఉద్యమం, ప్రత్యేక ఆంధ్ర కావాలంటూ 1972లో మరో ఉద్యమం వచ్చింది. ఆ ఉద్యమాలు సర్దుమణిగినా ప్రత్యేక తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో 2014 జూన్ 2న ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ విడిపోవడంతో మరల నూతన ఆంధ్రప్రదేశ్ ఆవిర్భవించింది. కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి రాజధాని ఎంపిక విషయంలో రకరకాల ప్రచారాలు జరిగినప్పటికీ నూతన రాష్ట్రానికి విజయవాడ- గుంటూరు నగరాలమధ్యలో అమరావతి పేరిట రాజధాని ఏర్పాటుచేస్తున్నట్టు నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. నాటి సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న నేటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎటువంటి సవరణ ప్రతిపాదించకుండానే సంపూర్ణంగా మద్దతు ప్రకటించారు. ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఎటువంటి అభ్యంతరం తెలపని జగన్మోహన్‌రెడ్డి తాను ముఖ్యమంత్రి అయిన తర్వాత మూడు రాజధానుల పేరిట 1953 నాటి రాయలసీమ నేతల రాజకీయాలను గుర్తు చేస్తూ మరల రాజధాని విషయం వివాదస్పదం చేశారు. ఈ విషయాలు ప్రస్తావించకుండానే మంత్రి బుగ్గన రాజేంద్రప్రసాద్ శ్రీభాగ్ ఒప్పందంలో విశాఖపట్నం రాజధానిగా ఉందని పేర్కొనడం ప్రజలను తప్పుతోవ పట్టించడమే అవుతుంది. అయినా శ్రీభాగ్ ఒప్పందం 80ఏళ్లకిందటి మాట. ఇప్పుడు ఆ ఒప్పందాన్ని నేటిరాజధాని ఎంపికతో ముడిపెట్టడం మొకాలికి, బోడుగుండుకి ముడివేసే ప్రయత్నం చేయడమే అవుతుంది. ●

# కొవిడ్ తర్వాత విద్యావ్యవస్థలో కొత్త సవాళ్లు

పి.శ్రీలక్ష్మి

కరోనా మహమ్మారి ప్రభావం ముగిసింది. కానీ అందుకు సంబంధించిన ప్రభావం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. ముఖ్యంగా ప్రపంచ దేశాల్లోని పాఠశాల విద్యపై దాని ప్రభావం మరింతగా కనిపిస్తోంది. ఇది పాఠశాలల్లో పెరుగుతున్న విద్యార్థుల్లో సున్నితత్వం, క్రమశిక్షణ లేకపోవడమే కాకుండా హింసాత్మక ప్రవర్తన కూడా పెరిగింది. తల్లిదండ్రులు ఈ మార్పు గురించి తెలుసుకుని ఆందోళన చెందుతున్నారు. పాఠశాల విద్యలో నెలకొన్న ఈ స్తబ్దత ప్రభుత్వం, రాజకీయ నాయకులు మేల్కొవడానికి కారణం కావాలి. కానీ ఇది జరగడం లేదు. మీరా లెవిన్సన్, గత సంవత్సరం అట్లాంటిక్‌లో ప్రచురించిన వారి వ్యాసంలో ఇలా రాశారు. 'కరోనా వైరస్ ఇప్పటి వరకు అమెరికన్ విద్యాచరిత్రలో అతిపెద్ద అంతరాయం కలిగించింది' అమెరికా ప్రజలపై కొవిడ్ పట్టు సడలించినా కానీ పాఠశాల విద్యసాధారణ స్థితికి రాలేదు. ఉపాధ్యాయులు, విద్యార్థుల ప్రవర్తనలో మరిన్ని మార్పులు చోటు చేసుకున్నాయి. పాఠశాలల్లో హాజరు నమోదు తగ్గుదల ఇందుకు నిదర్శనం. కొవిడ్‌కిముందు మొత్తం విద్యాసంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లలో 11 లక్షల మేరతగ్గాయి. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేరని ఈ పిల్లల్లో 26 శాతం మంది ఇంటి విద్యను ఇష్టపడుతుండగా, 14 శాతం మంది పిల్లలు ప్రైవేట్ పాఠశాలల్లో చేరారని ఒక పరిశోధనలో తేలింది. మిగిలిన 34 శాతం మంది పిల్లలను గుర్తించడం కష్టంగా మారింది. వారిలో చాలామంది బడి మానేసినట్లు గణాంకాలు చెబుతున్నాయి. రాబోయే సంవత్సరాల్లో జననాల రేటు తగ్గడంవల్ల పాఠశాలల్లో నమోదు కూడా తగ్గిపోతుందని, ఆ నిష్పత్తిలో విద్యారంగానికి ప్రభుత్వం ఇచ్చే నిధులు కూడా తగ్గిపోతాయని అమెరికా విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది విద్యారంగంలో పతనానికి దారితీస్తుంది. 1970 సంవత్సరంలో నేషనల్ అసెస్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రెస్‌ను ప్రవేశపెట్టినప్పుడు ఆ స్కోర్ పెరిగింది. అయితే గణితంలో బాగా స్కోర్ చేసిన తొమ్మిదేళ్ల పిల్లలకు, మహమ్మారి వారి అవకాశాలను దెబ్బతీసిందని, విద్యానైపుణ్యాల క్షీణత దీర్ఘకాలిక పరిణామాలను కలిగి ఉంటుందని, గణిత నైపుణ్యాలను కోల్పోవడం వల్లనే పిల్లల భవిష్యత్తు, ఆదాయం తొమ్మిది ట్రిలియన్ డాలర్లు తగ్గిపోతుందని పరిశోధకులు చెబుతున్నారు. ఈ కారణంగా పాఠశాల విద్యార్థుల్లో గైర్హాజరు ధోరణి పెరిగింది. కొవిడ్ సమయంలో పిల్లలు పాఠశాలకు వెళ్లడం లేదు. ఒక అంచనా ప్రకారం 2021-22 అకడమిక్ సెషన్‌లో 16 కోట్ల మంది విద్యార్థులు చాలాకాలం పాటు పాఠశాలలకు గైర్హాజరయ్యారు. ఆ సమయంలో న్యూయార్క్ నగరంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 41 శాతం మంది విద్యార్థులు దీర్ఘకాలికంగా గైర్హాజరైనట్లు గుర్తించారు. ఇది క్రమశిక్షణలో సమస్యలను కూడా పెంచింది. 80శాతానికి పైగా ప్రభుత్వ పాఠశాలలు మహమ్మారి కారణంగా విద్యార్థుల ప్రవర్తన అధ్వాన్నంగా మారిందని, వారిలో సున్నితత్వం తగ్గిందని గుర్తించారు. కొవిడ్ అసమానతలను కూడా పెంచింది. రాబిన్ లేక్, ట్రావిస్ పిల్లో బ్రూకింగ్ ఇన్స్టిట్యూట్ కథనంలో రాసినట్లుగా 'అమెరికన్లు విద్యార్థుల సంఖ్య పెంచారు. దీనిలో ఎక్కువ, తక్కువ స్కోరింగ్ చేసే విద్యార్థుల మధ్య అంతరం చాలా పెరిగింది. పాఠశాల విద్యార్థుల్లో వచ్చిన ఈ మార్పులను తల్లిదండ్రులు తెలుసుకుని, తదనుగుణంగా తమ ఆలోచనలను సర్దుబాటు చేసుకున్నారు. అమెరికా చరిత్రలో విద్య విషయానికి వస్తే అమెరికన్ ఓటర్లు డెమొక్రాట్లపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. కానీ నేట్ మల్కస్ నేషనల్ అఫైర్స్‌లో 2022 సంవత్సరం నుండి అమెరికన్ ఓటర్లు విద్యా విషయాలలో డెమొక్రాట్‌ల వలె రిపబ్లికన్‌లను విశ్వసించడం ప్రారంభించారనిరాశారు. అంటే ప్రస్తుత విద్యాపరిస్థితి తల్లిదండ్రులను పునరాలోచనలో పడేలా చేసింది. కానీ రాజకీయ నాయకత్వం మాత్రం దాని గురించి ఆలోచించకపోవడమే ఆశ్చర్యం కలిగిస్తోంది. అటువంటి పరిస్థితిలో పాఠశాల విద్య అమెరికాలో అత్యంత సమస్యగా మారింది. దానిని తిరిగి చక్కదిద్దడానికి అధ్యక్షుడు బిడెన్ ఒక ప్రణాళికను ప్రకటించాల్సి ఉంది. కానీ ఇలాంటిదేమీ జరగలేదు. బిడెన్ తన స్టేట్ ఆఫ్ యూనియన్ ప్రసంగంలో అలాంటిదేమీ చెప్పలేదు. పాఠశాల విద్యాసంస్కరణల విషయంలోనూ రిపబ్లికన్ పార్టీ జాతి ఆధిపత్యం గురించి మాట్లాడుతుంది. పాఠశాల విద్యలో ఈ స్తబ్దత అమెరికా రాజకీయాలకు ఆందోళన కలిగించే సమయం. అందరికీ ఛార్టర్లు, వోచర్లు, బాత్‌రూమ్‌లు వంటి కొట్టుమిట్టాడుతున్న సమస్యల గురించి చర్చించే బదులు దేశంలో విద్యారంగాన్ని ఎలా మెరుగుపరుచుకోవాలో ఆలోచిద్దాం అని నాయకులు నిలబడి చెప్పడం అవసరం. ఒక సర్వేలో 40శాతం కంటే ఎక్కువ మంది తల్లిదండ్రులు తమ పిల్లలకు కనీసం వారానికి ఒక రోజు ఇంటిలో నేర్చుకునే అవకాశం ఉందని చెప్పారు. ఈ ఆలోచన వస్తేపాఠశాల పాఠ్యాంశాలను మార్చాల్సి ఉంటుంది. పాఠశాలలో విద్యార్థులకు ఒక గంటపాటు ఒక సబ్జెక్టు మాత్రమే బోధించే బదులు వారికి నచ్చిన సబ్జెక్టును చదవమని కొందరు ఈ దిశగా ఆలోచిస్తున్నారు. కొన్ని పాఠశాలలు చిన్న చిన్న గ్రూపులుగా విభజించి మొత్తం తరగతికి బదులు చిన్న తరగతిలో ఒక పిల్లవాడికి బోధించే ప్రయోగాలు చేస్తున్నాయి. ●

# రిజర్వేషన్ల అమలులో వ్యత్యాసమెందుకు?

కె.శ్రవణకుమార్

భారతదేశంలో కులాల ప్రస్తావన ఈనాటిది కాదు. కులం వేర్లు బలంగా నాటుకుపోయిన సమాజం మనది. నేడు దేశంలో రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా కులం పాత్ర ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న అంశం. దేశ జనాభాలో సగానికి పైగా జనాభా కులం ఆధారంగా రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనక్కి నెట్టివేయబడ్డారు. తీవ్రమైన వివక్షను ఎదుర్కొన్నారు. అట్టి ప్రజానీకానికి స్వాంతన చేకూర్చే ఉద్దేశంతో రిజర్వేషన్స్ అనే అంశాన్ని తెరపైకి తెచ్చారు నాటి నాయకులు. అందులో భాగంగానే మొదట షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలకు రిజర్వేషన్స్ కల్పించారు. తర్వాత కాలంలో వెనుకబడిన తరగతులకు, తాజాగా అగ్రకుల పేదలకు రిజర్వేషన్స్ కల్పించడం జరిగింది. అంతా బాగానే ఉన్నప్పటికీ తాజాగా చేసిన 103వ రాజ్యాంగ సవరణ చట్టం 2019 ద్వారా ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించడం చర్చనీయాంశం అయింది. దేశ జనాభాలో 10 శాతం ఉన్న అగ్రకుల పేదలకు 10 శాతం రిజర్వేషన్స్ అమలు చేస్తున్నప్పుడు దేశ జనాభాలో 56 శాతం ఉన్న బిసిలకు మాత్రం 27శాతం రిజర్వేషన్స్ అమలు చేయడం అత్యంత శోచనీయం. ఇది తీవ్రంగా విభేదించాల్సిన అంశం. జనాభా దామాషా ప్రకారం బిసిలకు 56 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలి. కానీ ప్రభుత్వాలు బిసిలను నిర్లక్ష్యం చేస్తూ ఆర్థికంగా, రాజకీయంగా వివక్షకు గురి చేస్తున్నాయి. దేశంలో ప్రస్తుతం జరగాల్సిన జనాభా లెక్కల ప్రక్రియ కులాల ఆధారంగా జరగాలని వెనుకబడిన వర్గాలలో బుద్ధిజీవులడిమాండ్. ముఖ్యంగా బిసిలు అనే పేరుతో వ్యవహరిస్తున్న బ్యాక్వర్డ్ క్లాసెస్‌లో ఎన్ని రకాల కులాలున్నాయి? ఒక్కో కులంలో ఎంత జనాభా ఉంది? అసలు వారి స్థితిగతులు ఎలాఉన్నాయి? వారికి అందాల్సిన అవకాశాలు అందుతున్నాయా? లేదా? ప్రభుత్వాల అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వారికి ఏవిధంగా లబ్ధి చేకూరుస్తున్నాయి. వారి జీవన స్థితిగతులు ఏవిధంగా ఉన్నాయి! విద్య, ఉద్యోగ, రాజకీయ అవకాశాలు అందుతున్నాయా లేదా అనే అంశాలు కేవలం బిసి జనగణన ద్వారా మాత్రమే సంక్షిప్తంగా తెలుసుకునే వీలుంటుంది. కావున ప్రభుత్వాలు బిసిల గణన




డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకొని ఈసారి జరగబోయే జనాభా లెక్కలను కుల ఆధారితంగా జరపాలి. బీహార్ లాంటి రాష్ట్రాలు అన్ని వర్గాలలోని పేద ప్రజలకు, రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు శాస్త్రీయ పద్ధతిలో అర్హత కలిగిన వారికి అందాలనే ఉద్దేశంతో కులాల వారీగా జనగణన ప్రారంభించింది. దీని ద్వారా వెనుకబడిన వర్గాల ప్రజల జీవన స్థితిగతులు తెలుసుకొని వారిని మరింత వృద్ధిలోకి తీసుకురావాలనేది నితీష్ ప్రభుత్వం ఆలోచన. దేశంలో చివరిగా 1931లో కులాల వారీగా జనగణన జరిగింది. ఆ లెక్కలనే స్వాతంత్ర్యానంతరం ప్రజల సంక్షేమ పథకాలకు ప్రభుత్వాలు ఉపయోగించాయి. 1979లో జనతా ప్రభుత్వం సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాలను గుర్తించి వారి జీవన స్థితిగతులను తెలుసుకునేందుకు బిందేశ్వరి ప్రసాద్ మండల్ నేతృత్వంలో ఒక కమిషన్ నియమించింది. 1980లో ఈ కమిషన్ నివేదిక సమర్పించింది. దానిలో దేశంలో వెనుకబడిన వర్గాలప్రజలు 52 శాతంగా పేర్కొంది. వారి జీవనస్థితిగతులు మారేందుకు ఆ వర్గాల ప్రజలకు రాజకీయంగా, విద్య, ఉద్యోగ అవకాశాలలో 27 శాతం రిజర్వేషన్ అమలు చేయాల్సిందిగా పేర్కొంది. కానీఆనాటి రాజకీయ అస్థిరత కారణంగా ఈ కమిషన్ ఇచ్చిన నివేదిక కార్యరూపం దాల్చలేదు. 1992లో బిసిలకు విద్య, ఉద్యోగ, రాజకీయ పరంగా 27 శాతం రిజర్వేషన్స్ కల్పించడం జరిగింది. జనాభా దామాషా ప్రకారం బిసిలకు దక్కాల్సిన అవకాశాలు ప్రభుత్వాలు కల్పించాలి. బిసి కులగణన జరిపి విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో బిసిలకు దక్కాల్సిన అవకాశాలను కల్పించాలి. ఇప్పటికీ బిసిలు వెనుకబడిన వర్గాలుగానే మిగిలిపోవడానికి కారణం ప్రభుత్వాల వద్ద సరైన ప్రణాళిక లేకపోవడం. బిసిల జీవనస్థితిగతులకు సంబంధించిన సమాచారం అసంపూర్ణంగా ఉంది. కాబట్టి బిసిల లెక్కలు తేలాలి. అవకాశాలలో వారివాటా వారికివ్వాలి. ఇప్పటికే కేంద్రంలోని ప్రభుత్వాల జాప్యం కారణంగా తీవ్రంగా నష్టపోతున్నారు బిసిలు. బిసి కులగణన ఆలస్యం అయ్యే కొద్దీ వెనుక బడిన వర్గాల నుండి తీవ్రఆగ్రహం ఎదుర్కోవాల్సి ఉంటుందన్న విషయాన్ని కేంద్ర ప్రభుత్వం గ్రహించాలి. జనాభాలో సగానికి పైగా ఉన్న బిసిలు దేశ ఆర్థికరంగానికి వారి కులవృత్తుల ద్వారావెన్నుదన్నుగా ఉన్నారు. అలాంటి ప్రజలను నిర్లక్ష్యం చేస్తే దాని పర్యవసానంగా వచ్చే పరిస్థితులు తీవ్రంగాఉంటాయి. దేశ జనాభా లో 56 శాతం ఉన్న బిసిలకు 27శాతం రిజర్వేషన్స్ అంటే 10శాతం ఉన్న అగ్రకుల పేదలకు మాత్రం 10శాతంరిజర్వేషన్స్ ఏ విధంగా సమర్థనీయమో అందరూఆలోచించాలి. ముఖ్యంగా బిసిలు ఈ విషయంలో పోరాటం తీవ్రతరంచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ●

## ప్రమాదం జరిగిన కుటుంబాలను పరామర్శించిన అక్కరమాని

విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

శివరాత్రి రోజున స్నానానికి వెళ్లి భక్తుల రక్షణ కల్పించడానికి వెళ్ళిన విశాఖపట్నం తూర్పు నియోజకవర్గం, ముద్దువానిపాలెం మత్స్యకార కుటుంబాల చెందిన యువకులు ప్రవీణ్, అనిల్ ప్రమాదానికి గురి అయినారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి, రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి ఆదేశాల అనేసారం విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు, తూర్పు నియోజకవర్గం అక్కరమాని విజయనిర్మల కలిసి ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లి వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గల్లంతైన కుటుంబాల్లో ఎవరైనా ఉపాధి లేకపోయినట్లైతే ఆ కుటుంబంలో ఎవరైనా ప్రభుత్వం ఔట్సోర్సింగ్ ఉద్యోగం చేయడానికి సిద్ధంగా ఉంటే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఆ కుటుంబాలను ఆదుకోవడానికి ఔట్సోర్సింగ్ రూపంలో ఏదైనా ఉద్యోగం ఆ కుటుంబం ఆదుకోవడానికి ఇప్పించడానికి చిత్తశుద్ధితో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారు. గతంలో నష్టపరిహారం ఏ విధంగా పొందారో అదేవిధంగా నష్టపరిహారం పొందుతారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు విజయచందర్, నరసింహులు, పార్టీ ముఖ్యనాయకులు అల్లంపల్లి రాజబాబు పక్కల ధనలక్ష్మి శంకర్, సూరాడ వెంకటలక్ష్మీచస్, పరదేశి తదితరులు పాల్గొన్నారు.

## కన్నా టీడీపీలోకి వెళితే సున్నా!

7వపేజీ తరువాయి

తనను భౌతికంగా ఎలిమినేట్ చేయాలని చూస్తున్నారని చేసిన ఆరోపణలను అమర్నాథ్ ఈసందర్భంగా గుర్తు చేశారు. లక్ష్మీనారాయణ తెలుగుదేశంపార్టీలోకి వెళ్లి ఏం సాధించాలనుకుంటున్నారో తెలియడంలేదని అన్నారు. ఇక లోకేష్ విషయానికి వస్తే ఆయన రాజకీయల్లో ఉన్నంతవరకూ వైసీపీ విజయానికి ఢోకా ఉండదని మంత్రి అమర్నాథ్ చెప్పారు.

## డ్రంక్ డ్రైవర్లకు న్యాయస్థానం వినూత్న శిక్ష

7వ పేజీ తరువాయి

తప్పకుండా కేసుల నమోదు చేస్తున్న విషయం విధితమే అందులో భాగంగా నగర పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ తాగి మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న వారిపై క్రమంలో తప్పకుండా కేసులు నమోదు చేస్తున్న విషయం విధితమే అందులో భాగంగా నగర పోలీసులు డ్రంకెన్ డ్రైవ్‌లో గడచిన మూడు రోజుల్లో పట్టుబడిన 52 మందిని కోర్టుకు హాజరుపరిచారు. దీంతో విశాఖ మెట్రో పాలిటన్ మెజిస్ట్రేట్ వినూత్న శిక్ష విధించారు. డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన 52 మందికి పరివర్తనలో భాగంగా విశాఖ ఆర్కే బీచ్‌లో ఉన్న వ్యర్థాలను ఏరి వేసే శుభ్రం చేయాలని ఆదేశించారు. దీంతో కోర్ట్ ఆదేశాలు మేరకు విశాఖ ట్రాఫిక్ పోలీసులు 52 మంది డ్రంక్ డ్రైవర్లతో బీచ్ శుభ్రం చేయించారు. డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన యువకులను కోర్టు ఆదేశాలతో కమ్యూనిటీ సర్వీస్ కింద పలు జంక్షన్ల వద్ద ప్లకార్డులు ప్రదర్శింప చేయించారు. అదేవిధంగా గత ఏడాది అక్టోబర్ 2న డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన 142 మందికి భీమిలి న్యాయస్థానం జరిమానాతో పాటు 5 రోజుల జైలుశిక్ష విధించారు. మద్య సేవించి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు సంభవించిని ప్రాణాలు కోల్పోతారిని అది కుటుంబ సభ్యులకు తీరని శోకాలను మిగులు స్తుందని విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు మద్యం మత్తుకు దూరంగా ఉంటూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. నమ్మంగా వాహనాలు నడిపి తోటి వాహనదారుల పాదచారులు భద్రత కాపాడాలని కోరారు. మద్య సేవించి వహనాలు నడుపుతూ కోర్ట్ శిక్షల ద్వారా భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఆయన సూచించారు.

## దొంగలకు అరదండాలు

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

విశాఖ నగరంలో పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో వివిధ రకాల దొంగతనాలకు పాల్పడిన నేరస్తులను నేర విభాగ పోలీసులు అరెస్ట్ చేశారు. వీటికి సంబంధించిన వివరాలను మంగళవారం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో క్రైమ్ డిసిపి నాగన్న తెలియజేశారు.

**సెల్‌ఫోన్ల దొంగ అరెస్ట్...**విశాఖ నగరంలోని గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో బాయ్స్ హాస్టల్‌లో సెల్‌ఫోన్లను దొంగిలించిన నేరస్తుడిని గాజువాక క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. బూర్లు జ్యోతీశ్ (24) గాజువాక, చైతన్యనగర్‌లో ఉన్న సత్యఛాయస్ హాస్టల్‌లో వుంటూ పోటీ పరీక్షలకు చదువుకుంటున్నాడు. ఈమేరకు అతని వివో ఫోన్ దొంగిలించబడింది, అలాగే హాస్టల్ ఉన్న మిగతా వారి 12 సెల్‌ఫోన్లు పోయినట్లు గుర్తించారు. హాస్టల్‌లో నిద్రపోతున్న సమయంలో దొంగలు ప్రవేశించి సెల్‌ఫోన్లు చోరీ చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో గాజువాక క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం నేరస్తుడు విజయనగరం జిల్లా, గుడెం గ్రామానికి చెందిన కనకం దామోదరరావు (24)గా గుర్తించారు. నిందితుడు పాతగాజువాక బస్సు స్టాప్ వద్ద అదుపులోకి తీసుకొని 8 లక్షలు విలువ జేసే చోరీ సొత్తును స్వాధీనం చేసుకొన్నారు. నేరస్తుడిపై గతంలో 15 దొంగతనం కేసులు వున్నాయి. ఎక్కువగా హాస్టల్స్ బ్యాచలర్ రూమ్స్‌లలోకి అర్ధరాత్రి సమయంలో వెళ్లి అక్కడ నిద్రపోతున్న వారి వద్ద వున్న సెల్‌ఫోన్లు దొంగతనం చేయడంలో చేయితిరిగిన వాడు. అనంతరం సెల్‌ఫోన్లను అన్ లాక్ చేసి, ఆ సెల్ ఫోన్లను ఓఎల్ ఎక్స్‌లో విక్రయించినట్లు దర్యాప్తులో తేలింది. నేరస్తుడిని అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనపర్చిన సౌత్ డివిజన్ క్రైమ్ సిఐ సూర్యనారాయణ అతని సిబ్బందిని డిసిపి నాగన్న అభినందించారు.

**ఇళ్ల చోరీల నేరస్తుల అరెస్ట్...** జల్సా జీవితాలను గడపాలనే ఉద్దేశంతో ఇద్దరు బాలురు కలిసి దొంగతనాలకు అలవాటు పడ్డారు. పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎవరూ లేని, అదేవిధంగా తాళాలు వేసిన ఇళ్లను రెక్కీ నిర్వహించి చోరీలకు పాల్పడ్డారు అలా దొంగిలించిన సొత్తును రిసీవర్లకు విక్రయించి డబ్బులు తీసుకొనే వాళ్లు.. భీమిలి పీఎస్ పరిధిలో జరిగినా దొంగతనాలను సంబంధించిన నేరస్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. భీమిలి చిన్నబజార్ జంక్షన్ చెందిన కలిదిండి సూరిబాబు (35) డిబిస్ కంపెనీలోను అతని భార్య స్కూల్లోనూ పని చేస్తున్నారు. ఈనెల 15వ తేదీ ఉదయం భార్యాభర్తలిద్దరూ విధులకు వెళ్లే ముందు తలుపులకు తాళం వేయకుండా తలుపులు మూసేసి వెళ్లారు. తర్వాత ఇంటికి వచ్చి సరికి బీరువాలోని సామాన్లు చిందరవందర పడివున్నాయి. పరిశీలించి చూడగా రూ 62,500లు విలువజేసే సుమారు 2 1/2 తులాల బంగారు వస్తువులు దొంగిలించబడినట్లు గుర్తించారు. దీంతో భీమిలి క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నార్త్ సబ్ డివిజన్ క్రైమ్ వింగ్ రంగంలోనికి దిగి చోరీకి పాల్పడిన ముగ్గురు జువైనల్స్‌తో పాటుగా రిసీవర్లు ఇంటి గణేష్, రిక్కా రామలక్ష్మీ, కనకాల లక్ష్మణ్, నరగడ శేఖర్‌లుగా గుర్తించారు. నిందితులు నుండి 355 గ్రాముల బంగారు నగలను స్వాధీనం చేసుకొన్నారు. నిందితుల్లో బాలురను జువైనల్ హోమ్‌కు తరలించగా, మిగిలిన వారి (రిసీవర్స్) అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. దొంగలను అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనపర్చిన నార్త్ సబ్ డివిజన్ క్రైమ్ పోలీసులను డిసిపి నాగన్న అభినందించారు.

## గన్నవరం ఘటనతో ఆంధ్రప్రజానీకానికి ఓ అభద్రతాభావం కలిగింది

7వపేజీ తరువాయి

ఇంట్లో ఉన్న నిన్ను కొడితే ఎవరు కాపడతారు అని అన్నారు. అప్పుడు నిన్ను కాపాడాల్సింది చంద్రబాబే అని గుర్తుచేశారు. పట్టాభి భార్యకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత పోలీసులకు లేదా అని ప్రశ్నించారు. తక్షణమే వంశీని అరెస్ట్ చేయాలి, టీడీపీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ గొప్ప వ్యక్తులు వచ్చిన ప్రాంతం గన్నవరం కాని వంశీ లాంటి వ్యక్తిని మరోసారి గెలవకుండా చూసే బాధ్యత గన్నవరం ప్రజలది అని హితవు పలికారు. ప్రజలు ఇలాంటి దుండగులకు బుద్ధి చెప్పాలి అన్నారు. పోలీసులు బాధ్యతగా ఉంటే ఇలాంటి ఘటనలు జరగవు అన్నారు. కేపిఎస్‌లు అధికార పార్టీ నేతలకు తొత్తులుగా మారిపోయారు. జెడ్ కేటగిరి ఉన్న మాజీ ముఖ్యమంత్రి ఏడు కిలోమీటర్ల నడిచేలా చేశారు. మాజీ మంత్రి కొండ్రు మురళి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ మార్క్ గుండా పాలన జరుగుతోందన్నారు. సజ్జల దర్శకత్వంలో ఇవన్నీ జరుగుతున్నాయి. ప్రజాస్వామ్యంలో ఉన్నామా.. లేదా పాకిస్తాన్‌లో ఉన్నామా అని అన్నారు. వంశీ టిడిపి బి ఫార్మ్ తీసుకుని గెలిచి అదే టిడిపి ఆఫీస్ మీదకు వస్తావా డిజిపి వెంటనే వంశీని దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేయాలి. ఇంకోసారి ఇలాంటి ఘటన జరిగితే నేరుగా మేము దాడి చేస్తాం అని హెచ్చరించారు. ఈ సమావేశంలో విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్సి దువ్వవరపు రామారావు, విశాఖ దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి గండి బాబ్జి, విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి నజీర్, వార్డు అధ్యక్షుడు కాళ్ల శంకర్ మద్దిల రాజుశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇక ఏటా అంతర్జాతీయ తెలుగు భాషోత్సవాలు

7వపేజీ తరువాయి

సంయుక్తంగా ఈ వేడుకలను నిర్వహించిన సమైక్య భారతి గౌరవాధ్యక్షుడు, ఇస్రో సైంటిస్ట్ అయిన మూర్తి రేమెళ్ల మాట్లాడుతూ సైన్స్ కాంగ్రెస్ తరహాలో తెలుగు భాషోత్సవాలను అంతర్జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. తాము ప్రతిపాదన తెలిపిన వెంటనే వైస్ చాన్సలర్ ఖర్చుకు వెనుకాడకుండా ఉత్సఆలు నిర్వహించడానికి ముందుకు వచ్చారని తెలిపారు. ప్రతి విశ్వవిద్యాలయంలోను ఏటా ఈ మాతృ భాషాదినోత్సవాలను అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించడానికి ప్రణాళిక రూపొందిస్తున్నట్టు తెలిపారు. తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తున్న పలువురు ముఖ్యులను ఆహ్వానించి వారి చేత ప్రసంగాలు చేయిస్తున్నట్టు తెలిపారు. విశిష్ట అతిథిగా హాజరైన ప్రముఖ పండితులు ఆచార్య శలాక రఘునాథ శర్మ మాట్లాడుతూ నేను, మేము అనే పదాలు ప్రతి భాషలోనూ ఉన్నాయనీ, కానీ అందరి మంచినీ కోరే మనం అనే పదం మన తెలుగులోనే ఉన్నదనీ చెప్పారు. అమ్మ అనే మాట కూడా తెలుగులోనే ఉన్న గొప్ప పదమనీ, ఇలా మన తెలుగు అన్ని భాషల కంటే ఎంతో ప్రత్యేక మైనదనీ వివరించాఉ. ఎన్ని భాషల పదాలనైనా తెలుగు చాలా తేలికగా తనలో ఇముడ్చుకుంటుందనా న్నరు. ఫ్రెంచి జాతీయుడైన ప్యారిస్‌కు చెందిన ప్రొఫెసర్ డేనియల్ నేజర్స్ ప్రత్యేక అతిథిగా హాజరై తాను తెలుగు ఎంతో కష్టపడి నేర్చుకుని పరశోధన కూడా చేసినట్టు తెలిపారు. ఆచార్య కె.శ్రీనివాస్, ఆచార్య వెలమల సెమ్మన్న, ఆచార్య, ఎ.నరసింహారావు ప్రభృతులు కార్యక్రమంలో ప్రసంగించారు. తర్వాత సాయంత్రం వరకు మరో మూడు సభా మందిరాలలో తెలుగు ప్రాశస్త్యాన్ని తెలిపే ప్రసంగాలతో సమావేశాలు నిర్వహించారు. ఈ ప్రసంగ సమావేశాలు బుధవారం కూడా కొనసాగుతాయి. కార్యక్రమం ప్రారంభానికి ముందు డా.మూర్తి రేమెళ్ల బృందం పద్యపఠనంతో నగర సంకీర్తన నిర్వహించారు. డా. వెలుదండ నిత్యానందరావు, డా. దేవులపల్లి పద్మజ, డా.కె.శ్రీనివాస్, డా. విజయాదిత్య ప్రభృతులు ప్రసంగాలు చేశారు.

## సామాజిక న్యాయానికి ప్రతిరూపం సీఎం జగన్

7వపేజీ తరువాయి

జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా మంగళవారం పలు అంశాలపై ఆయన స్పందించారు. శాసనమండలిలో వైఎస్సార్సీపీ సభ్యుల సంఖ్య బలం 44కు పెరగనుందని అందులో బీసీ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సభ్యులు 30మంది కాననున్నారని అన్నారు. మొత్తం సభ్యుల్లో ఆయా వర్గాలది 68.18శాతం అని అన్నారు.

### స్టార్టప్స్ కేంద్రంతో పారిశ్రామిక పురోగతి

విశాఖలో స్టార్టప్స్ కేంద్రం ఏర్పాటు తో పారిశ్రామిక అభివృద్ధి కొత్త పుంతలు తొక్కనుందని విజయసాయిరెడ్డి తెలిపారు. సుమారు 3లక్షల చదరపు అడుగుల విస్తీరంలో కొత్త భవనం నిర్మించనున్నట్లు తెలిపారు. 2023-28 నూతన పారిశ్రామిక విధానంపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిశ్రమల శాఖతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అధికారులకు దిశనిర్ధేశం చేసినట్లు తెలిపారు. స్టార్టప్స్ కేంద్రం ఏర్పాటుతో పరిశ్రమల ఏర్పాటుకు ఆలోచన నుంచి ఆరంభం దాకా పూర్తి సహకారం అందించేలా చర్యలుచేపట్టాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశించినట్లు తెలిపారు.

### ఇండియాలో మూల కణాల మార్పిడి పరిశోధనలు చేపట్టాలి

మూల కణాల మార్పిడి విధానం ఆధునిక వైద్యంలో ఓ విప్లవమని విజయసాయిరెడ్డి అన్నారు. ఈ కొత్త చికిత్సా విధానం ద్వారా ఫ్రాన్సు దేశంలో ప్రాణాంతక హెచ్ఐవీ వ్యాధి నుంచి ముగ్గురు రోగులను అక్కడి వైద్యులు నయం చేశారని అన్నారు. భారత ప్రభుత్వం దేశంలో మూల కణాల మార్పిడి చికిత్స విధానానికి సంబందించి పరిశోధనలకు పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని కేంద్ర వైద్య నయం చేశారని అన్నారు. భారత ప్రభుత్వం దేశంలో మూల కణాల మార్పిడి చికిత్సా విధానానికి సంబందించి పరిశోధనలకు పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి మన్సుఖ్ మాండవియాను కోరుతున్నానని ఆయన తెలిపారు.

### నర్సింగ్ కాలేజీలు ఉన్నతీకరించాలి

రోగులకు సేవలందించడంలో నర్సులు కీలక పాత్ర పోషిస్తున్నారని వైద్యులు కీలక పాత్ర పోషిస్తున్నారని వైద్యుల కొరత కారణంగా వారి పాత్ర మరింత ప్రాముఖ్యత సంతరించుకుందని విజయసాయిరెడ్డి తెలిపారు. దేశంలో కొత్తగా ఏర్పాటు కానున్న నర్సింగ్ కాలేజీల్లో అత్యాధినిక సాంకేతిక పరిజ్ఞానంతో బోధన జరగాలని పాత కాలేజీలను ఉన్నతీకరించాలని అన్నారు.

### నీతి ఆయోగ్ నూతన సీఈఓ కు అభినందనలు

నీతి ఆయోగ్ నూతన సీఈఓ గా నియమితులైన తెలుగు తేజం బీవీఆర్ నియమితులైన తెలుగు తేజం బీవీఆర్ సుబ్రహ్మణ్యం కు అభినందనలు తెలియజేస్తున్నానని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. పలుమార్లు పరస్పరం చర్చించుకున్న సందర్భాల్ని ఆయన గుర్తుచేసారు. అపార అనుభవం తెలివితేటలు కలిగిన తెలుగు వ్యక్తి భారత అత్యున్నత సంస్థకు సీఈఓ కావడం గర్వకారణమని ఆయన అన్నారు.

## గాజువాక హౌస్ కమిటీ సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యింది

7వపేజీ తరువాయి

86,87, 274 హైస్కూలు రోడ్ కణితిరోడ్డు, బానాజీతోట ప్రాంతాలలో 30ఏళ్లగా పట్టి పీడిస్తున్న సమస్య నేటికి వీడిందన్నారు. ఇప్పటి నుండి హౌస్ కమిటీలో వున్న ఇళ్లు భూములు క్రయవిక్రయాలకు రిజిస్ట్రేషన్స్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ప్రభుత్వం ఈ కార్య క్రమంలో గాజువాక వైఎస్సార్సీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చిన్నతల్లి, విశాఖ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి, రాష్ట్ర మైనారిటీ సెక్రటరీ మహమ్మద్ గౌస్ ఇంటక్ మంత్రి రాజశేఖర్, కార్పొరేటర్లు మహమ్మద్ ఇమ్రాన్, ఊరుకుటి చందు, నరసింహ పాత్రుడు,రాజాన రామారావు, ఇళ్లపు వరలక్ష్మీ, ప్రసాద్, భూపతిరాజు, సుజాత, మర్టపుడి పరదేశి వార్డు ఇంచార్జి ధర్మాల శ్రీను, కొయ్యి భారతి, సన్నీ, కోమటి శ్రీనివాస్, రోజారాణి, గాజువాక సోషల మీడియా టీం బొడ్డ గోవింద్, చిత్రాడ వెంకట్ రమణ, మద్దాల అప్పారావు, సౌకత ఆలీ, మంత్రి శంకరరావు, రంబా సత్యనారాయణ, లోకనాథం, చిత్రాడ వెంకట్‌రమణ, మద్దాల శంకరరావు, తిప్పల స్వాతిరెడ్డి, జుత్తు లక్ష్మీ, తాడి వరలక్ష్మీ, ముఖ్య నాయకులు సచివాలయం కన్వీనర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నగర సుందరీకరణ పనుల్లో రాజీపడేదే లేదు

విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

మార్చి నెలలో నిర్వహిస్తున్న రెండు సదస్సులకు చేపడుతున్న సుందరీకరణ పనుల్లో రాజీపడేదే లేదని జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. మంగళవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా సిరిపురం ద్రోణంరాజు సర్కిల్, గవర్నర్ బంగ్లా, గ్రీన్ పార్క్, నౌరోజీ రోడు , కలెక్టర్ ఆఫీసు, నొవాటెల్ హోటల్ వరకు పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుత నగర సుందరీకరణ పనుల్లో రాజీ లేకుండా పనిచేయాలని, మార్చి నెలలో జరిగే సదస్సులకు వచ్చే అతిథులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నగర సుందరీకరణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. రోడ్డుకు ఇరువైపులా ఆకర్షణీయంగా మొక్కలు, పచ్చదనం పెంపొందించాలని మొక్కల విభాగపు అధికారులను ఆదేశించారు. వినియోగంలో లేని ఎలక్ట్రికల్ పోల్స్, గ్రీన్ పార్క్ ఎదురుగా ఎలక్ట్రికల్ ఆఫీస్ ప్రహరీ వద్ద ఉన్న ఎలక్ట్రికల్ పోల్స్‌ను ఇపిడిసిఎల్ అధికారులతో మాట్లాడి వెంటనే తొలగించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మీడియంలో పోల్స్‌కు ఉన్న కేబుల్ వైర్లను, ఫుట్పాత్‌లపై ఉన్న ఆక్రమణలు తొలగించాలని, చూసేందుకు ఆకర్షణీయంగా కనిపించే విధంగా విఐపి రోడ్డును తీర్చిదిద్దాలని, రోడ్లపై జీబ్రా లైన్లు, సైడ్ లైన్ వేయాలని, ప్రాంతాలను తెలిపే సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 29వ వార్డు పరిధిలో పారిశుద్ధ్య పనులు సరిగ్గా నిర్వహించనందున ఆ వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ సస్పెండ్ చేయాలని అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావును ఆదేశించారు. అనంతరం నొవాటెల్ హోటల్ బోచ్ రోడ్డు వద్దఉన్న వాహనాల పార్కింగ్ ప్రాంతంలోనూ, పార్కులో జరుగుతున్న ఇంజనీరింగ్ పనులు పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ శివప్రసాద్, పర్యవేక్షక ఇంజనీరు సత్యనారాయణ రాజు, కార్యనిర్వాహక ఇంజనీర్లు శ్రీనివాస్, రమణ, ఎఎంఒహెచ్ డాక్టర్ ఎన్.కిషోర్, ఎసిపిలు వెంకటేశ్వరరావు, వినయ ప్రసాద్, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు సత్యనారాయణ, ప్రజారోగ్యపు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతిపథంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం

7వపేజీ తరువాయి

విదేశీ విద్యార్థులను విశేషంగా ఆకర్షి స్తోంది. ప్రారంభం నుంచి దినదిన ప్రవర్ధమా నమవుతూ... ఇంతింతై.. వటుడింతై అన్న చందంగా ఉత్తరాంధ్ర జిల్లాల్లోనే కాక కోస్తా జిల్లాల అంతటా విద్యాబీజాలను నాటిన ఘనత ఆంధ్ర విశ్వవిద్యాలయానిది. ఏడాది కాలంగా విశేష ప్రగతిని సాధించింది. పెద్దఎత్తున ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందిస్తూ, పలు దిగ్గజ టెక్ కంపెనీలకు కేంద్రంగా మారుతోంది. విదేశీ విద్యార్థుల సంఖ్య వెయ్యి మార్కు దాటిందంటే విశ్వవిద్యాలయం విద్యాప్రగతి ఎంతలా విస్తరించిందో గ్రహించవచ్చు. ఇది కేవలం వైస్‌ఛాన్సలర్ పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి ముందస్తు చూపనే చెప్పవచ్చు. ఒక విద్యా విజన్‌తో ప్రసాదరెడ్డి విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ స్థాయిలో ముందడుగు వేయిస్తున్నారు.

### విశేష గుర్తింపు..!

ప్రపంచ ఐటి దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ అధినేత ఎన్.ఆర్.నారాయణమూర్తి ఏయూ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి హాజరయ్యారు. అంతేకాదు ఆయనచేత పలు అభివృద్ధి కార్యక్రమాలను కూడా ప్రారంభింపజేశారు. ఏయూ పరిధిలో టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్ ద్వారా జరుగుతున్న భవిష్యత్ కార్యక్రమాలను పరిశీలించి, విద్యార్థినీ విద్యార్థుల కలల సాకారం చేసే వినూత్న భావనలను పరిశీలించి వారితో మమేకమయ్యారు. అంతేకాకుండా 2020లో ఎన్ఇపిలో భాగంగా విశ్వవిద్యాలయం పరిధిలోని 230 అనుబంధ కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులకు స్థానిక పరిశ్రమలతో అనుసంధానం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మరోవైపు పలు విదేశీ విశ్వవిద్యాలయాలతో ఎంఓయూలు కుదుర్చుకున్నారు. వాటిలో ఐర్లాండ్, జపాన్, నెదర్లాండ్స్, ఆస్ట్రేలియా, అమెరికా వంటి దేశాలలోని ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. ఏయూ పూర్వ విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంచే దిశగా తీసున్న చర్యలు మంచి ఫలితాలనే ఇస్తున్నాయి. పలు ప్రతిష్టాత్మక పారిశ్రామిక సంస్థలు ద్వారా ఏయూలో చైర్‌ప్రొఫెసర్లు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. తద్వారా విద్యార్థినీ, విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందింపజేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశారు. కుమార్ రాజా, సింబయో సిస్ టెక్ సంస్థ, ఎంఎపి వెన్యూస్ సంస్థ, లీ ఫార్మా సంస్థ, పల్స్ సంస్థ తదితర సంస్థలతో ఈ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు.

### విదేశీ విద్యార్థుల నెలవు..!

భారతదేశం నుంచి ప్రతీ ఏడాది లక్షలాదిమంది విద్యార్థినీ, విద్యార్థులు విద్య కోసం ప్రపంచంలోని పలు దేశాలకు వెళుతున్నారు. ఇందుకు భిన్నంగా ప్రపంచంలోని పలు దేశాల నుంచి లక్షలాది మంది విద్యార్థులు భారతదేశంలోని విశ్వవిద్యాలయాలకు వచ్చేవిధంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం శ్రీకారం చుట్టింది. ఈ విశ్వవిద్యాలయంలో ప్రపంచంలోని 50కి పైగా దేశాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఈ సంఖ్య ప్రతీ ఏడాది విశేష రీతిలో పెరుగుతోంది. ఈ సంఖ్య ఇప్పటికే వెయ్యి మార్కు దాటింది. ఆ విద్యార్థినీ, విద్యార్థులందరూ ఉన్నత విద్యనే అభ్యసిస్తున్నారు. ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, జాంబియా, టాంజానియా, సిరియా, సూడాన్, అంగోలా, సోమాలియా, బంగ్లాదేశ్, నేపాల్, కెన్యా, దక్షిణాఫ్రికా, వియత్నాం, ఇజిప్ట్, పాలస్తీనా తదితర దేశాలకు చెందిన విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యతో పాటు ఎంబిఎ, వాణిజ్య శాస్త్రం, న్యాయశాస్త్రం, భౌతిక విద్య, ఆంథ్రోపాలజీ, అర్థశాస్త్రం మొదలైన విభాగాల్లో విద్యను అభ్యసిస్తున్నారు. విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాద్‌రెడ్డి తన మార్కు పాలనతో అంతర్జాతీయ అనుసంధాన వేదికగా విశ్వవిద్యాలయాన్ని తీర్చిదిద్దారు.

### పలు సంస్థల ఆవిష్కరణ :

నూతన పరిశోధనలు, ఆవిష్కరణలు ధ్యేయంగా విశ్వవిద్యాలయంలోని పలు సంస్థలు కార్యకలాపాలను కొనసాగిస్తున్నాయి. ఇందుకు అనుకూలంగా నూతనంగా పలు సంస్థలను ఏర్పాటు చేయడం జరిగింది. అవంతీ ఫీడ్స్ సంస్థ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. సుమారు 11 కోట్ల వ్యయంతో రెండు సంస్థలకు ఉపయుక్తంగా మత్స్య అనుబంధ రంగాలకు అవసరమైన నైపుణ్య శిక్షణ, పరిశోధన నిమిత్తం చర్యలు తీసుకోవడం జరిగింది. ప్రముఖ ఫార్మా, పారిశ్రామిక సంస్థ రాంకీ ఎలిమెంట్ విశాఖ ఫార్మా సంస్థతో ఏయూ సంయుక్తంగా ఒక జాయింట్ వెంచర్ కంపెనీని స్థాపించింది. సిరిపురం కూడలిని ఆనుకుని ఫార్మా పరీక్షా, ఇంక్యుబేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ సహకారంతో ఏయూ హ్యూమన్ జెనెటిక్స్ విభాగంలో వైద్య జెనెటిక్స్ పరిశోధన ప్రయోగశాలను ఏర్పాటు చేశారు. ఏయూ పూర్వ విద్యార్థి రవికిరణ్ స్థాపించిన టీకాబ్స్-ఇ సంస్థ ఇటీవల ఏయూలో జీవశాస్త్రం విభాగం వేదికగా జీవశాస్త్ర పరిశోధనలకు శ్రీకారం చుట్టారు. పూర్వ విద్యార్థి అమల్‌రాజా 3 కోట్ల ఖర్చుతో కోడ్ టెక్నాలజీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పటికే 72 సంస్థలు తమ సేవలను ఏయూలో స్టార్టప్, ఇంక్యుబేషన్ కేంద్రాలను ప్రారంభించారు.

### వసతి గృహాలకు మహర్దశ!

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నాడు-నేడు కార్యక్రమం సహకారంతో ఆంధ్ర విశ్వవిద్యాలయం వసతి గృహాలను అభివృద్ధి చేసింది. నాగార్జున వసతి గృహాన్ని 75 లక్షల రూపాయలతో అత్యంత ఆధునికంగా తీర్చిదిద్దారు. శాతవాహన వసతిగృహానికి కోటి 80 లక్షల రూపాయలతో అభివృద్ధి చేశారు. ఫార్మాసీ విద్యార్థుల కోసం కోటి 90 లక్షల రూపాయలతో ప్రత్యేకంగా వసతిగృహాన్ని నిర్మించారు. 12 లక్షల రూపాయలతో ఎంవిపి కాలనీలో విదేశీ విద్యార్థుల వసతిగృహాన్ని అభివృద్ధి చేశారు. 4 కోట్ల 50 లక్షల రూపాయలతో ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం నూతన వసతిగృహాన్ని నిర్మించారు. అంతేకాదు.. విద్యార్థినీ, విద్యార్థులకు శారీరక ఉల్లాసం కోసం కూడా దృష్టిపెట్టారు. ఇందుకోసం 72 ఎకరాల భూమిని క్రీడా మైదానాలుగా తీర్చిదిద్దారు. డాక్టర్ ఏసుపాదం, యు.రామకృష్ణరాజు ఆర్థిక సహకారంతో ఈ క్రీడా మైదానాలను అభివృద్ధి చేయడం జరిగింది.

## టర్కీలో మరోసారి భారీ భూకంపం ముగ్గురు మృతి, 200 మందికిపైగా గాయాలు

ఇస్తాంబుల్, ఫిబ్రవరి21: రెండు వారాల కిందట సంభవించిన భారీ భూకంపం ధాటికి అతలాకుతలమైన తుర్కియేలో మరోసారి భూకంపం వచ్చింది. హతాయ్ ప్రావిన్సులో శక్తిమంతమైన భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 6.4 తీవ్రతతో భూకంపం వచ్చినట్లు యూరోపియన్ మెడిటేరియన్ సిస్మాలాజికల్ సెంటర్ తెలిపింది. తుర్కియే విపత్తు నిర్వహణ సంస్థ కూడా దీనిని ధృవీకరించింది. భూకంప కేంద్రం దక్షిణ టర్కీ నగరం అంటాక్యా సమీపంలోని 10 కిలోమీటర్ల లోతున ఉన్నట్లు గుర్తించారు. దీని ప్రభావం సిరియా, ఈజిప్టు, లెబనాన్‌లోనూ కనిపించింది. తాజా భూకంపం కారణంగా ఇప్పటికే బలహీనపడిన భవనాలు కూలిపోయాయి. హతాయే మేయర్ లుత్ఫు సవస్ మాట్లాడుతూ ఇప్పటికే బలహీనపడిన కొన్ని భవనాలు కూలిపోయి శిథిలాల కింద పలువురు చిక్కుకున్నట్లు నివేదికలు అందాయన్నారు. ఇప్పటి వరకు ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని, 200 మంది గాయపడ్డారని టర్కీ హోంశాఖ మంత్రి సులేమాన్ సోయ్‌లూ చెప్పారు. టర్కీ విపత్తు నిర్వహణ సంస్థ మాత్రం ఒకరు మాత్రమే చనిపోయారని, చాలా భవనాలు కూలిపోయినట్లు స్థానికులు చెప్పినా రెండు వారాల కిందట సంభవించిన భూకంపం తర్వాత భయంతో పట్టణవాసులు వేరే చోటకు వెళ్లిపోయారని చెప్పింది. భూమి మళ్లీ కంపించడం మొదలైనప్పుడు నా కాళ్ల కింద భూమి చీలిపోతుందని నేను అనుకున్నాను అని సెంట్రల్ అంటాక్యాకు చెందిన మునా అల్ ఒమర్ అనే ఓ మహిళ కన్నీరు పెట్టుకుంది. ఓ పార్కులో టెంట్ వేసుకుని తన ఏడేళ్ల కుమారుడితో బిక్కుబిక్కుమని గడుపుతోంది. ఇక ఫిబ్రవరి 6న సంభవించిన భూకంపం కారణంగా టర్కీ, సిరియాలో 47 వేల మందికిపైగా మృతి చెందారు. ఒక్క టర్కీలో 41,156 మంది ప్రాణాలు కోల్పోగా లక్షల మంది గాయపడ్డారు. 3,85,000 భవనాలు కూలిపోయాయి. భూకంపంతో అతలాకుతలమైన టర్కీకి ప్రపంచ దేశాలు ఆపన్నహస్తం అందిస్తున్నాయి. సహాయక చర్యల కోసం బలగాలను పంపి సామగ్రిని కూడా అందచేస్తున్నాయి. భారత్ నుంచి ఎమర్జెన్సీ సిబ్బంది, వైద్యబృందాలు, ఎన్‌డిఆర్ఎఫ్ టీమ్స్ టర్కీలోని దక్షిణ ప్రాంతానికి చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్నాయి. కాగా, భూకంపం బాధితుల్లో 3,56,000 మంది గర్భిణులు ఉన్నారని, వారికి అత్యవసర వైద్యసేవలు అందచేయాల్సిన అవసరముందని ఐక్యరాజ్యసమితి లింగ, పునరుత్పత్తి ఆరోగ్య విభాగం పేర్కొంది. టర్కీలో 226,000, సిరియాలో 130,000 మంది గర్భిణిలు ఉండగా వీరిలో 38,800 మందికి వచ్చే నెలలో ప్రసవాలు జరగనున్నాయి. చాలా మంది సహాయక శిబిరాల్లో ఆశ్రయం పొందుతున్నారు. ఓ వైపు శీతల వాతావరణం, మరోవైపు సరైన ఆహారం, తాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నారు.

## బైడెన్ ఉక్రెయిన్ టూర్‌కు సీక్రెట్ ప్లానింగ్!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 21:** ఉక్రెయిన్‌లో శీతాకాలం మంచుతెరలు మెల్లగా వీగిపోతున్నాయి. రష్యా దాడి మొదలై దాదాపు ఏడాది కావస్తోంది. హిమపాతం కారణంగా మందగించిన రష్యా దాడులు మళ్లీ ఊపందుకొంటున్నాయి. ఈ సమయంలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో ప్రత్యక్షమై అందరినీ ఆశ్చర్యానికి గురి చేశారు. రగులుతున్న యుద్ధక్షేత్రంలో అమెరికా అధ్యక్షుడు పర్యటించడం అత్యంతి రిస్క్‌తో కూడుకున్న పని. వాస్తవానికి ఈ పర్యటన వెనుక అమెరికాలోని అత్యంత సీనియర్ అధికారుల కొన్ని నెలల ప్లానింగ్ ఉంది. బైడెన్ ఉక్రెయిన్ పర్యటన శ్వేత సౌథం అత్యంత రహస్యంగా ఉంచింది. ఎందుకంటే ఆయన ప్రయాణించే మార్గంలోని గగనతలంపై నియంత్రణ వారి చేతుల్లో లేదు. దీంతో రహస్య ప్లానింగ్ ప్రకరారం బైడెన్ ప్రయాణ తేదీ దగ్గర పడేకొద్దీ సీనియర్ అధికారులు ఉక్రెయిన్ ట్రిప్ ప్లానింగ్ కొట్టిపారేస్తూ వచ్చారు. శ్వేత సౌథంలో కూడా ఆయన పర్యటన గురించి అతి తక్కువ మందికి తెలుసు. కీవ్ ప్రయాణానికి అధ్యక్షుడు జో బైడెన్ పచ్చజెండా ఊపారు. దీంతో శ్వేతసౌథం సిబ్బంది తమ ప్రణాళిక గురించి మాస్కోకు నోటిపై చేశారు. బైడెన్ పచ్చజెండా ఊపారు. దీంతో శ్వేతసౌథం సిబ్బంది తమ ప్రణాళికల గురించి మాస్కోకు నోటిపై చేశారు. బైడెన్ అక్కడున్న సమయంలో అనుకోని ఘటనలు ఏవీ చోటుచేసుకోకుండా ఈ చర్యలు తీసుకొన్నారు. దీనిపై మాస్కో స్పందన వెల్లడించేందుకు అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జాక్ సులేవాన్ నిరాకరించారు. శనివారం రాత్రి 7 గంటల సమయంలో భార్య జిల్‌తో కలిసి జోబైడెన్ వీక్ డేట్‌కు వెళ్లారు. కానీ ఆ తర్వాత 36 గంటలు ఆయన బాహ్య ప్రపంచానికి కనిపించలేదు. బైడెన్ ఉక్రెయిన్ పర్యటనకు వెళ్లేందుకు ఎప్పుడూ ఉపయోగించే ఎయిర్ ఫోర్స్ వన్ విమానానికి బదులు సాధారణంగా అమెరికా వాయుసేన ఉపయోగించే సి32లో బయల్దేరారు. ఇది ఎయిర్‌ఫోర్స్ వన్‌కు చిన్న వెర్షన్. ఆయన వెంట అతి తక్కువ మంది భద్రతా సిబ్బంది, అధికారులు, చిన్న మెడికల్ టీమ్, ఒక రిపోర్టర్, ఒక ఫొటోగ్రాఫర్ ఉన్నారు. వారి వద్ద నుంచి ఎలక్ట్రానిక్ పరికరాలను భద్రతాధికారులు స్వాధీనం చేసుకొన్నారు. విమానం జర్మనీలో రామ్‌స్టెయిన్‌లో అమెరికా సైని స్థావరానికి చేరుకుంది. అక్కడి నుంచి పోలండ్‌లోని జెసోస్ నగరానికి చేరుకుని అక్కడి నుండి ఓ రైలులో 10 గంటలపాటు ప్రయాణించి ఉక్రెయిన్‌లోని కీవ్ చేరుకున్నారు. అమెరికా అధ్యక్షుడు యుద్ధక్షేత్రాల్లో పర్యటించడం కొత్తేమీ కాదు. వారి సైనికులు ఉన్న చోట, వారు మద్దతు తెలపడం రివాజుగానే వస్తోంది. బైడెన్ ఇప్పుడు ఉక్రెయిన్‌కు వెళ్లడం కూడాదానిలో భాగంగానే చూడొచ్చు.

## వాసవిక్లబ్ సభ్యురాలు శ్రీదేవి కుటుంబానికి ఆర్థిక సహాయం

జగదాంబ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ సామాజిక భాధ్యతతో పలు సేవా కార్యక్రమాలను చేపడుతుందని, వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్, దక్షిణ నియోజకవర్గ జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు అన్నారు. వాసవిక్లబ్ సభ్యురాలు కొట్యాడ శ్రీదేవి కుటుంబానికి ఆయన వాసవి క్లబ్ తరుపున రూ.3 లక్షల 28 వేల రూపాయలను ఆర్థిక సహాయంను చెక్కుల రూపంలో అందచేసి వాసవిక్లబ్ సభ్యురాలిగా శ్రీదేవి ఎంతో సేవ చేశారని కొనియాడారు. తానుడిస్ట్రిక్ట్ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఎన్నో మంచి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. భవిష్యత్‌లో కూడా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ నుంచి మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ క్యాబినెట్ సెక్రటరీ మహేశ్వరరావు, వాసవిక్లబ్ విజన్స్ ప్రెసిడెంట్ గ్రంధి దేవి, ముక్కు శ్రీనివాసు, వివి గుప్తా, ఐఆర్‌కె ప్రసాద్, జెడ్‌సి రమేష్, పిఎస్‌టిలు, ఐపిపి కోడరు వెంకటగురుమూర్తి, కెఎన్ఆర్ చారిటబుల్‌ట్రస్ట్ చైర్‌పర్సన్ కందుల కేదార్నథ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో లక్ష కుంకుమార్చన

ఆరిలోవ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



హనుమంతవాక గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ విజయదుర్గాదేవి అమ్మవారి వార్షికోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆలయ ప్రధాన అర్యకులు మావుదూరు సంపత్ కుమర్ శర్మ పర్యవేక్షణలో వేదపండితులచే సామూహిక లక్ష కుంకుమార్చన వైభవంగా జరిగాయి. ఈ కుంకుమార్చనలకు వివిధ ప్రాంతాల నుండి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్ని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో మహా అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి ప్రసాదం స్వీకరించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం దుర్గాహోమం, సహస్ర దీపారాధన ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు.

### అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వెలగపూడి ....



విజయదుర్గాదేవి అమ్మవారి ఆలయ వార్షికోత్సవాల్లో తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఎమ్మెల్యేకు ఆలయ అధ్యక్షులు ఎస్.ఎస్.ఎన్ రాజుతో పాటు కమిటీ సభ్యులు శాలువతో సత్కరించి ఘనస్వాగతం పలికారు. వార్డు ఇంచార్జ బుడుమూరి గోవింద్, 10వ వార్డు ఇంచార్జ మద్దిల రాజశేఖర్ పాల్గొన్నారు.

## 11వ వార్డు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

ఆరిలోవ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

మార్చి 13వ తేదిన జరగనున్న పట్టభద్రులు ఎన్నికల్లో తెదేపా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వార్డు అధ్యక్షులు మగడ రాజారావు ఆద్వర్యంలో స్థానిక 11వ వారు ముస్తాఫాకాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్ళి పట్టభద్రులను కలిసి వేపాడ చిరంజీవిరావు గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో తెదేపా నాయకులు ఆబోతుల అప్పలనాయుడు, కృష్ణంరాజు, కాలేశా, వెంకటేశ్వరరావు, నింగబోతు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్ధిగా సమయంని గెలిపించాలి

### మాజీ సిబిఐ జెడి లక్ష్మీనారాయణ వెల్లడి

విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా విద్యార్థి నాయకుడు, ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సమయం హేమంత్‌కుమార్‌ని గెలిపించి సమాజంలో మార్పు తేవాలని మాజీ సిబిఐ జెడి వివి లక్ష్మీనారాయణ ఉత్తరాంధ్ర పట్టబద్రులకు విజ్ఞప్తి చేశారు. ఆయన చేసిన పోరాటాలను గుర్తించి తప్పకుండా పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఒక ఓటు సయయం హేమంత్‌కుమార్‌కి వేయాలని జేడీ ఉత్తరాంధ్ర పట్టభద్రులకు పిలుపునిచ్చారు.

## వృద్ధుడు అదృశ్యం

ఆరిలోవ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



తన తండ్రి కనిపించడం లేదని కొడుకు ఆరిలోవ పోలీసుకు పిర్యాధి చేశాడు. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు శ్రీకృష్ణాపురం, ఎస్ఎస్ఎన్ నగర్‌లో నివాసముంటున్న మూర్తి అప్పారావు ఆర్‌టీసీ డ్రైవరుగా ఉద్యోగం చేస్తున్నాడు. కొన్నిళ్ళుగా అతని ఆరోగ్య బాగోపోవడంతో అప్పారావు తండ్రి మూర్తి పరిదేశి కొడుకును చూసేందుకు వచ్చారు. ఈనెల 13వ తేదిన ఇంటి వద్ద నుండి బయటకు వెళ్ళిన వ్యక్తి ఇంత వరకు రాకపోవడంతో అప్పరావు ఆరిలోవ పోలీసులకు పిర్యాధి చేశారు. ఎవరికైనా ఆచూకీ తెలిసినట్లేయితే ఆరిలోవ పోలీసులకు సమాచారం అందించాలని కాన్స్టేబుల్ హనిఫ్ కోరారు.

## అక్రమ టేకు కలప పట్టివేత.. వాహనాలు సీజ్



ఎటపాక ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని మాధవరావు పేట వద్ద ఏపీ 07 డిడి 8641 నెంబర్ గల ఇండికా కారులో టాటా మ్యాజిక్‌లో అక్రమంగా తరలిస్తున్న టేకు కలపను పట్టుకున్నట్లు నెల్లిపాక రేంజ్ అధికారి బి.కొండలరావు మంగళవారం తెలిపారు. కారులో ఇరవై వేల విలువ గల మూడు టేకు దిమ్మలను టాటా మ్యాజిక్‌లో యాభై వేలు విలువ గల ఐదు టేకు దిమ్మెలను అక్రమంగా రవాణా చేస్తుండగా ఫారెస్ట్ అధికారులు డిఆర్ఓ. నరసింహ రెడ్డి, డిఆర్ఓ కవిరాజు తమ సిబ్బందితో పట్టుకున్నారు. అక్రమ కలప పట్టుకున్న వారిలో మూర్తి ఎఫ్.బి..ఓ అలాగే స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది ఉన్నారు.

## రెవ డా.పాల్ రాజ్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

### విదేశాల్లో స్థిరపడ్డ కళాశాల విద్యార్థులు -మెరుగైన సాంకేతిక విద్యను అందించడమే కళాశాల లక్ష్యం



ఎటపాక, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని లక్ష్మి దేవి పేట గ్రామంలో ఉన్న రెవ డా పాల్ రాజ్ ఇంజినీరింగ్ కళాశాల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని భద్రాచలం లక్ష్మీదేవి పేట గ్రామంలో 1997లో స్థాపించబడింది. స్వర్గీయ రెవ.డా.సతీష్ పాల్ రాజ్ ఏజెన్సీ ప్రాంతంలోని పేద విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించడానికి, తద్వారా అణగారిన వర్గాల అభివృద్ధికి దోహదపడేందుకు భద్రాచలంలోని టెంపుల్ టౌన్‌లో 1997లో కళాశాలను స్థాపించారు. అతని దాతృత్వం, మిషనరీ ఉత్సాహం ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రైవేట్ సెక్టార్‌లో మొట్టమొదటి ఇంజనీరింగ్ కళాశాలగా అద్భుతమైన మౌలిక సదుపాయాలతో నాణ్యమైన విద్యతో కూడిన ఇంజనీరింగ్ ఇనిస్టిట్యూట్‌ను స్థాపించడంలో అతని దృష్టిని పూర్తి చేసింది. గోదావరి నది ఒడ్డున ప్రశాంతమైన వాతావరణంలో కళాశాల ఉన్న ప్రదేశం విద్యాభ్యాసానికి అనువైన ప్రదేశంగా మారింది. ఏజెన్సీలో విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించాలనే లక్ష్యంతో పాల్ రాజ్ ఇంజినీరింగ్ కళాశాలను స్థాపించారు. తక్కువ ఫీజ్‌తో విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తున్న ఏకైక కళాశాల పాల్ రాజ్ కళాశాల నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్నారు. పాల్ ఇంజినీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్, బిటెక్, ఎంటెక్ కోర్సులను తక్కువ ఫీజ్‌లకు మెరుగైన విద్యను అందిస్తున్నారు. ఇంజినీరింగ్ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు హాస్టల్ వసతి ఉంది. పాల్ రాజ్ కళాశాలలో ఇప్పటి వరకు 25 వేల మంది విద్యార్థులు ఇంజినీరింగ్ విద్యను పూర్తి చేశారు. వారిలో ఎంతో మంది ఉన్నత స్థానంలో ఉన్నారు.

## మాతృభాష తెలుగుకు ప్రాధాన్యత ఇవ్వాలి : డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్



యలమంచిలి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

తమ మాతృభాష బెంగాలీని అధికార భాషగా గుర్తింపచేయాలనే క్రమంలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల త్యాగాన్ని గుర్తిస్తూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాన్ని నిర్వహించాలని యునెస్కో చేసిన సూచనను అనుసరించి 2000వ సంవత్సరం ఫిబ్రవరి 21న మాతృభాషా దినోత్సవాలను ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారని కాబట్టి ఆ స్ఫూర్తిని గ్రహించి మాతృభాష తెలుగుకు ప్రాధాన్యత నివ్వాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.చంద్రశేఖర్ అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా మంగళవారం కళాశాల తెలుగు విభాగం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ డా.చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అనేక భాషలు మాతృ భాషలుగా మారుతున్నాయని ఈ క్రమం నుంచి ఆయా భాషలను రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. యునెస్కో మాతృ భాషలుగా మారబోయే భాషలలో భారతదేశంలో తెలుగు కూడా ఉందని కాబట్టి దానికి తగిన పరిరక్షణ చర్యలు తీసుకోవాలని కోరిందని ఫలితంగా అనేక సంస్థలు ప్రభుత్వాలు తెలుగు భాషపై ప్రజా చైతన్యాన్ని తీసుకువచ్చే కార్యక్రమాలు చేస్తున్నారని విద్యార్థులందరూ ఈ కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్లిన నాడు తెలుగు భాష అమృత భాషగా చిరంజీవిగా ఉంటుందని అందుకోసం విద్యార్థులు ప్రయత్నించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆర్.రామారావు అధ్యాపకులు జగ్గారావు చంద్రమౌళి విజయ ప్రతాప్ సత్యన్నారాయణలు విద్యార్థులకు తెలుగు భాష గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యాస వక్తృత్వ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో రూ.2 కోట్లు గోల్‌మాల్ : చింతపల్లి జడ్పిటిసి బాలయ్య



చింతపల్లి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చింతపల్లి మండలంలో నేమ్ బోర్డుల కొరకు మంజూరు అయిన సుమారు రూ.2 కోట్ల నిధులు గోల్ మాల్ అయ్యాయని జెడ్పిటిసి సభ్యులు పోతురాజు బాలయ్య పడాల్ ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ పథకం ద్వారా మండలంలోని 17 పంచాయితీల్లో గత మూడేళ్ళుగా 2020–21, 2021–22, 2022–23 సంవత్సరాలకు సంబంధించి జిపి, జిజిఐ అకౌంట్లు నుండి సుమారు రూ.2 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని అయితే నేమ్ బోర్డులు ఏర్పాటు చేయవలసిన ఉపాధి హామీ నిర్మాణ ప్రాంతాల్లో ఎక్కడ బోర్డులు ఏర్పాటు చేసిన దాఖలాలు లేవన్నారు. అక్కడక్కడ బోర్డులు పడవేశారే తప్ప పూర్తి స్థాయిలో బోర్డులు ఏర్పాటు చేయలేదన్నారు. ఈవిషయంపై ప్రజాప్రతి నిధులు టెక్నికల్ అసిస్టెంట్లను అడిగితే మీకు చెప్పవలసిన అవసరంలేదని సమాధానం చెబుతున్నారని ప్రజాప్రతినిధులు తమ దృష్టికి తీసుకు వచ్చారన్నారు. అంతేగాక ఈ అవకతవకల విషయంపై సమాచార హక్కు చట్టంక్రింద గత ఏడాది నవంబర్ 9న ధరఖాస్తు చేయడం జరిగిందని అయితే నేటి వరకు తనకు ఏ విధమైన సమాచారం ఇవ్వలేదని అన్నారు. గతంలో ఇదే తరహాలో మండల కుంభకోణం జరిగిందని అలాగే ఇప్పుడు అదే తరహాలో నేమ్ బోర్డుల విషయంలో అవకతవకలు జరిగాయని ఈ విషయాన్ని కలెక్టర్, పిఓ దృష్టికి తీసుకువెళతానని జెడ్పిటిసి సభ్యులు బాలయ్య పడాల్ చెప్పారు.

## కారు ఢీకొని ద్విచక్ర వాహన దారునికి గాయాలు



చింతపల్లి ఫిబ్రవరి21 ప్రభాతవార్త

చింతపల్లిలో కారు, ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో ద్విచక్ర వాహన దారునికి తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటనపై అందిన సమాచారం మేరకు మండలంలోని చౌడుపల్లి గ్రామానికి చెందిన కోరాబు రాహుల్ ద్విచక్రంపై చింతపల్లి నుండి చౌడుపల్లి వెళ్తుండగా కాఫీ బోర్డు కార్యాలయం ఎదుట అటుగా వస్తున్న చింతపల్లి కి చెందిన కారు బలంగా ఢీకొట్టింది ఈసంఘటనలో రాహుల్ కారు కింద పడిపోయాడు. దీంతో అక్కడే వున్న కొంతమంది యువకులు అదే కారులో హుటాహుటిన స్థానిక ఏరియా ఆస్పత్రికి తీసుకురాగా స్థానిక వైద్యాధికారి లావణ్య బాధితునికి ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సీతంరాజు విజయానికి కృషి చేయండి



చోడవరం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజక వర్గం నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించే కీలక బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని ప్రభుత్వ విప్ శ్రీ కరణం ధర్మశ్రీ చెప్పారు. ఈ మేరకు మంగళవారం రావికమతంలో మండల కన్వీనర్ కంచిపాటి జగ్గారావు క్యాంపు కార్యాలయంలో రావికమతం, రోలుగుంట, బుచ్చయ్యపేట మండలాలకు చెందిన గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ప్రజారంజక పాలన సాగుతుందన్నారు. ఈ నేపథ్యంలో పార్టీ సిద్ధాంతాలను, జగన్మోహన్ రెడ్డి ఆశయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు గృహసారథులను, సచివాలయ కన్వీనర్లను ఏర్పాటు చేశామన్నారు. వారిని సమన్వయం చేసుకుంటూ త్వరలో జరగనున్న శాసనమండలి ఎన్నికలలో వైసిపి బలపరిచిన అభ్యర్థిని గెలిపించే బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఇంటింటికి వెళ్లి పట్టభద్రుల ఓటర్లను గుర్తించి వైఎస్ఆర్సిపి బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపునకు వారిలో అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్రంలో అవినీతి రహిత పాలన సాగుతుందన్నారు. సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి తద్వారా అర్హులను గుర్తించి పథకాలను ప్రతి ఒక్కరికి అందించే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు చెప్పారు. పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలో అభ్యర్థి గెలుపుకై పార్టీ ప్రతిష్టాత్మకంగా స్వీకరించిందని అన్నారు. కాబట్టి గెలుపు బాధ్యతను వైసిపి శ్రేణులపై ఉంచిందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమం, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో నాటి పరిస్థితి, నేటి పరిస్థితిని ప్రజలు బేరీజు వేసుకుంటున్నారన్నారు. 2024లో వైసిపి గెలవడం చారిత్రక అవసరమని అన్నారు. మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి పదవి చేపట్టి రాష్ట్ర భవిష్యత్తును ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దగలరని ఆశ భావాన్ని వ్యక్తం చేశారు. 2024 లో జరిగే సార్వత్ర సార్వత్రిక ఎన్నికలకు ఇప్పుడు జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు సెమీఫైనల్ లాంటివని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేసి సీతంరాజు సుధాకర్ గెలుపుకి కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాలకు చెందిన వైఎస్ఆర్సిపి టాస్క్ ఫోర్స్ ప్రతినిధులు హాజరయ్యారు.

## ముకుందపురంలో పొలంబడి



మాడుగుల ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మాడుగుల మండలం ముకుందపురం గ్రామంలో మంగళవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ పొలంబడి కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎడిషనల్ డీపీఎం ఆర్‌వి స్వామి నాయుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రైతులు ప్రతి వారం గ్రూపులుగా ఏర్పడి పొలం నాలుగు వైపులా పరిశీలించి పొలంలో వచ్చే పురుగులు తెగుళ్లను గుర్తించి చాట్లుపై పొలంలో గుర్తించిన సమస్యను చర్చించుకుని దానికి పరిష్కార మార్గాలను తెలుసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. మినుము పంట కోతకు వచ్చిందని గుర్తించి పంట కోత ప్రయోగం ఏ విధంగా చేయాలనేది మాస్టర్ ట్రైనర్ కే రాము వివరించారు. అలాగే పంటల్లో వచ్చే పురుగులు తెగులు గురించి వివరించడం జరిగింది. పంట తీసిన తర్వాత భూమి ఖాళీగా ఉండకుండా 365 రోజులు కప్పి ఉంచేలా ఫ్రీ మాన్ సోన్ డ్రై సోయింగ్ 30 రకాల విత్తనాలను జల్లుకోవాలనీ, ఈ విధంగా జల్లుకోవటం వలన భూమిలో తేమ ఉంటుందని సారవంతం వస్తుందనీ సూక్ష్మ జీవులు వృద్ధి చెందుతాయనీ డిపిఎం వివరించారు. అలాగే మొక్కలకు వివిధ రకాల పోషకాలు అందుతాయనీ, దిగుబడి పెరుగుతుందనీ, సూర్య రష్మీ నేరుగా భూమి మీద పడకుండా ఉంటుందన్నారు. ఈ విధంగా వేసుకోవడం వలన ఖరీఫ్ సీజన్‌లో వరి వేసే ముందు దమ్ములో కలిపి దున్నితే ఎరువులు వేయవలసిన అవసరం ఉండదన్నారు. ఖర్చు కూడా తగ్గుతుందని అడిషనల్ డిపిఎం స్వామి నాయుడు వివరించారు. మాస్టర్ ట్రైనర్ కే రాము, ఎల్1లు గండి శ్రీనివాసరావు, చిన్నమ నాయుడు, రైతు శ్రీనాథ్ నరసింహారావు, ఎల్2లు, ఎల్3లు, ఎస్‌హెచ్‌జి లీడర్స్, ఈవైపి రైతులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ల నియామకం



చోడవరం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

ప్రభుత్వ విప్, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ కొత్తగా కొంతమందిని ఎమ్మెల్యే ప్రోగ్రాం కో-ఆర్డినేటర్లుగా నియమించారు. వారిలో మూడెడ్ల సుధీర్ (బెన్నవోలు), పిల్లల గోవింద్ (వెంకన్న పాలెం), తెలుగుచర్ల మహేష్ (శీమనాపల్లి), నంబరు శ్రీను (ఎం.కొత్తపల్లి), తనకాల నాయుడు (అంబేరుపురం), ఆకాష్ (సింహాద్రిపురం), బొగ్గు చందు (చోడవరం), ఓరుగంటి గణేష్ (చోడవరం), గుమ్ముడు సాయి (నరసయ్య పేట) బుజ్జి (లక్కవరం) ఉన్నారు.

## ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నిక పర్యవేక్షణ కమిటీలో పైలా



మాడుగుల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తెలుగుదేశం పార్టీ అధిష్టానం ప్రచారం, ఎన్నిక పర్యవేక్షణకు ప్రత్యేక కమిటీని నియమించింది. అందులో మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావుకు చోటు కల్పించింది. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా టిడిపి తరుపున పోటీ చేస్తున్న వేపాడ చిరంజీవి రావు గెలుపునకు ఆరుగురు నేతలతో కమిటీని నియమించింది. కమిటీలో మాజీ మంత్రులు బండారు సత్యనారాయణ మూర్తి, కొండ్రు మురళి, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, మాజీ ఎమ్మెల్సీ ద్వారపు రెడ్డి జగదీష్, మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు, ఎ.ఎస్.రామ కృష్ణలతో పర్యవేక్షణ కమిటీని అధిష్టానం నియమించింది. ఆరు జిల్లాల పరిధిలో సీనియర్ నేతలను, ఇన్‌చార్జిలను, నాయకులను సమన్వయపరుస్తూ టిడిపి ఎమ్మెల్సీ స్థానం గెలుపొందే లక్ష్యంగా ఈ కమిటీ పనిచేస్తుంది. స్థానికంగా ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడం, ప్రచార సరళిని గమనిస్తూ ఉత్తరాంధ్ర నియోజకవర్గ స్థాయిలో నాయకత్వాన్ని క్రియాశీలకం చేయడం వంటి బాధ్యతలను ఈ కమిటీకి అప్పగించారు. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ పర్యవేక్షణ కమిటీలో తనకు ప్రాతినిధ్యం ఇవ్వడంపై పైలా ప్రసాదరావు కృతజ్ఞతలు తెలుపుతూ అధిష్టానం అప్పగించిన బాధ్యతను నిర్వర్తించడంలో చిత్తశుద్ధితో పని చేస్తానని, టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు గెలుపునకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని చెప్పారు.

## డిటిసి రాజారత్నంకు డాక్టరేట్



మాధవధార, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

డిటిసి రాజారత్నంకు డాక్టరేట్ లభించింది. రోడ్ యాక్సిడెంట్ సామాజిక సమస్య (విత్ ఎంఫాసిస్ ఆన్ రోడ్ సేఫ్టీ మేనేజ్‌మెంట్) ఏ సోషియాలాజికల్ స్టడీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అనే అంశంపై ప్రొ.జి.సత్య నారాయణ ఆధ్వర్యంలో పరిశోధనకు గాను డిపార్టుమెంట్ ఆఫ్ సోషియాలజీ, ఉస్మానియా విశ్వవిద్యాల యం నుంచి పిహెచ్‌డి లభించింది. ప్రతీ ఏడాది 5లక్షలకు పైగా రహదారి ప్రమాదాలలో, 1.50 లక్షల మందికి పైగా వాహన దారులు మరణిస్తున్నారు. రహదారి ప్రమాదాలలో మరణించిన వారికి దీనిని అంకితం ఇస్తున్నానని తెలిపారు. రహదారి ప్రమాదాలను తగ్గించడానికి ప్రతీ ఒక్కరూ రవాణా శాఖకు సహకరించాలని ఉప రవాణా కమిషనర్ రాజారత్నం కోరారు.

## ఎమ్మెల్సీ ఎన్నికకు వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా సీతంరాజు సుధాకర్



గొలుగొండ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా సీతంరాజు సుధాకర్‌కి మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని చీడి గుమ్మల్లో గ్రాడ్యుయేట్స్‌తో సమావేశమైన జడ్పిటిసి గిరిబాబు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యకు ప్రాధాన్యత ఇస్తూ విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులను, సంస్కరణలను తీసుకొచ్చిన ముఖ్యమంత్రి పరిపాలనకు మద్దతుగా అందరూ ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్‌ని గెలిపించుకోవడం విద్యావంతుల బాధ్యత అని తెలిపారు.

## 3వ వార్డులో చురుకుగా సాగుతున్న ఎలక్ట్రికల్ పనులు



భీమునిపట్నం,ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

భీమిలి జోన్ 3వ వార్డులో పలు ఏరియాలో విద్యుత్ అధికారులు కొత్త లైన్స్, కొత్త స్తంభాలు మార్చిన సందర్భంగా స్థానిక ప్రజల తరపున తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు స్థానిక శాసన సభ్యులు అవంతి శ్రీని వాసరావుకి, విద్యుత్ అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఎప్పటినుండో వివిధ వీధులలో శిధిలమైన విద్యుత్ స్తంభాలు, ఎప్పటి కప్పుడు తెగిన వైర్లతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నా రు. పలు సందర్భాల్లో కరెంటు లేని రోజుల్లో కూడా ప్రజలు నానా అవస్థలు పడ్డారని అన్నారు. ఈ విషయమై అనేకసార్లు విద్యుత్ అధి కారులతో మాట్లాడామని, ఇన్నాళ్లకు మోక్షం లభించిందని గంటా నూకరాజు చెప్పారు. ఏదేమైనా కొత్తగా వేసిన విద్యుత్ పరికరాలతో ఇక స్థానిక సమస్యలు పరిష్కారం అయినట్లేనని అన్నారు.

## మొబైల్ లాక్కొని పారిపోయిన దొంగలు

భీమునిపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

భీమిలీ డైరెక్ట్ లైన్ రూట్‌లో బొడ్డపాలెం, దొరతోట మధ్యలో బైక్ మీద వస్తున్న జె.వి.అగ్రహారం వాస్తవ్యులు కోడ బాబురావును, ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు బైక్ మీద ఫాలో అవుతూ మీ బ్యాక్ వీల్ ఊగుతుందని నట్ లూజ్ అయినట్టు ఉందని అనగానే బండి ఆపి వీల్ చూస్తుండగా షర్ట్ పాకెట్‌లో ఉన్న మొబైల్ లాక్కొని బైక్ మీద పారిపోయారు. వీళ్ళు ఇద్దరు హెల్మెట్లు పెట్టుకొని వచ్చారని వెంటనే బాబూరావు భీమిలి పోలీసులకి ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కులవృత్తిదారులకు ఆర్థిక వనరులు కల్పిస్తున్నాం

పద్మనాభం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పరిధిలో ఉన్న తెలుకుల కుల బంధువులలో కులవృత్తి చేసుకోవడానికి ముందుకు వచ్చే వారందరికీ ఆర్థిక వనరులను కల్పిస్తున్నామని విశాఖ నగర మాజీ డిప్యూటీ మేయర్, అఖిల గాండ్ల తెలుకుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దాడి సత్యనారాయణ స్పష్టం చేశారు. మంగళవారం పద్మనాభ మండలం ఇసుకల పాలెంలో తెలుకుల కులవృత్తి అయిన నల్ల నువ్వుల నుండి తెల్ల నువ్వుల పప్పు తయారీ, నువ్వుల పప్పు నుండి నువ్వుల నూనె తయారు చేసే యూనిట్‌ను సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన తెలుకుల కుటుంబాల సమావేశంలో ఆయన మాట్లాడారు. కనుమరుగవుతున్న కులవృత్తిని తిరిగి పూర్వవైభవాన్ని తీసుకొని వచ్చి కుల వృత్తిదారులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలాగా కృషి చేస్తున్నామన్నారు అందుకుగాను పీఎంఈజీపి పథకం ద్వారా పది లక్షల రూపాయల నుండి పాతిక లక్షల రూపాయల వరకు బ్యాంకు లోన్ మంజూరు చేస్తున్నామన్నారు. ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కల్లేపల్లి కూర్మనాథ్ మిషనరీ మోటార్లను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిటీ సంఘం ప్రధాన కార్యదర్శి జామీ అప్పలరాజు పద్మనాభం మండలం ప్రధాన కార్యదర్శి అలమండ అప్పారావులు పాల్గొన్నారు.

## భీమిలి సిపిఎం పార్టీ జోన్ కమిటీ ఆధ్వర్యంలో రెడ్ బుక్ డే



భీమునిపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

భీమిలి సి.పి.ఎం. పార్టీ జోన్ కమిటీ ఆధ్వర్యంలో రెడ్ బుక్ డే సందర్భంగా స్టడీ సర్కిల్ జరిగింది. మహాకవి శ్రీశ్రీ రచించిన మహాప్రస్థానం అనే బుక్ చదవడం, చదివించారు. ఈ కార్యక్రమంలో జోన్ కార్యదర్శి సిపిఎం పార్టీ కార్యదర్శి ఆర్‌ఎస్‌ఎన్ మూర్తి మాట్లాడుతూ శ్రీశ్రీ అభ్యుదయ రచనలు నేటి యువతకి మార్గదర్శకంగా ఉండేవని ఆయన అభ్యుదయ రచనలు ప్రజలని మంచి మార్గంలో నడిపించే విధంగా ఉండేవని, నేటి యువతకు కూడా శ్రీశ్రీ రచనలు ఎంతో అవసరమని శ్రీశ్రీ రచించిన ప్రతి పుస్తకం నేటి యువత చదివి, చదివించాలని ఈ దేశాన్ని మంచి మార్గంలో నడిపించే విధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రవ్వ నర్సింగరావు, ఎస్.అప్పలనాయుడు, కే.నాగరాణి, భాగంలక్ష్మి, అన్నా బత్తుల నర్సింగరావు, కే.రాము, వెంకట్ పవన్, బాబాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాతృభాష దినోత్సవ వేడుకలు

భీమునిపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

ఒకటవ వార్డు, జివిఎంసి ప్రాథమిక పాఠశాల బంగ్లామెట్ట నందు ప్రధానోపాధ్యాయులు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. పద్యాలు, కవితలు, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి ఉపాధ్యాయులు చేతుల మీదుగా బహుమతులు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. పద్య పోటీలలో గోపి శ్వేతాశ్రీ, తెలుగు కవిత పోటీలలో సోము వర్షిణి, వ్యాసరచన పోటీలలో సోము వరుణ్ సందేశ్ ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు. 1999 ఫిబ్రవరి 21న యునిస్కో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవంగా ప్రకటించిందని విద్యార్థులకు తెలియజేశారు. అప్పటినుండి 2000 ఫిబ్రవరి 21 నుండి ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు నిర్వహించుకుంటున్నారని తెలిపారు. మాతృభాషకై త్యాగం చేసి అమరులైన ప్రతి ఒక్కరిని స్మరించుకున్నారు. ఉపాధ్యాయులు బుగత మల్లిక, పిన్నింటి నాగమణి పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఊడికల మానసాదేవి పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖ అధికారి లక్ష్మీపురం పాఠశాల ఆకస్మిక సందర్శన

భీమునిపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



జిల్లా విద్యాశాఖ అధికారిణి ఎల్.చంద్రకళ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, లక్ష్మీపురంను ఆకస్మికంగా సందర్శించారు. ఆరు నుండి పదవ తరగతి విద్యార్థుల ప్రగతిని పరీక్షించారు. వెనుకబడిన విద్యా ర్థులకు ప్రత్యేక బోధనా పద్ధతుల ద్వారా ప్రత్యేక తరగతులు నిర్వహించమని సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు సబ్జెక్టు వారీగా సమీక్షలు జరిపి ప్రత్యేక శ్రద్ధ వహించి శతశాతం ఉత్తీర్ణత సాధించాలని ఆదేశించారు. ఎనిమిదవ తరగతి విద్యార్థులు సంబంధిత ఉపాధ్యాయులు ట్యాబ్ నందు బైజుస్ కంటెంట్ ఎక్కువగా ఉపయోగించాలని సూచించారు. 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించాలని దిశానిర్దేశం చేశారు. పాఠశాల తనిఖీలో డిఇఓతో పాటు భీమిలి డైట్ ప్రిన్సిపాల్ యు.మాణిక్యంనాయుడు పాల్గొన్నారు.

## మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో నూతన కమిటీలు



పద్మనాభం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలుగు రాష్ట్రాల్లో పాత కమిటీలు అన్నీ పూర్తిగా రద్దుచేసి కొత్త కమిటీలు అన్ని జిల్లాల్లో వేయడం జరిగినదని విశాఖపట్నం జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఎం.రమణ తెలిపారు. ముందుగా పద్మనాభం మండలం రెడ్డిపల్లి గ్రామపంచాయితీలో అంబేద్కర్ విగ్రహానికి పూలదండని వేసి అంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గం స్థాయిలో నూతన కమిటీలు ఎన్నిక జరిగినదని ఈ ఎన్నికల్లో భీమిలి నియోజకవర్గానికి ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జిగా మొలపర్తి పైడ్రాజును, పద్మనాభ మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా కడితి ఈశ్వరరావును, పద్మనాభం మండలం ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులుగా దేవరాపల్లి అప్పలరాజును, ఆనందపురం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా ఎం.అప్పారావును, ఉపాధ్యక్షులుగా ఎల్.పైడ్రాజును, భీమిలి నియోజకవర్గం ప్రచార కార్యదర్శిగా ములపర్తి శంకరును, గ్రామ కమిటీల మెంబర్స్‌గా అనంతవరం గ్రామానికి కే.రామును, గ్రామ ఉపాధ్యక్షులుగా జామి గోవిందరావును, గంధవరం గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కింతాడ సింహాచలం, ఉపాధ్యక్షులుగా కొత్తల ముత్యాలు విలాస్కాన్‌పాలెం గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా కడితి ముత్యాలు, కృష్ణాపురం గ్రామ ఎంఆర్పిఎస్ అధ్యక్షులుగా మలపర్తి ఎర్రిబాబు ఎన్నికైనట్లు తెలిపారు. ఇకనుండి పాత కమిటీలు పూర్తిగా నూతన నూతన కమిటీల ద్వారా నియోజకవర్గంలో ఎమ్మార్పీఎస్ కార్యక్రమాలు జరుగుతాయని తెలుపుతూ ఎన్నికైన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నుండి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన వెల్నెస్ కేంద్రాల కన్సల్టెంట్ ప్రతినిధి

ఆనందపురం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య వెల్నెస్ కేంద్రాల కన్సల్టెంట్ ప్రతినిధి శాంతి సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళ శిశు సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలు అమలవుతున్న విధానాన్ని పరిశీలించారు. గర్భిణులకి రక్త పరీక్షలు చేసే విధానాన్ని పరిశీలించారు. ఆనందపురం గ్రామంలో గర్భిణులకు రక్త పరీక్షలు చేసే విధానం తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా ఆరోగ్య అధికారిణి ఉమావతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి కె.శైలజ, డా.నళిని పాల్గొన్నారు.

## ఏక్యూజె ఆధ్వర్యంలో ఉన్నత విద్యపై అవగాహనా సదస్సు



ఆనందపురం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

ఆనందపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.చిట్టిబాబు సహకారంతో ఉన్నత విద్యలు అభ్యసించుటకు అవగాహన కల్పిస్తూ ఎ.క్యూ.జె. కళాశాల బృందం డా.పి.సుధారాణి (డైరెక్టర్), ఎల్.గోవిందరావు, డి.రవిప్రకాష్ ఉన్నత విద్య అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎ.క్యూ.జె.బృందం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులందరు ఉత్సాహంతో వారి ప్రతిభను చాటుకున్నారు. పోటీ అనంతరం ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు.

## తగరపువలస జంక్షన్‌లో కాలువ కప్పి రోడ్డుకి నిర్మాణం

భీమునిపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

తగరపువలస జంక్షన్‌లో వైశ్యరాజు జ్యుయలర్స్ కాలువ కప్పి రోడ్డు పైకి నిర్మించడం ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది. కాలువ కప్పి వేయడంతో ప్రధాన కాలువ శుభ్రం చేసుకునే అవకాశం జీవీఎంసీకి లేకుండా కాలువ కప్పి నిర్మించారు. ఇదే తగరపువలస మెయిన్ రోడ్డులో దుకాణాలు కాలువలు దాటి వచ్చి నిర్మాణాలు చేశారు. 65 అడుగుల తగరపువలస జంక్షన్ మెయిన్ రోడ్డు 40 అడుగులకు కుదించకు పోయింది. ఇటువంటి వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుచున్నారు.

## నేడు చంద్రంపాలెం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

పోలాకి శ్రీనివాసురావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, ఆపరేషన్, జోన్–3, విశాఖపట్నం సూచనల మేరకు 22న బుధవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు 11కెవి వుడా కాలనీ ఫీడర్‌పై మరమ్మత్తుల నిమిత్తం ఎన్‌జీఓ కాలనీ, చంద్రంపాలెం, సుద్ద గెడ్డ ఏరియా, వాంబే కాలనీ, పోర్ట్ కాలనీ, శ్రీనివాస్‌నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎ.పి.ఈ.పి.డి.సి.ఎల్ ఆపరేషన్ ఏఇఇ ఎస్.వి.ఎస్.రామమూర్తి తెలిపారు.

## అమ్మవారి వ్యాధులతో మంచాన పడ్డ గిరిజనులు

హుకుంపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



హుకుంపేట మండలం దిగుడుపుట్టు గ్రామంలో అమ్మవారి (చికెన్ ఫాక్స్) వ్యాధులతో పలువురు గిరిజనులు మంచాన పడ్డారు. ఈ గ్రామానికి చెందిన పంతాల కొండబాబు(27) కుర్ర రేష్మి ఏడు గొల్లెలు వరప్రసాద్ (10) కొర్ర జగన్(13) గడ్డంజ రాహుల్(2) సాంగుల జాలకమ్మ (25) బోండా హర్షవర్ధన్ (5) గడ్డంగి మధుసూదన్ (6) గడ్డంగి శివ సోమని (3) గతవారం రోజులుగా వ్యాధులతో బాధపడుతున్నారు. గ్రామంలో వైద్య సిబ్బంది పర్యటించి చికిత్సలు అందిస్తున్నప్పటికీ ఈ వ్యాధి తగ్గుముఖం పట్టడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ వ్యాధికి గురైన గిరిజనులు అందరితో కలివిడిగా తిరుగుతుండడం వల్ల వ్యాధి ఉధృతమయ్యే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన చెందుతున్నారు. కావున గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించినట్లయితే వ్యాధులు తగ్గుముఖం పట్టవచ్చునని గ్రామస్తులు కోరుతున్నారు.



# వార్త



## సామాజిక న్యాయానికి ప్రతిరూపం సీఎం జగన్

### మండలిలో బీసీ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పెద్దపీట : ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

జగన్మోహన్‌రెడ్డి సమాజిక న్యాయానికి ప్రతిరూపమని ఇటీవల ప్రకటించిన ఎమ్మెల్సీ అభ్యర్థుల జాబితాలో బీసీ, ఎస్టీ,ఎస్సీ, మైనార్టీ వర్గాలకు ఆయన పెద్దపీట వేశారని 18 స్థానాలు కేటాయించి తన అభిమానాన్ని చాటుకున్నారని రాజ్యసభ సభ్యులు వైకాపా మిగతా 5లో





విశాఖ విచ్చేసిన వైఎస్ఆర్‌సీపీ రీజినల్ కో-ఆర్డినేటర్, టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి మంగళవారం విశాఖ రైల్వేస్టేషన్‌లో స్వాగతం పలికిన యలమంచిలి నియోజకవర్గ పరిశీలకులు, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం (ప్రభాతవార్త, విశాఖపట్నం)

## ఇక ఏటా అంతర్జాతీయ తెలుగు భాషోత్సవాలు

### - ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రసాదరెడ్డి- రెండు రోజుల తెలుగు భాషోత్సవాలు ప్రారంభం

విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా రెండు రోజుల తెలుగు భాషోత్సవాలు మంగళవారం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రారంభమయ్యాయి. ఆంధ్ర విశ్వవిద్యాలయం, సమైక్య భారతి సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో తెలుగు ప్రాశస్త్యాన్ని చాటిచెప్పారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం





విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ పివిజిడి ప్రసాదరెడ్డి మాట్లాడుతూ ఈ ఉత్సవాలు ఇంత పెద్దఎత్తున నిర్వహించడానికి దారి తీసిన నేపథ్యాన్ని వివరించారు. మాతృ భాషా దినోత్సవాలను ప్రతి సంవత్సరం అందరూ ఎంతో కొంత నిర్వహించినా విశ్వవిద్యాలయ స్థాయిలో ఇంత భారీగా నిర్వహించడం ఇదే ప్రథమమని పేర్కొన్నారు. ఈ ఉత్సవాలు ప్రారంభించిన టిఎల్ఎన్ సభా మందిరానికి ఎంతో విశిష్టమైన చరిత్ర ఉన్నదనీ, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి అసెంబ్లీ సమావేశం ఈ హాలులోనే జరిగిందని, అటువంటి ఘనమైన చరిత్ర కలిగిన ప్రదేశంలో అంతర్జాతీయ తెలుగు ఉత్సవాలు మరింత ఘనంగా జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తున్నదనీ పేర్కొన్నారు. తెలుగు వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా ఉత్సవాలను నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు. ఈ ఉత్సవాలను ఇక ప్రతి ఏటా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రచురించిన ప్రత్యేక సంచికను ప్రసాదరెడ్డి ఆవిష్కరించారు. విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధిపతి జర్రా అప్పారావు అతిథులను పరిచయం చేసి ఆంధ్ర విశ్వవిద్యాలయం తొమ్మిదిన్నర దశాబ్దాలుగా తెలుగు భాషాభివృద్ధికి చేస్తున్న కృషిని వివరించారు. విశ్వవిద్యాలయంతో పాటు మిగతా 5లో

## గాజువాక హౌస్ కమిటీ సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యింది

### గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

గాజువాక హౌస్ కమిటీ సమస్య పూర్తిగా పరిష్కామయ్యింది. ఎన్నో ఏళ్లగా గాజువాక ప్రాంతానికి పట్టి పీడిస్తున్న 4 దశాబ్దాలుగా ఎవరూ పట్టించుకోలేదు ఇది కేవలం పెద్దలు గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, వైసీపీ గాజువాక ఇంచార్జి తిప్పల దేవన్‌వరెడ్డి కృషి ఫలితం అని చెప్పవచ్చు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిసారి తాడేపల్లి వెళ్ళినప్పుడు అంతా గాజువాక కి ఈ సమస్య ఎప్పటినుంచో ఉంది ఇది ఎలా అయినా త్వరగా క్లియర్ చేయాలి అని కోరారు. దాని ఫలితంగా ఈ జీ.ఓ నంబర్ 71 రిలీజ్ చేయడం జరిగిందని ఎమ్మెల్యే నాగిరెడ్డి కృషితో ప్రజల కళ నేటికి నెరవేరిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు గాజువాక ప్రజల తరపున తెలిపారు. సర్వే నెంబర్ మిగతా 5లో







## బోటు షికారులో గల్లంతైన యువకుల ఆచూకీ లభ్యం

- పడిపోయిన చోటే ఇద్దరి మృతదేహాలను గుర్తించిన స్కూబా డైవర్లు
- బాధిత కుటుంబాలను పరామర్శించిన విజయనిర్మల







11లో

## నగర సుందరీకరణ పనుల్లో రాజీపడేదే లేదు

### జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు



5లో

## శిశు మరణాలకు వైద్య ఆరోగ్య ఐసిడిఎస్ సిబ్బంది బాధ్యత వహించాలి

### : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్




11లో

## కంచి కామకోటి పీఠం ఆలోచనకు అనుగుణంగా నడుచుకుంటాం



సనాతన ధర్మాన్ని కొనసాగించేందుకు కృషి

రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి అమర్‌నాథ్ వెల్లడి

వార్త 11లో

## ప్రగతిపథంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం

### - ఉత్తరాంధ్ర విద్యా కుసుమం...- కోస్తా జిల్లాలకు తలమానికం...- విదేశీ విద్యార్థులకు నెలవు..

విశాఖపట్నం (ప్రభాతవార్త)

ఉత్తరాంధ్రాకే కాక మొత్తం కోస్తా జిల్లాలకు తలమానికంగా నిలిచిన విద్యా కుసుమం ఆంధ్ర విశ్వవిద్యాలయం. గత కొంతకాలంగా అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో ప్రత్యేక ఎంఓయూలు చేసు కుంటూ మిగతా11లో





## గన్నవరం టిడిపి కార్యాలయంపై దాడి అమానుషం

### - మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు



11లో

## దొంగలకు అరదండాలు

- బాయ్స్ హాస్టళ్లలో సెల్‌ఫోన్లను కాజేసిన నేరస్తుడు అరెస్ట్
- ఇళ్ల చోరీలకు పాల్పడిన దొంగలు దొరికారు
- 355 గ్రాముల బంగారం, మరో 8 లక్షల విలువ జేసీ చోరీ సొత్తు స్వాధీనం




5లో

## గన్నవరం ఘటనతో ఆంధ్రప్రజానీకానికి ఓ అభద్రతాభావం కలిగింది

### టీడీపీ మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి



విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

విశాఖ జిల్లా టీడీపీ పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీడీపీ నాయకులు మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి పాల్గొని మాట్లాడుతూ గన్నవరం ఘటనతో ఆంధ్రప్రజానీకానికి ఓ అభద్రతాభావం కలిగిందని అన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ జగన్ ఓ శాడిస్ట్, దుర్మార్గుడు అనేది తెలిసిందన్నారు. జగన్ పాలన ఇలా ఉంటుందని ప్రజలు భావించలేదని, పోలీసుల సమక్షంలో ఇలా జరగడం దారుణం అని అన్నారు. దాడి చేస్తున్న దుండగులను పోలీసులు బతిమాలుతున్నారు. మాపై కేసులు పెట్టడం ఎంత దారుణం కేసు పెట్టేందుకు వెళ్లి పట్టాభి ఏమయ్యారు అనేది పోలీసులు చెప్పాలి. ఏపీ భారత్‌లో భాగంగా హోమ్ మంత్రి అమిత్‌షా అనుకోవడం లేదా అని జగన్‌ని బర్తరఫ్ చేసి డిజిపిని సరెండర్ చేయ్యాలి అని డిమాండ్ చేశారు. రాజేంద్రనాథ్ రెడ్డి రిటైర్ అయ్యిన తరువాత మిగతా 5లో



## కన్నా టీడీపీలోకి వెళితే సున్నా!

### -లోకేష్ ఉన్నంతవరకు వైసీపీ విజయానికి డోకా లేదు

### -రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ సెటైర్

విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

కన్నా లక్ష్మీనారాయణ తెలుగుదేశం పార్టీలోకి వెళితే సున్నా అవుతారని పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఆయన మంగళవారం ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎవరు ఏ రాజకీయ పార్టీలో ఉన్నా ఇబ్బంది లేదని అయితే కన్నా టిడిపీలోకి వెళ్ళి సున్నా కాబోతున్నారని అన్నారు. ఇదే కన్నా లక్ష్మీనారాయణ గతంలో చంద్రబాబు నాయుడు మిగతా 5లో

## డ్రంక్ డ్రైవర్లకు న్యాయస్థానం వినూత్న శిక్ష

### - బీచ్ వ్యర్థాలను శుభ్రపర్చాలంటూ ఆదేశం- అమలు జరిపించిన విశాఖ ట్రాఫిక్ పోలీసులు

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

విశాఖ నగరంలో డ్రంక్ డ్రైవర్లకు న్యాయస్థానం వినూత్న శిక్ష విధించింది. మద్యం సేవించి ఆ మత్తులోనే వాహనాలు నడుపుతూ రోడ్డుకు ప్రమాదాలు కారకులుగా నిలుస్తున్న మందు బాబులపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈమేరకు డ్రంకెన్ డ్రైవ్‌లో పోలీసులకు చిక్కిన 52 మందిని బీచ్లో ఉన్న వ్యర్థాలను శుభ్రం చేయాలని ఆదేశించింది. నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఆదేశాలతో నగరంలో ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ తాగి మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న వారిపై క్రమం మిగతా5లో



## ప్రమాదం జరిగిన కుటుంబాలను పరామర్శించిన అక్కరమాని



5లో

## డోలీమోతలే దిక్కు... అయినా దక్కని చిన్నారి ప్రాణం

వార్త 11లో...



## ఘనంగా స్వయంభూ పుష్పాంజలి సేవ



11లో

## సిఐఎం చర్చిప్రాంగణంలో ఉచిత వైద్యశిబిరం

పాయకరావుపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



స్థానిక అరటికాయల మార్కెట్‌లోగల సిఐఎం చర్చి ప్రాంగణంలో దృష్టికంటిఆసుపత్రి సహకారంతోఉచితవైద్యశిబిరం నిర్వహించారు. సిఐఎం చర్చి పాస్టర్ బిషప్ ఎం డానియేలు పర్యవేక్షణలో రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లుచేసారు. కాకినాడకు చెందిన విజన్ ఎమర్జన్సీ మల్టీస్పెషల్ ఆసుపత్రి వైద్యులు వైద్య ్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం రోగులకు ఉచితంగామందులు పంపిణీచేసారు. ఈసంధర్భంగా సిఐఎం చర్చిపాస్టర్ బిషప్ డానియేలు మాట్లాడుతూవిజన్ మల్టీస్పెషల్ ఆసుపత్రి తమచర్చి ప్రాంగణంలో చర్చికి వచ్చే సభ్యులదో పాటు మిగిలిన ఎదలు అందరికీ ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీచేయడం అభినందనీయమన్నారు.నిరుపేదలకు సేవలందించేందుకు ఇదేస్థాయిలో ముందుకురావాలని పిలుపుఇచ్చారు. వైద్యపరీక్షలునిర్వహించిన డాక్టర్లు మెహంత్ మాదురి, రజని, సన్నీలను సిఐఎం చర్చిపాస్టర్, బిషప్ డానియేలుశాలువాకప్పి పూలమాలలతో సన్మానం చేసారు. ఈకార్యక్రమంలో సంఘంపెద్ద ఐఎన్‌మూర్తి, ప్రేమ్‌కుమార్,పరంజ్యోతి, జాన్‌డానియేల్, సుదర్శన్, రూత్‌గ్రేస్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో ఇంటి సామగ్రి మాయం

### ఆందోళన చెందుతున్న లబ్ధిదారులు





పాయకరావుపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

జగనన్న కోలనీలో లబ్ధిదారులు సమకూర్చుకున్న ఇంటిసామగ్రీ మాయం అవుతుంది.దీంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని పిఎల్‌పురం గ్రామంలో సుమారు 6ఎకరాలు ప్రభుత్వభూమిలో జగనన్న కాలనీ పేరుతో లేఅవుట్‌వేసి పిఎల్‌పురంగ్రామంతోపాటు పాయకరావుపేట పలుగ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ప్రభుత్వఇంటిస్థలాలను కేటాయించింది. స్థలంతో పాటు పక్కాగృహాలు కూడా లబ్ధిదారులకుకటాయించింది. దీంతో లబ్ధిదారులు ప్రభుత్వం ఇచ్చిన స్థలాలను తీసుకుని వాటిలోకొంతమందిఇంటినిర్మాణాలు కూడా ప్రారంభించారు. ప్రభుత్వం గృహనిర్మాణం కోసం ఇచ్చేసొములబ్ధిదారులకు ఏమూలకు సరిపోకపోవడంతో చాలామంది లబ్ధిదారులు ఇల్లుప్రారంభించే విషయంలో వెనుకడుగువేస్తున్నారు. కొంతమంది ధైర్యంచేసి మరీ ఇళ్ళనిర్మాణంచేపడుతున్నారు. పాయకరావుపేటకు దూరంగా పిఎల్‌పురంలోని కొండలకు దగ్గరగా ఉన్నపిఎల్‌పురం గ్రామంలో జగనన్న కోలనీలో ఇల్లునిర్మించుకునేందుకు ఈఇళ్ళకు మెటీరియల్ తరలించేందుకు లబ్ధిదారులు నానాఅవస్థలు పడుతున్నారు. ఇలా తెచ్చుకున్న మెటీరియల్‌నుదొంగలు అపహరించుకుపోతున్నారు. దీంతో లబ్ధిదారులు లభోదిబోమంటున్నారు. జగనన్నకోలనీలో ఇల్లు నిర్మించుకున్న వాళ్ళంతా నిరుపేదకుటుంబానికి చెందినవారే. వీరు ఇక్కడ ఇల్లునిర్మించుకునేటప్పుడు వేసిన మెటీరియల్‌కు కాపలా కాసేందుకుగాను వాచ్‌మన్ నియమించుకునే ఆర్థికస్తోమతు లేనటువంటి వాళ్ళే స్వయానా లబ్ధిదారులే కాపలాకాసుకుందాం అంటే రోజంతా కాలనీలో కాపలా కాసి తరువాత రోజుపొట్టకూటికోసంకూలిపనికి వెళ్ళేందుకు వారికి శరీరం సహకరించడంలేదు. దీంతో లబ్ధిదారులు తాము నిర్మించుకుంటున్న ఇళ్ళవద్ద ఉండలేక వాచ్‌మన్ పెట్టే ఆర్థికస్తోమతులేక ఇంటిసామగ్రీ సంభందితమెటీరియల్ జగనన్న కాలనీవారు నిర్మించుకుంటున్న ఇంటివద్ద వేసి ఉంచి దేవునిమీదభారం వేస్తున్నారు. ఇలాంటి నిరుపేదల సొమ్ము దోచుకోవడానికి కొంతమంది దొ ంగలకుఎలా చేతులు వస్తున్నాయో తెలియడంలేదు. మొత్తంమీద లబ్ధిదారులు ఇంటి సామగ్రీ రాయిఇటుక సిమెంటు ఐరన్ తదితర వస్తువులు ఎక్కువగా దొంగతనానికి గురవుతున్నాయి. దొంగతనంనకు గురైన ఇంటిసామగ్రీ తిరిగి కొనలేక లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారుదొంగిలించిన మెటీరియల్ అక్కడున్న ఇళ్ళకే తిరిగి అమ్మేస్తున్నారని ఆరోపణలువెల్లువెత్తుతున్నాయి. అదేవిధంగా ఆప్రాంతంలో ఇల్లునిర్మించుకుంటున్న వాళ్ళే ఇంటిసా మగ్రీని రహస్యంగా ఎత్తుకుపోతున్నారని రకరకాల ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏది ఏమైనా అక్కడ ఇల్లు నిర్మించుకుంటున్నవారంతా నిరుపేదలే కాబట్టి ప్రతిఒక్కరూ మానవతాదృక్పదంతోఆలోచించి ఇలాంటి దొంగతనానికి తెరలేపకుండా ఉంటే బాగుంటుందని పలువురు తమమనోబావాలను వ్యక్తంచేస్తున్నారు

## శ్రీచైతన్యపాఠశాలలో ఘనంగా క్రీడోత్సవం

పాయకరావుపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



పాయకరావుపేట శ్రీచైతన్యపాఠశాలలో మంగళవారం వార్షిక క్రీడోత ్సవ వేడుకలు ఘనంగానిర్వహిం చారు. ఏజియం ఎంవిసురేష్, కాకినాడరీజనల్ ఇంచార్జి పిగోపీనాఆధ్వర్యంలో జరిగిన ఈవేడుకలకు పేట సిఐ అప్పలరాజు ముఖ్యఅతిధిగా విచ్చేసారు. కీడల వలన పిల్లలలో మానశికచైతన్యం ప్రశాంతత ఉల్లాసం పెంపొందుతుందపాఠశాల యాజమాన్యాన్ని విద్యార్దులను కొనియాడారు. ఏఎస్ఐ గోవింద రావు, విశ్రాంతి ఉద్యోగి పిడి, రాష్ట్రఅత్యాపాత్యాప్రెసిడెంటు జాబేజ్ క్రీడలపట్ల ప్రసంగించారు.పాఠశాల ప్రిన్సిఫాల్ మాణిక్యాలరావు మాట్లాడుతూ విద్యార్దుల్లో న్యాయకత్వలక్షణాలు జటుస్ఫూర్తితోపాటు ఒత్తిడిని నియంత్రిస్థాయని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పిల్లలు అనేకసాంస్కృతిక కార్యక్రమాలలో తమప్రతిభను ప్రదర్శించారు. క్రీడల్లో ప్రతిభను సాధించివిద్యార్దులకుమెడల్సు సర్టిఫికెట్లు బహూకరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల డీన్ ఎంసురేష్‌ఏవో పివిజయ్, ప్రేమరీఇంచార్జి డిరమ్య, ప్రీప్రెమరీఇంచార్జి ఎంగౌరి, విద్యార్థినీ విద్యార్దులు తల్లిదండ్రులు ఉపాధ్యాయునీ ఉపాధ్యాయలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామకృష్ణ పరమహంస జయంతి కార్యక్రమం



నక్కపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

రామకృష్ణ పరమహంస188వ జయంతి సంధర్భంగా మంగళవారం వివేకానందకాలనీలఉన్న ఆలయం వద్ద కోర్రుప్రోలు రమణ ఆధ్వర్యంలో యువతీయువకులు పాల్గొని కార్యక్రమం ఘనంగానిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామ ఎంపీటీసి అచ్యుత్‌కుమార్, సాగిరమాదేవి, మాడారమణకొరిబిల్లిసాయి తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి

నక్కపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మత్సకారులు రాజకీయంగా ఎదిగేందుకు రాష్ట్రముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేస్తున్నకృషి అభినందనీయమని ఎమ్మెల్సీ మూడుస్థానాలు కేటాయించి మత్సకారులకు జగన్‌ఎద్దపీటవేసారని ఆ ంధ్రమత్సకార జేఏసి కంబాలఅమ్మోరియ్య అన్నారు. ఆంధ్ర ప్రదేశమత్సకార కార్పోరేషన్ ఛైర్మన్ కోలాగురువులు, కర్రిపద్మశ్రీ, జయమంగళవెంకటరమణలకు ఎమ్మెలీస్థానాలు కేటాయించిమత్సకారుల రాజకీయ ఎదుగుదలలో జగన్ చేస్తున్న కృషి బహుప్రశంసనీయమన్నారుసిఎం జగన్మోహన్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ మత్సకార జేఏసీనుండి కృతజ్నతలు తెలియచేస్తున్నట్లుఅమ్మోరియ్య ఈసంధర్భంగా తెలియచేసారు.

## నీలకంఠేశ్వరస్వామి ఆలయం వద్ద కొనసాగుతున్న శివరాత్రి ఉత్సవాలు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం కిర్రాబు గ్రామ సమీప మదేరు వాగు ఒడ్డున ఉన్న నీలకంఠేశ్వరస్వామి ఆలయం వద్ద మహాశివరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయని, 21 తేదీ విగ్రహప్రతిష్ట జరిగి ఏడాదయిన సందర్భంగా పూజలు జరిగాయని యంపిపి గోము వెంకటలక్ష్మి తెలిపారు. ఉత్సవాలులో గిరిజన సాంప్రదాయ కోలాట, భజనలు చేస్తున్నట్లు సర్పంచ్ బొర్రా బుజ్జమ్మ అన్నారు. అన్నదాన కార్యక్రమాలు కూడా పంచాయతీ పరిధిలో అందరి సహాకారంతో జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, సర్పంచ్ బొర్రా బుజ్జమ్మ, ఉపసర్పంచ్ కొట్టే పెద్ధబ్బాయి, బొడారపు ఆనందరావు, తమరపు రాజు, లోసుల కృష్ణ, రెడ్డి గంగాభవాని, లోసుల రాజబాబు పాల్గొన్నారు

## పరధ్యానంలో ఉన్నారా.. పరలోకానికే..!

### రోడ్డు కల్వర్టుపై గొయ్యితో వాహనచోదకుల ఆందోళన

కొయ్యూరు, ఫిబ్రవరి21, ప్రభాతవార్త



పరధ్యానంలో బైక్ నడిపితే..ఇక పరలోకానికే అన్నట్టుగా ఉంది మండలంలోని బూదరాళ్ల పంచాయితీ, గొర్రెలమెట్ట, గరిమండ గ్రామాలమద్య రోడ్డు పరిస్థితి. ఈ గ్రామాల నడుమ ఇటీవల తారురోడ్డు నిర్మాణం జరిగింది. ఇందులోభాగంగా ఒక కాలువపై ఒక కల్వర్టును కూడా నిర్మించడం జరిగింది. అయితే ఈ కల్వర్టు ఒకవైపు పూర్తిగా శిధిలమై పెద్దగొయ్యి ఏర్పడింది. దీనితో ఇది ప్రయాణీకులకు పెద్ద ఆటంకంగా తయారైంది. ఏమాత్రం ఆదమర్చి వాహనాలు నడిపినా పెద్దప్రమాదాలే సంభవించే అవకాశం పొంచిఉంది. సంభంధిత ఇంజనీరింగుశాఖ అధికారులు స్పందించి కల్వర్టును రిపేరు చేయించాలని పలువురు కోరుతున్నారు.

## సివిల్ సప్లయిస్ బఫర్ గోడౌన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు : జిల్లా డిఎం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



అల్లూరిసీతారామరాజు జిల్లాలో 14 మండల లెవిల్ సివిల్ సప్లయిస్ గోడౌన్లకు సకాలంలో నిత్యావసర వస్తువులు చేరడానికి ముందు నిల్వ చేయడానికి మూడు బఫర్ గోడౌన్లు అవసరమని ఉన్నతస్థాయి అధికారులకు ప్రతిపాదనలను పంపామని జిల్లా సివిల్ సప్లయిస్ డియం గణేష్‌కుమార్ అన్నారు. మంగళవారం సాయంత్రం రాజవొమ్మంగి మండలం జెడ్డంగిలో ఉన్న మండల లెవిల్ సివిల్ సప్లయిస్ గోడౌన్‌ను డియం గణేష్‌కుమార్, జిల్లా పౌరసరాల అధికారి ఆర్.శివప్రసాద్ తనిఖీలను నిర్వహించారు. అన్ని డిపోలు, స్కూల్స్, అంగన్వడీ కేంద్రాలకు పంపడానికి అవసరమైన నిత్యావసర వస్తువులు నిల్వ, నాణ్యతలు చూసి రికార్డులను పరిశీలించారు. 28 తేదీలోపు మండలంలో గల అన్ని డిపోలకు నిత్యావసర సరుకులు చేరాలని గోడౌన్ సూపరిండెంట్ రౌతు శ్రీనివాసరావును డిసియస్‌ఓ ఆదేశించారు. జెడ్డంగి సచివాలయాన్ని డిసియస్‌ఓ శివప్రసాద్ తనిఖీ చేసి రేషన్‌కార్డుల కోసం వచ్చే అర్జీలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయాలని, సమస్యలను జిల్లాస్థాయికి రాకుండా సచివాలయ పరిధిలో ఫరిష్కరించేలా చూడాలని జెడ్డంగి విఆర్వో సీతారపు నానాజీను ఆదేశించారు. అనంతరం ప్రభాతవార్తతో డియం గణేష్‌కుమార్ మాట్లాడుతూ రంపచోడవరం, పాడేరు, అరకు ప్రాంతాల్లో ఒక్కో ప్రాంతంలో మూడు ఎకరాల విస్తీర్ణంలో 3వేల టన్నుల సివిల్ సప్లయిస్ నిత్యావసర వస్తువులను నిల్వచేసే విధంగా బఫర్ గోడౌన్ల నిర్మించడానికి ప్రతిపాదనలను పంపామన్నారు. అల్లూరి జిల్లా పౌరసరఫరా అధికారి ఆర్.శివప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో గల 22 మండలాల్లో 2లక్షల 93 వేల రేషన్‌కార్డులు ఉన్నాయని అన్నారు. జిల్లాలో 671 డిపోలు, స్కూల్స్, అంగన్‌వాడీ కేంద్రాలకు కలిపి 6వేల మెట్రిక్ టన్నుల బియ్యం, 160 టన్నుల పంచదార, 280 టన్నుల కందిపప్పును అందిస్తున్నామన్నారు. జిల్లాలో 6 వేల మెట్రిక్ టన్నుల బియ్యంకు 3 వేల మెట్రిక్ టన్నుల బియ్యం యం.యల్.యస్.పాయింట్లకు చేరిందన్నారు. మార్చి ఒకటో తేదీ నుండి ప్రతీ కార్డుదారుని కిలో గోధుమ పిండి రూ.16లు వంతున ఇస్తామన్నారు. ప్రతీ విద్యార్థికి వారానికి మూడు రోజులు వంతున రాగి జావను ఇచ్చే కొత్త కార్యక్రమం మార్చి 2 తేదీ నుండి ప్రారంబమవుతుందని అన్నారు. ఒక్కో విద్యార్థికి 10 గ్రా.రాగి పిండి, 10 గ్రా.బెల్లం, 130 యం.యల్ నీటితో కలిపి తయారు చేసిన రాగి జావను అందించడం జరుగుతుందన్నారు. వారానికి మూడు రోజులు వేరుశనగఅచ్చులు, మరో మూడు రోజులు రాగిజావ అందిస్తారన్నారు. ఇప్పటికే 21 వేల టన్నుల రాగి పిండి పెందుర్తి గోడౌన్‌కు వచ్చిందన్నారు. జిల్లాలో 22 పెట్రోల్ బంకు ఉన్నాయన్నారు. పెట్రోల్ బంకులు వద్ద త్రాగునీరు, మరుగుదొడ్లు, పెట్రోల్ బంకు పనితీరుని ప్రతీ మండల తహశీల్దారు, పెట్రోల్ బంక్ సేల్స్‌మేనేజర్ సంయుక్తంగా తనిఖీ చేసి ప్రత్యేక యాప్‌లో గుర్తించిన అంశాలను తహశీల్దారు అప్‌లోడ్ చేయాలన్నారు. జిల్లాలో 221 యం.డి.యు వాహనాల ద్వారా అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో మద్యాహ్న బోజన పధకానికి అవసరమైన నిత్యావసర వస్తువులను అందించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో డియం గణేష్‌కుమార్, డియస్‌సిఓ ఆర్.శివప్రసాద్, గోడౌన్ సూపరిండెంట్ రౌతు శ్రీనివాసరావు, విఆర్వో సీతారపు నానాజీ పాల్గొన్నారు.

## 'ఎండిన' తాటాకు చప్పుళ్లకు భయపడేదిలేదు..!

### జెడ్పీటిసి వారా నూకరాజు హెచ్చరికపై ఆదివాసీ జెఏసి ఎద్దేవా



కొయ్యూరు, ఫిబ్రవరి21, ప్రభాతవార్త

తాటాకుచప్పుళ్లకు ఏమాత్రం భయపడేదిలేదని, అందునా ఎండిపోయిన తాటాకుచప్పుళ్లకు మరింత భయపడేదిలేదంటూ జెడ్పీటిసి వారానూకరాజును ఉద్దేశించి మండల ఆదివాసీజెఎసి కన్వీనర్ మాకాడబూర్గులయ్య ఎద్దేవాచేసారు. తప్పుడు ప్రకటనలుచేస్తే చూస్తూ ఊరుకోనన్న జెడ్పీటిసి వారానూకరాజు ప్రకటనపై ఆదివాసీజెఎసి ఇలా స్పందించింది. ఆదివాసీజెఎసి నేతలనే బెదిరిస్తున్న జెడ్పీటిసి వారానూకరాజు ఇక అమాయక ఆదివాసీలను ఎలా బెదిరిస్తాడో అర్ధంచేసుకోవచ్చునన్నారు. ఇందులో భాగంగానే ఛటర్జీపురం, గదబపాలెం ఆదివాసీలతో జరిగిన భూవివాదంయొక్క వీడియోక్లిప్పింగులు సోషల్‌మీడియాలో చక్కెర్లు కొడుతున్నాయన్నారు. అలాగే రాజేంద్రపాలెంలోని సర్వేనెం.10/2లోని 2.76ఎకరాల భూమిని ఒకవైపు కొనలేదని చెప్తోన్న జెడ్పీటిసి వారానూకరాజు మరోవైపు ఆ భూమి వారసులను బెదిరిస్తూ, అలాగే ప్రలోభాలకు గురిచేస్తూ , ఆ భూమిసగభాగంలో నివాసముంటున్న గిరిజనేతరులను ఖాళీచేయాలంటూ భయాందోళనలకు గురిచేస్తూ ఆ భూమిని రూ.65లక్షలకు కొనుగోలుచేసినట్టు ప్రకటించుకుంటూ లేఅవుట్ల పేరుతో వ్యాపారం చేస్తున్నది నిజంకాదా?అని జెఎసినేతలు ప్రశ్నించారు. భూపోరాటాలు చేసానని చెప్తున్న జెడ్పీటిసినూకరాజు ఆ పోరాటాలకే పంగనామాలుపెట్టి భూదందాలకు పాల్పడుతున్నాడన్నారు. రుణంతీసుకుని భూములు కొన్నానని చెప్తున్న నూకరాజు, తన కొడుకుకు రూ.కోట్లాది రుణం ఎలా వచ్చిందో? చెప్పాలన్నారు. ఎంపి, ఎమ్మెల్యేలను అడ్డంపెట్టుకుని భూదందాలు చేసే జెడ్పీటిసి నూకరాజుకు ఆదివాసీజెఎసి తప్పక చెక్ పెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి ఆదివాసీజెఎసి మండలకోకన్వీనర్ సాసుంవాణీప్రకాష్, జెఎసినాయకులు కాకరచిన్నారావు పాల్గొన్నారు.

## శిధిలావస్థలో గొర్రెలమెట్ట ప్రాథమిక పాఠశాల భవనం

### మరమ్మతులు చేయించాలంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు

కొయ్యూరు, ఫిబ్రవరి21, ప్రభాతవార్త



మండలంలోని బూదరాళ్ల పంచాయితీ, గొర్రెలమెట్ట ప్రాథమికపాఠశాల భవనం శిధిలావస్థకు చేరుకుంది. సుమారు 38మంది విద్యార్థిని,విద్యార్థులుగల ఈ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. అయితే ఉపాధ్యాయులు క్రమంతప్పకుండా విధులకు హాజరవడంపై సంతృప్తివ్యక్తంచేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలభవనం శిధిలావస్థకు చేరుకోవడంపై ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. పాఠశాలభవన పైకప్పులు ఎగిరిపోయి ఎండాకాలం ఎండ, వానాకాలం వర్షం గదుల్లోనికి రావడంతో ఇటు విద్యార్థులుచ అటు ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారని గ్రామస్థులు తెలిపారు. ఇప్పటికైనా గ్రామంలోని పాఠశాలను నాడు–నేడులో భాగంగా పునరుద్ధరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## జాతీయ ప్లీనరీ సమావేశాలకు తరలివెల్లిన ఇంటక్ నాయకులు



గాజువాక, ఫిబ్రవరి21, ప్రభాతవార్త.

ఢిల్లీలో బుధవారం నుంచి జరగనున్న ఇంటక్ జాతీయ ప్లీనరీ సమావేశాలకు స్టీల్‌ప్లాంట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ నేతృత్వంలో నాయకులు మంగళవారం తరలివెళ్లారు. ఈ సమావేశంలో ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కేంద్ర ప్రభుత్వం పై తీసుకురావల్సిన ఒత్తిడి పై ప్రణాళిక రూపొందిస్తామన్నారు. అదే విధంగా కార్మికుల వేతన సవరణ, నిర్వాశితులకు ఉపాధి వంటి విషయాలపై చర్చ జరగనుందని ఈ సందర్భంగా రాజశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో నీరుకొండ రామచంద్రరావు, కారు రమణ, గొందేశి ప్రభాకర్‌రెడ్డి, ఎస్‌ఎ నాయుడు, ఎంబీకె నాయక్, మొల్లి ఈశ్వరరావు, కొమ్ము ప్రసాద్, గోపిశెట్టి వెంకటరావు, గంటా కామరాజు, సీహెచ్ సుదర్శనం, ఎస్ఎస్ రెడ్డి, భూలోక, రాథోడ్, ఎం.రాజారావు, గంగవరం గోపి ఉన్నారు.

## నీడనిచ్చిన చెట్టునే నరికేస్తారా..

### నేడు ఈ స్థాయికి వచ్చింది టీడీపీ పార్టీ నీడలోనే

### అధికార పార్టీ మత్తులో అహంకారంతో హింసకాండ చేస్తే ప్రజలు క్షమించరు

### విధ్వంసం సృష్టిస్తే పోలీసులు చోద్యం చూడటం బాధాకరం : బొండా జగన్



గాజువాక, ఫిబ్రవరి21, ప్రభాతవార్త.

టీడీపీ నీడలో రాజకీయంగా అభివృద్ధి చెంది ఎమ్మెల్యేగా గెలిచి అదే నీడని ఇచ్చిన చెట్టుకి నిప్పు పెట్టిన వంశీని ప్రజలు క్షమించరని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాధం ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం టీడీపీ కార్యాలయంలో జరిగిన ముఖ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయవాడ గన్నవరంలో పోలీసులు ఉండగానే టీడీపీ కార్యాలయం ముట్టడించి ధ్వంసం చేయటం కార్లు నిప్పు పెట్టి టీడీపీ నాయకుల్ని వేధించడం దారుణమన్నారు. ప్రజలకి రక్షణ కల్పించాల్సిన పోలీసులు విధ్వంసం సృష్టిస్తున్న ఎమ్మెల్యే అనుచరులుకి అండగా నిలబడటం ఏంటని అధికార పార్టీ అండతో వేధింపులుకి గురి చేస్తే భవిష్యత్‌లో ప్రజలు తప్పకుండ బుద్ధి చెప్తారని అన్నారు. టీడీపీ పార్టీ ఆయన్ని ఆదరిస్తే ఆ పార్టీ కార్యలయంకి నిప్పు పెట్టించడం పై రాజకీయ భవిష్యత్ శూన్యం అవ్వడం ఖాయమని, పోలీసులు రాజకీయపార్టీకి కొమ్ముకాయటం దేశంలో ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే ఉందని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో ప్రసాదుల శ్రీనివాస్, గంధం శ్రీనివాస్, పల్లా శ్రీనివాస్, రౌతు శ్రీనివాస్, మొల్లి ముత్యాలు, ఎండీ రఫీ, గంతకోరు అప్పారావు, గోమాడ వాసు, నాగేశ్వరరావు, పెంటయ్య, మొల్లి పెంటిరాజు, బైపిల్లి గాంధీ, అప్పారావు, నమ్మి సింహాద్రి, బాలు నాయుడు బలగ, శివప్రసాద్, జగదీశ్, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

గాజువాక, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త.



బీసీ రోడ్డు టీఎన్ఆర్ ఫంక్షన్‌హాల్ వద్ద గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జీవో నెం71ప్రకటించిన సందర్భంగా పాలాభిషేకం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిధిగా హాజరయిన ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా పెండింగ్‌లో ఉన్న గాజువాక హౌస్ కమిటీ సమస్యకు పరిష్కారం చూపిన ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే విజయ్‌సాయిరెడ్డికి, వైవీ సుబ్బారెడ్డికి గాజువాక ప్రజల తరుపున ధన్యవాదాలు చెప్పారు. కార్యక్రమంలో మార్టుపూడి పరదేశి, తిప్పల వంశీరెడ్డి, బొడ్డు నరసింహపాత్రుడు, ఉరుకూటి చందు, రాజాన రామారావు, మహ్మద్ ఇమ్రాన్, డీసీఎంఎస్ ఛైర్మన్ పల్లా చినతల్లి, మంత్రి రాజశేఖర్, రాజాన వెంకటరావు, గంగులూరి రోజారాణి, గొందేశి వెంకటరమణారెడ్డి, ధర్మాల శ్రీనివాసరెడ్డి, కొయ్యి భారతి, రెడ్డి జగన్నాధం, గొందేశి మహేశ్వరరెడ్డి, బోగాది సన్యాసిరావు, ఇల్లపు ప్రసాద్, ములకలపల్లి వెంకటేశ్, నక్కా రమణబాబు, బొద్ద గోవింద్, వెంపటి అప్పారావు, మంత్రి శంకర్‌నారాయణ, ప్రమీల, ఎండీ గౌస్, అండిబోయిన అప్పారావు, షౌకత్ అలీ, రంభ నారాయణమూర్తి, కాకినాడ పెంటారావు, పల్లా పెంటారావు, తిప్పల స్వాతి తదితరులు పాల్గొన్నారు

## దొండవాకలో పూరిల్లు దగ్ధం



నక్కపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు మండలంలోని పెదతీనార్ల శివారు దొండవాక గ్రామంలో మంగళవారం తెల్లవారు జామున జరిగిన అగ్ని ప్రమాదంలో ఒక పూరిల్లు దగ్ధమయ్యింది. మైలపల్లి అమ్మోరమ్మ గ్రామానికి దగ్గరలో ఒక పండుగకు వెళ్లిన సందర్భంలో హఠాత్తుగా ప్రమాదం చోటు చేసుకుంది. ఎవ్వరూ ఊరులో లేని సమయంలో అగ్నిప్రమాదం జరగడంతో ఇంట్లో సామాన్లు, బట్టలు కాలి బూడిదయ్యాయి. విఆర్వో చిట్టిబాబు ప్రమాదపు వివరాలను తహశీల్దార్ నీరజకు తెలిపారు.

## వైవి సుబ్బారెడ్డిని కలిసిన వీసం

### కోలా గురువులను అభినందించిన వీసం





నక్కపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



టీటీడీ చైర్మన్, ఉత్తరా ంధ్ర రీజియన్ కో–ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డిని విశాఖలోని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ దక్షిణ నియోజకవర్గపు ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఎమ్మెల్సీగా ఎన్నికైన మత్స్యకార నాయకులు కోలా గురువులను ఆ నియోజకవర్గపు పరిశీలకులుగా సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనను వీసం రామకృష్ణ కలిసి అభినందనలు తెలిపారు. పార్టీని నమ్ముకున్న వారికి గుర్తింపు జగనన్న దగ్గరే దొరుకుతుందని వీసం అన్నారు. అనంతరం వైవి సుబ్బారెడ్డి విశాఖలో ఏర్పాటు చేసిన సమావేశంలో వీసం రామకృష్ణ పాల్గొని సుధాకర్ గెలుపు విషయమై మాట్లాడారు. వీసంతో పాటు పార్టీ నాయకులు కొల్నాటి బుజ్జి, తళ్లా భార్గవ్‌లు ఉన్నారు.

## ఘనంగా ముగిసిన నూకతాత సంబరం

### ప్రతిమలను మోసిన ఎమ్మెల్యే బాబూరావు





నక్కపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



మత్స్యకారులు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నూకతాత సంబరం సోమవారం రాత్రితో ఘనంగా ముగిసింది. ఎన్నడూ కనీ వినీ ఎరుగని రీతిలో మత్స్యకారులు, బంధువుల ఎదేశం నలుమూలల నుంచి వచ్చిన మత్స్యకారులు ఈ సంబరాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కమిటీ చేసిన ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా నాకు ఇష్ట దైవం నూకతాతను ఎప్పుడు కొలుస్తుంటానంటూ ఆ ప్రతిమలను భుజంపై ఎత్తి భక్తిని ఎమ్మెల్యే గొల్లబాబురావు చాటారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు మత్స్యకారులు, పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు.

## బీసీలు జగనన్నకు రుణపడి ఉంటారు : వైకాపా శ్రేణులు



నక్కపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

కష్టపడేవారికి గుర్తింపు లభిస్తుంది అనడానికి వైకాపాను నమ్ముకుంటే ఎవ్వరికీ అన్యాయం జరగదనడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వమే నిదర్శనమని, ప్రస్తుతం బీసీ వర్గాలకు ఎమ్మెల్సీ ఎంపికలో ఇచ్చిన గౌరవానికి బీసీలు రుణపడి ఉంటారని బీసీ సంఘం వైకాపా నాయకులు, మాజీ సర్పంచ్ ఎల్లేటి సత్యనారాయణ, గొడుగుల బంగారాజులు సంయుక్తంగా అన్నారు. ముఖ్యమంత్రి బీసీలకు చట్టసభల్లో ఊహించని విధంగా ప్రాధాన్యత కల్పించారని, అది జగనన్నకే సాధ్యమన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో ఇది ఒక చరిత్రని ప్రధానంగా ఉత్తరాం ధ్రలో బీసీలకు అధిక ప్రాధాన్యత కల్పించారని, అటువంటి జగనన్న నాయకత్వంలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. బీసీ నాయకులు గిడుతూరి నాగబాబు, మాడెరాజు, శ్రీనివాసరావు, మామిడి వరహాల బాబు తదితరులు ఉన్నారు.

## అభయ అంజనేయున్ని దర్శించుకున్న మేయర్ దంపతులు

ఆరిలోవ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



స్థానిక 11వ వార్డు గాంధీనగర్‌లో ఉన్న శ్రీశ్రీశ్రీ అభయ అంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవాలు పురష్కరించుకొని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి శ్రీనివాస్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులమేయర్ దంపతులకు పూలదండలతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సేవా సంఘంసభ్యులు అప్పారావు, రమణ, స్థానిక గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక సేవకులకు ఘనసత్కారం

జగదాంబ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



భగవద్గీత వైభవాన్ని నలుదిశల చాటిచెబుతున్న ఏకైక సంస్థ వన్‌టౌన్ రాజప్పనాయుడు వీధిలో గల శ్రీగీతా ప్రచార సమితికి గత 25 సంవత్సరాలకు పైగా నిస్వార్థమైన సేవలు అందించిన జివిఆర్ ప్రసాద్ లక్ష్మీనరసింహ దంపతులను డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో శ్రీగీతా ప్రచారసమితి తరపున వారి ఆధ్యాత్మిక సేవలను గుర్తించి ఘనంగా సత్కరించారు. శ్రీగీతారప్రచార సమితి చేపడుతున్న ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు సేవలందించిన జివిఆర్‌ప్రసాద్ లక్ష్మీనరసింహదంపతుల సేవలను శ్రీగీతా ప్రచారసమితి అధ్యక్షులు చావలి విశ్వేశ్వరరావు కొనియాడారు. భవిష్యత్‌ఓ కూడా చక్కని సేవలు అందించాలని కోరారు. వీరితోపాటు సంస్థ గౌరవాధ్యక్షులు వై.కృష్ణమూర్తి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ ఉపాధ్యక్షులు పి.జగన్‌మోహన్‌రావు, కోశాధికారి ఎం.వనజాదేవి సమితి సభ్యులు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# వై.వి.సుబ్బారెడ్డి కలిసిన ఉత్తరాంధ్ర గౌడ్ సంఘ సభ్యులు



విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

విశాఖ జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి ఉత్తరాంధ్ర జిల్లాల గౌడ్ సంఘం అధ్యక్షులు మార్గని రామారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మేరువు గణేష్ గౌడ్ ఇతర సంఘ సభ్యులు సుబ్బారెడ్డిన కలవడం జరిగింది. ఉత్తరాంధ్రలో గౌడ్‌లకు తగిన ప్రాధ్యానత కల్పించడం లేదని నిన్న ప్రకటించుట లేదు అని నిన్న ప్రకటించిన శాసన మండలి జాబితాలో గౌడ్‌లకు చోటు కల్పించపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. ఒక్కసారి పునరాలోచన చేసి తగిన న్యాయం చేయవలసింది విన న్నపం చేయడం జరిగింది. రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ కామన సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్రంలో గౌడ్‌ల జనాభా భారీగా వున్నా తగిన ప్రాముఖ్యత లభించడం లేదని తెలియజేశారు. సుబ్బారెడ్డి సానుకూలంగా స్పందించి తక్షణం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్గాన చిన్నబాబు, విజయ్‌కుమార్, అమర్నాధ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ప్రజాదర్బార్‌కి విశేష ఆదరణ



విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలోని 39వ వార్డు లక్ష్మీటాకీస్ బస్‌స్టాప్ దగ్గరలో గల విశాఖ దక్షిణ నియోజక వర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ ప్రజా సమస్యల తక్షణ పరిష్కారం కోసం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో అనేకమంది ప్రజలు విచ్చేశారు ఎమ్మెల్యే వాసుపల్లి ప్రజాదర్బార్‌కి విశేష ఆదరణ లభిసోందని అన్నారు. ముఖ్యంగా ప్రజలు ఇల్లు స్థలలు హామీ పత్రాలు ఇచ్చినప్పటికీ కొన్ని కారణాల వల్ల ఇళ్ళ స్థలాల రానివారికోసం మూడవ దఫాలో మంజూరుచేయాలని జీవీఎంసీ అధికారులను కోరారు. నిరుద్యోగ యువకులు జీవీఎంసీ శానిటేషన్ ప్రైవేట్ జాబ్స్ కల్పించాలని వినతిపత్రాలు అందజేశారు. కొన్ని కారణాల వలన పెన్సన్ కోల్పోయిన వారికి రోల బ్యాక్ చేయాలని అధికారులను ఆదేశించారు. పెన్షన్ కరెంటు మీటర్స్ ప్రోపర్టీ టాక్స్ మార్పుల కొరకు వినతిపత్రాలు సమర్పించారు. జోనల్ కమిషనర్‌కి ఫోన్ చేసి త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఎస్‌కెఎంఎల్ చైర్మన్ కొల్లి సింహాచలం 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కర్‌రావు 35వ వార్డు ప్రెసిడెంట్ అలుపన కనకరెడ్డి 33వ వార్డు ప్రెసిండెట్ రంధి గోపి సౌత్ ఎస్సిసెల్ ప్రెసిడెంట్ బోణిదేవా వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు వైస్సార్సీపీ స్టేట్ నాయకులు జిల్లా సీనియర్ నాయకులు కార్యకర్తలు కడియం ప్రసాద్ ఇల్లా రాజు, సిపిఎం నాయకులు సుబ్బారావు, శేఖర్, తిత్తి కృష్ణ, సాగర్, రామరాజు, చింతకాయల వాసు, అనేకమంది ప్రజలు హాజరయ్యారు.

# ఘనంగా మాతృభాష దినోత్సవం



జ్ఞానాపురం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

సెయింట్ జోషఫ్ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల తెలుగు విభాగం, జాతీయ సేవా పథకం సంయుక్తంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఏయు తెలుగు విభాగం అసోషియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఈశ్వరమ్మ పాల్గొని మాట్లాడారు. ప్రపంచ భాషల్లో తెలుగు భాషకు ఎంతో ప్రాదాన్యత కలిగి ఉందన్నారు. తెలుగు అజంత భాష అని ఆమె కొనియాడారు. తెలుగు భాష పుట్టుక, అభివృద్ధి గురించి ఆమె విద్యార్థులకు వివరించారు. సామాజిక చైతన్యం తీసుకురావడంలో సాహిత్యం ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. గురజాడ, గిడు రామూర్తి, కందుకూరి, గుర్రం జాషువా వంటి కవులు సాహిత్యం ద్వారా సామాజిక చైతన్యం తీసుకురావడంలో విశేష కృషి చేసినట్టు ఆమె తెలిపారు. గౌరవ అతిథిగా ఎన్ఎస్ఎస్ అధికారిణి డాక్టర్ మాణిక్యకుమారి మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు తెలుగును జాతీయ భాషగా కొనియాడినట్టు ఆమె తెలిపారు. మాతృభాష ద్వారానే సృజనాత్మకత వికసిస్తుందన్నారు. కళాశాలలో వ్యాసరచన, వక్తృత్వం, సంగీతం తదితర పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను తెలుగుశాఖ అధ్యక్షురావు డాక్టర్ నిర్మల అందజేశారు. కార్యక్రమంలో తెలుగు శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కిలారి గౌరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల చైర్మన్‌కు అభినందనలు తెలిపిన జగ్గుపల్లి



ఆరిలోవ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కోల గురువులకు మత్స్యకారుల చైర్మన్ పదవిని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కేటాయించడంపై పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం 10వ వార్డు ఇంచార్జ్ జగ్గుపల్లి అప్పలరాజు, ప్రాణంరాజు శ్రీవల్లి వ తో పాటు పలువురు నాయకులు ఆయనను కలిసి అభినందనలు తెలిపి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా జగ్గుపల్లి మాట్లాడుతూ వైఎస్సార్ పార్టీ కట్టుబడి ఉంటుందని, పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక స్థానం అందిస్తారని తెలిపారు.

# 261 మంది నిరుపేద మహిళలకు మోటార్ కుట్టుమిషన్ల పంపిణీ



జగదాంబ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

వృత్తి విద్యా శిక్షణలో భాగంగా రోటరీ ఫౌండేషన్ గ్లోబల్ గ్రాంట్ ద్వారా విశాఖపట్నంలో 6 సెంటర్లలో 12 షిఫ్ట్‌లలో 261 మంది నిరుపేద మహిళలకు కుట్టుమిషన్‌లో 3 నెలలు శిక్షణ ఇచ్చి, వారికి మోటార్‌తో కూడిన కుట్టు మిషన్లు ఇస్తున్నట్లు రోటరీ పూర్వ గవర్నర్ ఎం.జగదీశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగాజనశిక్షణ సంస్థాన్ ఇనిస్టిట్యూట్లో రెండు బ్యాచ్‌లు, ఎండాడ, మధురవాడ సెంటర్లలో ఒక్కో బ్యాచ్ మొత్తం నాలుగు బ్యాచ్‌లలో శిక్షణ పూర్తి చేసుకున్న,పరీక్షలలో ఉత్తీర్ణులైన 78 మంది మహిళలకు మంగళవారం మద్దిలపాలెం పిఠాపురం కాలనీలోని జనశిక్షణ సంస్థాన్ కార్యాలయంలో కుట్టుమిషన్లు, ధ్రువపత్రాల పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ (ఆర్ఐ డిస్ట్రిక్ట్ 3020) వి.భాస్కర్‌రామ్ మాట్లాడుతూ మహిళలకు కుట్టుమిషన్లతో పాటు బ్యాంకు ద్వారా రుణ సదుపాయాలు ఏర్పాటుచేసి వారి వ్యాపారం ఏర్పాటుచేసుకునే సదుపాయం కలిగించనున్నట్లు తెలిపారు. వీరందరికీ అవుట్ సోర్సింగ్ బిజినెస్ ద్వారా ఉపాధి పొందే అవకాశం కల్పించబడుతుందన్నారు. జనశిక్షణ సంస్థాన్ ఉత్తమ శిక్షణ, నాలుగు బ్యాచ్‌లకు మెరుగైన శిక్షణ ఇచ్చిన రిసోర్స్‌పర్సన్స్ లలిత సాహు, కీర్తి, ఇందిరా కుమారి, నాగమణి సేవలను కొనియాడారు. జనశిక్షణ సంస్థాన్ చైర్మన్ సిహెచ్.రామరాజు మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలు ఇటువంటి నైపుణ్యత కోర్సులు నేర్చుకుని వారిలోని నైపుణ్యతను మెరుగుపరుచుకుని ఆర్థికాభివృద్ధి సాధించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనశిక్షణ సంస్థాన్ డైరెక్టర్ సిహెచ్.అప్పలనాయుడు, అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్స్ కెలిమానోహర్, దాసరి చంద్రశేఖర్, అకౌంట్స్ ఆఫీసర్ ఈశ్వర్, ఎన్ఎస్ఎస్ ప్రతినిధి శాంతాన్, రోటరీ సెక్రటరీ కాంటాక్ట్ రామ్మోహన్, ట్రైనర్స్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# 2275 మంది గీతం విద్యార్థులకు ఉద్యోగాలు

## నలుగురు విద్యార్థులకు రూ. 44.14 లక్షల వార్షిక వేతనం



రుషికొండ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న ప్రాంగణ నియామకాలలో విద్యార్థుల హవా కొనసాగుతోంది నలుగురు ఇంజనీరింగ్ విద్యార్థులకు అమేజాన్ రూ. 44.14 లక్షల వార్షిక వేతనం ప్రకటించగా మరో ప్రముఖ సంస్థ జెపి మోర్గాన్ రూ.17.75 లక్షల వార్షిక వేతనాన్ని ప్రకటించిందని గీతం కెరీర్ గైడెన్స్ ఎస్ వంశీకృష్ణ సోమయాజులు తెలిపారు. స్టేట్ స్ట్రీట్ కార్పొరేషన్‌కు 55మంది విద్యార్థులకు రూ. 8.88లక్షల వార్షిక వేతనాన్ని డెల్లాయిట్ రూ.7.86 లక్షల వార్షిక వేతనాన్ని ప్రకటించినట్లు తెలిపారు. అలాగే టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఒరాకిల్ యాక్సెంచర్ హెచ్ జెమిని క్యాప్జెమినీ హిటాచి, దోష్, టాటా ఎలాక్సి తదితర సంస్థలు భారీ వేతనాలతో గీతం విద్యార్థులను ఎంపిక చేసుకున్నాయని తెలిపారు. విద్యార్థులకు కార్పొరేట్ సంస్థల అవసరాలకు తగిన విధంగా ప్రత్యేక శిక్షణ ఇవ్వడం వల్ల ఎంపికలకు ఉపయోగపడిందని ఆయన పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం, రిజిస్ట్రార్ డి గుణశేఖరన్‌లు అభినందించారు.





దేశభాషలందు తెలుగు లెస్స అని తెలుగు తల్లి విగ్రహం వద్ద విద్యార్థులతో కలిసి ప్రమాణం చేస్తున్న ప్రేమసమాజం అధ్యక్షుడు, పైడా విద్యాసంస్థల అధిపతి పైడా కృష్ణ ప్రసాద్ తదితరులు (ప్రభాతవార్త, విశాఖపట్నం)

# 47వ వార్డులో కె కె రాజు పర్యటన



విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 47వ వార్డు పరిధి రాంజీ ఎస్టేట్ -01, జగజ్జీవన్ నగర్ అరుంధతి నగర్, సురేష్ రామ్ నగర్ అంబేద్కర్ ఏస్టేట్-01, అంబేద్కర్ ఎస్టేట్-2, రాంజీ ఎస్టేట్ కప్పరాడ ప్రాంతాల్లో మంగళవారం 47వ వార్డు కార్పొరేటర్ కంటిపాము కామేశ్వరితో కలిసి విశాఖ ఉత్తర నియోకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు క్షేత్రస్థాయి పర్యటన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ రాంజీ ఎస్టేట్ యుపిహెచ్‌సి వర్క్స్, రక్షణ గోడలు, కొండవాలు ప్రాంతాలలో మెట్లు మార్గాలు, డ్రైనేజీలు, కాలువకు మరమ్మత్తులు వీధి కొళాయిలు, సురేష్ రామనగర్‌లో కళా వేదిక భవనాలు సామాజిక భవనాలు నిర్మాణాలు దశలవారీగా అభివృద్ధి చేస్తున్నాయని ఎప్పటికప్పుడు సమస్యలు తెలుసుకొని వాటిని కూడా వెంటనే పరిస్కరించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో 47వ వార్డు నాయకులు వసంతల అప్పారావు సుకుమార్, కోరుబిల్లి విజయ్, రాఘవులు, బంగారి సురేష్‌కుమార్, జగ్గీజవన్ రావ్, గరువోజీ, చందు, అనిల్, కృష్ణారావు, ముఖరమణ, కనకరాజు, రమేష్,సాయి, బోగి భరత్, నరసింగ్ జై కుమార్, లక్ష్మణ్, సాగర్ అనసూయ, కృష్ణవేణి సంతోషి సీనియర్, నాయకులు, నూకరాజు, చిన్న, సూర్య, గృహసారధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గీతంలో భట్నాగర్ జయంతి సమాజహితానికి విజ్ఞాన శాస్త్ర పరిశోధనలు

## సమాజాహితానికి విజ్ఞాన శాస్త్ర పరిశోధనలు



రుషికొండ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

సమాజ హితానికి విజ్ఞాన శాస్త్ర పరిశోధనలు ఉపయోగపడాలని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గీతం స్కూలు ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ బాలాకుమార్ పేర్కొన్నారు. సర్ శాంతి స్వరూప్ భట్నాగర్ 129వ జయంతి సందర్భంగా గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లోని భట్నాగర్ ప్రయోగశాలల వద్ద మంగళవారం జరిగిన రీసెర్చర్స్‌డే కార్యక్రమంలో భట్నాగర్ విగ్రహానికి సైన్స్ డీన్ నివాళులర్పించారు భారత దేశం విజ్ఞాన శాస్త్ర రంగంలో అభివృద్ధి చెందడానికి సర్ శాంతి స్వరూప్ భట్నాగర్ వంటి పరిశోధకులు దూరదృష్టి కారణం అన్నారు. విశ్వవిద్యాలయాలలో జరిగే పరిశోధనలు సామాన్యులకు చేరాలన్నారు. శాంతి స్వరూప్ భట్నాగర్ సైన్స్ విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వేదవతి పాల్గొని శాంతి స్వరూప్ భట్నాగర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు రీసెర్చి స్కాలర్స్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ఆసుపత్రిలో అరుదైన ఆపరేషన్స్

## డిఆర్ఎం అనూప్ సత్పతి



జ్ఞానాపురం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

వాల్తేరు డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో ఇటీవల సర్జరీలు శరవేగంగా జరుగుతున్నాయి. డిఆర్ఎం అనూప్ సత్పతి ఆధ్వర్యంలో రైల్వే కార్మికులకు మెరుగైన వైద్యం అందుతుందని రైల్వే కార్మికులు చెబుతున్నారు. గతంలో కంటే సర్జరీల నిర వ్వహణ బాగా పెరిగినట్టు కార్మికులు చెబుతున్నారు. లోకోపైలెట్ జి.రమణ (55) రహదారి ప్రమాదంలో ఎడమ 'సాక్రోటిక్ జాయింట్ డిస్‌లోకేషన్' జరిగినట్టు రైల్వే వైద్యులు గుర్తించారు. రమణ రైల్వే ఆసుపత్రిలో చేరడంతో అతనికి పరీక్షలు నిర్వహించి పెలివిక్ ట్రామాగా గుర్తించారు. ఈ గత ఏడాది డిసెంబర్ 22వ తేదీన ఓఆర్ఐఎఫ్ శస్త్రచికిత్స ద్వారా డిస్‌లోకేట్ అయిన జాయింట్‌ను స్ప్రెయినల్‌తో అనుసందానించారు. దీంతో రమణ ఆరోగ్యం మెరుగుపడటంతో ఆసుపత్రి నుంచి డిస్చార్జి చేశారు. మరో రైల్వే ఉద్యోగి ఎం. సన్యాసిరావు (58) ట్రాక్ మెయింట్‌నెర్‌గా విదులు నిర్వహిస్తున్నారు. ఈయన ట్రాలీ నుంచి కిందపడిపోయారు. దీంతో సన్యాసిరావుకు ఎడమవైపు పోస్టీరియర్ హిప్ జాయింట్ డిస్‌లోకేషన్ జరగడంతో ఆయన పూర్తిగా మంచానికే పరిమితమైనట్టు డాక్టర్ ఎ.గోపీకృష్ణ తెలిపారు. ఇతనికి ఓపెన్ ఫెమెరల్ హుడ్ రిడక్షన్, డీకంప్రెసిన్ ఆఫ్ సియాటిక్ నెర్వ్, ప్లేటింగ్, స్పైనల్, ఎపిడ్యురల్ ఎనస్థీషియా ద్వారా శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించినట్టు డాక్టర్ గోపీకృష్ణ తెలిపారు. ఈ తరహా ఆపరేషన్‌లు రైల్వే ఆసుపత్రిలో తొలిసారిగా నిర్వహించినట్టు రైల్వే డిఆర్ఎం తెలిపారు. ఆసుపత్రిలో ఉన్న వసతులతోనే ఆపరేషన్‌లు నిర్వహించి రైల్వే ఆసుపత్రికి పేరుతీసుకొచ్చిన వైద్యులు, నర్సులు, సిబ్బందిని డిఆర్ఎం సత్‌పతి అభినందించారు. డివిజనల్ మెడికల్ అదికారి డాక్టర్ టి. మహేంద్ర, హెచ్‌వివిఎస్ ఆర్థో డాక్టర్ గోపీకృష్ణ, డాక్టర్ సందీప్, అనస్థీషియా డాక్టర్ మహేష్ కుమార్‌లతో పాటు డాక్టర్ చీఫ్ మెడికల్ డైరక్టర్ డాక్టర్ ఆర్.కె. వెంకటేశ్వరరావులు ఎంతో కృషి చేశారు.

# బాలల వాణిని శాసనమండలిలో వినిపించండి

## ఎఐసిఆర్పీఫ్ సౌత్‌జోన్ రాష్ట్రాల కన్వీనర్ సీతారాం



జగదాంబ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

రాష్ట్రంలోని బాలల సమస్యలతో కూడిన వాణిని శాసనమండలిలో వినిపించే చర్యలకు శ్రీకారం చుట్టాలని గవర్నర్ కోటాలో శాసనమండలి సభ్యునిగా నియమకం పొందిన కుంభా రవిబాబును ఆలిండియా చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం సౌత్‌జోన్ రాష్ట్రాల కన్వీనర్ గొండు సీతారాం కోరారు. ఎమ్మెల్సీగా నియమించబడి నగరానికి చేరుకున్న ఆయనను రేశపువానిపాలెంలోని ఆయన స్వగృహంలో సిఆర్పీఎఫ్ విశాఖనగర కన్వీనర్ కె.ఎల్లయ్య, అల్లూరి సీతారామరాజు, జిల్లాఫోరం కన్వీనర్ బి.లవకుశలతో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం కంబారవిబాబు మాట్లాడుతూ బాలల హక్కు ఉ, వారి పరిరక్షణకు ముడిపడి ఉన్న అంశాలపై అధ్యయనం చేయనున్నానన్నారు. దశాబ్దాల చరిత్ర కల్గిన దేశవా వ్యప్త సిఆర్పీఎఫ్ వంటి గుర్తింపు పొందిన ప్రభుత్వేతర సంస్థ తన దృష్టికి తెచ్చిన ప్రతీ అంశాన్ని పరిశీలనలోకి తీసుకుని తన సంపూర్ణ మద్దతును అందిస్తానన్నారు. రాష్ట్రంలోని అణగారిన ఉన్న పిల్లల హక్కులు, వారి జీవన స్థితిగతులు, వారి ఆరోగ్యపరిస్థితులు మెరుగుపడేలా ఫోరం అయా అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేలా కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఫోరం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మకంగా గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సు



విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని, పెద్దఎత్తున పారిశ్రామిక పెట్టుబడులను రాబట్టేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ తెలిపారు. వైసిపిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అత్యంత ప్రతిష్టాత్మకంగా తొలిసారిగా నిర్వహించనున్న గ్లోబల్‌ఇన్వెస్ట్మెంట్ సదస్సుకు పలువురు పారిశ్రామిక దిగ్గజాలు పెద్దఎత్తున పెట్టుబడులతో రాష్ట్రానికి రాబోతున్నారని ఆయన అన్నారు.వచ్చేనెల మూడు, నాలుగవ తేదీల్లో స్థానిక ఎయు ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్‌సలో జరగనున్న గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ ఏర్పాట్లను మంత్రి అమర్నాధ్ మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సుకు రాష్ట ంలో సత్సంభందాలు కొనసాగిస్తున్న దేశాలు, రాష్ట్రాల నుంచి పెట్టుబడిదారులను, పారిశ్రామిక దిగ్గజాలనూ ఆహ్వానించేందుకుపలు ప్రాంతాలలో రోడ్‌సోలు నిర్వహించామనిఅన్నారు. సుమారు 40 నుంచి 45 దేశాలకు చెందిన ప్రతినిధులను విశాఖ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట సమ్మిట్‌కు ఆహ్వానించామని మంత్రి తెలియచేసారు. రా ష్ట్రంలోని వనరులను మానవ వనరుల గురించి పారిశ్రామిక దిగ్గజాలకు వివరించామని, మనరాష్ట్రంలో అమలు చేస్తున్న అత్యంత సరళమైన పారి శ్రామిక విధానాన్ని గురించి కూడా చెప్పామన్నారు. కోవిడ్ కారణంగా గత రెండు సంవత్సరాలుగా ఇటువటి సదస్సులు నిర్వహించలేకపోయామని, ఈ సదస్సు రాష్ట్ర ముఖ చిత్రాన్ని మారుస్తుందని మంత్రి అమర్నాధ చెప్పారు. ఈ సదస్సుకు 14 రంగాలకు చెందినపారిశ్రామిక వేత్తలను ఆహ్వానిస్తున్నామన్నారు. ఆయాశాఖలకు చెందిన కేంద్ర మంత్రులను కూడా సదస్సు ఆహ్వానించామని మంత్రి అమర్నాధ్‌చెప్పారు. ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన రాష్ట్రంలో తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయని, ఆయా పరిశ్రమలకుచెందినప్రముఖులు ఎపి పారిశ్రామిక విధానాలు, ప్రభుత్వ సహకారంచ వనరుల గురించి పలు కీలక సమావేశాల్లో ప్రపంచ దేశాలకు తెలియచేసారని మంత్రి అమర్నాధ్‌చెప్పారు.పలువురు పారిశ్రామిక వేత్తలను కలిసినపుడు అంబాని వంటి ప్రముఖులు విశాఖ నగరంపై ప్రశంసలు జల్లు కురిపించారన్నారు. గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సుకు రిలయన్స్ అధినేత ముఖేస్ అంబాని,టాటాగ్రూప్‌చైర్మన్‌చంద్రశేఖరన్, మహీంద్రాగ్రూప్‌చైర్మన్ ఆనంద్‌మహీంద్రా వంటి ప్రముఖ పారిశ్రామిక వేత్తలు హాజరు కాబోతునా న్నరని చెప్పారు. ఈ సమ్మిట్‌లో సుమారు 20 దేశాలు ఆంధ్రప్రదేశ్‌తో వాణిజ్య సంబంధాలు ఏర్పరచుకునేందుకు సిద్దంగా ఉన్నాయని మంత్రి అమర్నాధ్ తెలియజేశారు. విశాఖ నగరంతో పాటు తిరుపతి,అనంతరపురంలో ఐటి పరిశ్రమలను పెద్దఎత్తున నెలకొలే ందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. భోగాపురంలో 100 ఎకరాల్లో ఐటి పార్కులు ఏర్పాటు చేయబోతున్నామనా న్నరు. రాష్ట్రంలోని పలుప్రాంతాల్లో ఫుడ్‌ప్రోసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నామని ఆయనచెప్పారు. రాష్ట్రంలో 15 వేల కోట్ల రూపాయలతో పోర్టులను అభివృద్ధిచేస్తున్నామన్నారు. డిసెంబర్ చివరనాటికి రామాయపట్నం పోరుటకు మొదటి వెసెల్ రానుందనిఅమర్నాధ్‌చెప్పారు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో 1,50,000 కోట్లరూపాయల ఎగుమతులు చేసేదేశంలో రాష్ట్రం నాలుగోస్థానంలో నిలిచిందని ఆయన తెలిపారు.దీని కారణంగా లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పెద్దపీట వేసిన జగన్మోహన్‌రెడ్డి

## -అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత

## -కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్సీ కోలాగురువులు



విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సీపీ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఉన్నత ఆశయాలతో బీసీ, ఎస్సి, ఎస్టీ కులాల వారికి అన్ని విషయాలలో పెద్దపీట వేశారని ఎమ్మెల్సీ కోలా గురువులు పత్రికా పూర్వకంగా సీఎం జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర భంగా ఆయన మాట్లాడుతూ ఓ మత్స్యకారుడైన నన్ను శాసనమండలి సభ్యునిగా నియమించడం జరిగింది. గత ప్రభుత్వం కాలంలో మత్స్యకారులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది. మత్స్యకార సబ్సిడీ, మత్స్యకార భరోసా, సోదరీసోదరులకు మత్స్యకార చేయూత, వంటి అనేక పథకాలు ప్రవేశపెట్టారు. మత్స్యకారుడైన నన్ను ఎమ్మెల్సీగా నియమించి ముఖ్యంగా చేపల పట్టుకునే వృత్తిలో వుంటున్న నన్ను ఇంత పెద్దపీట వేస్తారని నేను కలలో కూడా ఊహించలేదన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఒక మంచి మనసుతో ఒక మంచి సదుద్దేశ్యంతో ఒక బీసీ కులస్థులుగా నన్ను తర్చీదిద్దారని అన్నారు. ఆయన సుదీర్ఘపాదయాత్రలో ఆయన ఇచ్చి హామీలలో ఆయన చెప్పే విధంగా అన్నా మీవెంటే వుంటాము, వైఎస్సార్‌సీపీ అనుకూలంగా పనిచేస్తారని హామీ ఇచ్చారు మత్స్యకార పిల్లలకు అమ్మఒడి వంటి పథకాలతో మా మత్యకారులకు న్యాయం చేశారని ఇంగ్లీషు మీడియంలో చదివించుకోలేని పరిస్థితి లేదని అటువంటి మా మత్స్యకారులకు మాలాంటి కులాలకు ఇంగ్లీషు మీడియం చదువుకునే అవకాశం కల్పించారు అని అన్నారు. అమ్మఒడి ద్వారా మాకు భరోసా కల్పించారు. బీసీ వర్గాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని జరగబోయే 2024 ఎన్నికలలో జగన్మోహన్‌రెడ్డి వెంటే మేము ఉంటామని అన్నారు. తిరిగి జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా చూడాలని మేము కోరుకుంటున్నామని తెలిపారు. మత స్యకారులకు ఎప్పుడైనా ఎక్కడైనా మంచి ఉన్నతమైన స్థానం జరిగిందంటే అది వైసీపీ ప్రభుత్వంలో జరిగింది. వైసీపీ మంచి పరిపాలన చేస్తుందన్నారు. మా లాంటి కులాలకు పెద్దపీట వేసి సముచిత స్థానం కల్పించిందని ఈ విషయంలో కృతజ్ఞతలు తెలిపారు. పాదయాత్రలో ఇచ్చిన హామీ అన్ని అమలుచేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు, కార్యకర్తలు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# హైపర్‌టెన్షన్‌పై పలు రంగాలు దృష్టి పెట్టాల్సిన ఆవశ్యకతపై సదస్సు

విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

నిశ్శబ్ద అంటువ్యాధి అయిన హైపర్‌టెన్షన్‌పై భారతదేశంలో పలు రంగాలు దృష్టి పెట్టాల్సిన ఆవశ్యకతపై చర్చించిన ఇప్పిసింకాన్ 2023 అని యంత్రిత రక్తపోటును ఎదుర్కోవడానికి ఉమ్మడి చర్యల కోసం పిలుపునిచ్చిన ఇప్పిసింకాన్ 2023 ప్లీనరీ సెషన్ ప్రారంభమయ్యింది. మంగళవారం ప్రముఖ హోటల్ నందు సదస్సు నిర్వహించారు.భారతీయుల్లోని ప్రతి నలుగురిలో ఒకరు అధిక రక్తపోటుతో బాధపడుతున్నారు. నేషనల ఫ్యామిలీ హెల్త్ సర్వే 5ప్రకారం అధిక రక్తపోటు ఉన్నవారిలో కేవలం 7శాతం మంది స్త్రీలు, 6శాతం మంది పురుషులు మాత్రమే సాధారణ మందులు వాడాతున్నారన్నారు. హైపర్‌టెన్స్‌కు చికిత్స చేయకుండా వదిలేస్తే ఆకస్మిక స్ట్రోక్ గుండెపోటు దీర్ఘకాలికమూత్రపిండ వ్యాధులకు కారణం అవుతుంది. ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శిగా ఇటీవల పదవీ విరమణ చేసిన డా. మనోహర్ అగ్నానీ రక్తపోటు నియంత్రణ లేకపోవడం వలన అది ఉత్పాదకత నష్టానికి దారితీయడంపై నొక్కి చెప్పారు. వ్యాదుల నిర్వహణ కోసం తన ఖర్చులను తగ్గించగలదు చికిత్స చేయని రక్తపోటు కారణంగా అకాలమరణం వైకల్యంకు దారితీసే అవకాశాలను పెంచుతుంది కాబట్టి, ఇది ప్రజలను ఆర్థిక విపత్తుకు గురిచేసింది. భాగస్వామ్యులందరికీ దీని అత్యవసర పరిస్థితి గురించి తెలియజేస్తూ, రక్తపోటు నియంత్రణ ఆర్థిక ప్రాధాన్యతను కూడా మనం లెక్కించాలి అని ఆయన తెలిపారు. మరింత సమాచారానికి 9959154371, 9963980259

# ఘనంగా ఇస్కఫ్ మాతృభాషా దినోత్సవం

## -మాతృభాషను పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత

## -మాజీ విసి ప్రొ.బాలమోహన్‌దాస్





జగదాంబ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం విశాఖ శాఖ ఆధ్వర్యంలో మధురవాడ జిల్లాపరిషత్‌ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆచార్య నాగార్జు విశ్వవిద్యాలం పూర్వ ఉపకులపతి ఆచార్య బాలమోహన్‌దాస్ మాట్లాడుతూ మాతృభాషను పరిరక్షించుకోవడం మన అందరి కర్తవ్యమని విజ్ఞానం కోసం మాతృభాష మనుగడకోసం ఇతర భాషలను విద్యార్థులు నెరవేర్చుకోవాలని, హితవు పలికారు. ఢాకా విశ్వవిద్యాలయంలో జరిగిన బంగాళీ భృాష ఉద్యమంలో అశువులు బాసిన 19 మంది విద్యార్థుల సంస్మరణార్థం యునెస్కొ ఫిబ్రవరి 21న మాతృభధృాష దినోతసవంగా ప్రకటించిందని తెలిపారు. సంస్థ రాష్ట్ర అధ్యక్షులుటిఎస్.సుకుమార్ ఐక్యరాజ్యసమితి పిలుపమేరకు మనభాష సంస్కృతులను ప్రోత్సహిస్తూ ఇతర భాషా సంస్కృతులను గౌరవించే క్రమంలో ఈ వేడకలు మధురవాడ జడ్జీ ఉన్నత పాఠశాల లో జరుపుకోవడం ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్కఫ్ కార్యదర్శి పి.శ్యామ్‌సుందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.రాజబాబు, ఎ.జయప్రద, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైజాగ్ ఆటో ఫెస్ట్ సంబరాలు





ఆరిలోవ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

ప్రతి సంవత్సరంలాగే ఈ ఏడాది కూడా విశాఖ నగరంలో అతి గొప్ప వైజాగ్ ఆటో ఫెస్ట్ - 2023 నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఆటో ఫెస్ట్‌ను విహాన్ ఎలక్ట్రిక్స్ సగర్వంగా సమర్పిస్తుందన్నారు. వచ్చేనెల మార్చి 18, 19 తేదీల్లో బీచ్ రోడ్డు నందు అత్యంత వైభవపేతంగా ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ వారి సహాకారంతో నిర్వహిస్తున్నామని, సుమారు 20 స్టాల్స్‌తో అత్యంత కోలహాలంగా సందర్శకులలో ఉత్సాహాన్ని ఆసిక్తని కలిగిస్తుందని నిర్వాహకులు తెలిపారు.

## సీతం విద్యార్థులకు అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ ఉపకారవేతనం



మాధవధార, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

సీతం ఇంజినీరింగ్ కళాశాలలో విద్యలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పదకొండు మంది విద్యార్థులకి ఎపిటిఎ (అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్) ప్రతినిధుల వారిచే ఒక్కొక్కరికి 231 అమెరికన్ డాలర్లు (సుమారు రూ.20,000) ఉపకారవేతనాలుగా అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఉన్నత చదువులు కోసం ఈ ఉపకారవేతనం ప్రోత్సహాన్ని, స్ఫూర్తిని నిపుతుందని, ఆర్థికంగా సహాయం అందిస్తున్న ఆప్త సంస్థకి కృతజ్ఞతలు తెలిపారు. సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ్ మాట్లాడుతూ ఇటువంటి ప్రోత్సహం ప్రతి సంవత్సరం అందిస్తున్న ఆప్త (ఎపిటిఎ) వారికి, విద్యార్థులను వారి తల్లి దండ్రులను అభినందిస్తూ మిగతా విద్యార్థులకి కూడా స్ఫూర్తి నింపే విధంగా వారు చదువులో రాణించాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి. రామమూర్తి, మెకానికల్ విభాగాధిపతి చెలపాక వెంకటలక్ష్మి, సీహెచ్.ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో ప్రజాస్వామ్యం ఎక్కడ



జి.మాడుగుల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండల కేంద్రంలో మంగళవారం గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై దాడిని వ్యతిరేకస్తూ టీడీపీ శ్రేణులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా టీ.డీ.పీ రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సోమ్మెలి చిట్టిబాబు మాట్లాడుతూ వైస్సార్సీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్‌లో రాక్షస పాలన నడుస్తుం దన్నారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గ పాలనపై ప్రశ్నించే ప్రతి పక్ష టీడీపీ పార్టీ కార్యాలయంపై దాడి చేస్తారా ఏంటి అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడి నాలుగు ఏళ్ళు గడుస్తున్న ఆంధ్రప్రదేశ్‌లో అభి వృద్ధి శూన్యం అవినీతి విపరీతంగా పెరిగిపోయిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర యువత ఉపాధి లేక వేరే రాష్ట్రాలకు వలస వెళ్లిపోతుంటే అటువంటి సమస్యలను పరిస్కారం చేయాల్సింది పోయి రాష్ట్ర, ప్రజల సమస్యలపై పోరాటం చేస్తూ ప్రశ్నించే పార్టీ కార్యాలయాలను విధ్వంసం చేస్తారని అన్నారు. ప్రజాస్వామ్యని పరిరక్షించాల్సిన వైసీపీ ప్రజాప్రతినిధులే టీడీపీ పార్టీ కార్యాలయంపై దాడిని స్వాగతించటం ఏంటి అన్నారు. టీడీపీ జి.మాడుగుల మండల సూపర్ ఎంపీపీ కె. కొండబాబు పాల్గొన్నారు.

## జి.మాడుగులలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల శిక్షణా తరగతులు

### పాల్గొన్న చొక్కాకుల వెంకటరావు



జి.మాడుగుల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు (జిల్లా) పాడేరు నియోజకవర్గం, జి.మాడుగుల మండలంలో స్థానిక శాసనసభ్యులు కె.భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసన సభ్యలతో పాటు పాడేరు నియోజకవర్గ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చొక్కాకుల వెంకటరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన గృహసారథులు, కన్వీనర్స్ టీమ్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని 2024లో జరిగే ఎన్నికలలో మరల జగన్మోహన్ రెడ్డి సీఎంగా రావాలంటే ప్రభుత్వానికి మంచిపేరు తీసుకువచ్చేటట్లు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కె.సత్యనారాయణ, జడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ గాయత్రీదేవి, మండల వైస్సార్సీపీ అధ్యక్షులు కొండమ్మనాయుడు, మండల కన్వీనర్, సర్పంచులు, ఎంపిటీసీలు, డైరెక్టర్లు, వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## చంద్రంపాలెం హైస్కూల్‌లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు



మధురవాడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం విశాఖ ఆధ్వర్యంలో మధురవాడ చంద్రపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు ఘనంగా మంగళవారం జరిగపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వపప కులపతి ఆచార్య వి.బాలయోహన దాసు మాట్లాడుతూ మాతృభాషను పరిరక్షించుకోవడం అందరి బాధ్యత అని, విజ్ఞానం మనుగడ కోసం మాత్రమే ఇతర భాషలను విద్యార్థులు నేర్చుకోవాలని హితవు పలికారు. ఢాకా విశ్వవిద్యాలయంలో జరిగిన బెంగాలీ భాష ఉద్యమంలో అశువులు బాసిన 19 మంది విద్యార్థులు సంస్మరణ అర్థం యునెస్కో ఫిబ్రవరి 21న మాతృభాషా దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. సంస్థ రాష్ట్ర అధ్యక్షులు టిఎస్ సుకుమారన్ ఐక్యరాజ్యసమితి పిలుపుమేరకు మన భాషా సంస్కృతలను ప్రోత్సహిస్తూ- ఇతర భాషా సంస్కృతులను గౌరవించే దినంగా ఈసంవత్సరం మధురవాడ చంద్రంపాలెం హైస్కూల్లో విద్యార్థులతో మాతృభాషా దినోత్సవం జరుపుకోవడం ఆనందం కలుగజేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్కఫ్ కార్యదర్శి పి.సోమసుందర్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎం.రాజాబాబు, ప్రధాన ఉపాధ్యాయురాలు ఎ.జయప్రభ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## డా.కుంభా రవిబాబును మర్యాద పూర్వకంగా కలిసిన చైర్మన్ శతక బుల్లిబాబు



పాడేరు, ఫిబ్రవరి21,ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తాజాగా ప్రకటించిన ఎమ్మెల్సీ అభ్యర్థుల జాబితాలో గవర్నర్ కోటాలో షెడ్యూల్డ్ తెగల నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్.టి.కమిషన్ చైర్మన్ డా.కుంభా రవిబాబు పేరును ప్రకటించిన నేపథ్యంలో విశాఖపట్నంలోని తన స్వగృహంలో డా.రవిబాబును రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు గతంలో ప్రొఫెసర్‌గా, ఎమ్మెల్యేగా పనిచేసి ప్రస్తుతం ఎస్.టి. కమిషన్ చైర్మన్‌గా పనిచేస్తూ ఎంతోమంది గిరిజనులకు అండగా ఉండి ఇప్పుడు ఎమ్మెల్సీగా ఎన్నికకాబోవడం ఎంతో సంతోషంగా ఉందని బుల్లిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు పాడేరు మండలం వైసీపీ మాజీ మండల అధ్యక్షుడు కూడ సింహాచలం, మాజీ ఎంపీపీ రమణ మూర్తి, పాడేరు టౌన్ వైసీపీ ప్రెసిడెంట్ పలాసి రాంబాబుచ వైసీపీ నాయకులు, సింహాద్రి కార్యకర్తలు పాల్గొన్నారు.

గన్నవరం టీడీపి కార్యాలయంపై వైసిపి ముకాల దాడి చాలా దుర్మార్గం

## టీడిపి పార్టీకి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే దాడులు : మాజీ మంత్రి



పాడేరు, ఫిబ్రవరి21, ప్రభాతవార్త

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే జగన్ ప్రభుత్వం టీడీపీ కార్యాలయాలపై దాడులకు పాల్పడుతుందని మాజీమంత్రి కిడారి శ్రావణ్ కుమార్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. పాడేరు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో తెలుగు దేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే జగన్ ప్రభుత్వం టీడీపీ కార్యాలయాలపై దాడులకు పాల్పడుతుందని గన్నవరం టీడిపి కార్యాలయంపై వైసిపి రౌడీ ముకాలు దాడి చేసి ఫర్నిచర్, కంప్యూటర్లు ధ్వంసం చేయడం చాలా దుర్మార్గమని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్దంగా ఉన్నారని యువశక్తి నారా లోకేష్ బాబు చేపడుతున్న యువగళం మహా పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారనీ యువ గళం పాదయాత్ర ఆపడానికే రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు భయభ్రాంతులకు గురి చేసే విధంగా వైసిపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని దాడికి పాల్పడిన వైసిపి నాయకులు వదిలేసి టీడీపీ నాయకులపై కేసులు, అరెస్టులు చేయడం చాలా దుర్మార్గమని తక్షణమే దాడికి పాల్పడిన బాధ్యు లను తక్షణమే శిక్షించాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఈ కార్య క్రమంలో అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకురు వెంకటరమణ రాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు, దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, కొట్నపల్లి మాజీ సర్పంచ్ కొర్ర వాసుదేవరావు, అరకు పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు తామర్ల సత్యనారాయణ, మాజీ కో-ఆపరేటివ్ వైస్ చైర్మన్ టామికే నూకరాజు, అరకు నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కార్జ అచ్చిబాబు, అరకు అసెంబ్లీ ఐటీడిపి కో-కన్వీనర్ ఉబ్బెటి శివసాగర్, టీడిపి యువ నాయకులు మురళి, స్వామి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## డా.కుంభా రవిబాబుకు ఎమ్మెల్సీ పదవిపై ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, డా.నరసింగరావు హర్షం

పాడేరు, ఫిబ్రవరి21,ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబును గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి పార్టీ అధిష్ఠానం, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించడంపై పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.తమర్భ నరసింగరావు హర్షం వ్యక్తం చేశారు. పార్టీని నమ్ముకుని ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేసిన ఎవరినైనా పార్టీ అధిష్ఠానం సుమిచిత స్థానం కల్పిస్తుందని దానికి ఉదాహరణకు రవిబాబును ఎమ్మెల్సీ పదవి గవర్నర్ కోటాలో ప్రకటించడమేనని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు. డా.రవిబాబుకు ఎమ్మెల్సీ పదవి దక్కడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆమె అన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరినీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గుర్తించుతుంటారని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.

## డా.కుంబా రవిబాబుకు శుభాకాంక్షలు వెల్లువలు



పాడేరు, ఫిబ్రవరి21,ప్రభాతవార్త

గవర్నర్ కోటాలో మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ డా.కుంభా రవిబాబును ఎమ్మెల్సీగా ఆపార్టీ అధిష్ఠానం ప్రకటించడంతో రవిబాబుకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. విశాఖలో ఉన్న తన నివాసానికి వివిధ ప్రాంతాల నుంచి వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు పూల బొకేలతో, స్వీట్స్‌తో వెళ్లి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. దీంతో ఎమ్మెల్సి డా.రవిబాబు నివాసం ప్రాంగణం అంతా సందడిగా మారింది.

## పాఠశాలను మూసి వేయవద్దని ఆందోళన



అరకులోయ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

అరకులోయ మండలం సిరగాం పంచాయితీ వర్రతోకవలస గ్రామంలోని ఎంపిపి పాఠశాల ను మూసి వేయరాదని డిమాండ్ చేస్తూ మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రులు సిపిఎం ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కిందంగి రామారావు మాట్లాడుతూ వర్రా తోకవలస గ్రామంలో సుమారు 30 కుటుంబాలు జీవిస్తున్నాయని, 9 మంది విద్యార్థులు పాఠశాలలో విద్యానభ్యసిస్తున్నట్లు తెలిపారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం నూతన ఎడ్యుకేషన్ పాలసి పేరుతో గిరిజన ప్రాంతంలో ఉన్న పాఠశాలలకు తాళం వెయ్యడం సరైంది కాదు. ఈ నేపథ్యంలో స్పందించాల్సిన గిరిజన ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం విచారకరం అన్నారు. కాగా ప్రజలు గెలిపించిన ప్రజాప్రతినిధులు పాఠశాలలు మూసి వేయడంపై వారి వైఖరి చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు చిన్నయ్య, మల్లేష్, స్వామి, గుండు, మహెష్, అఖిల, జెస్సికా, శివతేజ, సంగిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం



అరకులోయ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళ డిగ్రీ కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.భరత్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఆయన మాట్లాడుతూ మాతృభాషలో పరిజ్ఞానం ఉన్నట్లయితే ఇతర భాషల్లో పరిజ్ఞానాన్ని సులభంగా పొందవచ్చునన్నారు. ముఖ్యంగా మాతృభాషను ఎవరూ మరవ కూడదన్నారు. కాగా కార్యక్రమంను డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ కె.పద్మలత, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ చలపతిరావు నిర్వహించగా ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు గోవింద రాజులు, పి.గురువయ్య, కోఆర్డినేటర్ కొండబాబు, ఎన్ఎస్ఎస్ పీవోలు నాగబాబు, వై.విజయలక్ష్మి పాల్గొన్నారు.

## పోల్లూరు రహదారిపై కాంతిరేఖలు



మోతుగూడెం, ఫిబ్రవరి 21ప్రభాతవార్త

రాష్ట్రానికి వెలుగులను అందించే జలవిద్యుత్ ప్రాజెక్టులు మన్య సీమలో నిర్మాణం జరిగి నాలుగున్న దశాబ్ధాలు కావస్తున్నాయి. సీలేరు జలవిద్యుత్ ప్రాజెక్టలలో ఒకటైన పోల్లూరు జలవిద్యుత్ ప్రాజెక్టు సంబంధించిన రహదారిపై దశాబ్ధాల కాలం తరువాత వీధి దీపాలను ఏర్పాటు చేశారు. గతంలో గ్రామా వీధులలో అరకొరగా వీధి దీపాలు ఏర్పాటు చేసి మమా అని అనిపించేసేవారు. వాటి మరమ్మత్తులు కోసం పట్టించుకునే వారు లేక దశాబ్దాల కాలంగా చిమ్మచీకటిలో రహదారి ప్రయాణం కొనసాగించేవారు. గత ఆరు నెలల క్రితం పోల్లూరు పవర్ ప్లాంట్ రెండోవదశ పనులలో భాగంగా ఐదు ఆరు యూనిట్ల నిర్మాణం చేయుటకు పర్యావరణ అనుమతులకై పొల్యూషన్ కంట్రోల్ కమిటీ వారు పోల్లూరు గ్రామంలో గ్రామసభను నిర్వహించారు. ఆ సందర్భంలో పలు సమస్యలలో ఒకటైన మోతుగూడెం టూ పోల్లూరు పవర్ ప్లాంట్ వరకు వీదీ ధీపాలను ఏర్పాటు చేయగలరని పలువురు వారిని అభ్యర్ధించారు. ఆనాటి ఆ సమావేశానికి వచ్చిన స్థానిక ఇతర అధికారులు యాజమాన్యానికి నివేదికలు అందించారు. స్పందించిన సంస్థ మోతుగూడెం జెన్‌కో గ్యారెజీ నుండి పోల్లూరు ఓ అండ్ ఎం స్టోర్ వరకు సుమారు మూడు కిలోమీటర్లు మేర డిస్ట్రిబ్యూషన్ సిబ్బంది వీధి లైట్లు వేశారు. దాంతో కారడవిలో వున్న పవర్ ప్లాంట్ రహదారి విద్యుత్ కాంతులతో కాంతీరేఖలు వెదజల్లేలా చెసారని ఇక రాత్రి వేళల్లో ఎలాంటి భయం లేకుండా రాకపోకలు కొనసాగించ వచ్చని గ్రామస్తులైన రెడ్డి, త్రిమూర్తులు మడ్డు శివరామకృష్ణ కిల్లాడా రామచంద్రమూర్తి పంచాడా నాని పేపాకాయల శ్రీను తదితరులు అధికారులకు సంస్థకు కృతజ్ఞతలు తెలుపుచున్నారు. అలాగే ఎస్.టి.కాలనీలో కూడా వీధి లైట్లు వేయాలని ఆలోచన చేస్తుంన్నారు. వీధి దీపాలు మరమ్మత్తులకు ప్రత్యేకమైన బడ్జెట్ వేసి కొత్త లైట్లు నిర్వహణకు అనుమతి ఇచ్చిన ఎపిజెన్‌కో అధికారులు ఛీఫ్ ఇంజనీర్ బొడ్డు శ్రీధర్ ఎస్ఇ వెంకటేశ్వరరావు, డి.ఇ. భీమవరపు బాలకృష్ణ, సివిల్ ఇఇ బాబూరావుకి, డిస్ట్రిబ్యూషన్ ఎడిఇ ఎఇ, విద్యుత్ సిబ్బందికి సర్పంచ్ ఆకేటి సీత ఎంపిటీసి వేగి నాగేశ్వరరావు మోతుగూడెం పొల్లూరు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## టీడీపీ బలపరిచిన అభ్యర్థి చిరంజీవిరావును గెలిపించండి : సర్పంచ్ పాండురంగ స్వామి



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాండురంగ స్వామి మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో టీడీపీ ఓటర్లను చాలా మందిని తొలగించారని తెలుగుదేశం అభ్యర్థి వేపాడ చిరంజీవి రావును గెలిపించాలని అలాగే అనేక మంది పట్టభద్రులు ఉన్నారని అందరికీ ఓటు నమోదు చేయాలని సర్పంచ్ పాండురంగ స్వామి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జగత్‌రాయ్, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకురు వెంకటరమణ రాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు, దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అరకు పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు తామర్ల సత్యనారాయణ, త్రినాథ్, స్వామి సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రెడ్ బుక్ డే



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల డా.బి.ఆర్ అంబేద్కర్ కళ్యాణ మండప భవనం వద్ద మంగళవారం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి భీమరాజు ఆధ్వర్యంలో రెడ్ బుక్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విప్లవ పదంలో నా ప్రయాణం అనే పుస్తకాన్ని చదివి అవగాహన పరచారు. మండల సిపిఎం పార్టీ సభ్యులకు సైద్ధాంతికంగా అవగాహన పరుచుకుని పార్టీ కార్యాచరణ కార్యక్రమాలలో స్వతంత్ర పాల్గొని అన్నారు. సమాజ మార్పు కోసం పుస్తకాల అధ్యయనం ఎంతో అవసరమని, ప్రతి పాఠక ప్రియులు సమాజం పట్ల అవగాహన పెంచుకోవాలని తెలిపారు. సమాజం పట్ల అవగాహన పెంచుకొని, ఎప్పటికప్పుడు పుస్తకాల అధ్యాయనాన్ని పెంచుకోవడం, చదువుతూ ప్రజల మధ్య ఎల్లవేళలు కార్యాచరణలో ఉండాలని పిలుపునిచ్చారు. మండల వైస్ ఎంపీపీ 1 పాటు పోయి సత్యనారాయణ, లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్, ఎంఎం శ్రీను, జెర్రెల ఉపసర్పంచ్ వంతల గణపతి, గల్లెల నారాయణ, గలల జీనబంధు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధల మధ్య వెంకన్న కళ్యాణం



ఎస్.రాయవరం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మండలంలోని గుడివాడ గ్రామంలోని వేంకటేశ్వర స్వామి కళ్యాణంను భక్తులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మంగళ వారం ఉదయం గుడివాడ గ్రామంలో వెంకన్న ఆలయం వద్ద వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య భక్తుల గోవింద నామ స్మరణతో కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. స్వామి వారి ఐదవ వార్షిక కళ్యాణోత్సవంలో సమరసత సేవా సంస్థ సభ్యులు, భక్తులు గ్రామస్థులు పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని కనులారా చూసి తరించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ధర్మవరం అగ్రహారంలో రామకృష్ణ పరమహంస జయంతోత్సవాలు



ఎస్.రాయవరం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

సద్గురువు రామకృష్ణ పరమహంస వారి 188వ జయంతోత్సవాలను ధర్మవరం అగ్రహారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం వివేకానంద కాలనీలో ఉన్న ఆలయం వద్ద రామకృష్ణ పరమహంస జయంతి కార్యక్రమం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమ నిర్వాహకులు కొరుప్రోలు రమణ మాట్లాడుతూ నేటి సమాజంలో యువతీ యువకులు పరమహంస విధానాలను ఆవలభించి ఆదర్శవంతంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ అచ్యుత్ కుమార్ (నాని) సాగి రమాదేవి, మాడా రమణ, కొరిబిల్లి సాయి గ్రామ ప్రజలు యువత పాల్గొన్నారు.

## పాఠశాల మూసివేత నిర్ణయం వెనక్కు తీసుకోవాలి : సిఐటియు



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగిపుట్టు, మండలం వనగుమ్మ పంచాయితీ, అసరాడ గ్రామం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మూసివేతను తక్షణమే నిలిపివేసి వెనక్కి తీసుకోవాలని సిఐటియు మండల కార్యదర్శి, కె.శంకర్ రావుతో పాటు, విద్యార్థులు, తల్లిదండ్రులతో ధర్నా నిర్వహించారు. విద్యార్థులు తక్కువ ఉన్నారని పాఠశాలను మూసి వేస్తే సహించేది లేదని, ఈ నిర్ణయం విద్య హక్కు చట్టాన్ని వ్యతిరేకించడమే అవుతుందని పేద గిరిజన విద్యార్థులు విద్యకు దూరం అవుతారని దీనితో డ్రాప్ అవుట్ పెరుగుతుందని కాబట్టి పాఠశాల మూసి వేస్తే ఊరుకోబోమని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ డిమాండ్ చేశారు. కె.గంగాధర్, కె.సుఖదేవ్, కె.గోపాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ గంగమ్మ తల్లి జాతర మహోత్సవం

### ప్రత్యేక పూజలు నిర్వహించిన అరకు శాసనసభ్యులు చెట్టి పాల్గుణ



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల సుజన కోట పంచాయితీ స్థానిక సుజనకోట గ్రామలలో (పాత సుజనకోట, కొత్త సుజనకోట) పూర్వం నుండి కొలువుతీరిన గిరిజనుల ఆరాధ్య దైవం భక్తుల కోర్కెలు తీర్చే అమ్మవారు శ్రీ గంగమ్మ తల్లి జాతర మహోత్సవం సందర్భంగా అరకు నియోజకవర్గం శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ, పాడేరు నియోజకవర్గ శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, వైసీపీ యువజన విభాగం ముఖ్య కార్యదర్శి చెట్టి వినయ్, మండల వైసీపీ నేతలు శ్రీ గంగమ్మ తల్లి అమ్మవారికి సారీ సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శ్రీ గంగమ్మ తల్లి అమ్మవారి ప్రత్యేక దర్శనానికి విచ్చేసిన భక్తులకు సుస్వాగతం తెలుపుతూ ఆ గంగా దేవత ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ప్రజలకు అష్ట ఆయురారోగ్యాలు ప్రసాదించాలని నలుమూలల నుంచి వచ్చిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఇటువంటి జాతర మహోత్సవాలు జరుపుకోవడం వల్ల గ్రామ ఐక్యత బలపడుతుందని దీనివల్ల గిరిజన ప్రాంతంలో అన్ని విధాలుగా ఒకే మాట ఒకే తాటిపై నడిచే విధంగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ, పాడేరు నియోజకవర్గం ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, మండల వైసిపి పార్టీ అధ్యక్షులు పాంగి మల్లికార్జున, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షురాలు సిరగం భాగ్యవతి, జోలాపుట్ ఎంపిటిసి కమల, సర్పంచుల ఫోరం అధ్యక్షులు స్థానిక సర్పంచ్ వెంగడ రమేష్, స్థానిక ఎంపీటీసీ మజ్జి సుబ్బలక్ష్మి, సర్పంచులు గంగాధర్ స్వామి, నీలకంఠం, సీనియర్ నాయకులు, జగబంధు, సుందర్ రావు, జెవివిఎన్ మూర్తి, రామ్మూర్తి, ఎండి సులేమాన్, మణి, తిరుపతిరావు, జయదేవ్, శివ, కొండలరావు, దేవా భగత్ రాం, దామోదరం, సాధురం, వరహాలక్ష్మీ, ముఖ్య కార్యకర్తలు, స్థానిక మండల వీఆర్వో రమేష్, అప్పారావు, పాంగి రాజు, పెదబయలు మండల వాసులు సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు, జర్సింగ్ సూర్యనారాయణ, వైస్ ఎంపీపీ కొర్ర రాజుబాబు, కాతరి సురేష్, గంపరాయి సురయ్య, కనకరాజు, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు పాంగి సింహాచలం, సోషల్ మీడియా ప్రతినిధులు ముంచంగిపుట్టు మండలం వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ పాంగి పులిరాజు అల్లూరి సీతారామరాజు జిల్లా కో-కన్వీనర్ చెట్టి ఉదయ్ నియోజకవర్గం సోషల్ మీడియా కో-కన్వీనర్ కూడా దాసు, అభిమానులు, భక్తులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి దీవెనలు అందరిపైనా ఉండాలి

### శ్రీ గంగమ్మతల్లి ఘటాలు మోసిన జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర మూర్తి దంపతులు



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం సుజన కోట గ్రామంలో వెలసిన గిరిజనుల ఇలవేల్పు శ్రీ గంగమ్మతల్లి జాతర సోమవారం, మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ రెండు రోజులు వేడుకల్లోని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లపల్లి సుభద్ర మూర్తి దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరి రోజు అయిన మంగళవారం అమ్మవారి ఘటాలను మోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుభద్ర మాట్లాడుతూ గిరిజనుల ఇలవేల్పు ఆదిదైవంగా పూజింపబడే గంగమ్మతల్లి జాతరకు తమ ఇద్దరి దంపతులను ఆహ్వానించినందుకు గ్రామస్తులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు గిరిజనులు అందరి పైనా ఉండాలని కోరుకున్నట్లుగా చెప్పారు. గ్రామ దేవతల పండుగలు కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసేందుకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ గంగమ్మ తల్లి పండుగ మహోత్సవం గిరిజన ప్రాంతంలోని గ్రామదేవతల పండుగల ఆరంభానికి ముందు చేసుకునే వేడుకని చెప్పారు. ఈ వేడుకను రెండు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించిన ఉత్సవ కమిటీకి అభినందనలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు గిరిజనులు అందరి పైనా ఉండాలని భవిష్యత్తులో అందరికీ మరింత మంచి జరగాలని కోరుకున్నట్లుగా పేర్కొన్నారు. అమ్మవారి పండగ మహోత్సవంలో అరకు శాసన సభ్యులు చెట్టి పాల్గుణ, పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి పెదబయలు, ముంచింగిపుట్టు మండలాల నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొనడం ఎంత సంతోషాన్ని ఇచ్చిందని సుభద్ర పేర్కొన్నారు. సుజనకోట సర్పంచ్ రమేష్, ఎంపిటిసి సుబ్బలక్ష్మి, మాజీ జెడ్పిటిసి గంగాభవాని, సూరయ్య, వినయ్, జర్సింగ సూర్యనారాయణ, మల్లికార్జున్, భగత్ రాం, పులిరాజు, దేవ, సింహాచలం పాల్గొన్నారు.

## ప్రతీ కళాశాల వద్ద పోలీసు వారి ఫిర్యాదు బాక్సు ఏర్పాటు : నర్సీపట్నం టౌన్ సిఐ గణేష్



నర్సీపట్నం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

ప్రతీ కళాశాల వద్ద పోలీసు వారి ఆధ్వర్యంలో ఫిర్యాదుల బాక్సును ఏర్పాటు చేసి తద్వారా విద్యార్థులకు ఎవరికైనా సమస్యలు ఉంటే బాక్సులో రిపోర్టులు చేయాలని నర్సీపట్నం టౌన్ సీఐ నమ్మి గణేష్ పేర్కొన్నారు. మంగళవారం టౌన్ స్టేషన్ ప్రాంగణంలో 30 కళాశాలల యాంటీ ర్యాగింగ్ కమిటీలతో డిఎస్పీ కె.ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కళాశాలల్లో ర్యాగింగ్ నిర్మూలనలో భాగంగా జిల్లా ఎస్పీ ఎంఎస్ గౌతమిశాల ఆదేశాల మేరకు నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న 30 కళాశాలల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీగా ఒక్కొక్క కళాశాలలో ఒక సీనియర్ ఫ్యాకల్టీ, మంచి నడవడిక కలిగిన ఇద్దరు విద్యార్థులు ఒక పోలీస్ ఆఫీసర్‌ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఫిర్యాదు బాక్సులో రిపోర్టు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచి ఆ సమస్య పరిష్కరిస్తామన్నారు. ఈ మధ్యకాలంలో కొంతమంది విద్యార్థులు గంజాయి అక్రమ రవాణాకు తోడ్పడుతున్నట్లు, గంజాయికి అలవాటు పడ్డారని తెలియవచ్చిందని, ఒక వేళ ఇటువంటి నేరానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే విద్యార్థులకు గంజాయి సరఫరా చేసిన వారిపై నిఘా పెట్టి వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా కమిటీల ఏర్పాటు



యలమంచిలి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం యలమంచిలి మున్సిపాలిటీ, మండలం పరిధిలో ఉన్న అన్ని ఇంటర్మీడియట్ కళాశాలలో డిగ్రీ కళాశాలలో ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా కమిటీలు ఏర్పాటు చేసినట్లు రూరల్ ఎస్సై సన్నిబాబు తెలిపారు. ఈ కమిటీల్లో విద్యార్థులు, కళాశాల ఉపాధ్యాయులు, మహిళా పోలీస్, పోలీస్ సిబ్బంది ఉంటారని ప్రతి కళాశాలలో ఒక ఫిర్యాదుల పెట్టే ఏర్పాటు చేయడమైనదని అన్నారు. కళాశాల విద్యార్థులు ఎటువంటి సమస్యలు ఉన్న సదురు ఫిర్యాదు పెట్టిలో తన సమస్యలను వ్రాసి వేస్తే ప్రతివారం ఈ ఫిర్యాదులు పెట్టెను కాలేజీ కమిటీ సమక్షంలో ఫిర్యాదులు పెట్టెను తెరచి చూసి ఫిర్యాదులపై తగు చర్యలు తీసుకుంటారని అన్నారు. రూరల్ పరిధిలోని గ్రామాల్లో గంజాయికి వ్యతిరేకంగా యువకులకు కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు రూరల్ ఎస్సై తెలిపారు.

## 26న కె.కోటపాడు రానున్న ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ వై.వి సుబ్బారెడ్డి

మాడుగుల ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



ఈనెల 26న వైఎస్ఆర్ సీపీ మాడుగుల నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం ఏర్పాటు చేయ నున్నట్లు మంత్రి బూడి ముత్యాల నాయుడు తెలిపారు. ఈనెల 26వతేదీ మధ్యాహ్నం 3గం.కు కే.కోటపాడులో నిర్వహించనున్న సమావేశానికి ఉత్తరాంధ్ర జిల్లాల వైఎస్ఆర్సిపి పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా రానున్నట్లు ఆయన తెలిపారు. నాలుగు మండలాల వైఎస్ ఆర్సిపి నాయకులు ప్రజాప్రతినిధులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని, అదేవిధంగా రానున్న పట్టభద్రుల ఎన్నికలో వైసీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేసి గెలిపించుకోవాలని, మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై పురోగతి సాధించాలని కోటపాడులో స్థానిక నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సూచించారు.

## డోలీమోతలే దిక్కు... అయినా దక్కని చిన్నారి ప్రాణం

హుకుంపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

డోలీమోతతో గర్భిణిని తరలించినా ఫలితం లేకుండా చిన్నారి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలో తీగలవలస పంచాయితీ పనస బంధ గ్రామానికి చెందిన వంతాల భానుకు మంగళవారం నుండి పురిటి నొప్పులు మొదలయ్యాయి. దీంతో భర్త నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం అందించారు. వాహనం అందుబాటులో లేకపోవడంతోను, రహదారి సదుపాయం అంతగా లేకపోవడంతో ఏ వాహనం ఆ గ్రామానికి వెళ్లే అవకాశం లేక వేరే దారి లేక కుటుంబ సభ్యులు కొండపైన గ్రామమైన పనసభంద నుండి డోలీమోత ద్వారా తీగల వలస రహదారికి వరకు తీసుకువచ్చారు. అక్కడ నుంచి ప్రైవేటు వాహనమైన ఆటోలో హుకుంపేట ఆసుపత్రికి తరలించారు. ఎనిమిదవ నెలల నుంచే పురిటి నొప్పులు వచ్చాయని కడుపులో బిడ్డ అడ్డం తిరిగిందని వైద్య సిబ్బంది అతి కష్టమైన ప్రసవం చేశారు. అప్పటికే బిడ్డ మృతి చెందిందని వైద్య సిబ్బంది తెలిపారు. సకాలంలో అంబులెన్స్ గ్రామానికి వచ్చి ఉంటే తమ బిడ్డ ప్రాణాలు దక్కేవని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## శిశు మరణాలకు వైద్య ఆరోగ్య, ఐసిడిఎస్ సిబ్బంది బాధ్యత వహించాలి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త

జిల్లాలో శిశు మరణాలు ఎక్కువగా ఉన్నాయని, అందుకు సంబంధిత వైద్య ఆరోగ్య, ఐసిడిఎస్ సిబ్బంది బాధ్యత వహించాలని జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం కలక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా పిల్లలకు షెడ్యూల్ ప్రకారం వేక్షిన్ వేయకపోవటం, తల్లి పాలు ఇవ్వటంపై సరైన అవగాహన లేకపోవటంతో పాటు ఇతర పలు అంశాలు ప్రభావం చూపుతున్నాయని, వాటిని అధిగమించటానికి వైద్య ఆరోగ్య శాఖ, ఐసిడిఎస్ పరస్పర సహకార సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రతి శిశు మరణం నమోదు కావాలని, మరణాలను విశ్లేశించాలని ఆదేశించారు. ఆశా కార్యకర్త ప్రతి నెలా నాలుగు సార్లు బాలింతల ఇంటికి వెళ్లాలని, వారికి అవగాహన కల్పించాలని, వారు సందర్శించినట్లు ధృవపత్రం సమర్పించాలని ఆదేశించారు. బాలింతల ఇళ్ళను సందర్శించకపోతే సంబంధిత ఆశా కార్యకర్తలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. బాలింతలు బిడ్డలకు ఎలా తల్లి పాలు పట్టాలి, ఏ పొజిషన్‌లో ఉంచాలి లాంటి అంశాలను వారికి అవగాహన కల్పించాలని, తల్లి పాలు లేకపోతే ప్రత్యామ్నాయ మార్గాలు వారికి సూచించాలని ఆదేశించారు. ముఖ్యంగా తల్లిపాలు సరైన రీతిలో పట్టకపోవటం, వేక్సిన్ వేయకపోవటం వల్ల బిడ్డలో ఇమ్యూనిటీ తగ్గి మరణాలు సంభవించే అవకాశం ఉన్నందున అంగన్వాడీలు, ఆశాలు తల్లిపాలు పట్టడంపై అవగాహన కల్పించాలన్నారు. రంపచోడవరం ఫరిధిలో గత మూడు నాలుగేళ్ల నుండి ఈ కార్యక్రమాలు నిరంతరం చేయటం వల్ల అక్కడ శిశు మరణాలు అతి తక్కువగా ఉన్నాయన్న విషయం గుర్తించాలన్నారు. మెడికల్, ఐసిడిఎస్ అధికారులు మండల స్థాయిలో సమీక్షలు నిర్వహించాలన్నారు. అవసరమైతే అందరికీ శిక్షణలు అందిస్తామని, శిశు మరణాలు లేకుండా అన్ని జాగ్రత్త చర్యలు పాటించాలని సూచించారు. ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో వేక్షిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. అనవసరంగా కెజిహెచ్‌కు రిఫర్ చేయడం సరికాదని, ఊరికే రిఫర్ చేస్తే సంజాయిషీ ఇవ్వాల్సి ఉంటుందని హెచ్చరించారు. సిడిపిఓలు, మెడికల్ అధికారులు గ్రామాలలో పర్యటించి శిశు మరణాల పట్ల అప్రమత్తం కావాలన్నారు. నాటు మందులతో చనిపోతే సంబంధిత నాటు మందు ఇచ్చే వైద్యుడు బాధ్యత వహించాలన్నారు. ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాలకృష్ణ మాట్లాడుతూ, గర్భిణులను ముందే గుర్తించి, వారికితొమ్మిది నెలలలో ఒక్కసారైనా స్కానింగ్ చేయించి వారి ప్రసవ తేదీని తెలుసుకోవాలని వారిని నిరంతరం ట్రాక్ చేయటం ద్వారా శిశు మరణాలు తగ్గించవచ్చన్నారు. అదేవిధంగా తల్లి కూడా పౌష్టికాహారం తీసుకొనే విధంగా చూడాలని, తల్లి ఆరోగ్యంగా ఉంటే పుట్టే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. మన ఇంట్లో పుట్టిన బిడ్డలను ఎలా సంరక్షించుకుంటామో వారిని కుడా అలాగే చూడాలని సూచించారు. గర్భిణులను సకాలంలో ఆసుపత్రిలో చేర్పించాలని, అవసరమైతే బర్త్ వెయిటింగ్ హాల్స్‌ను వినియోగించుకోనేల అవగాహన కల్పించాలన్నారు. గృహ ప్రసవాలను అరికట్టి ఆసుపత్రి ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు. విశాఖపట్నం ఎఎన్ఎం శిక్షణా కళాశాల ప్రిన్సిపాల్ డా.సుజాత మాట్లాడుతూ డెత్ ఆడిట్ జరగాలన్నారు. ప్రతి మరణాన్ని విశ్లేషించి కారణాలు తెలుసుకోవాలని, వాటిని అధిగమించటానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యాధికారి మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో అందరూ సక్రమంగా పనిచేయాలని, తద్వారా గర్భిణులను, బాలింతలను ట్రాక్ చేయటం, అవగాహన కల్పించటం చేయాలని సూచించారు. ఈ సమీక్షలో అదనపు డిఎంహెచ్ఓ డా.లీలా ప్రసాద్, ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ అధికారులు, సిడిపిఓలు, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బావిలో దూకి వ్యక్తి ఆత్మహత్య



యలమంచిలి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో మంగళవారం సన్యాసమ్మ చెరువు సమీపంలో బావిలోకి ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు. యలమంచిలి పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తలంక నూకరాజు(57) కొద్దిరోజుల క్రితం అతని భార్య మృతి చెందటంతో మనస్తాపానికి గురై బావి లోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడని పట్టణంలోని గాంధీనగరం వీధిలో నివసించుచున్నట్లు, నలుగురు కుమార్తెలు ఒక కొడుకు ఉన్నారని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వైద్యులు స్థానికంగా నివాసం ఉండాలి

### లేకపోతే చర్యలు తప్పవు : జిల్లా కో ఆర్డినేటర్ రమేష్ కిషోర్





నక్కపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మండల కేంద్రమైన నక్కపల్లి 50 పడకల ఆసుపత్రిలో పని చేసే వైద్యులు, సిబ్బంది స్థానికంగా నివాసం ఉండాలని లేకపోతే చర్యలు తప్పవని వైద్య విధాన పరిషత్ జిల్లా కో-ఆర్డినేటర్ రమేష్ కిషోర్ సూచించారు. మంగళ వారం ఆయన 50 పడకల ఆసుపత్రిని ఆకస్మాత్తుగా తనిఖీ చేశారు. రోగులు ఉన్న వార్డులు, ఆపరేషన్ థియేటర్ గది, యంత్రాలను ఆయన పరిశీలించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు సిబ్బంది పలకరించే విధంగా ఉండాలని, ప్రతి ఒకరు బాధ్యతగా పని చేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన ముంచంగిపుట్టు లాంటి ఆసుపత్రిలో నెలకు 80 వరకు ఆపరేషన్ కేసులు చేస్తున్నారని, నక్కపల్లిలో చాలా తక్కువగా అవుతున్నాయని, దీనిపై డాక్టర్లు శ్రద్ధ వహించి కేసులు పెంచాలని ఆయన ఆదేశించారు. నక్కపల్లి ఆసుపత్రి విషయంలో ఫిర్యాదులు వస్తున్నాయని, గర్భిణులు పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్లక్ష్యంగా ఉండవద్దని వైద్యులు అన్నారు. ఆసుపత్రికి ఎప్పని వచ్చినా కూడా కొరత ఉందని చెప్పిన సంబంధిత అధికారికి తెలియపరచాలని ఆయన అన్నారు. ఉద్యోగం చేస్తున్న ప్రతి ఒక్కరూ ఐడి కార్డు ధరించాలని, అన్ని రకాలకు సంబంధించిన డాక్టర్లు నక్కపల్లిలో ఉన్నారని ఈ విషయం ప్రజలకు తెలియపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.జనార్దన్, ఈశ్వర్ ప్రసాద్, జయలక్ష్మి, వంశీకృష్ణ, ఇమామ్ ఉన్నారు.

## బాధితులపై కేసులా : టీడీపీ ఇన్‌ఛార్జి పీవీజీ కుమార్



మాడుగుల ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

బాధితులపై కేసులు పెట్టడం జగన్ సర్కార్ సైకో పాలనకు నిదర్శనమని మాడుగుల తెలుగు దేశం పార్టీ ఇన్‌ఛార్జి పీవీజి కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఇక్కడ టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బాధితులపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. అరాచకత్వం రాక్షసత్వంతో ఆంధ్ర ప్రదేశ్‌ను అస్తవ్యస్తం చేస్తున్న ప్రభుత్వ పనితీరు అందరు గమనిస్తున్నారని మండిపడ్డారు. ఇటీవలే జరిగిన గన్నవరం సమస్య ఇందుకు ఉదాహరణగా నిలుస్తుందన్నారు. పోలీసులు అధికారులు దగ్గరుండి టీడీపీ కార్యాలయంపై దాడి చేయించారని ఆరోపించారు. ముఖ్యంగా బీసీ సామాజిక వర్గ నాయకులు దొంతు చిన్నాపై కక్ష కట్టి తన కుటుంబంపై రౌడీ మూకతో గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ దాడి చేయించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి పాలనలో ఎస్సి ఎస్టీ సెల్లా సెక్షన్ 307 దుర్వినియోగం అవుతుంది అన్నారు. అసలు మనం ఆటవిక యుగంలో ఉన్నామా, కిరాతక పాలనలో ఉన్నామా, అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజా స్వామ్యన్ని అపహాస్యం చేస్తూ ప్రతి పక్ష పార్టీలపై దాడులు విధ్వంసాలకు అరాచక పాలన కొన సాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జిలు పుప్పాల రమేష్, గొల్లపల్లి శ్రీరామ్మూర్తి, యూనిట్ ఇన్‌ఛార్జిలు లెక్కల కాశీబాబు, ఇల్లి సూర్యప్రకాశ రావు, గుడివాడ సూరిబాబు, బీసీ సెల్ అధ్యక్షులు గండి గోవింద్, టీఎన్‌టీయుసి కార్యదర్శి ఎవిఎన్ ప్రసాద్, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు పుట్ట సంతోష్ కుమార్ యువ నాయకులు గండి మణికంఠం పాల్గొన్నారు.

## యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు

చోడవరం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

కాలేజీలో ర్యాగింగ్ నిర్మూలించే నిమిత్తంఅనకాపల్లి జిల్లా ఎస్పీ ఎంఎస్ గౌతమి శాలి ఆదేశాల మేరకు చోడవరం టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న 16 కాలేజీలలో యాంటి రేగింగ్ కమిటీగా ఒక్కొక్క కాలేజీలో ఒక సీనియర్ ఫ్యాకల్టీ, మంచి నడవడిక కలిగిన ఇద్దరు స్టూడెంట్స్, ఒక పోలీస్ ఆఫీసరను ఏర్పాటు చేసి మంగళవారం 16 కాలేజీలకు చెందిన యాంటీ ర్యాగింగ్ కమిటీలతో సమావేశం నిర్వహించినట్లు చోడవరం సిఐ బి.శ్రీనివాస్ తెలిపారు. ప్రతీ కాలేజీలో పోలీసువారి తరఫున కంప్లైంట్ బాక్స్‌ను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఎవరికైనా సమస్యలు ఉన్నచో కంప్లైంట్ బాక్స్ నందు రిపోర్టులను వేయవలసినదిగాను, సదర్ రిపోర్ట్ ఇచ్చిన వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సదరు సమస్యపై సత్వర పరిష్కారం చేయబడునని తెలిపారు. కొంతమంది విద్యార్థులు గంజాయి అక్రమ రవాణకు, గంజాయి త్రాగుటకు అలవాటు పడుతున్నారని అన్నారు. ఒకవేళ సదరు నేరానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు చెప్పారు. సదరు విద్యార్థులు గంజాయి సరఫరా చేసిన వారిపై నిఘా పెట్టి వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోనబడునని తెలిపారు.

## ఘనంగా స్వయంభు పుష్పాంజలి సేవ

చోడవరం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా చోడవరంలో వేంచేసియున్న అత్యంత మహిమాన్విత పురాణ చరిత్ర కలిగిన చోడవరం గంగా సమేత శ్రీ గౌరీశ్వర స్వామివారికి పుష్పాంజలి సేవ ఘనంగా జరిగింది. మంగళవారం వివిధ రకాల పుష్పాలతో స్వామివారిని అమ్మవారిని అలంకరించి పుష్పయాగం (పుష్పాంజలి సేవ) నిర్వహించారు. దేవస్థానం చైర్మన్ గూనూరు వెంకట సత్యనారాయణ, కార్యనిర్వహణాధికారి ఎస్వీ వి.సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో స్వామి వారి సన్నిధిలో కొలువు తీరిన గౌరీ పార్వతులను పుష్పాలతో అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. కళ్యాణ మహా శివరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా వేకువ జామునే రుద్ర మండపం, హెూమం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం నుంచి అనేకమంది భక్తులు స్వామివారిని దర్శించేందుకు బారులు తీరారు. స్వామివారి మండపంలో కోలాట బృందాలు నిర్వహించిన కోలాట నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ధర్మకర్తల పాలక మండలి సభ్యులు మండా శ్రీరామమూర్తి, ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచలి శ్రీనివాస్, చలపతిరావు, వెంకట రావు, సహాయ అర్చకులు సంగీసా మహేష్, విఘ్నేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

మాడుగుల ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మాడుగులలో బుధవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు భారత నిర్మాణ సేన ట్రస్ట్ ప్రతినిధి జి.మహేష్ మంగళవారం తెలిపారు. స్థానిక పాల కేంద్రంలో విశాఖ శంకర్ ఫౌండేషన్ సహకారంతో ఈ శిబిరం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కాబట్టి మాడుగుల ప్రాంత నేత్ర రోగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు.

## పివిజి తీరుపై మండి పడుతున్న కేజే పురం దేశం నాయకులు

మాడుగుల ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ మాడుగుల నియోజకవర్గ ఇన్‌చార్జి పివిజి కుమార్ తీరుపై కె.జె.పురం గ్రామంలో పలువురు తెలుగుదేశం నాయకులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. మాడుగుల మండలం కే.జె.పురం మేజర్ పంచాయితీలో గ్రామ శాఖ అధ్యక్షులకి గాని, ఎంపీటీసీలకు గాని, బూత్ ఇన్‌చార్జిలకు గాని ఎటువంటి సమాచారం లేకుండా గ్రామంలో జరుగు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు మంగళవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. అక్కడ ఉన్న వైసిపి కార్యకర్తలతో మమేకమై వారితో ప్రయాణిస్తూ తెలుగుదేశం పార్టీ సభ్యులను పట్టించుకోని పీవిజి కుమార్ వైఖరిని వ్యతిరేకిస్తున్నట్టు పేర్కొన్నారు. ఆయనపై అసంతృప్తితో ఉన్న కార్యకర్తలకి దిశ నిర్ధేశాన్ని ఏర్పాటు చేయలని, ఇన్‌చార్జ్ వైఖరి మార్చుకోవాలని హితవు పలికారు. మరోసారి గ్రామంలోకి వచ్చినప్పుడు ఇక్కడ ఉన్న గ్రామ శాఖ అధ్యక్షులకి ఎంపిటిసికి, బూత్ ఇన్‌చార్జికి తెలియపరచి గ్రామంలో అడుగుపెట్టాలని కేజేపురం గ్రామ శాఖ అధ్యక్షులు రాపెట్టి జోగినాయుడు మండల మహిళా అధ్యక్షురాలు కర్రీ నాగమణి సీనియర్ నాయకులు ఉపాధ్యక్షులు సరగడం ఆదిబాబు, ఆడారి బాబ్జి, చిన్నం దాలిబాబు లావతల్లి (ఎంపిటిసి) ఎల్లపు రాము కాళ్ళ కోటేశ్వరరావు మద్దాల కోటమ్మ కర్రీ సంతోష్ ఆడారి సన్యాసి రావు ఆడారి బలరాం ఆడారి నారాయణరావు రాజమండ్రి గోవిందా తదితర కార్యకర్తలు పేర్కొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్, క్రీడా సామాగ్రి పంపిణీ చేసిన పోలీసులు

### అన్ని రంగాలలో విద్యార్థులు ప్రతిభను కనబరచాలి : సిఐ అశోక్ కుమార్





గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలంలో పలు పాఠశాలలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాంలో భాగంగా అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, సిఆర్పిఎఫ్ 234 కమాండెంట్ సంజయ్ కుమార్ ద్వివేది ఆదేశాలు మేరకు గిరిజన పాఠశాలలలో బాలబాలికలను నోట్ బుక్స్, క్రీడ సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గూడెంకొత్తవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్, సిఆర్పిఎఫ్ 234 బెటాలియన్ ఎఫ్ కంపెనీ సహాయ కమాండెంట్ బీరేంద్ర కుమార్ మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లోనూ గిరిజన విద్యార్థులు ప్రతిభ కనబరచాలని అన్ని రంగాలలోనూ రాణించాలని అన్నారు. పోటీ ప్రపంచంలో ప్రతిభవంతులైన వారికి మాత్రమే ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని భవిష్యత్తులో మంచి లక్ష్యాలను సాధించాలని సంకల్పంతో విద్యా నేర్చుకోవాలని తెలిపారు. సంకల్పమైన సాధనతో విజయాలు వరిస్తాయని అది గమనించి అందరూ బాగా చదువుకోవాలని సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గవర్నర్ కోటలో కుంభ రవిబాబుకి ఎమ్మెల్సీ వరించడం హర్షణీయం

### పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్

గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



రాష్ట్రంలో నూతన ఎమ్మెల్సీ అభ్యర్థిగా గవర్నర్ కోటలో ఎంపికైన డాక్టర్ కుంభ రవిబాబుని గూడెంకొత్త వీధి వైసిపి మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, పిఎసిఎస్ చైర్మన్ వసుపరి ప్రసాద్ విశాఖపట్నంలో మర్యాదపూర్వకంగా కలిసి హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్ మాట్లాడుతూ చిత్తశుద్ధి కలిగిన నాయకునిగా, పార్టీ నిర్ణయాలను కట్టుబడి పనిచేస్తున్నందుకుగాను, గిరిజన ప్రాంత ప్రజల నష్ట కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపుతూ గిరిజన ప్రాంత ప్రజలు మన్ననలు పొందుతున్న డాక్టర్ కుంభ రవిబాబుకి రాష్ట్ర గవర్నర్ కోటలో ఎమ్మెల్సీ సీటు వరించడం హర్షించదగ్గ సందర్భమని అన్నారు. మరిన్ని పదవులు అలంకరించి గిరిజన ప్రాంత అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు.

## సీతం రాజు సుధాకర్‌ను గెలిపిద్దాం

### జగనన్నకు గిఫ్ట్ ఇద్దాం : ఎమ్మెల్యే గొల్ల బాబురావు



ఎస్.రాయవరం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైకాపా అభ్యర్థి సీతం రాజు సుధాకర్ గెలిపించే విషయంలో ప్రతి ఒక్కరూ కష్టపడదామని, నియోజవర్గం నుంచి అధిక మెజారిటీ ఇచ్చి జగనన్నకు గిఫ్ట్ ఇద్దామని పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు కోరారు. మంగళవారం కొరుప్రోలు క్యాంపు కార్యాలయం వద్ద విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్చి 13న జరిగే ఎం.ఎల్.సి. ఎన్నికలలో ఎంఎల్‌సిని గెలిపించి సిఎంకు బహుమతిగా ఇద్దామని, ఈ సందర్భంగా పార్టీశ్రేణులకు ఎమ్మెల్యే దిశానిర్ధేశనం చేశారు. నియోజకవర్గంలో 80శాతం ఓట్లు మనపార్టీకి వచ్చేటట్లు కృషి చేయాలని అన్నారు. ఉత్తరాంధ్ర ఎం.ఎల్.సి. పట్టభద్రుడు సీతంరాజు సుధాకర్‌కు అధిక మెజారిటీ రావాలంటే మనందరం కష్టపడాలన్నారు. మన నియోజకవర్గంలో పట్టభద్రులకు సంబంధించి 5వేల ఓట్లు ఉన్నాయి. ప్రతి ఒక్క పట్టభద్దుడిని కలసి జగనన్న పథకాలు వివరించి ఎం.ఎల్.సి. అభ్యర్థిని గెలిపించాలని, ప్రతి ఒక్కరు వారిని చైతన్య పరచాలని గొల్ల బాబురావు అన్నారు. సి.ఎం. జగన్మోహన్ రెడ్డి ఎం.ఎల్.సి. జాబితాలో బి.సి.లకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని, ఇది బి.సి.లో విప్లవాత్మకమైన మార్పు అని సి.ఎం.ని కొనియాడారు. మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణరాజు, జిల్లా వ్యవసాయ మండల చైర్మన్ చిక్కాలరామారావు, పార్టీ నాయకులు ధనిశెట్టి బాబూరావు, సీరం నరసింహమూర్తి, లోడగల చంద్రావు, సింహాచల దేవస్థానం బోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషరత్నం, శ్రీపతి రాజు, మామిడి చంటి, చేకూరి శ్రీరామ చంద్ర రాజు, సందీప్, తాతారావు, పాయకరావుపేట జెడ్పీటీసీ లంకా సూరిబాబు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శుభ్రమైన బంధురు సరస్సు

నక్కపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



ఉప్మాక వెంకటేశ్వర స్వామి సన్నిధికి వచ్చినవారు ముందుగా పుణ్యస్నానాలు ఆచరించే బంధురు సరస్సు శుభ్రమైంది. ఈ బంధురు సరస్సు చుట్టూ నాచుతో భక్తులు దిగడానికి అవకాశం లేకపోవడంతో ఈ విషయాన్ని గమనించిన స్థానికులు భక్తులు ఆలయ అధికారులు దృష్టికి మండల పరిషత్ అధికారులు దృష్టికి తీసుకెళ్లి విషయం తెలిసినదే! ఈ మేరకు ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, పిఓపిఆర్డి వెంకట్ నారాయణలు ఆలయ అధికారులతో ఇటీవల మాట్లాడారు. స్పందించిన ఆలయ అధికారులు చెరువులో ఉన్న నాచును పిచ్చి మొక్కలను తొలగిం చారు. చెరువు మొత్తం శుభ్రం చేశారు. కొద్ది రోజుల్లో జరిగే స్వామివారి కళ్యాణోత్సవాలు చూసేందు కొచ్చే భక్తులకు ఇబ్బందులు సరస్సు శుభ్రపరచడంతో పుణ్య స్నానాలు ఆచరించినందుకు ఉపయోగం ఉందని స్పందించిన ఆలయ అధికారులకు ఎండిఓ, పిఓపిఆర్డీలు అభినందించారు.

## పోలీసుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

### విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే గ్రీవెన్స్ డే లక్ష్యమని పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ చెప్పారు. మంగళవారం జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రీవెన్స్ నిర్వహించారు. ఇందులో భాగంగా పలు పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న తొమ్మిది మంది సిబ్బంది తమ వినతులను సీపీ శ్రీకాంత్ కి తెలియపరిచారు. ఇందులో డెప్యూటేషన్‌కు అనుమతి ఇవ్వాలని, ఆరోగ్య సమస్యలు దృష్ట్యా లా అండ్ ఆర్డర్ నుండి ట్రాఫిక్‌కు పంపాలని, పిల్లల ఆరోగ్యం బాగా లేనందువల్ల వారి సంరక్షణ కొరకు వేరే స్టేషన్‌కు బదిలీ చేయమని, ఇంక్రిమెంట్ పడడంలో జాప్యం జరిగిందంటూ వినతులు అందజేశారు. వినతులను పరిశీలించిన సీపీ శ్రీకాంత్ సంబంధిత విభాగ అధికారులను పరిష్కరించాలని అదేశించారు.

## బోటు షికారులో గల్లంతైన యువకుల ఆచూకీ లభ్యం

విశాఖ క్రైమ్ -ప్రభాతవార్త

సరదాగా బోటుపై సముద్రంలోకి విహారానికి వెళ్లి బోటును నిలిపి స్నానానికి దూకడంతో కనిపించకుండా పోయిన ఇద్దరు యువకుల ఆచూకీ లభ్యమైంది. ఎక్కడైతే స్నానానికి దిగి అదృశ్యమైయ్యారో ఆ ప్రదేశంలోనే స్కూబా డైవర్లు యువకుల మృతదేహాలను గుర్తించారు. అప్పుఘర్‌కు చెందిన ఫైబర్ బోట్ డ్రైవర్ ఉమ్మిడి అనిల్(25), మారుపల్లి ప్రవీణ్(18) తమ ప్రాంతానికి చెందిన మరో 15 మందితో ఆదివారం మధ్యాహ్నం 1.30గం.ల సమయంలో బోటులో జాలరి ఎండాడ తీరం నుంచి సముద్రంలోకి వెళ్లారు. సుమారు నాలుగు కిలోమీటర్లు దూరం లోపలికి వెళ్లాక అక్కడ బోటును నిలిపివేసి, ప్రవీణ్ సముద్రంలో స్నానానికి దూకాడు. అయితే అతడు ఎంతసేపటికీ బయటకు రాకపోవడంతో అనిల్ కూడా దూకాడు. అతడు కూడా కనిపించకపోవడంతో బోటులో ఉన్నవారంతా ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో మరికొందరు సముద్రంలోకి దిగి, గల్లంతైన వారికోసం అన్వేషించారు. అయినా ఫలితం లేకపోవడంతో తీరానికి చేరుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. గత మూడు రోజులుగా ఎంవిపి పోలీసులు, మైరెన్ పోలీసులు, కోస్ట్ గార్డ్ సిబ్బందితో పాటు స్థానిక మత్స్యకారులు కలిసి గల్లంతైన యువకుల కోసం గాలింపు చర్యలు చేశారు. ఈ మేరకు మంగళవారం స్కూబా డైవర్లకు అనీల్, ప్రవీణ్‌ల మృతదేహాలు లభ్యమయ్యాయి. యువకుల మృతదేహాలను ఒడ్డుకు చేర్చారు. ఈ సమాచారం తెలుసుకొన్న స్థానిక మత్స్యకారులు భారీ ఎత్తున సముద్ర తీరం వద్దకు చేరుకొన్నారు. దీంతో విశాఖ సాగర తీరంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతుల్లో అనిల్‌కు నాలుగేళ్ల కిందట వివాహమై మూడేళ్ల కుమారుడు, తొమ్మిది నెలల కుమార్తె ఉన్నారు. ప్రవీణ్‌కు ఇంకా వివాహం కాలేదని స్థానికులు పేర్కొన్నారు. బాధిత కుటుంబాలను వైసిపి వైజాగ్ ఈస్ట్ సమన్వయకర్త విజయ నిర్మల, వైసిపి విశాఖ పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌లు పరామర్శించారు.

## ప్రథమ చికిత్సపై పోలీసులకు శిక్షణా తరగతులు

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త



ప్రథమ చికిత్సపై పోలీసులకు అవగాహనా తరగతులను నిర్వహించారు. నగర పోలీసు కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ అదేశాలతో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఇండస్ హాస్పిటల్ యాజమాన్యం నగర పోలీస్ సిబ్బందికి ఈ తరగతులను ఇండస్ ఆసుపత్రిలో నిర్వహించారు. ఇందులో భాగంగా ట్రాఫిక్, బీచ్ సాండ్ బందోబస్తు, ఇతర విధులు నిర్వర్తించే 50 మంది పోలీసు సిబ్బందికి రోడ్డు ప్రమాదాల బారిన పడిన వారికి, సముద్రంలో గల్లంతయిన వారికి, ఇతర అత్యవసర సమయాలలో బాధితులకు వెంటనే అవసరమగు ప్రథమ చికిత్స చేసే విధానాన్ని, మెలకువలను నిపుణులైన వైద్యులు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి సునీల్ సుమిత్, నగర పోలీసు అధికారులు, సిబ్బంది, బి.మధు (ప్రెసిడెంట్ రోటరీ క్లబ్), వై.సుధీర్ కుమార్ (జిఎం ఆపరేషన్), డా.శ్రీనివాస్ (క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్), డా.కే.తపతి (ఇంటెన్సివ్ స్పెషలిస్ట్) సిహెచ్. వెంకటేష్ (క్వాలిటీ మేనేజర్), బి.తెరిషా (ఐసిఎన్) పాల్గొన్నారు.

## గంజాయి విక్రయాలపై కొరడా

### లంకెలపాలెం, అగనంపూడి ప్రాంతాల్లో దాడులు -ఇద్దరు మహిళలు అరెస్ట్ -400 గ్రాముల గంజాయి స్వాధీనం

విశాఖ క్రైమ్ -ప్రభాతవార్త

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్, స్టీల్ ప్లాంట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయాలపై పోలీసులు కొరడా ఝుళిపించారు. తీగ లాగితే డొంక కదిలిన చందాన గంజాయి సేవిస్తున్న వారిని అదుపులోకి తీసుకొని విచారించగా విక్రయాలు జరిపే నేరస్తుల వ్యవహారం బయటపడింది. మీడియా సమావేశంలో సౌత్ జోన్ ఎసిపి త్రినాథ్ వివరాలను తెలియజేశారు. కేవీఆర్ రిజర్వాయర్ వద్ద కొందరు గంజాయి సేవిస్తునట్టు సమాచారం అందుకొన్న స్టీల్‌ప్లాంట్ పోలీసులు అక్కడికి చేరుకొని ఐదుగురిని అదుపులోకి తీసుకొన్నారు. అనంతరం వారిని విచారించగా లంకెలపాలెంలోని దాసరి రాజన్న, అగనంపూడిలోని జరీ నాయక్ అనే మహిళలు పాన్ షాపులలో గంజాయి విక్రయాలు జరుపుతున్నట్టు తెలుసుకొని దాడులు నిర్వహించారు. ఈ మేరకు ఇద్దఋ మహిళలను అదుపులోకి తీసుకొని సుమారు 400 గ్రాముల గంజాయి స్వాధీనం సీగేసుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితులు ఒడిశా, బరంపూర్ నుండి గంజాయిని తీసుకొచ్చి విక్రయాలు చేస్తునట్టు పోలీసుల విచారణలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్టీల్‌ప్లాంట్ సిఐ శ్రీనివాసరావు, ఎస్సైలు సోమునాయుడు, వరలక్ష్మి పాల్గొన్నారు.

## కంచి కామకోటి పీఠం ఆలోచనకు అనుగుణంగా నడుచుకుంటాం

విశాఖపట్నం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

కంచి కామకోటి పీఠం ఆలోచనకు అనుగుణంగా నడుచుకుంటామని రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి అమర్నాథ్ చెప్పారు. శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శంకరాచార్య శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి పౌర అభివందన సభ స్థానిక ఏయు కాన్వెంక్షన్ హాలులో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ దాదాపు 2500 ఏళ్ల క్రిందట వైదిక సంప్రదాయ వ్యతిరేక శక్తులు మతాచార పద్ధతుల కారణముగా ప్రాచీన వేద, ధర్మాలు తుడుచు పెట్టుకుపోయే ప్రమాదం ఏర్పడినపుడు వేద ధర్మ పరిరక్షణ కోసం ఆది శంకరాచార్యులు నడుం బిగించారని చెప్పారు. తన అసాధారణమైన యోగ శక్తితో పరమేశ్వరుడుని దర్శించుకొని ఆ హరుడు ప్రసాదించిన ఐదు స్పటిక లింగాలతో భారతదేశంలో ఐదు చోట్ల ఫీఠాలు స్థాపించారని భక్తుల విశ్వాసం. ఐదు ఫీఠాలలో కంచి పీఠానికి ఆది శంకరులు సర్వజ్ఞ పీఠాధిపతిగా ఉంటూ శృంగేరి, పూరి, ద్వారకా, బద్రీనాథ్ ఫీఠాల భాధ్యతలను శిష్యులకు అప్పగించారని తెలిపారు. ఆదిశంకరులు తరువాత శంకర విజయేంద్ర సరస్వతి స్వామి 70వ ఫీఠాధిపతిగా కొనసాగుతూ మనలను ఆశీర్వదించడానికి మన మధ్య ఉన్నారని అన్నారు. విజయేంద్ర సరస్వతి తన 13వ ఏటనే సన్యాస దీక్షను స్వీకరించారు. మహాస్వామి శ్రీ చంద్రశేఖర సరస్వతి స్వామి శిష్యరికంలో వేద వేదాంగాలను అభ్యసించారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం శతాబ్ధాల క్రిందట స్థాపించిన కంచికామ కోటిపీఠం వాటికి కట్టుబడి ప్రజాహితం కోసం విద్య వైద్య వేద రంగాలలో ఎన్నో వ్యవస్తలను ఏర్పాటు చేసిందని అమర్నాథ్ తెలియజేశారు. శ్రీ విజయేంద్ర సరస్వతి అన్ని సామాజిక వర్గాలకు అందుబాటులో ఉంటూ అందరికి తన ఆప్యాయతను, ఆశీర్వాదాలను అందిస్తూ వస్తున్నారు. నిరుపేద అర్చకులను గుర్తించి వారికి ఆసరా, జీవిత పించనులను అందించే లక్ష్యంతో అర్చకుల ట్రస్టు ఏర్పాటు చేశారని మంత్రి వివరించారు. కంచిపీఠం సనాతన ధర్మ పరిరక్షణకు అనుగుణంగా అనేక ధార్మిక కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తోంది. వేద విద్యను అందించడానికి భారతదేశంలో అనేక వేద పాఠశాలలను స్థాపించిందిని ఆయన చెప్పారు. వేదాలు, శాస్త్రాల అధ్యయనం, సంరక్షణ కోసం అనేక సంస్థలను ప్రోత్సహిస్తుంది. శ్రీకంచికామకోటి ఫీఠం వివిధ ప్రదేశాలలో ఆసుపత్రులను నడుపుతోందని వీటిలో ప్రధానమైనది శంకర ఐ ఆసుపత్రి అని, అలాగే చెన్నైలోని కామకోటి చైల్డ్ ట్రస్ట్ హాస్పిటల్, బీహార్‌లోని మధుబని, ఉత్తరాంచల్‌లోని రుద్రప్రయాగ సమీపంలోని రాతురా, తమిళనాడులోని అనేక ప్రదేశాలలో అనేక ఆసుపత్రులు, క్లినిక్‌లు ఉన్నాయని చెప్పారు. లౌకిక జీవన వేగంతో నిత్యం రకరకాల సమస్యలతో జీవిస్తున్న మనకు పారామార్ధిక స్వాంతన చేకూర్చడానికి గత 56 రోజులుగా మన విశాఖపట్నంలో వేంచేసి వివిధ పూజా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక ప్రసంగాలు, సేవా కార్యక్రయాలతో మనలను పునీతులను చేశారని శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి ఆశీస్సులు మన విశాఖ ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు ఉండాలని మంత్రి అమర్నాథ్ కోరారు. రాష్ట్ర వెనుకబడిన తరగతులశాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి అమానుషం...

నర్సీపట్నం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

గన్నవరంలోని టీడీపీ కార్యాలయంపై దాడి అమానుషమని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. మంగళవారం ఆయన ఒక వీడియోను విడుదల చేశారు. ఇటువంటి సంఘటనలు గతంలో ఎప్పుడూ చూడలేదన్నారు. గతంలో కూడా టిడిపి ప్రధాన కార్యాలయంపై దాడులు చేశారన్నారు. ఇంత ఘోరంగా దాడి చేస్తే పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఎవరు దాడి చేసిందో స్పష్టంగా తెలిసినా చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి చర్యలను క్షమించకూడదని, డిజిపి వెంటనే స్పందించాలన్నారు. టీడీపీ కార్యాలయంలో తమ నాయకులు ప్రెస్‌మీట్ పెట్టారని, దీన్ని తట్టుకోలేక గుండాలను పంపించి కత్తులు, కర్రలతో ఇంత దారుణాలు చేస్తుంటే డిజిపి పట్టించుకోకపోవడం సరైంది కాదన్నారు. డిజిపికి జగన్‌పై, వైసీపీ పార్టీపై మక్కువ ఉంటే రాజీనామా చేసి రాజకీయాల్లోకి రావాలన్నారు. మీ వంటి కొంత మంది ఆఫీసర్ల వల్ల మొత్తం డిపార్టుమెంట్‌కే చెడ్డ పేరు వస్తుందన్నారు. ఇటీవల సామర్లకోట పెద్దాపురం, అనసర్తిలో పోలీసు ఝులూం చూపించారన్నారు. ఓ పద్దతి రూల్స్ లేకుండా జగన్ ఏమి చెబితే అది చేయడం ఏంటని ప్రశ్నించారు. జెడ్ ప్లస్ కేటగిరి సెక్యూరిటీ ఉన్న చంద్రబాబు వస్తే అతని కాన్వాయి అడ్డుగా ట్రాక్టర్లు, లారీలు పెట్టి అడ్డుకోవడం, కరెంట్ తీసేయడం, జనరేటర్లకు తాళాలు వేయడం ఘోరమన్నారు. అంతే కాకుండా రోడ్లపై పోలీసులు కూర్చొని కాన్వాయిని అడ్డుకోవడం సిగ్గు చేటన్నారు. చంద్రబాబు చీకట్లో నడిచి వెళ్లే పరిస్థితి ఎందుకు తెచ్చారని ప్రశ్నించారు. కేంద్రంలో ఉన్న హెూంమంత్రి ఈ విషయమై స్పందించాలని కోరారు. జగన్ చేస్తున్న అవినీతి కార్యక్రమాలు, దోపిడీలు, తప్పుడు జిబలను టీడీపీ చేత పట్టాభి ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తున్నారని, ప్రజాస్వామ్యంలో మాట్లాడే అర్హత లేదా అని ప్రశ్నించారు. అసలు టిడిపి నేత పట్టాభి చేసిన తప్పేంటని ప్రశ్నించారు. గన్నవరం పార్టీ ఆఫీసు ముందు గొడవ జరిగితే పట్టాభి వెళితే పట్టాభిని అరెస్టు చేయడం ఏంటన్నారు. పట్టాభిని ఎక్కడుంటారో తెలియని పరిస్థితి ఉందన్నారు. పట్టానికి ఏమైనా హాని జరిగితే డిజిన్ బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. చంద్రబాబుకు వస్తున్న స్పందన చూసి తట్టుకోలేక జగన్మోహన్‌రెడ్డి కొత్త డ్రామా ప్రారంభించారన్నారు. చంద్రబాబు పర్యటనలను ఎలా నిలుపుదల చేయాలని ఇటువంటి గొడవలు సృష్టిస్తున్నారన్నారు. గొడవలు సృష్టించి నాయకులను అరెస్టులు చేస్తే పార్టీని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. జగన్ వ్యూహంలో ఎవరూ పడవద్దన్నారు. సహనంతో ఉందామని, అవసరమైనప్పుడు తెలుగువారి దమ్ము, ధైర్యం పౌరుషం చూపిద్దామని పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలకు గ్రీన్ సిగ్నల్

## – 150 ఎంబిబిఎస్ సీట్లు మంజూరు



**విజయనగరం, ఫిబ్రవరి 21 (ప్రభాత వార్త) :**
జిల్లా ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది. జిల్లాలో ప్రభుత్వ వైద్యకళాశాల సేవలు త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. మెడికల్ కాలేజ్ తరగతులను వచ్చే విద్యా సంవత్సరం 2023-24 నుంచి ప్రారంభించేందుకు, నేషనల్ మెడికల్ కమిషన్ అనుమతులు మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వైద్య కళాశాలకు 150 ఎంబిబిఎస్ సీట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. వచ్చే విద్యాసంవత్సరంలో వైద్యకళాశాల మొదటి బ్యాచ్‌కు ప్రవేశాలు జరుగుతాయని తెలిపారు.

# పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి : డిప్యూటీ సీఎం



**సాలూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**
సాలూరు నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్లు, కోకన్వీనర్లు వైయస్సార్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర స్పష్టం చేశారు. పార్టీ ఇటీవలే నూతనంగా నియమించబడిన నియోజకవర్గం అన్ని మండలాల్లో వైఎస్సార్‌సిపి సోషల్ మీడియా కన్వీనర్లు ,కోకన్వీనర్లు మర్యాదపూర్వకంగా రాజన్నదొరను కలసి కృతజ్ఞతలు తెలియజేశారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి ఫలాలను ప్రజలకు తెలియజేసేలా, ప్రతిపక్షాల కుట్రలను, పలు మీడియా ఛానళ్ల అడ్డంపెట్టుకుని చేస్తున్న అబద్ధపు ప్రచారాలను సోషల్ మీడియా ద్వారా తిప్పి కొట్టాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపుకై ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా సోషల్ మీడియా వేదికగా పనిచేయాలని దిశ నిర్దేశం చేసారు.

# జగనన్న భూ శాశ్వత సర్వే వేగవంతం చేయాలి



**రామభద్రపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**
మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం జిల్లా సర్వే అధికారి కార్యాలయాన్ని సందర్శించారు. జగనన్న భూశాశ్వత సర్వే జరుగుతున్న విధానాన్ని ప్రస్తుత పరిస్థితి మండలస్థాయి సర్వే అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇజల్లాలో 210 గ్రామాలలో సర్వే అయిందని మే నెలాఖరుకు 4,70 ఎకరాలలో సర్వే పూర్తి చేస్తామని జిల్లాలో 580 మంది సర్వే బృందాలు ద్వారా సర్వే చేయిస్తున్నామన్నారు. అధికారులు సర్వేలో తప్పులు జరగకుండా చూడాలన్నారు. ఈయనతో పాటు తహశీల్దార్ సుబ్బారావు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# 18వ డివిజన్‌లో బీజేపీ ఎన్నికల ప్రచారం



**విజయనగరం కలెక్టరేట్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**
పట్టణంలో బీజేపీ నార్త్ జోన్ మండల పరిధిలోని జోన్ అధ్యక్షులు ఇమంది సుధీర్ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ ఓటర్లు ఎన్నికల ప్రచారం మంగళవారం 18వ డివిజన్, కొత్తపేట మండపం, బుక్కావీధి, హుకుంపేట ప్రాంతంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రతి గ్రాడ్యుయేట్ ఓటర్ల ఇంటికి వెళ్లి భారతీయ జనతాపార్టీ ఉత్తర ఆంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పివిఎన్ మాధవ్‌కు మొదటి '1' ప్రాధాన్యత ఓటును వేసి బలపరచమని కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ తాడి నానాజీ, మజ్జి రమేష్, ఇప్పిలి కొండ యాదవ్, రిక్కా పైడిరాజు, కాళ్ళ సురేష్, సోము మహేష్, కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ యూనివర్సిటీ కార్మికులకు

# జీతం పెంపు పోరాట విజయం : సిఐటియు



**విజయనగరం, ఫిబ్రవరి 21 (ప్రభాత వార్త) :**
వ్యవసాయ యూనివర్సిటీ కాంట్రాక్టు లేబర్ పోరాట ఫలితంగా రోజుకి 46 రూపాయలు జీతం పెంచుకున్నామని సీఐటీయూ నగర కార్యదర్శి బి.రమణ, సీఐటీయూ నగర ఉపాధ్యక్షులు, రెడ్డి శంకరరావులు అన్నారు. కాంట్రాక్టు లేబర్ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సెంటర్లలోనూ గత 3 రోజులుగా నిరసన, ధర్నాలు మంగళవారం చేపట్టిన సమ్మెలో పాల్గొని మాట్లాడారు. అయితే మొత్తం రాష్ట్రంలోని అన్ని సెంటర్లలో పని చేస్తున్న కాంట్రాక్టు లేబర్ వేతనాలు నెలకు 1 కోటి 20 లక్షల అవుతున్నందున దానిని బోర్డు మీటింగ్‌లో పెట్టి అప్రూవల్ తీసుకొని ప్రభుత్వం ఎప్పటి నుంచైతే పెరిగిన వేతనం ఇవ్వమని చెప్పి జీవో ఇచ్చిందో ఆ తేదీ నుంచి బకాయిలతో సహా చెల్లిస్తామన్నారు. కొత్త కాంట్రాక్టు ఇచ్చేటప్పుడు కాంట్రాక్టర్‌కి పెట్టే కండిషన్స్‌లో కాంట్రాక్టు లేబర్‌కి సంబంధించి జీతాలు చెల్లింపునకు సంబంధించి యూనివర్సిటీ బిల్లులు ఇవ్వడం 1, 2 నెలలు లేటు అయితే కాంట్రాక్టర్ చెల్లించేవిధంగా కండిషన్ పెడతామన్నారు. దీనివల్ల పిఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా ప్రతినెలా చెల్లించే అవకాశం ఉంటుందని చెప్పారు. అందువల్ల యూనివర్సిటీ స్థాయిలో పరిష్కారం కాలేనివి మన యూనియన్‌గా ప్రభుత్వంతో చర్చించే ప్రయత్నం చేద్దామని నిర్ణయించుకొని సమ్మె విరమించాలనుకున్నామని వివరించారు.

# రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలన

## టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ బంగార్రాజు



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**
రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తున్నదని టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్,పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రోతు బంగార్రాజు ఆరోపించారు. నెల్లిమర్లలోని టిడిపి కార్యాలయంలో మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన విలేకర్ల సమావేశంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు మాట్లాడారు.గన్నవరం లో తెలుగు దేశం పార్టీ కార్యాలయంలోనికి దౌర్జన్యంగా చొరబడడంతో పాటు వస్తువులను, కార్యాలయాన్ని ధ్వంసం చేయడం తీవ్రమైన నేరమని అన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. దాడుల వెనుక ప్రోత్సహిస్తున్న శక్తుల గురించి ప్రజలకు తెలుసునని ఆయన డిమాండ్ చేశారు. తక్షణమే నిందితులపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ దాడుల సంఘటనే వైసిపి పాలనా తీరును స్పష్టం చేస్తున్నదని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్‌పిటిసి ఆకిరి ప్రసాదరావు,జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నగర పంచాయితీ కమిటి అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, రాష్ట్ర ఎస్‌సి సెల్ అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న,పార్టీ నాయకులు రెడ్డి వేణు, వానపల్లి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను అధిక ఒత్తిడికి గురి చేయవద్దు



**పాచిపెంట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**
పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలు దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు చదవమని అధిక ఒత్తిడికి గురి చేయవద్దని రాష్ట్ర చిల్డ్రన్స్ కమిషన చైర్మన్ డాక్టర్ అప్పారావు ఆదేశించారు. మండల కేంద్రమైన పాచిపెంట జూనియర్ కళాశాలను, కేజీబీవీ పాఠశాల, మినీ గురుకుల పాఠశాలలను ఆయన ఆకస్మికంగా మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడారు. ఏసమస్య ఏదైనా ఉంటే నాకు తెలియజేయాలని విద్యార్థులకు కోరారు. మీ హక్కులను భంగపరిచే విధంగా ఏ ఒక్కరూ ప్రవర్తించిన వారు శిక్ష అర్హులని తెలిపారు. విద్యార్థులకు వంటలు చేస్తున్న ఆహారాన్ని ఆయన పరిశీలించారు. అదేవిధంగా ఉపాధ్యాయులతో కొద్దిసేపు మాట్లాడుతూ వారికి సూచన సలహాలు తెలియజేశారు. ఈయన వెంట పాచిపెంట ఐసిడిఎస్ ఎసిడి పిఓ ఎస్తేర్‌రాణి, సూపర్‌వైజర్ మండల విద్యాశాఖ అధికారి సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ నామినేషనకు అభిమానులు పాల్గొనాలి : గొంప క్రిష్ణ



**కొత్తవలస, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**
ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ నామినేషనకు శృంగవరపుకోట నియో జకవర్గంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొనాలని టీడీపీ యువ నేత గొంప క్రిష్ణ పిలుపునిచ్చారు. జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు బుధవారం ఉదయం 10 గంటలకు నామినేషన్ వేసేందుకు ముహూర్తం ఖరారు చేశారు. విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ఊరేగింపుగా వెళ్లేందుకు సిద్ధమయ్యారు కాబట్టి ఎస్.కోట నియోజకవర్గంలోని నిరుద్యోగ పట్టభద్రులు, వివిధ వివిహోదాల్లో ఉన్న రాష్ట్ర, జిల్లా మండల నియోజకవర్గ స్థాయి నాయకులు, టీడీపీ ప్రముఖులు, ముఖ్య నాయకులు, విశాఖ టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇంఛార్జిలు, యూనిట్ ఇంచార్జీలు, టీ.ఎన్.ఎస్.ఎఫ్, ఐటీడీపీ, తెలుగు యువత, తెలుగురైతు, తెలుగుమహిళ, అన్ని అనుబంధ కమిటీ, యువజన విభాగాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, గ్రామ కమిటీ సభ్యుడు, టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# 23న పైడిమాంబ వనంగుడి ప్రారంభం



**కురుపాం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**
కురుపాం ఇలావేల్పు పైడిమాంబ వనం గుడి కురుపాంలో నూతనంగా ప్రారంభించనున్నట్లు కొత్తకోట వెంకట సురేష్ చెప్పారు. ఈ నెల 23, 24 తేదీలలో రెండు రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాసంకల్పానికి శ్రీకారం చుట్టి అన్ని తానై స్వంత నిధులతో కురుపాం ఇలవేల్పైన గ్రామ దేవత శ్రీ పైడిమాంబ తల్లి వనం గుడి నిర్మాణం పూర్తి చేసి ప్రతిష్ఠాకార్యక్రమానికి సిద్దమైన కొత్త కోట వెంకట సురేష్, అనిత (వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కె.ఎస్ .బి సురేష్) దంపతులకు గ్రామ దేవత ఆశీస్సులు ఉండాలని కోరుతూ మేజర్ పంచాయతీ ప్రజలు అభినందనలు తెలియజేసారు. కురుపాం మంచాయతీ మొదట సర్పంచ్ కొత్తకోట నాగభూషణం 50 ఏళ్ల క్రితం నిర్మించిన పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో తన మనవడు కళింగ వైశ్య సంఘం రాష్ట్ర డైరెక్టర్ సురేష్ నడుం బిగించి నిర్మాణం చేపట్టారు.

# రాష్ట్రంలో జగన్ రెడ్డి రౌడీ పాలన కొనసాగుతోంది



**గంట్యాడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**
రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి రౌడీ పాలన కొనసాగుతుందని ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారని గజపతినగరం మాజీ శాసనసభ్యుడు నియోజకవర్గ ఇన్చార్జ్ కొండపల్లి అప్పలనాయుడు అన్నారు. మండల కేంద్రమైన గంట్యాడ లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి నేతలంతా చంద్రబాబు నాయుడుకి మద్దతు ఇస్తున్నారని, ఓటమి భయంతో బీసీ నాయకులు పై దాడులు చేస్తున్నారని అన్నారు. గన్నవరం టిడిపి కార్యాలయం పై తీవ్రంగా ఖండిస్తున్నామని వైసిపి పాలకులు రాష్ట్రాన్ని రావణకాష్టంగా మారుస్తున్నారని, లా అండ్ ఆర్డర్ మొత్తం వైసిపి ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకుందని విమర్శించారు. ఎన్ని దాడులు చేసినా భయపడేది లేదని దాడులు ఆపకపోతే అదే తీరులో జవాబు చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దేశం పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర్ నాయుడు, అల్లు విజయకుమార్,బూడి గాంధీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
బుధవారం, 22 ఫిబ్రవరి 2023

# అమ్మవారి జాతర గీతాన్ని ఆవిష్కరించిన ఎంపీ



**చీపురుపల్లి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**
చీపురుపల్లి గ్రామ దేవత శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి 25వ జాతర మహోత్సవం సందర్భంగా రూపొందించిన గీతాన్ని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మంగళవారం స్థానికంగా ఆవిష్కరించారు. కనకమహాలక్ష్మి అమ్మవారి 25వ జాతర సందర్భంగా అమ్మవారి పైన మొట్టమొదటి సారిగా గరివిడికి చెందిన పి సాయి కృష్ణ పాటను తానే స్వయంగా రాసి పాడి, సంగీతం అందించగా వీడియో ఎడిటింగ్ కిరణ్, దిలీప్ కుమార్ లు సహకరించారు. కార్యక్రమంలో గరివిడి జెడ్పీటీసీ వాకాడ శ్రీను, సిరి ఈవెంట్ క్లబ్ అధినేత ఉప్పు శ్రీను, వైసీపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వైసీపీ కార్యకర్తలా?పోలీసులా? : మాజీ ఎమ్మెల్యే కోళ్ల



**శృంగవరపుకోట, (ఎల్.కోట), ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**
రాష్ట్ర పోలీసు వ్యవస్థ భ్రష్టుపట్టుకు పోయిందని వైసీపీ కార్యకర్తలు లాగ పోలీసులు వ్యవహరిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ఆరోపించారు. మంగళవారం లకవరపుకోటలోని మాజీ ఎమ్మెల్యే కోళ్ల నివాసం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోళ్ల మాట్లాడుతూ గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ తన అనుచరులుతో విధ్వాంసం చేసి దాడులు చేయించడం,నడిరోడ్డు మేద వైసీపీ గూండాలు కర్రలతో,రాళ్లతో దాడులు చేస్తున్నా పోలీసులు చూసి చూడనట్లుగా వ్యవహరించడం పోలీసు వ్యవస్థకు మాయని మచ్చగా తయారైందన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై వైసీపీ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలో తుగ్లక్ పాలన నడుస్తోందని సైకో ముఖ్యమంత్రి జగన్ పాలనను అంతమొందించాలని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి అప్పలరాంప్రసాధ్, మండల పార్టీ అధ్యక్షుడు జీఎస్ నాయుడు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# దోపిడీ కేసులో నిందితుడు అరెస్టు!



**గజపతినగరం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**
దోపిడీ కేసులో నిందితుడిని పట్టు కుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించి నట్లు గజపతినగరం సి.ఐ లెంక అప్పల నాయుడు చెప్పారు. మంగళవారం సాయంత్రం గజపతినగరం పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సి.ఐ అప్పలనాయుడు మాట్లాడుతూ కాకినాడకు చెందిన తిరుమలరాజు జగన్నాథరాజు మెంటాడ మండలం ఉద్దంగి గ్రామ పరిధిలో 25 ఎకరాల మామిడితోట ఉంది. ఆతోట మధ్యలో ఇంటిని నిర్మించుకున్నారు. అప్పుడప్పుడు వచ్చి రెండు మూడు రోజులు ఉండి వెళుతుంటారు. అందులో భాగంగానే ఈ నెల 15వ తేదీన మధ్యాహ్నం సమయంలో జగన్నాథరాజు విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇదే సమయంలో మెంటాడ మండలం పోరాం గ్రామానికి చెందిన జోకాడ భగవాన్ (అలియాస్ దుబాయ్‌సేట్) కర్రతో జగన్నాథరాజును తీవ్రంగా గాయపరిచి అతను వద్ద నుంచి పది వేల రూపాయలు నగదు, రెండు సెల్‌ఫోన్లు దోచుకుపోవడంతో తలుపునకు తాళం వేసి వెళ్ళి పోయాడు. ఆ సమయంలో తోటమాలి కళావతికి గదిలో మూలుగులు వినపడటంతో స్థానికుల సహకారంతో తాళాలు పగులగొట్టి అపస్మారకస్థితిలో ఉన్న జగన్నాథరాజును వైద్య చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ముందుగా హత్యాయత్నం కింద కేసు నమోదు చేశాని, గాయపడిన జగన్నాథరాజు కోలుకుని విషయం తెలెయజేయడంతో దోపిడీ కేసుగా నమోదు చేయడం జరిగిందన్నారు. ఆంద్ర ఎస్.ఐ పి.సిద్దార్థకుమార్ సిబ్బంది సహకారంతో మంగళవారం ఉద్దంగి గ్రామ పరిధిలో గల కాలభైరవ టెంపుల్ వద్ద పట్టుకుని అరెస్టు చేయడం జరిగిందన్నారు. నిందితుడు వద్ద నుంచి 2,800 నగుదతో పాటు రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

# వేడుకగా శ్రీరాంకళాశాల వార్షిక వేడుకలు



**గరివిడి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**
శ్రీరాంనగర్ శ్రీరాంజూనియర్ కళాశాలలో మంగళవారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో వక్తలు కళాశాల ప్రగతిని కొనియాడారు. ఎస్.ఆర్.జె కళాశాల ఎందరో మేదావులను తీర్చిదిద్దిందని ఈ సందర్భంగా వక్తలు కీర్తిని కొనియాడారు. కళాశాల ప్రతిభ కనబరిచిన 45 మంది విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందించి సత్కరించారు. విద్యతోపాటు పలు సాంస్కృతిక, క్రీడా పోటీల్లో జాతీయస్థాయిలో విద్యార్థులు ప్రతిభ కనబరించేందుకు కారణభూతులైన వ్యాయామ అధ్యాపకులు, కళా, సాంస్కృతిక శిక్షకులకు ఈ సందర్భంగా యాజమాన్యం ఘనంగా సత్కరించి వారి సేవల్ని కొనియాడారు. గత 50 ఏళ్ళుగా కళాశాల సాధించిన ఘన కీర్తిని వక్తలు ప్రశంసలతో ముంచెత్తారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి టి.కమలాకరరావు, ఎంపిడిఓ గొర్లె బాస్కరరావు, ప్రిన్సిపాల్ ఎం.బాస్కరావు, కళాశాల అకడమిక్ అడ్వయిజర్ బి.రవి, ఎస్.డి.ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ప్రసన్నలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆనంద డోలికల్లో ఓలలాడించాయి. విద్యార్థులు తమ హావబావాలతో ప్రదరిశంచిన నృత్య ప్రదర్శనలు సభికుల్ని మాత్రముగ్దుల్ని చేశాయి. విద్యార్థులు ఆలపించే గీతాలు శ్రోతల్ని తన్మయిత్వపరిచాయి.

# ఇంటర్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి



**పార్వతీపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**
ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలు నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లల్లో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టరు అధ్యక్షతన కలెక్టరు కార్యాలయంలో జిల్లా స్థాయి హైపవర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ నెలలో జరగబోయే ప్రాక్టికల్, మార్చిలో జరగబోయే థియిరీ పరీక్షల నిర్వహణలో భాగమైన వివిధ శాఖల ముందస్తు ఏర్పాట్లపై జిల్లా కలెక్టరు సమీక్ష నిర్వహించారు. పరీక్షా కేంద్రాలలో మౌళిక సదుపాయాల ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం బస్సులు నడపాలని ప్రజారవాణాశాఖ అధికారులకు కలెక్టరు ఆదేశాలు జారీచేశారు. రైల్వే గేట్లు గల గ్రామాల నుండి విద్యార్థులు ముందుగా బయలుదేరేటట్లు చూడాలని తెలిపారు.

పరీక్షలు జరుగురోజులలో ఉదయం 8 గంటలనుండి సాయంత్రం 5 గంటలవరకు విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. పరీక్షా కేంద్రాలలో మంచినీరు ఏర్పాటుచేయాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ పరీక్షా కేంద్రాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షను అమలు చేయాలని, ఎస్కార్ట్, పోలీసు బందోబస్తు ఏర్పాటుచేయాలని పోలీసు అధికారులకు తెలియజేసారు. పరీక్షల నిర్వహణ అనంతరం జవాబు పత్రాల బండిల్స్ సకాలంలో పంపించుటకు పరీక్షల నిర్వహణ అధికారులకు పోస్టల్ సిబ్బంది సహకరించాలని తెలిపారు. ఇంటర్మీడియట్ బోర్డు ప్రాంతీయ తనిఖీ అధికారి ఎం .సత్యనారాయణ పరీక్షల ఏర్పాట్ల గూర్చి తెలియజేస్తూ జిల్లాలో 31 పరీక్షా కేంద్రాలు, 10 స్టోరేజి పాయింట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 20వ తేదీ నుండి ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమైనాయని మార్చి 7వ తేదీ వరకు జరుగుతాయని, మార్చి 15వ తేదీ నుండి ఏప్రిల్ 4వ తేదీవరకు వ్రాతపరీక్షలు నిర్వహించనున్నటు తెలిపారు. మొదటి సంవత్సరం 11318 మంది విద్యార్థులు, రెండవ సంవత్సరం 10945 మంది విద్యార్థులు కలిపి మొత్తం 22263 మంది పరీక్షలకు హాజరగుచున్నారని తెలిపారు. ఈ సమావేశంలో డి.ఎస్.పి. ఎస్.సుబాష్, జిల్లా ఇంటర్మీడియెట్ ఎడ్యుకేషన్ అధికారిణి డి.మంజుల మీన, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నాగరాజు ఆక్రమించిన ప్రభుత్వ భూమి స్వాధీనం..!

## – అక్రమ ముళ్లకంచె తొలగింపు!

## – వార్తకు స్పందన

**భోగాపురం, ఫిబ్రవరి 21 (ప్రభాత వార్త) :**
ప్రభుత్వ భూమి కబ్జాకు రెవిన్యూ అధికారులు చెక్‌పెట్టారు. భోగాపురం రెవిన్యూ అధికారులు స్పందించారు. ప్రభుత్వ భూమిని యథేచ్ఛగా ఆక్రమించుకోవడమే కాకుండా రాత్రికి రాత్రి ముళ్ల కంచె వేసి మైనింగ్ లీజుకు చేస్తున్న యత్నాలకు గండి కొట్టారు. వార్త దినపత్రికలో 'దర్జాగా కబ్జా' శీర్షికన ప్రచు రితమైన వార్త కథనానికి భోగాపురం రెవిన్యూ అధికారులు స్పందించారు. టీడీపీ నేత పిడుగు నాగరాజు






ఆధ్వర్యంలో భోగాపురం మండలం ముంజేరు గ్రామానికి చెందిన సర్వే నెంబరు 286/5లో 3 ఎకరాల 20 సెంట్ల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైంది. దీనిపై వార్తలో విశేష రీతిలో కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందించిన భోగాపురం తహశీల్దార్ రెవిన్యూ సిబ్బందిని అప్ర మత్తం చేశారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన ముళ్ల కంచెను తొలగించారు. ఈ భూమిలో వివరాలతో బోర్డును ఏర్పాటు చేశారు. ఆక్రమణదారులు శిక్షార్హులంటూ హెచ్చరిక కూడా చేశారు. దీనితో ప్రభుత్వ భూమి పరులపాలు కాకుండా రక్షించినట్లయింది. దీనిపై స్థానికుల సైతం రెవెన్యూ అధికారుల చర్యలపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అమ్మవారి హుండీ ఆదాయం లెక్కింపు



**చీపురుపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**
చీపురుపల్లి గ్రామదేవత శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి హుండీ ఆదాయం సుమారు రూ.2,22,256 వచ్చింది. శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం హుండీలను దేవస్థానం తనిఖీదారు పి.వి.లక్ష్మి, ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు సమక్షంలో మంగళవారం తెరచి లెక్కించగా ఇంత ఆదాయం వచ్చినట్లు తెలిపారు. గత ఏడాది డిసెంబర్ 19 నుంచి ఇప్పటి వరకు హుండీలు లెక్కింపు ద్వారా వచ్చిన ఆదాయాన్ని అధికారులు పరిగణించనున్నారని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్మకర్తల మండలి ఛైర్మన్ ఇప్పిలి సూర్యప్రకాష్, సభ్యులు కార్యనిర్వహణాధికారి జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు టీడీపీని గెలిపించాలి : సంధ్యారాణి



**సాలూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**
సాలూరు మండలం తోణాం పంచాయతీ మెట్టవలస, ముంగివాని వలస పలు గ్రామాలలో నియోజవర్గ ఇన్‌ఛార్జి గుమ్మిడి.సంధ్యారాణి ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులతో కలసి"ఇదేం కర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం ఆ గ్రామాలకు చేరుకున్న సంధ్యా రాణికి మహిళలు అడుగడుగునా హారతులు పట్టి పూలదండలు వేసి వారి అభిమానం చాటుకున్నారు. అనంతరం మహిళలు ఆమెకు పలు సమస్యలు వివరిస్తూ ఆకాశాన్ని అంటిన అధిక ధరల వల్ల నానా ఇబ్బందులు పడుతున్నామని, గ్రామంలో ఉన్న సమస్యలు వివరించారు. సంధ్యారాణి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు పాలనలో మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అందించి వారికి ఆర్థిక అభివృద్ధికి తోడుండే వారన్నారు. మళ్లీ తెలుగుదేశం ప్రభుత్వానికి మహిళలందరూ కలిసికట్టుగా గెలిపించాలని చంద్ర బాబును సీఎం చేయాలని కోరారు. టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్క ఉపాధి కూలీ టైం పాటించాలి



**సంతకవిటి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**
మండలంలోని మొదలుపేట పంచాయతీలోని ముకుందపురం గ్రామంలో మంగళవారం ఎంపీడీవో రఘునాథచారి ఉపాధి కూలీలు బూరడ వాని ట్యాంకు చెరువు పని చేస్తుండగా మాస్టర్ వెరిఫికేషన్ చేయడం జరిగింది. ప్రతి కూలీ కూడా టైం ప్రకారం హాజరుకావాలని చెప్పడం జరిగింది. ఎండలు ఎక్కువగా ఉండటం వల్ల తొందరగా వచ్చి ఎండన బారిన పడకుండా ఇంటికి వెళ్లి పోవాలని చెప్పారు ప్రతి మేటు కూడా పనిలో టెంట్ వేయాలన్నారు ఫస్ట్ ఎయిడ్ కిట్టు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరు కూడా పనికి తగ్గ వేతనం అందించేటట్లు చూడాలన్నారు. ఎవరైనా ఉదయం పనికి వచ్చి మధ్యాహ్నం రాకపోతే వారికి సున్నా చుట్టాలని ఫీల్డ్ అసిస్టెంట్‌కి సూచించారు. వర్క్‌లో ఫ్రాడ్ జరగకుండా ఉండాలన్నారు. 60 సంవత్సరాలు పైబడిన వారు పనిలోకి రాకూడదని సూచించారు.

# ఏపీయూడబ్ల్యూజే డైరీని ఆవిష్కరించిన కలెక్టర్



**పార్వతీపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**
ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ 2023 డైరీని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. మంగళ వారం పార్వతీపురం మన్యం జిల్లా కన్వీనర్ అల్లువాడ కిశోర్ అధ్వర్యంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, మన్యం జిల్లా ఎస్పీ. వి.విద్యాసాగర్ నాయుడు తోపాటు పలువురికి డైరీలు అందజేశారు. అదేవిధంగా జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులు లోచర్ల రమేష్ తోపాటు సీనియర్ జర్నలిస్టులు అక్షరసూర్య ఎడిటర్ ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐ.జే.యూ) జాతీయ కౌన్సిల్ సభ్యుడు గంగి శ్రీనివాస్, నాగావళి ఎక్స్‌ప్రెస్ ఎడిటర్ సత్యనారాయణ పాణిగ్రాహి, పోలినాయుడు, వార్త రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కుంభా రవిబాబుకు అరుదైన గుర్తింపు



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**
ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కుంభా రవిబాబుకు అరుదైన గుర్తింపు లభించింది. ముఖ్యమంత్రి జగన్ ఆశీస్సులతో గవర్నర్ కోటాలో కుంభా రవిబాబుకు ఎమ్మెల్సీ పదవి దక్కింది. ప్రస్తుతం కుంభా రవిబాబు రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. మరి ముఖ్యమంత్రి జగన్ ఆశీస్సులతో ఎమ్మెల్సీ పదవి వరించడంతో కుంభా రవి బాబుకు ఇప్పుడు రెండు పదవులు దక్కించుకున్నారు. వైసీపీ పార్టీ అధినేత ముఖ్యమంత్రి జగన్‌ను నమ్మిన వారికి విధేయులుగా ఉంటూ ఏదో సమయంలో మేలు చేస్తారనేది జగమెరిగిన సత్యం. గతంలో తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి పాలనలో అహర్నిశలు ఆయనను నమ్ముకుని వెంటే ఉంటూ నడిచిన చాలా మందికి అనేక ఉన్నతమైన పదవులను ఇచ్చి వైఎస్ రాజశేఖరరెడ్డి గొప్ప నాయకుడుగా కీర్తి గడించిన సంగతి అందరికీ తెలిసిందే. అదేవిదంగా తండ్రి జాడలోనే వారసుడైన ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ను నమ్మిన వారిని కూడా ఎన్నడూ మరిచి పోరని కుంభా రవిబాబు ద్వారా రుజువైంది. ఈరోజు కుంభా రవిబాబుకు అదృష్టం వరించింది. గతంలో అరుకు నియోజకవర్గం వైసీపీ పార్టీ నుంచి కుంభా రవిబాబు రెండు సార్లు ఎమ్మెల్యే టిక్కెట్ ఆశించిన ఫలితం లేకపోయింది. అయినప్పటికీ ఆయన వైసీపీ పార్టీని వీడలేదు.గత ఎన్నికల్లో అరుకు పార్లమెంట్ ఎంపీ, ఎమ్మెల్యే ల గెలుపునకు కుంభా రవిబాబు అహర్నిశలు కృషి చేశారు. అదేవిధంగా ముఖ్యమంత్రి జగన్ కుంభా రవిబాబును దృష్టిలో ఉంచుకుని ముందు రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌గా పదవిని ఇచ్చారు. ఇప్పుడు ఎమ్మెల్సీగా ముఖ్య మంత్రి జగన్ మరో అద్భుతమైన పదవిని కుంభా రవిబాబుకు కేటాయించారు. ఏది ఏమైనా ఎమ్మెల్సీ పదవితో కుంభా రవిబాబు ముఖ్యమంత్రి జగన్ దృష్టిలో శాశ్వత విధేయుడుగా మిగిలి పోయారనడంలో ఎటువంటి సందేహం లేదు. మొత్తం మీద తండ్రి రాజశేఖరరెడ్డి పాలనలో ఎమ్మెల్యేగా, కొడుకు జగన్ పాలనలో ఎమ్మెల్సీగా కుంభా రవిబాబుకు అదృష్టం వరించడం విశేషమే కదా.

# కారు, లారీ ఢీ



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**
మండలపరిధిలో తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్టు ఉల్లిభద్ర జంక్షన్ లారీ, కారు ఢీకొన్న సంఘటన నెలకొంది. మంగళవారం చత్తీస్‌ఘడ్ బాయిలర్ బియ్యంతో లారీ కాకినాడ ఫోర్ట్‌కు చేరాల్సిన లారీ దారి తప్పి శ్రీకాకుళం ప్రదాన రహదారి గుండా తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్టు ఉల్లిభద్ర జంక్షన్ దగ్గరకు చేరుకున్న తరువాత దారి తప్పిన విషయాన్ని తెలుసుకుని లారీని రీవర్స్‌లో పెట్టడానికి ప్రయత్నిస్తున్న సమయంలో పార్వతీపురం నుంచి కొమరాడ ఎస్ఐ జగదీష్‌నాయుడు డ్రైవింగ్ చేసుకుని కారులో వస్తుండగా రెండు ఢీ కొన్నాయి. కారు ముందు భాగం పూర్తిగా డామేజ్ అవడంతో లారీకి ఏమీ అవలేదు. ఎవరికి ప్రాణనష్టం జరగలేదు. ఈ మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గుండెపోటుతో పార్ట్‌టైం లెక్చరర్ ఈశ్వరరావు మృతి



**వీరఘట్టం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**
వీరఘట్టం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వృత్తి విద్యా కోర్సులో పార్ట్‌టైం అధ్యాపకునిగా పని చేస్తున్న వారాడ ఈశ్వరరావు (51) సోమవారం రాత్రి పాల కొండలోని ఆయన నివాసంలో గుండెపోటుతో మృతి చెందారు. వీరఘట్టం మండలం రేగులపాడు గ్రామానికి చెందిన ఈయన గత 25 సంవత్సరాల నుంచి ఒఎస్ లెక్చరర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఎంతో సౌమ్యునిగా ఉంటూ అందరి మన్ననలు అందుకున్న ఈశ్వరరావుకు భార్య గాయత్రితో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈయన అకాల మృతికి ప్రిన్సిపాల్ పైల శంకరరావుతో పాటు కళాశాల సిబ్బంది తమ ప్రగాడ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# తోటపల్లి ప్రాజెక్టు పరిశీలించిన సిపిఐ బృందం



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**
తోటపల్లి ప్రాజెక్టును సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తన బృందంతో కలిసి పరిశీలన చేశారు. తోటపల్లి అధికారులతో కలిసి సాగునీటికి సంబంధించిన, నీటి నిల్వలకు సంబంధించిన, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉత్తరాంధ్రలో తోటపల్లి ప్రాజెక్టు రైతులకు ఒక మంచి సాగునీటి వనరు అని ఆయన అన్నారు. 2004లో ప్రారంభమైన తోటపల్లి ప్రాజెక్టును నేటికీ సంపూర్ణ స్థాయిలో వినియోగించేందుకు పనులు మిగిలి ఉండడం సమజసం కాదని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టులను పరిశీలించి అనంతరం విజయవాడలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. నిన్న ప్రకటించిన వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో వైసీపీ పార్టీ సామాజిక న్యాయం వహించిందని ఆయన అన్నారు. అధికారాలు కేటాయించడంలో కూడా ఇదేవిధంగా అధికార పార్టీ కొనసాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి సిపిఐ నాయకులు, జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మధురమైన భాష తెలుగు భాష

## సెంచూరియన్ విసి జిఎస్ఎన్ రాజు



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**
ప్రాచీన చారిత్రక నేపధ్యం కలిగిన తెలుగు భాషను ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 70 మిలియన్‌ల ప్రజలు మాట్లాడుతున్నారని సెంచూరియన్ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు అన్నారు. సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో మంగళవారం నిర్వహించిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ఉచ్చారణ క్లిష్టతరమైనప్పటికి భారతదేశంలో హిందీ తరువాత ఎక్కువ మంది మాట్లాడేది తెలుగు భాష అన్నారు. సభాధ్యక్షత వహించిన తెలుగు భాష పరిరక్షణ సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ మాట్లాడుతూ తెలుగు భాష అమ్మవంటిదని అన్నారు. ఐక్యరాజ్య సమితి పేర్కొన్న అంతరించిపోతున్న భాషలలో తెలుగు భాష ఉండడం బాధాకరమని అన్నారు. తెలుగు భాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. గిరిజన విశ్వ విద్యాలయం ఎ౭ సూర్యనారాయణ,నంది అవార్డు గ్రహీత దాసరి తిరుపతినాయుడు, లక్ష్మ నాయుడు, రచయిత్రి సంతోషిలను ఈ కార్యక్రమంలో విసి రాజు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ పిఎస్‌విరమణారావు,డాక్టర్ జక్కు రామకృష్ణ, డీన్ డాక్టర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోండి

## - పాలకొండ ఎమ్మెల్యే కళావతి



**వీరఘట్టం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**
ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని తద్వారా ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. మంగళవారం మండలంలోని వండువ గ్రామంలో సిఎం సహాయనిధి నుంచి మంజూరైన ఐదు లక్షల రూపాయల చెక్కును అందజేసిన సందర్భంగా మాట్లాడారు. భామిని మండలం, సోలికిరి గ్రామంనకు చెందిన కొత్తకోట నవీన్ (31) బ్లడ్ క్యాన్సర్ కారణంగా వైద్యం పొందుతూ డిసెంబర్ 19న మరణించినందున కొత్తకోట నవీన్ తల్లి కొత్తకోట భారతి పేరున ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.5లక్షలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో భామిని మండల వైఎస్సార్‌సీపీ పార్టీ సీనియర్ నాయకులు కొత్తకోట ఆంజనేయులు, బాలేరు ఎంపీటీసీ, మండల జెసీఎస్ కోఆర్డినేటర్ కొత్తకోట చంద్రశేఖర్, కాపు డైరెక్టర్ మేడిబోయిన చలపతిరావు, బాలేరు గ్రామ వైఎస్సార్‌సీపీ పార్టీ నాయకులు ఆర్.రామారావు, వళురౌతు చిరంజీవులు, బొడాలా చిన్నయ్యదొర, చంటి, రైతు మిత్ర వడ్డివాడ తిరుపతిరావు, భామిని మండల వైఎస్సార్ సీపీ పార్టీ సోషల్ మీడియా కోకన్వీనర్ మలగం కృష్ణ పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి ఎంపీ నిధులు మంజూరు



**వంగర, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**
సంగమేశ్వర ఆలయ అభివృద్ధికి ఎం.పి లాడ్స్ నిధులనుండి మంజూరు చేయనున్నట్లు విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ తెలియజేశారు. మంగళవారం సంగమేశ్వరుని దర్శించుకున్నారు. అనంతరం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడారు. పవిత్ర పుణ్యక్షేత్రం వద్దను మహిళలు స్నానాలు, తదితర సౌకర్యాలుకల్పించాలని,ఇక్కడ స్త్రీలు ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లగా, ఆలయం వద్దనున్న మరుగుదొడ్లు, కమ్యూనిటిహాల్ నిర్మాణంనకు అంచనాలు తయారు చేస్తేవాటికి అవసరమైన నిధులు సకూరుర్చనున్నట్లు ఆయన చెప్పారు. దేవాలయం అభివృద్ధికి కోటి రూపాయల మంజూరైందని, అయితే ఈ నిధులకు 20 లక్షల రూపాయల డిపాజిట్ చేయాలని, ఈ డిపాజిట్ నిధులుకు సహకరించాలని ఎంపిపి సురేష్‌ముఖర్జీ, ఆలయ ఛైర్మన్ బోను ఆనందరావు కోరారు. కొంత మేర నిధులు సిఎం ఆర్ఎండి తదితరులు కొంతవరకూ సహకరిస్తున్నారని, తమ వంతు సహకారం అందివ్వాలని ఆయన్ని కోరారు. సహకరిస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు.అంతేకాకుండా మడ్డువలసప్రోజెక్టు షట్టర్లు మరమ్మతులకు 8 లక్షల రూపాయలు, నీలయ్యవలస వద్దను తోటపల్లి బ్రాంచి కాల్వ పనులకు రెండు లక్షల రూపాయలు, వంగర తహశీల్దార్ కార్యాలయం నకుసంబంధించి అధ్వాన్నంగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్‌కు తదితర పనులకు 3.07 లక్షల రూపాయలు కేటాయించినట్లు పేర్కొన్నారు. తలగాం గ్రామంలో ఎస్‌సి కాలనీ అదనపు ట్రాన్స్‌ఫార్మర్, పూర్తి చేయడానికి 3.40 లక్షల రూపాయలు, కొండశాఖరాపల్లి కొత్తవలస, గీతనాపల్లి ఎస్.టికాలనీ,కొట్టిశ, మద్దివలస, లక్ష్మింపేట, అరసాడ, రుషింగి, మగ్గూరు, సంగాం,వంగర గ్రామాల్లో అదనపు పోల్స్ ఏర్పాటు కోసం 25లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు ఎం పి చంద్రశేఖర్ తెలియజేశారు. ముందుగా సంగమేశ్వర ఆలయం వద్దకు వచ్చిన ఎం పి బెల్లాన చంద్రశేఖర్ స్థానిక ఎంపిపీ సురేష్ ముఖర్జీకి స్వాగతం పలికి, సంగమేశ్వర ఆలయంలో దర్శనం చేయటానికిఏర్పాట్లు చేశారు. అనంతరం ఎంపిపీ సురేష్ ముఖర్జీ, ఆలయచైర్మెన్ బోను ఆనందరావు,శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు సిద్ధాంతం గణపతి, మండల ఉపాధ్యక్షులు కిమిడి ఉమామహేశ్వరరావు, వావిలపల్లి సూర్యనారాయణ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు ఆయనవెంట ఉన్నారు.

# రైతులు విధిగా ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలి

## వ్యవసాయాధికారి ప్రేమ్‌శేఖర్



**గరివిడి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**
రైతులు ఈ క్రాప్ నమోదు విధిగా చేసుకుని, ప్రభుత్వ పథకాలు పొందాలని వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు (గుంటూరు) ఎం.ప్రేమ్ శేఖర్ రైతులకు కోరారు. మంగళవారం మండలంలోని బాగువలస గ్రామానికి విచ్చేసిన ఆయన ఈ క్రాప్ బుకింగ్ పరిశీలించారు. రైతులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో రైతుల పొలాలను ఆయన పరిశీలించారు. ఈ క్రాప్ సక్రమంగా నమోదైందా లేదా అనేది క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన రైతులు ఈ క్రాప్ నమోదుతోనే సకల ప్రయోజనాలన్నారు. పంట నష్టం, ఇన్సూరెన్స్, పంట కొనుగోలు ఈ క్రాప్ నమోదుపైనే ఆధారపడ్డాయన్నారు. ఎడిఎ క్షేత్రస్థాయి పరిశీలనలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి కె.ప్రకాష్, వ్యవసాయ సహాయకుడు బోగేష్ రైతులు పాల్గొన్నారు.

# పోలీసు వృత్తి నైపుణ్యానికి పునశ్చరణ తరగతులు



**విజయనగరం క్రైం, ఫిబ్రవరి 21 ప్రభాత వార్త :**
విజయనగరం జిల్లా ఆర్మ్డ్ రిజర్వు పోలీసులకు ప్రతీ ఏడాది నిర్వహించే ఆర్మ్డ్ రిజర్వు పోలీసులకు పునశ్చరణ తరగతులు మంగళవారం ప్రారంభమ య్యాయి. ఈ నెల 21 నుండి మార్చి 7 వరకు 15 రోజుల పాటు నిర్వహించ నున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం. దీపిక మాట్లాడుతూ పోలీసు విధులను నిర్వహించి నప్పుడు నిష్పక్షపాతంగా, అంకితభావం, నిజాయితీతో వ్యవహరించి, ప్రజలకు మరింత చేరువ కావాలన్నారు. విధుల్లో నైపుణ్యాన్ని సాధించేందుకు ప్రతీ ఏడాది నిర్వహించే పునశ్చరణ తరగతులు (మొబిలైజేషను)ను సద్వినియోగం చేసుకుని, శరీరదారుఢ్యాన్ని, ఆయుధాల పట్ల అవగాహన పెంచు కోవాలన్నారు. యూనిఫాం ధరించిన తరువాత ప్రజల ధన, మాన,ప్రాణాల రక్షణకే పోలీసులు పునరంకితం కావాలని పోలీసు అధికారులు, సిబ్బందికి అదనపు ఎస్పీ పిలుపు నిచ్చారు. ఈ పునశ్చ రణ తరగతులతో వృత్తిపరమైన నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలన్నారు. వీటితోపాటు రిజర్వు పోలీసుల వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించేందుకు శారీరక దారుఢ్యం పెంచేందుకు, వివిధ ఆయుధాల ఉపయోగాలను, ముఖ్యమైన బందోబస్తు విధులను ఏవిధంగా నిర్వహించాలో, ఫైరింగు ప్రాక్టీసు, బాంబు స్క్వాడ్ పనితీరు ఏవిధంగా చేపట్టాలో, మస్కటీ శిక్షణను అందించనున్నట్లుగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక తెలిపారు. కార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్పీ ఎం.ఎం.సోల్మన్, ఎఆర్ డిఎస్పీ ఎల్.శేషాద్రి, ఆర్ఎస్ఐలు నారాయణరావు, శ్రీనివాసరావు, ప్రసాదరావు, నీలిమ, కేశవరావు, ఎఆర్ఎస్ఐలు, ఎఆర్ హెచ్‌సిలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గతానికి.. ఇప్పటికి.. ఉన్న తేడాను ప్రజలకు తెలియజేయండి

## శాసన సభ్యులు కంబాల జోగులు



**రేగిడి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**
రాజాం నియోజకవర్గం రేగిడి మండలం లచ్చయ్యపేట రాయల్ ఆక్వా ఇండస్ట్రీస్ ప్రాంగణంలో మా నమ్మకం నువ్వే జగనన్న, గృహసారథులు శిక్షణా కార్యక్రమం రేగిడి మండల వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. నూతనంగా నియమితులైన ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు ప్రతి కుటుంబానికి సన్నిహితంగా ఉంటూ గత ప్రభుత్వానికి, ఇప్పటి మన జగనన్న ప్రభుత్వానికి ఉన్న తేడాను ప్రజలకు తెలియజేయాలని రాజాం అసెంబ్లీ శాసనసభ్యులు కంబాల జోగులు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, రాజాం అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు పేరాడ తిలక్‌లు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే కంబాల జోగులు మాట్లా డుతూ గృహసారథులు వారికి అందజేసిన కిట్లలోని బ్యాడ్జీలు ధరించి వారి వాలంటీర్ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న ప్రతినిధులుగా పరిచయం చేసుకోవాలన్నారు. మర్యాదపూర్వకంగా ఆ కుటుంబ సభ్యులను పలుకరించి, జగనన్న సందేశాన్ని మీకు తెలియజేసేందుకు వచ్చామని వివరించాలన్నారు. మన జగనన్న ప్రభుత్వంలో కుల, మత, వర్గ, వర్ణ, రాజకీయాలకు అతీతంగా మనల్ని విమర్శించి, మనల్ని ద్వేషించే వారికి కూడా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, ఇదే విషయాన్ని ప్రతి కుటుంబానికి తెలియజేయా లన్నారు. చంద్రబాబు గత ప్రభుత్వంలో కులాల వారీగా ప్రజలను ఏ విధంగా మభ్యపెట్టాడో మన ప్రభుత్వంలో మన జగనన్న అందరికీ ఏ విధంగా మంచి చేస్తున్నాడో వివరించాలన్నారు. గతం కంటే ఇప్పుడు మన జగనన్న ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థికంగా ఎంతో పటిష్టంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ జగనన్న కోసం బాధ్యతతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దార అప్పలనరసమ్మ, వైస్ ఎంపీపీలు టంకాల అచ్చెన్నాయుడు, వావిలపల్లి జగన్మోహనరావు, మండల పరిధిలోని వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని విధాలా ఆదుకుంటాము... రైతులు అధైర్య పడొద్దు

## భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



**వీరఘట్టం, పిబ్రవరి 21 ప్రభాతవార్త :**
పంట నష్టపోయిన రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని, ఎవరూ అధైర్య పడొద్దని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ భరోసా ఇచ్చారు. మండలంలో ఏనుగులు సంచరిస్తున్న కిమ్మి-నడుకూరు ప్రాంతాన్ని మంగళ వారం ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌లు పరిశీలించారు. ఏనుగులు ధ్వంసం చేసిన పంటలను వారు స్వయంగా పరిశీలించారు. రైతులో నేరుగా మాట్లాడి వారికి కొండంత భరోసా నిచ్చారు. ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందని, రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. ఏనుగుల విషయాన్ని ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని, కొద్ది రోజుల్లో ఇక్కడి నుంచి ఏనుగుల గుంపును తరలించేందుకు చర్యలు చేపడుతామని వారన్నారు. ఏనుగులు సంచరిస్తున్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని, రాత్రి వేళ పొలాల వైపు వెళ్లవద్దని కోరారు. ఫారెస్ట్ అధికారులు, పోలీసులు, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా ఏనుగులు ధ్వంసం చేసిన పంటలను పరిశీలించి పంట నష్టం నివేదికను ప్రభుత్వానికి అందజేయాలని సూచించారు. వీరితో పాటు ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు, రైతు సంఘం అధ్యక్షులు కర్రి లీలా ప్రసాదరావు, ఎఎంసి వైస్ చైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు, పిఎసిఎస్ డైరెక్టర్ భోగి మణి, కిమ్మి సర్పంచ్ గురాన రామ్మోహనరావు తదితరులు ఉన్నారు.

# శంబర పోలమాంబ జాతరకు రాష్ట్ర గిరిజన జాతరగా గుర్తింపు



**మక్కువ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**
మక్కువ ఉత్తరాంధ్ర ఆరాధ్య దేవత పోలమాంబ అమ్మవారి జాతరకు రాష్ట్రస్థాయి జాతరగా గుర్తింపు లభించిందని దేవాదాయ శాఖ రాజమహేంద్రవరం ప్రాంతీయ సంయుక్త కమిషనర్ ఎంవి సురేష్ బాబు వెల్లడించారు. మంగళవారం ఐదవ జాతర సందర్భంగా ఆయన పోలమాంబ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రస్థాయి గిరిజన జాతరగా గుర్తించడం జరిగిన నేపథ్యం లో సందర్శించడానికి వచ్చానని ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయికి తగ్గట్టుగా ఇప్పటినుండే శరవేగంగా అడుగులు వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. చదురు గుడి అభివృద్ధి ప్రత్యేక ప్రణాళికలు తయారు చేయమని వాకచర్ల రాధాకృష్ణకు ఆయన సూచించారు. ప్రత్యేకంగా దేవాదాయ శాఖ అన్ని విధాల ఆలయ అభివృద్ధిపై దృష్టి ఉందని ఆయన తెలిపారు.

**మాస్టర్ ప్లాన్ వేయించమని ఈఓకి ఆదేశం :**
పోలమాంబ అమ్మవారి జాతరకు ఇకపై దేవాదాయ శాఖ శాశ్వతంగా క్యూలైన్లు ఏర్పాటు చేసేలా దానికి తగిన అంచనాలను తయారు చేయాలని స్థానిక దేవాదాయ శాఖ కార్యాలయం నుండే అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు.

**విశ్రాంత ఉద్యోగులకు శుభవార్త :**
ప్రాంతీయ కమీషనర్ రాకతో విశ్రాంత ఉద్యోగుల గౌరవ వేతనాన్ని వెంటనే మంజూరు చేయమని అధికారులకు కమిషనర్ ఆదేశించారు. దానికి సంబంధించిన వివరాలను తెలుసుకొని వెంటనే మంజూరు చేసేలా అధికారులను ఆదేశించారు. శుభవార్త విన్న పూజారి వంశస్తులు ఇప్పటివరకు పోలమాంబ సన్నిధిలో సేవ చేసుకున్న పూజారివంశస్తులు ప్రాంతీయ సంయుక్త కమీషనర్ సురేష్‌బాబు శుభవార్త అందించారు. వంశపారపర్యంగా అమ్మవారి సేవలో పాల్గొన్న వంశస్తులకు త్వరలో శాశ్వత నియామకం చేపడతామని ఆయన భరోసా ఇచ్చారు. ఆ దిశగా సంబంధిత అధికారులకు నివేదికలో అందజేయాలని ఈవో రాధాకృష్ణకు సూచించారు. ఆశాదీ వ్యవహారంపై ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ దాలినాయుడు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ పైనిర్ణయాన్ని ప్రకటించారు. ఇకపై శాశ్వత దుకాణాలకు ఏర్పాట్లు పోలమాంబ జాతర రాష్ట్ర స్థాయి జాతరగా గుర్తింపు పొందడంతో జాతరకు వచ్చే భక్తులకు సౌకర్యార్థం ప్రత్యేక దుకాణాలను పక్కాగా ఏర్పాటు చేసేందుకు అభివృద్ధి ప్రణాళిక భాగంగా ఏర్పాటు చేస్తామని సంయుక్త కమిషనర్ సురేష్ బాబు తెలిపారు దీనివలన దేవాదాయ శాఖకు ఆదాయం లభించడంతో పాటు భక్తులకు నాణ్యమైన సరుకులు అందేందుకు ఆస్కారం ఉంటుందని ఇటువంటి దళారేకు మోసాలకు తావివ్వ కుండా జరుగుతుందని ఆయన తెలిపారు ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక కమిటీ పోలమాంబ ఆలయ అభివృద్ధి కోసం జిల్లాస్థాయిప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. చదురు గుడి ఆలయ అభివృద్ధికి సంబంధించి భూసేకరణ తదితర అంశాలపై రెవెన్యూ ఇతర శాఖలతో కూడిన కమిటీ ఒకటి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ట్రస్ట్ బోర్డు గ్రామస్థాయి ఉత్సవ కమిటీ పెద్దలు తీసుకున్న తీర్మానం నేపథ్యంలో కమిటీ అధ్యయనం చేపట్టడం జరుగుతుందన్నారు. ఆలయ అభివృద్ధికి సంబంధించిన భూమి కొనుగోలు ఇతర అంశాలపై నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు ఉన్న అవసరాలుకు కావలసిన నిధులు తదితర అంశాల కోసం దేవాదాయశాఖ కమిషనర్‌కు నివేదిక అందజేయడం జరుగుతుందని వెల్లడించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి వివరాలను తెలియజేస్తూ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ సంయుక్త కమిషనర్‌కు ఈవో రాధాకృష్ణ సత్కరించారు.

# దాదాసాహెబ్ ఫాల్కే అవార్డులు -2023 విజేతలు




ఇండియన్ సినీ పరిశ్రమ వద్ద ఉన్నటువంటి ప్రతిష్టాత్మక అవార్డుల్లో దాదా సాహెబ్ ఫాల్కే అవార్డులుకూడ ఒకటి.. ఫాదర్ఆఫ్ ఇండియన్ సినిమాగా పిలుచుకునే ఇండియన్ సినిమా తొలి ఫుల్‌లెంగ్త్ చిత్ర దర్శకుడు దుందిరాజ్ గోవింద్ ఫాల్కే స్మారకార్థం ఏటా అందించే అత్యుత్తమ పురస్కారాలు ఇవి.. ఈ ఏడాదికి సంబంధించి అట్టహాసంగా ఈ వేడుకలు ముంబై తాజ్ ల్యాండ్స్ ఎండ్‌లో తాజాగా జరిగాయి.. ఈ ఈవెంట్‌లో ఎందరో నటీనట దిగ్గజాలు పాల్గొన్నారు.. ఈ ఏడాదిలో ఈ ప్రతిష్టాత్మక పురస్కారాలు పొందిన చిత్రాలు, నటులు , ఇతర వివరాలు ఇలా ఉన్నాయి.

ఉత్తమ చిత్రం : 'ది కశ్మీర్ ఫైల్స్', ఫిల్మ్ ఆఫ్‌ది ఇయర్ : 'ఆర్‌ఆర్‌ఆర్', ఉత్తమ నటుడు:రణబీర్ కపూర్ (బ్రహ్మాస్త్ర పార్ట్-1: శివ) ఉత్తమ నటి: అలియాభట్ (గంగూబాయి ఖతియావాది), విమర్శకుల ఉత్తమ నటుడు: వరుణ్‌దావన్ (బేడియా), విమర్శకుల ఉత్తమ నటి: విద్యాబాలన్ (జల్సా), ఉత్తమ దర్శకుడు: ఆర్ బాల్కీ (చుప్), ఉత్తమ సినిమాటోగ్రాఫరన : పిఎస్ వినోద్ (విక్రమ్ వేద)-హిందీ, మోస్ట్ ప్రామిసింగ్ యాక్టర్: రిషబ్ శెట్టి (కాంతారా), ఉత్తమ సహాయనటుడు: మనీష్ పాల్ (జగ్‌జగ్ జీయో), ఉత్తమ నేపథ్య గాయకుడు: సాచెత్ టాండన్ (మైయా మైను-జెర్సీ), ఉత్తమ నేపథ్య గాయని: నీతి మోహన్ (మేరీ జాన్-గంగూబాయ్ కతియవాది), ఉత్తమ వెబ్‌సిరీస్: రుద్ర: ది ఎడ్జ్ ఆఫ్ డార్క్‌నెస్ (హిందీ), అత్యంత విలక్షణ నటుడు: అనుపమ్‌ఖేర్ (ది కశ్మీర్ ఫైల్స్), టెలివిజన్ సిరీస్ ఆఫ్ ది ఇయర్ : అనుపమ, టెలివిజన్ సిరీస్‌లో ఉత్తమ నటుడు: ఫనా (ఇష్క్ మే మర్జావాన్) కోసం జైన్ ఇమామ్, టెలివిజన్ సిరీస్‌లో ఉత్తమ నటి: తేజస్వి ప్రకాష్ (నాగిన్), అదేవిధంగా వివిధ కేటగిరీల్లో ఆయా ఉత్తమ పురస్కారాలను ఆయా నటీనటులు, సాంకేతిక నిపుణులు అందుకున్నారు.

## పునీత్‌రాజ్‌కుమార్, ఎస్‌కె భగవాన్‌లకు 'దాదా' అవార్డు అంకితం



శాండల్‌వుడ్ నటుడు, దర్శకుడు రిషబ్‌శెట్టి 'కాంతార' చిత్రంలో బ్లాక్‌బస్టర్ విజయం అందుకున్నారు. తన నటనకు మోస్ట్‌ప్రామిసింగ్‌యాక్టర్ విభాగంలో దాదా సాహెబ్‌ఫాల్కే అవార్డును ఆయన గెలుచుకున్నారు. గత రాత్రి ముంబైలో జరిగిన కార్యక్రమంలో ఈ ప్రతిష్టాత్మక అవార్డును రిషబ్‌శెట్టి అందుకున్నారు. అయితే ఈ అవార్డును దివంగత లెజెండ్స్ నటుడు పునీత్‌రాజ్ కుమార్, దర్శకుడు ఎస్‌కె భగవాన్‌లకు అంకితం చేస్తున్నట్టు ఆయన ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన కామెంట్ చేస్తూ.. 'నా ఈ చిన్న కలను సపోర్ట్‌చేసి మా కాంతార టీమ్, సాంకేతిక నిపుణులు, నాజీవితానికి మాలస్తంభం ప్రగతి శెట్టి లేకుండా ఇది అసాధ్యం ' అంటూ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన నోట్ సోషల్‌మీడియాలో వైరల్‌గామారింది.. వర్క్ ఫ్రంట్‌లో , కాంతారకు సీక్వెల్ అతి త్వరలోనే జరుగుతుందని ఆయన ప్రకటించారు. నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు తెలియాల్సి ఉంది.

## హాలీవుడ్ అవార్డ్స్ ప్రజెంటర్‌గా



మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్, యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన ఆర్‌ఆర్‌ఆర్ చిత్రం పాన్‌వరల్డ్ స్థాయిలో హిట్ కావటంతో వీరిద్దరికీ గ్లోబల్‌గా భారీఫేమ్ వచ్చింది. వీరు చేసిన నాటు నాటు పాట ఏకంగా ఆస్కార్ వరకు వెళ్లి తెలుగు ఫిల్మ్‌ఇండ్రస్టీకి ఎంతో ప్రతిష్టాత్మకంగా మారిన సంగతి తెలిసిందే. కాగా రామ్ చరణ్ తాజాగా శంకర్ దర్శకత్వంలో ఓ భారీ చిత్రం చేస్తున్న సంగతి తెలి సిందే.. ఇదిలా ఉండగా తాజాగా హాలీవుడ్ క్రిటిక్స్ అసోసియేషన్ (హెచ్‌సిఎ) ఫిల్మ్ అవార్డుల వేడుకకు చరణ్ ఈ నెల 24న పాల్గొననున్నారు. అయితే ఇందులో అవార్డు ప్రజెం టింగ్‌లో అనేకమంది హాలీవుడ్ నటులతోపాటు ఆయన కూడ ఓ ప్రెజెంటర్‌గా పాల్గొననుండటం ఇపుడు క్రేజీగా మారింది.. అంతే కాదు చెర్రీ పేరు సోషల్‌మీడియాలో, సినీవర్గాల్లో ఒక్కసారిగా వైరల్‌గా మారింది.

## 'సార్' లాంటి సినిమా తీయటం ఆషామాషీ కాదు: నారాయణమూర్తి

ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ సంయుక్తంగా తెలుగు, తమిళ భాషల్లో నిర్మించిన చిత్రం సార్.. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో రూపొందిన ఈచిత్రానికి సూర్యదేవర నాగవంశీ , సాయిసౌజన్య నిర్మాతలు. స్టార్ హీరో ధనుష్, సంయుక్తమీనన్ జంటగా నటించారు. ఈచిత్రం ఇటీవల విడుదలై బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది. ఈసందర్భంగా తాజాగా విజయోత్సవం వేడుకను నిర్వహించారు. పీపుల్‌స్టార్ ఆర్.నారాయణ



మూర్తి మాట్లాడుతూ, ఇలాంటి మంచి చిత్రాన్ని ఒక గొప్ప చిత్రాన్ని ఆదరిస్తున్నప్రేక్షకులకు ధన్య వాదాలు అన్నారు. గుండెలను హత్తుకునేలా సినిమా ఉంటే సూపర్‌హిట్ చేస్తామని మరోసారి ప్రేక్షకులు నిరూపించారన్నారు.. ఇంత మంచి సినిమా తీసిన దర్శకుడికి నా అభినందనలు అన్నారు. ఇలాంటి సినిమాలను తీయటం ఆషామాషీ కాదన్నారు. దానికి గుండె ధైర్యం కావాల న్నారు. ఇది ఆర్ట్ ఫిల్మ్ కాదని, కానీ ఆర్ట్ ఫిల్మే అన్నారు. ఇది కమర్షియల్ కాదు కానీ కమర్షియల్ సినిమానే అన్నారు. అలా దర్శకుడు మాయ చేశారన్నారు. ఇది ప్రజల సినిమా అన్నారు. నిర్మాత నాగవంశీ, దర్శకుడు వెంకీ అట్లూరి, నటీనటులు సంయుక్త మీనన్, సుమంత్, సముద్రఖని, సాయికుమార్, తనికెళ్ల భరణి, హైపర్ ఆది తదితరులు పాల్గొన్నారు. సాయికుమార్ మాట్లాడుతూ, నారాయణమూర్తిగారు ఈ వేడుకకు రావటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి మంచి సినిమాలో భాగమైనందుకు గర్వకారణంగా ఉందన్నారు. ఈచిత్రాన్ని ఆశీర్వదించిన ప్రేక్షక దేవుళ్లకు అందరికీ ధన్యవాదాలు అన్నారు. సినిమా చాలా బాగుందని, అన్నిప్రాంతాల నుంచి ఫోన్లు వస్తున్నాయన్నారు. ఇది ప్రతి టీచర్, ప్రతి స్టూడెంట్, ప్రతి పేరెంట్ చూడాల్సిన సినిమా అన్నారు. విద్య నేపథ్యంలో వచ్చిన గొప్ప చిత్రాల్లో ఒకటని కొనియాడారు. సినిమా చూసిన ప్రతి ఒక్కరికీ నచ్చిందన్నారు. ఇంత మంచి కథను తెరకెక్కించిన దర్శకుడు వెంకీకి, ఇలాంటి అద్భుతమైన కథకు మద్దతుగా నిలిచిన నిర్మాతలు వంశీగారికి, సాయిసౌజన్యగారికి అభినందనలు అన్నారు. కార్యక్రమంలో డిపిఓ యువరాజ్ తదితరులు మాట్లాడారు. నారాయణ మూర్తిచే కలిసి మూవీ టీం కేక్ కట్ చేసి సినిమా బ్లాక్‌బస్టర్ సక్సెస్ సెలబ్రేట్ చేసుకున్నారు.

## 'సంస్కారవంతమైన సినిమా ఇది'

యూత్ మెసేజ్, ఫ్యామిలీ కథా చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన స్టార్ డైరెక్టర్ ఎస్వీ కృష్ణారెడ్డి తాజాగా తెరకెక్కిస్తున్న చిత్రం 'ఆర్గానిక్ మామ హైబ్రిడ్ అల్లుడు'.. నటకిరీటి రాజేంద్రప్రసాద్ , మీనా ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. కె. అచ్చిరెడ్డి సమర్పణలో అమ్ము క్రియేషన్స్ , ప్రఖ్యాత బ్యానర్ కల్పన చిత్ర పతాకంపై శ్రీమతి కోనేరు కల్పన నిర్మిస్తున్న ఈచిత్రంలో బిగ్‌బాస్ ఫేం సోహెల్ మృణాళిని హీరో, హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇతర ముఖ్యపాత్రల్లో దాదాపు సినీ పరిశ్రమలోని ప్రముఖ నటుటు అందరూ నటిస్తుండటం విశేషం.. అలాగే తన చిత్రాలకు కథ, స్క్రీన్‌ప్లే , సంగీతం, దర్శకత్వం వహించే కష్ణారెడ్డి ఈచిత్రానికి మాటలు కూడ రాయటం మరో విశేషం.. మార్చిలో విడుదలకు సిద్ధమవుతోంది.. ఈసినిమాకు సంబంధించిన పలు విశేషాలను యూనిట్‌మీడియాతో పేర్కొంది. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, నటుడిగా తనను ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. నేను ఇంతకాలం కొనసాగటానికి నేను నమ్ముకున్న



కామెడీనే అన్నారు.. ఇటీవల వాల్తేరు వీరయ్య వంటి హిట్ ఇచ్చారు. మాయలోడు, రాజేంద్రుడు గజేంద్రుడుతో నా కామెడీకి బ్రాండ్‌ను క్రియేట్ కావటంలో ముఖ్యపాత్ర వహించిన వారిలో ముఖ్యులు ఎస్వీకృష్ణారెడ్డిగారు అన్నారు సాక్షాత్తూ నాటి ప్రధాని దివంగత పీవి నరసింహారావుగారు దిస్ బాయ్ ఈజ్ స్ట్రెస్ రిలీజర్..అన్నారంటే ఎంత గొప్ప విషయంఅన్నారు.. అలాగే ప్రఖ్యాత యూనివర్సిటీ అయిన ఆంధ్రా యూనివర్సిటీవారు 42 సంవత్సరాల వయసులోనే నాకు డాక్టరేట్ ఇవ్వటం మర్చిపోలేని అనుభూతి అన్నారు. ఈసినిమాకూడ సంస్కారవంతమైన కేటగిరి సినిమాగా రూపొందించి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నామన్నారు. ఇది వందశాతం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అన్నారు. సినీ పరిశ్రమలో యాక్టర్ కావటానికి నటన తెలిస్తే చాలు అన్నారు. కానీ సక్సెస్‌ఫుల్ యాక్టర్ కావాలంటే తప్పకుండా క్యారెక్టర్ కావాలన్నారు. అది ఉంటే ఇక తిరుగుండదు అని ఈతరం ఆర్టిస్టులకు చెబుతున్నానని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు ఎస్వీకృష్ణారెడ్డి మాట్లాడుతూ, వినోదం తర్వాత నేను చేసిన కంప్లీట్ కామెడీ మూవీ అన్నారు. నాకు చాలా సంతృప్తినిచ్చిన సినిమా అన్నారు. ఎంటర్‌టైన్‌మెంట్‌కు మంచి డైలాగులకు స్కోప్ ఉన్నా సినిమా అన్నారు. నటి మీనా, హీరో సోహైల్, నటి హేమ, చిత్ర సమర్పకుడు, ప్రముఖ నిర్మాత అచ్చిరెడ్డి మాట్లాడుతూ సినిమా చాలా బాగా వచ్చిందన్నారు. మార్చిలో విడుదల చేయటానికి నిర్మాత కల్పనగారు సన్నాహాలు చేస్తున్నారన్నారు. అందరూ చెప్పినట్టు ఇది ఒక మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అన్నారు. కార్యక్రమంలో తుమ్మలపల్లి రామసత్యనారాయణ తదితరులు ప్రసంగించారు.

## 'బలగం'లో పాత్రలు పరిచయం



దిల్ రాజు ప్రొడక్షన్స్ శిరీష్ సమర్పణలో హర్షిత్‌రెడ్డి, హన్షిత నిర్మిస్తున్న చిత్రం 'బలగం'.. ప్రియదర్శి, కావ్యా కళ్యాణ్‌రామ్, సుధాకర్‌రెడ్డి, మురళీధర్‌గౌడ్ ప్రధాన తారా గణంగా నటిస్తున్నారు.వేణు ఎల్దండి దర్శకత్వం వహించారు. ఈసినిమా ప్రమోషనల్ యాక్టివి టీస్ జోరుగా సాగుతున్నాయి. త్వరలోనే బలగం సినిమాను రిలీజ్ చేయటానికి నిర్మాత దిల్‌రాజు ప్లాన్ చేస్తున్నారు. హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఈసినిమాలోని పాత్రలను పరిచయం చేశారు. దిల్‌రాజు మాట్లాడారు. ఈసినిమా షూటింగ్ పూర్తయిం దని, త్వరలోనే రిలీజ్ చేస్తామన్నారు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్‌కు మంచి స్పందన వస్తోంద న్నారు. సినిమా ఆర్గానిక్‌గా ఆడియెన్స్‌లోకి వెళ్లిపోయిందన్నారు. వేణు తన ఐడియాను ప్రాపర్‌గా మ్యూజిక్ డైరెక్టర్ బీమ్స్‌కి చెప్పటం అలాగే దానికి అద్భుతమైన లిరిక్స్‌ను కాసర్ల శ్యామ్ అందిం చారన్నారు. దర్శకుడు వేణు ఎల్దంగి మాట్లాడుతూ, దర్శకుడిగా అవకాశం ఇచ్చిన దిల్‌రాజుగారికి థాంక్స్ అన్నారు. త్వరలోనే బలగం సినిమాను మీ ముందుకు తీసుకువస్తున్నామన్నారు. ఈసినిమాలో నారాయణ పాత్రలో మురళీధర్, హీరో మేనత్త పాత్రలో విజయలక్ష్మి, హీరో తల్లిపాత్రలో స్వరూప, హీరో బాబాయ్‌పాత్రలో మొగిలి ఇలా అందరూ దాదాపు కొత్తవారినే పరిచయం చేశామన్నారు.




## హరీశ్ శంకర్‌చే 'రిచి గాడి పెళ్లి' ట్రైలర్

కెఎస్ ఫిల్మ్స్ వర్క్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న చిత్రం రిచిగాడి పెళ్లి. పేరుతో రూపొందుతున్న ఈచిత్రం ఇటీవల షూటింగ్ పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది.. నవీన్ నేని, ప్రణీత పట్నాయక్ ప్రధాన తారాగణంగా కెఎస్ హేమరాజ్ ఈచిత్రానికి దర్శకత్వం వహించారు. తాజాగా



ఈసినిమా ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ విడుదల చేశారు. రిలీజ్ చేసిన ఈ ట్రైలర్ చూస్తుంటే చిన్నపుడు బల్లల మీద అడుకున్న చిన్నచిన్న ఆటలను ఆధారం చేసుకుని తీసిన సినిమా అని అర్ధమవుతుంది.. ఆ చిన్న ఆట వల్ల వాళ్ల జీవితాలు ఎలా మలుపులు తిరిగాయనేదే ఈచిత్రం కథాంశంగా తెలుస్తోంది. దర్శకుడు కెఎస్ హేమరాజ్ రిచిగాడి పెళ్లి అనేది మానవ సంబంధాలకు అద్దంపట్టే కథ అన్నారు. ప్రతి పాత్రలో వేరియేషన్ ఉండేలా డిజైన్ చేశామన్నారు. ఆయన అన్నట్టుగానే ట్రైలర్‌ను డిజైన్ చేసింది యూనిట్.. ఈట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. త్వరలో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## 'మెకానిక్' విజయం సాధించాలి: దిల్‌రాజు

మణి సాయి తేజ టైటిల్ రోల్ ప్లేచేస్తున్న చిత్రం 'మెకానిక్'. మోషన్ పోస్టర్‌ను ప్రముఖ నిర్మాత దిల్‌రాజు విడుదల చేశారు. ఎంతో బిజీ షెడ్యూల్‌లో ఉండి కూడ తన విలువైన సమయాన్ని కేటాయించి తమ చిత్రం మోషన్ పోస్టర్‌ను విడుదల చేసిన దిల్‌రాజుకు యూనిట్ కృతజ్ఞతలు తెలిపింది. టీనా శ్రీ క్రియేషన్స్ పతాకంపై మున్నా నిర్మాతగా, కొండ్రాసి ఉపేందర్, నందిపాటి



శ్రీధర్‌రెడ్డి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈచ్త్రిరం ద్వారా ముని సహేకర దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రం కంప్లీట్ కమర్షియల్ ఎలిమెంట్స్‌తో గ్రామీణ ప్రాంతంలో జరిగే ఒక బర్నింగ్ ప్రాబ్లమ్ నేపథ్యంలో వినోదానికి పెద్దపీట వేస్తూ సందేశాత్మకంగా తెరకెక్కుతోంది.. మణిసాయి తేజ సరసన రేఖ నిరోష హీరోయిన్‌గా నటిస్తోంది. షూటింగ్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనులు వేగంగా జరుపుకుంటూ విడుదలకు సిద్ధమవుతోంది.. తనికెళ్ల భరణి, నాగమహేష్, సూర్య, చత్రపతి శేఖర్,సంధ్యా జనక్, సునీత మనోహర్, సమ్మెట గాంధీ, వీరశంకర్, ల్యాబ్ శరత్, తదితరులు నటిస్తున్నారు.

## డిఫరెంట్ మూవీగా 'గేమ్ ఆన్'

గీతానంద్,నేహాసోలంకి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం గేమ్‌ఆన్.. ఏ కస్తూరి క్రియేషన్స్ ప్రొడక్షన్ , గోల్డెనన వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై దయానంద్ దర్శకత్వంలో రవి కస్తూరి ఈసినిమాను నిర్మిస్తున్నారు. మంగళవారం టీజర్ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ నటుడు విశ్వక్‌సేన్ టీజర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో హీరో గీతానంద్, నటుడు ఆదిత్య మీనన్, దర్శకుడు దయానంద్, నిర్మాత రవి కస్తూరి, మ్యూజిక్ డైరెక్టర్ నవాబ్ గ్యాంగ్, అశ్విన్-అరుణ్, సినిమాటోగ్రాఫర్ అరవింద్ విశ్వనాథన్ తదితరులు




పాల్గొన్నారు. విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, కొత్తవాళ్లను ఎంకరేజ్ చేయటంతో టాలీవుడ్, తెలుగు ప్రేక్షకులు ఎపుడు ముందుంటారని అన్నారు. 2013-14 కాలంలో తాను దయానంద్ అందరం 5డీ కెమెరాలతో షార్ట్‌ఫిలింస్ చేసి మా ఐడియాస్‌ను షేర్ చేసుకునేవాళ్లమన్నారు. ఇపుడు తను కూడ సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాడని అన్నారు. గీతాసింగ్, దయానంద్‌లకు ఈ గేమ్ ఆన్ సినిమా చాలా పెద్ద విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.

## 'పరేషాన్' టీజర్ రిలీజ్

మసూద మూవీతో బిగ్‌హిట్ అందుకున్న యంగ్ హీరో తిరవీర్ ఇపుడు రూపక్ రోనాల్డ్‌సన్ దర్శకత్వం వహించిన పరేషాన్ అనే హిలేరియస్ ఎంటర్‌టైనర్‌తో వస్తున్నారు.. వాల్తేరు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సిద్ధార్థ్ రాళ్లపల్లి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈసినిమా షూటింగ్ మొత్తం పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమవుతోంది.. తాజాగా ఈచిత్రం టీజర్‌ను విడుదల చేశారు..



టీజర్ లాంచ్ ఈవెంట్‌లో దర్శకుడు శైలేష్ కొలను, వినోద్, శాంటో, ప్రవీణ్, మల్లిక్, ఉదయ్‌తో పాటు చిత్ర బృందం పాల్గొన్నారు. ఈచిత్రం తెలంగాణలోని ఒక పల్లెటూరి నేపథ్యంలో సాగుతుంది.. అక్కడ స్నేహితుల గ్యాంగ్, వారి జీవితాల్లో అస్తవ్యస్తమైన పరిస్థితులు, సిల్లీ సంఘటనలు చిక్కులు తెచ్చిపెడతాయి.. తిరువీర్ గర్ల్‌ఫ్రెండ్ పాత్రలో పావని కరణం కన్పించింది. వారు ఎదుర్కొనే సమస్యలు హిలేరియస్‌గా ఉన్నాయి. దర్శకుడు రూరల్ రోనాల్డ్‌సన్ పరేషాన్ చిత్రాన్ని యూనిక్‌గా ట్రీట్ చేశ్వారు. టీజర్ మంచి కంటెంట్‌తో కూడిన ఎంటర్‌టైనర్‌గా కన్పిస్తోంది. ఈసందర్భంగా శైలేష్ కొలను మాట్లాడతూ, పావని చాలా అద్భుతమైన నటి అన్నారు. హిట్ 2 తన స్క్రీన్ ప్రజెన్స్ బ్రిలియంట్ అన్నారు. తిరువీర్‌కు ఏపాత్ర చేసినా దాన్ని నమ్మించగలిగే నటుడు అన్నారు. తనతో కలిసి పనిచేయాలని ఉందన్నారు. పరేషాన్ టీం అందరికీ ఆల్‌ది బెస్ట్ అన్నారు. కార్యక్రమంలో తిరువీర్, పావని, చిత్ర దర్శకుడు రూపక్, వాల్తేరు ప్రొడక్షన్స్ నిర్మాతలు, ప్రవీణ్ తదితరులు ప్రసంగించారు.

## సీనియర్ ఎడిటర్ జిజి కృష్ణారావు కన్నుమూత



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఎన్నో ఆణిముత్యాల్లాంటి సినిమాలకు ప్రాణంపోసిన ప్రముఖ సీనియర్‌ఎడిటర్ జిజి కృష్ణారావు మంగళ వారం ఉదయం బెంగళూరులో ఆయన నివాసంలో కన్నుమూశారు. .తెలుగులో దిగ్గజ దర్శకులు బాపు, దాసరి నారాయణరావు, కె.విశ్వనాద్ వంటి వారి వద్ద ఎన్నో సినిమాలకు ఆయన ఎడిటర్‌గా పనిచేశారు. మొత్తం 300 పైగా చిత్రాలు తెలుగు, సహా పలు భాషల్లో ఆయన ఎడిట్ చేశారు.. సాగర సంగమం, సప్తపది, చిన్నబ్బాయి, మిలన్, శుభసంకల్పం, శుభలేఖ, శంకరాభరణం, సర్దార్ పాపారాయుడు, సీతామాలక్ష్మి, నాలుగుస్తంభాలాట. శ్రీరామ రాజ్యం వంటి ఎన్నో అపురూప అద్భుత చిత్రాలకు ఆయన ఎడిటర్‌గా పనిచేశారు. సినీరంగంలో ఆయన సేవలకు గుర్తింపుగా మూడు పర్యాయాలు నంది పురస్కారాలను అందుకున్నారు.. జిజి కృష్ణారావు మృతిపట్ల టాలీవుడ్ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

# శ్రీసత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు గోరుముద్ద

నరసన్నపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



భగవాన్ శ్రీసత్యసాయిబాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో రాష్ట్రంలో అమలు చేయుచున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వారానికి మూడు రోజులు రాగిజావ, బెల్లం ఏర్పాటు నిమిత్తం జిల్లాకు 20 టన్నులు పైగా జాగిరి పౌడర్ రాష్ట్ర సత్యసాయి ట్రస్ట్ ద్వారా మంగళవారం నరసన్నపేట మార్కెట్ యార్డుకు వచ్చింది. పిల్లలకు ఐరన్, కాల్షియం లోపాలు లేకుండా నివారించడానికి రాగిజావ, బెల్లంను అందించే గోరుముద్ద కార్యక్రమానికి భగవాన్ శ్రీసత్యసాయి సేవా సంస్థ ట్రస్ట్ రాష్ట్ర వ్యాప్తంగా భాగస్వామ్యం అయ్యి సహకారం అందించనుంది. ఈ కార్యక్రమంలో నరసన్నపేట మారుతినగర్ సమితి కన్వీనర్ ఎం.ఎల్.నాయుడు, శ్రీకాకుళం జోనల్ కన్వీనర్ పప్పాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# కె.నారాయణ పాఠశాలలో వ్యక్తిత్వ వికాస తరగతులు

మందస, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



మండలంలోని కుంటికోట గ్రామంలో కె.నారాయణ పాఠశాలలో విశాఖపట్నంలో ప్రసిద్ధి చెందిన శ్రీ బాసర విద్యాసంస్థల చైర్మన్ రమేష్ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ మహేశ్వరరెడ్డి వ్యక్తిత్వ వికాస తరగతులలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. 10వ తరగతి తర్వాత విద్యార్థులు భవిష్యత్తు ప్రణాళిక ఏ విధంగా ఉండాలో మహేశ్వరారెడ్డి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. భారత త్రివిధ దళాలు అయిన ఆర్మీ, నేవీ,ఎయిర్‌ఫోర్స్ కోసం విద్యార్థులకు వివరించారు. వ్యాయామం తప్పనిసరి అని మంచి పోషకాహారం తీసుకోవాలని సూచించారు. రానున్న పదవ తరగతి పరీక్షలు ఎటువంటి ఫోబియా లేకుండా పలు జాగ్రత్తలు తీసుకుని రాయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రోహిణితో పాటు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబుగాం శివాలయంలో నిరంతర పూజలు

మందస, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



మండలంలో అంబుగాం గ్రామంలో ఉన్న శివాలయంలో ప్రధాన అర్చకులు కేశవరావు ఆధ్వర్యంలో శివరాత్రి నుంచి ప్రతిరోజు ప్రత్యేక పూజలు జరుపుతున్నారు. చుట్టుప్రక్కల ప్రజలు తండోపతండాలుగా వెళ్తున్నారు. శివాలయంనకు వచ్చే భక్తులకు దేవాలయం కమిటీ వారు మంచినీరు, ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కమిటీ వారు సహకరిస్తున్నారని భక్తులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలతో పాటు దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి అవిశ్రాంతంగా సైనికుల్లా పని చేస్తాం : సోషల్ మీడియా కన్వీనర్లు

కొత్తూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



పార్టీ బలోపేతానికి అవిశ్రాంతంగా సైనికుల్లా పని చేస్తామని మండల సోషల్ మీడియా కన్వీనర్ గేదెల చిన్నబాబు, కో-కన్వీనర్లు శివాజీ, యజ్జల వినోద్‌కుమార్, విశాఖ సూరిబాబు అన్నారు. ఈ మేరకు మంగళవారం పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి క్యాంపు కార్యాలయంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి తమపై నమ్మకంతో కన్వీనర్, కో కన్వీనర్ల బాధ్యతలను అప్పగించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో పార్టీకి చేసిన సేవలను గుర్తించి మండల కమిటీగా నియమించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ శాసనసభ్యురాలు రెడ్డి శాంతికి ఎప్పటికీ రుణపడి ఉంటామని పేర్కొంటూ మండలంలో పార్టీ బలోపేతానికి అవసరమైన పటిష్ట చర్యలు చేపట్టడంతో పాటు పార్టీ నేతలతో గ్రామ వాలంటీర్లను సమన్వయపరుస్తూ పార్టీని ముందుకు తీసుకెళ్లేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతికి హామీ ఇచ్చినట్లు తెలిసింది. అనంతరం మండల కన్వీనర్లు కృతజ్ఞతగా ఎమ్మెల్యే రెడ్డి శాంతికి పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి మఠం పూర్ణ, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు లోతుగెడ్డ తిరుపతిరావు, ఓండ్రుజోల సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# చక్రతీర్థస్నానంతో ముగిసిన శివరాత్రి వేడుకలు

బూర్జ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



బూర్జ మండలం కొరికాన కూర్మరాజపురం (పెద్దకురింపేట) గ్రామం శ్రీ ఉమాధరాంబికేశ్వర స్వామి వారి ఆలయంలో గత మూడు రోజులుగా మహాశివరాత్రి వేడుకలు మంగళవారం జరిగిన చక్రతీర్థస్నానంలతో ముగిసాయి. ఇదే గ్రామానికి చెందిన కొరికాన జగన్ మోహన్, నాగమణి దంపతులు శివరాత్రి నుంచి వేద పండితులు అంపోలు కేశవశర్మ, ఆలయ అర్చకులు వారణాశి నందికేశ్వరరావు మంత్రోచ్ఛరణతో మహా లింగోద్భవం, పూజలు, అభిషేకాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. 114 సంవత్సరాలకు ఒక్కసారి ఇలాంటి పుణ్యమైన రోజు శివరాత్రి పడినందున భక్తులు అధిక సంఖ్యలో వేడుకల్లో పాల్గొన్నారు. మహాశివరాత్రి రోజు మహాలింగోద్భవ ఘట్టం అంగరంగ వైభవంగా నిర్వహించారు. చిన్నకురిమిపేట భజన భక్త మండలి వారిచే ప్రతిరోజు భజన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. 20న అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. చివరిరోజు మంగళవారం చక్రతీర్థస్నానం నిర్వహించి దేవుని ఊరేగింపు నిర్వహించారు. అలాగే మదనాపురం, బూర్జ, ఉప్పినివలస, చీడివలస, తోటవాడ, లక్కుపురం గ్రామాల్లో చక్రతీర్థ స్నానాలు నిర్వహించారు.

# క్షతగాత్రుడు ప్రకాశరావును పరామర్శించిన ఎమ్మెల్యే శాంతి

పాతపట్నం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



మెళియాపుట్టి మండలం మర్రిపాడు కె గ్రామ వాలంటీర్ మరియు సచివాలయ కన్వీనర్ పట్టెళ్లు ప్రకాశరావు మంగళవారం ఉదయం పాతపట్నం మండల కేంద్రంలో ద్విచక్ర వాహన ప్రమాదం సంభవించి తన కాలు విరిగి పాతపట్నంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి నందు చికిత్స చేసుకుంటున్న వార్త స్థానిక శాసనసభ్యురాలు రెడ్డి శాంతి దృష్టికి వచ్చినందున తక్షణమే రెడ్డి శాంతి ప్రభుత్వ హాస్పిటల్‌లో క్షతగాత్రుడు ప్రకాశరావును కలిసి పరామర్శించి, వైఎస్సార్ సీపీ మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆతనికి భరోసా ఇచ్చారు. తర్వాత ప్రకాశరావు ఆరోగ్య పరిస్థితి వివరాలను ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం క్షతగాత్రునికి మెరుగైన వైద్యం అందించుట కొరకు శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి తన సొంత వాహనంపై ప్రకాశరావును శ్రీకాకుళం పంపించారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

పాతపట్నం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పాతపట్నం నియోజకవర్గకేంద్రంలోని శాసనసభ్యురాలు క్యాంపు కార్యాలయంలో ఉత్తరాంధ్ర శాసనమండలి ఎన్నికల్లో అనుసరించాల్సిన విధి విధానాలను గూర్చి ఎమ్మెల్యే రెడ్డి శాంతి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ శ్రేణులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ నియోజకవర్గ వైకాపా శ్రేణులు ప్రతి ఒక్కరూ ఈ ఎన్నికలపై దృష్టి పెట్టి, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తరఫున పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్ విజయానికి కలిసికట్టుగా ప్రతి ఒక్కరూ పని చేయాలని రెడ్డి శాంతి తెలిపారు.

# పాతపట్నంలో ఘనంగా చక్రతీర్థ స్నానాలు

పాతపట్నం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



పాతపట్నంలో చక్రతీర్థస్నానాలు ఘనంగా నిర్వహించారు. శనివారం మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకున్న అనంతరం మంగళవారం శ్రీ నీలకంఠేశ్వర, శ్రీకోటేశ్వరస్వామి వారి చక్రతీర్థస్నానాలను ఆలయ అర్చకులు, భక్తులు ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లోని ఉత్సవ విగ్రహాలను భక్తులు సందర్భార్థం పాతపట్నం పురవీధుల్లో పల్లకిలో మోస్తూ ఊరేగించారు. అనంతరం మహేంద్రతనయ నదిలో స్వామి వారికి చక్రతీర్థ స్నానాలను నిర్వహించారు. పాతపట్నం పరిసర ప్రాంతాల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహేంద్రతనయ నదిలో చక్రతీర్థస్నానాలు చేసి ఆలయాల్లోని మహేశ్వరున్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ఆనంద పర్తియాత్రకు పయనం

గార, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



మండలంలోని కొర్ని గ్రామం నుంచి సుమారు వంద మందితో పుటపర్తి సత్యసాయిబాబా వారి సమాధి దర్శనానికి మంగళవారం బయలుదేరారు. మంగళ వారం ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి మూడు రోజులు పాటు పుటపర్తిలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటామని కన్వీనర్ పి.వి.రమణమూర్తి, కె.రామకృష్ణ, ఆరంగి అప్పన్న పాల్గొన్నారు.

# సెంచూరియన్ యూనివర్శిటీలో రెండవ ఉత్కల్ కృషి మేళా

శ్రీకాకుళం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

సెంచూరియన్ యూనివర్శిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్, కృషి జాగరణ్‌తో కలిసి నిర్వహించిన రెండవ ఉత్కల్ కృషి మేళా మంగళవారం పర్లాఖిమిడి సియుటిఎంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంనకు ఓయుఎటి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రవత్‌కుమార్ రౌల్, గౌరవ అతిథి నటబర్ సారంగి సమక్షంలో ప్రారంభించారు. రిజిస్ట్రార్ సియుటిఎం డాక్టర్ అనిత పాత్ర, చీఫ్ ఎడిటర్ కృషి జాగరణ్ ఎం.సి.డొమినిక్ మరియు డీన్ ఎంఎస్ఎస్ఎస్ఓఎ ప్రొఫెసర్ ఎం.దేవేందర్‌రెరడ్డి వంటి ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వ్యవసాయంలో తాజా పురోగతి మరియు సాంకేతికత బదిలీలో కృషి మేళా ప్రాముఖ్యతకు సంబంధించిన విలువైన సమాచారాన్ని అందరు ప్రముఖులు రైతుల సమక్షంలో వివరించారు. ఈ కృషి మేళాలో అనేక ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థలు పాల్గొన్నాయి. రైతులు అనేక తాజా వ్యవసాయ రసాయనాలు, వ్యవసాయ యంత్రాలు మరియు సేంద్రీయ వ్యవసాయం, రక్షిత సాగు, హైడ్రోపోనిక్స్, హార్టికల్చర్ మొదలైన వాటి గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం మొదటి రోజు విజయవంతం చేసినందుకు సెంచూరియన్ విశ్వవిద్యాలయం మరియు కృషి జాగరణ్ అందరి స్పాన్సర్లకు, రైతులకు మరియు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# ఉన్నతంగా చదివితే ఉత్తమ ఫలితాలు

ఆమదాలవలస, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



పరీక్షలకు హాజరు కాబోతున్న పిల్లలు ఉన్నతంగా చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని మండల విద్యాసంక్షేమాధికారి పైడి కూర్మారావు సూచించారు. పరీక్షా పండగకు పిల్లలంతా సంసిద్ధులు కావాలని డైట్ లెక్చరర్ అల్లు అప్పన్న తెలిపారు. ఎటువంటి ఒత్తిడి లేకుండా సులభంగా పరీక్షలు రాయడానికి కావల్సిన మెళకువలను పిల్లలకు అర్థమైనట్లు, సందర్భానుసారం మంచి పిట్ట కథలతో వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న పరీక్ష పర్వ్ కార్యక్రమం మంగళవారం ఆమదాలవలస మున్సిపల్ లక్ష్మీనగర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.వి.రవణమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పిల్లలకు పరీక్షా భయం లేకుండా భవిష్యత్తుకు ఉపయోగపడే చక్కని మోటివేషన్ ఇచ్చారు. మండల విద్యా సంక్షేమాధికారి పైడి కూర్మారావు మాట్లాడుతూ పరీక్షలకు హాజరు కాబోతున్న విద్యార్థిని, విద్యార్థులు చదువుతో పాటు చక్కని శారీరక, మానసిక ఆరోగ్యం కలిగి ఉండాలని సూచించారు. ఏకాగ్రతతో చదువుతూ శరీరానికి కావల్సిన విశ్రాంతిని ఇచ్చి పౌష్టికాహారాన్ని తీసుకున్నప్పుడు మాత్రమే భయం లేకుండా పరీక్షలను చక్కగా రాయగలుగుతారని, మీ జీవితంలో ఇది మొదటి పరీక్షతో పాటు, మొదట వేడుక అని ఈ పరీక్షలకు ఆనందంగా హాజరయ్యేటట్లు సంసిద్ధులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రమణమ్మతో పాటు మిగతా ఉపాధ్యాయులు పిల్లలకు కావల్సిన పరీక్ష మెలకువలను సూచించారు. కొంత మంది పిల్లలు తమ అభిప్రాయాలను చెబుతూ ఈ కార్యక్రమం ద్వారా పిల్లలకు పరీక్షలు రాయడానికి కావలసిన శక్తి, ధైర్యం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి పరీక్షలకు సంసిద్ధులు కాబోతున్న తెలుగు, ఇంగ్లీష్ మీడియం విద్యార్థిని, విద్యార్థులతో పాటు అధ్యాపకులు వెంకటరమణ, అప్పలనాయుడు, సూర్యనారాయణ, సుదర్శనరావు, గోపికృష్ణ, శ్యామలరావు, శారద, లత, తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# డిజిపురం హైస్కూల్‌లో ఘనంగా మాతృభాషా దినోత్సవం

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం, దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో మంగళవారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తెలుగుతల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. పాఠశాల ఆవరణలో గల రాధాకృష్ణన్, గాంధీ, అబ్దుల్ కలాం, వివేకానంద విగ్రహాలకు ప్రధానోపాధ్యాయులు పి.జానకిరామయ్య, ఉపాధ్యాయులు పూలమాలాలంకృతులను చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి.జానకిరామయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించాలని 1999 నవంబర్ 17న యునెస్కో ప్రకటించిందని అన్నారు. 2000 సంవత్సరం నుంచి ప్రతి ఏటా మాతృభాషా పరిరక్షణ కార్యక్రమాన్ని యునెస్కో డైరెక్టర్ జనరల్ ప్రకటిస్తూ వస్తున్నారు. ప్రపంచంలో చిన్న, పెద్ద భాషలన్నింటినీ రక్షించుకోవాలని, భాషా సాంస్కృతిక వైవిద్యాన్ని కాపాడుకోవడం ద్వారానే మనం జీవ వైవిద్యాన్ని కాపాడుకోగలమని యునెస్కో చెబుతుందని వివరించారు. మాతృభాష మనకు తల్లి వంటిదని, దానిని ఎన్నడూ విస్మరించరాదని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వేమన, సుమతి శతకంలలో పద్యాల పోటీ, సమకాలీన సమాజంలో మాతృభాష ఆవశ్యకత అనే అంశంపై వ్యాసరచన, దేశభక్తిగీతాలు పోటీలు నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయులు ఎం.రాము, పి.అప్పలరాజు ఈ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులను 'అ' అక్షర ఆకృతిలో కూర్చుండబెట్టి విద్యార్థులలో మాతృభాష పట్ల అభిమానం పెంపొందింపజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, ఆదికేశవరెడ్డి, లక్ష్మీకాంతం, భవాని, లక్ష్మి, చంద్రశేఖర్, సూర్యకాంతం, సునీత, పార్వతి, అరుణశ్రీ, ఉమ, చిన్నారావు, మార్కండేయులు, సిఆర్‌పి గిరి, రోజా, దయాసాగర్, శివ పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా చక్రతీర్ధ స్నానాలు





జలుమూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

జలుమూరు మండలంలో శ్రీముఖలింగేశ్వరస్వామి శివరాత్రి మహోత్సవాలు మూడు రోజులు ఘనంగా జరిగాయి. స్వామి వారి క్షేత్రంలో సోమవారం చక్రతీర్థ ఘట్టం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పలు జిల్లాలు నుండే కాక ప్రక్క రాష్ట్రాల నుంచి ప్రధానంగా ఒడిశా రాష్ట్రం నుంచి పెద్దసంఖ్యలో యాత్రికులు స్వామివారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం 1.45 నిమిషాలకు పార్వతీ పరమేశ్వర ఉత్సవ విగ్రహాలను ఆలయ గర్భగుడి నుంచి మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ చేయుటకు తీసుకొచ్చారు. దేవాదాయ శాఖ ఎసి హరిసూర్యప్రకాష్, ఆర్‌డిఓ బొడ్డేపల్లి శాంతి, డిఎస్‌పి శివరామిరెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవమూర్తులను నంది వాహనంపై ఆశీనులు చేసి ప్రత్యేక పూజలు అనంతరం ఆలయానికి ఉత్తరదిశగా ఉన్న మిరియాపల్లి రేవు వద్దకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. అక్కడ ఎల్.ఎన్.పేట మండలం మిరియాబిల్లి గ్రామస్తులు స్వామికి స్వాగతం పలికారు. ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసిన పందిరిలో పార్వతీపరమేశ్వర ఉత్సవమూర్తులుకు ప్రత్యేక పూజలు చేశారు. పార్వతీపరమేశ్వరులు విగ్రహాలను మిరియాబిల్లి ఒడ్డున పంచద్రవ్యాలతో అభిషేకం చేశారు. అనంతరం స్వామి వారికి చక్రతీర్ధం సమర్పించి అవబృదస్నానాలు వంశధార నదీతీరంలో ఆచరింపజేశారు. పుణ్యజలాల్లో స్నానమాచరించి భక్త లోకం పులకించింది. పోలీసు బందోబస్తు నడుమ వంశధార నదికి అర్చక స్వాములు తీసుకొచ్చారు. ఈ మహత్తర వైభవాన్ని కనులారా తిలకించేందుకు కొన్ని లక్షల సంఖ్యలో ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు తండోపతండాలుగా బారులు తీరారు. ఉదయం నుంచే క్యూలైన్లు దారిపొడవునా కిటకిటలాడాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్‌పి జిఆర్ రాధిక ఆధ్వర్యంలో ఎస్.పి శివరామిరెడ్డి, నరసన్నపేట సిఐ డి.రాము, ఎస్సై పారినాయుడుతో సుమారు 500 మందితో బందోబస్తు చర్యలు తీసుకున్నారు. ఉత్సవమూర్తులను కొండయ్య మాస్టారు, జనార్ధన, ఇఓ ప్రభాకరరావు, సర్పంచ్ తమ్మన్నగారి సతీష్, కమిటీ చైర్మన్ పి.లింగమూర్తి, రాజశేఖర్, పూజారులు ఆధ్వర్యంలో నంది వాహనంపై తెచ్చారు. సాయి భజన మండలి మూడురోజులు స్వామి వారికి సేవ చేశారు. రెవెన్యూ సిబ్బంది, దేవాదాయశాఖ, సిఐ డి.రాము, స్థానిక ఎస్సై పారినాయుడు భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా కృషి చేశారు. ప్రత్యేకంగా అచ్యుతాపురం పిహెచ్ కేంద్రం వైద్యాధికారులు కొయ్యాన అప్పారావు, సుజాత, సిబ్బంది, సోమేష్ అందురు మూడు రోజులు శ్రీముఖలింగం వద్ద వైద్య సేవలు అందించినందుకు భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా ఎమ్మార్వో బి.సత్యం, ఎంపిడిఓ రవికుమార్, డిటి శ్రీనివాసు, ఆర్ఐ సతీష్, ఇఓపిఆర్‌డి ఉమామహేశ్వరరావు, ఎలక్ట్రికల్ ఎఇ వెంకటేశ్వరరావు, విఆర్వో రామారావు, విజయబాబు, సచివాలయ సిబ్బంది తదితరులు అన్ని శాఖాధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలు

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారతమాత చిత్రపటానికి స్కూల్ చైర్మన్‌దక్కత కృష్ణమూర్తిరెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సూరి సురేఖ, పద్మజ, శ్రీధర్, శంకర్, త్రిష, లక్ష్మినారాయణ తదితరులుపాల్గొన్నారు. రత్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మాతృభాష దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపాల్ రొబిన్‌కుమార్ పాడి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సుశాంత్ జెన్నా, రామకృష్ణ, సంతోష్‌కుమార్, ఆర్.కె.త్రిపాఠి, లోకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవన మహాలక్ష్మిదేవి ఆలయ ధ్వజస్తంభానికి రూ.2లక్షలు విరాళం

కొత్తూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



కొత్తూరు మండలం గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్ అపోజిట్ కాలనీలో అత్యంత సుందరంగా శ్రీవన మహాలక్ష్మిదేవి ఆలయం నిర్మాణం జరిగిన విషయం పాఠకులకు విధితమే. ఈ మేరకు ఆలయ ధ్వజస్తంభం నిర్మాణం కోసం కీ.శే.దారపు మృత్యుంజయనాయుడు హంసమ్మ దంపతులు జ్ఞాపకార్థం వారి కుమారులు కుమార్తెలు కుటుంబ సభ్యులు (దిమిలి/విజయనగరం) దారపు భాస్కరరావు, కృష్ణ, రాంబాబు, వెంకటరమణమూర్తి, లక్ష్మణరావు, సొంత్యాన ధనలక్ష్మి, రౌతు భాగ్యలక్ష్మి, ఏర్నాన గజలక్ష్మి, పిన్నింటి గృహలక్ష్మి, గేదెల బాలమ్మ వారి కుటుంబ సభ్యులు ధ్వజస్తంభం నిర్మాణానికి రూ.2లక్షలు విరాళం అందజేసినట్లు గూనభద్ర సర్పంచ్ పెదకోట సాధుబాబు స్థానిక విలేకర్లకు తెలియజేశారు. అలాగే మిగిలిన లక్ష రూపాయలను అతి తొందరలోనే ఆలయ కమిటీ సభ్యులకు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ధ్వజస్తంభానికి ఇంత పెద్దమొత్తంలో విరాళ మందించిన ఆయా కుటుంబ సభ్యులకు శ్రీవన మహాలక్ష్మిదేవి తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆలయ కమిటీ సభ్యులతో పాటు పంచాయతీ సర్పంచ్ పెదకోట సాధుబాబు ఆకాంక్షించారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# ఎంజీఆర్ చేతుల మీదుగా విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

పాతపట్నం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



పాతపట్నం ఆదర్శ జూనియర్ కళాశాలలో శ్రీశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంసెట్, నీట్, జేఈఈ మెయిన్స్ కాంపిటేటివ్ పుస్తకాలు ఉచితంగా విద్యార్థులకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు చేతుల మీదుగా అందించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంజీఆర్ మాట్లాడుతూ విద్యార్థులకు సమాజం మీద అవగాహన కల్పించి విద్యార్థులకు ఏ అవసరం వచ్చినా తనను సంప్రదిస్తే తప్పకుండా నా వంతు సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. క్రమశిక్షణతో కూడిన విద్యతో దేశం అభివృద్ధి చెందుతుందని శ్రీశ్రీ ఫౌండేషన్ లక్ష్యంగా విద్యార్థుల కోసం చేపడుతున్నారని వారిని అభినందిస్తున్నానని తెలిపారు. అనంతరం ఫౌండేషన్ చైర్మన్ చిందు శ్రీకాంత్, న్యూశ్రీకాకుళం బ్లడ్ బ్యాంక్ మేనేజర్ మణికంఠ ఫౌండేషన్ ప్రశంస పత్రాలు అందజేసి విద్యార్థులకు ఆసక్తి కలిగించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రత్నకుమారి, హైస్కూల్ చైర్మన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రీయ వ్యవసాయంపై విద్యార్థులకు అవగాహన సదస్సు

కొత్తూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



ప్రస్తుత కాలంలో అన్ని రకాల వ్యవసాయపద్ధతుల కంటే సేంద్రీయ వ్యవసాయ పద్ధతులే రైతుకు లాభదాయకమని కొత్తూరు వైస్ ఎంపీపీ పాతపట్నం నియోజకవర్గ నేత లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో ప్రకృతి వ్యవసాయ డివిజినల్ కోఆర్డినేటర్ బాబాజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ సంప్రదాయ పద్ధతిలో కేవలం సహజ వనరులను ఉపయోగించే వ్యవసాయం చేయడాన్ని సేంద్రీయ వ్యవసాయమన్నారు. ఈ సేంద్రీయ వ్యవసాయంలో ఎలాంటి రసాయనిక ఎరువులను గానీ, కలుపు మందులను గానీ, పురుగు మందులను గానీ వాడకూడదు. ఈ పద్ధతిలో కృత్రిమ వనరులను వినియోగించకూడదన్నారు. అనంతరం కాలేజీ ఆటస్థలం నుంచి పారాపురం గ్రామం వరకు మెయిన్‌రోడ్డుపై ర్యాలీగా తిరుగుతూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ డివిజన్‌లో గల అధికారులు, పారాపురం సర్పంచ్ కుంచాల రత్నాలు, చల్ల ధర్మారావు, విద్య కమిటీ చైర్మన్ వడమ శ్రీను, లోతుగెడ్డ ఇందిరామ్, లోతుగెడ్డ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# హరిశ్చంద్రపురం రైల్వేస్టేషన్ అభివృద్ధికి సహకరించాలి

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



జాతీయ రహదారికి ఆనుకుని కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, పోలాకి, నరసన్నపేట మండలాలకు చెందిన ప్రయాణీకులకు ఎంతో ఉపయోగపడుతున్న హరిశ్చంద్రపురం రైల్వేస్టేషన్‌అభివృద్ధి చేసి స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలుపుదల చేయాలని శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడుతో కలిసి మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ, హరిశ్చంద్రపురం పంచాయతీ మాజీ సర్పంచ్ పూజారి శైలజ సత్యన్నారాయణ, టెక్కలి నియోజకవర్గం తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి కోట సంతోష్ (సుధీర్) విశాఖపట్నం డిఆర్ఎం అనూప్‌కుమార్, సత్పతి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ స్టేషన్ రాష్ట్రంలోనే జాతీయ రహదారికి ఆనుకుని ఉండటంతో ఇటు రైల్వే సంస్థకు, ఆదాయంతోపాటు 4 మండలాలకు చెందిన ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని వారు ఆ వినతిపత్రంలో పాల్గొన్నారు. అలాగే ఎంపీ డిఆర్ఎంతో మాట్లాడుతూ శ్రీకాకుళంలో దండుగోపాలపురం, కోటబొమ్మాళి ఆర్ఎస్, తిలారు, ఉర్లాం, పొందూరు రైల్వేస్టేషన్‌లను అభివృద్ధి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సాసుమంతు ఆనందరావు తదితరులు ఉన్నారు.

# ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మండలం దంత గ్రామానికి చెందిన బొమ్మాళి రవి మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదే గ్రామానికి చెందిన సూరపు గోవిందరావుపై ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్.కె.మహమ్మద్ ఆలీ తెలిపారు. బొమ్మాళి రవి ఏడాది క్రితం సూరపు గోవిందరావుకు 6వేలరూపాయలు అప్పుగా ఇవ్వగా గోవిందరావు ఇతర ప్రాంతాల్లో ఉంటూ శివరాత్రి పండగ సందర్భంగా గ్రామానికి రాగా రవి తనకు అప్పుగా ఇచ్చిన డబ్బులు సోమవారం అడగగా వారి ఇరువురు మధ్య వాగ్వాదం జరిగింది. గ్రామస్తులు ఇరువురిని సర్దిచెప్పి అక్కడ నుంచి పంపించగా రాత్రి 3 గంటల సమయంలో నన్ను బాకి అడిగి అవమానం చేస్తావా అంటూ రవి ఇంటికి వెళ్లి కులం పేరుతో దూషించి దాడికి పాల్పడ్డాడని ఫిర్యాదులో వారు పేర్కొన్నారు.

# ఇళ్లయ్యపురం సచివాలయం ఆవరణలో సమావేశం

మెళియాపుట్టి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



మెళియాపుట్టి మండలంలో కేరాసింగి ఏరియాలో మంగళవారం ఇళ్లయ్యపురం సచివాలయం ఆవరణలో కొత్తూరు వెలుగు అసోసియేషన్ డైరెక్టర్ బి.సంజీవరావు ఆధ్వర్యంలో ఇళ్లయ్యపురం, కేరాసింగి, గొట్టిపల్లి మరియు అంపరం పంచాయతీ సర్పంచ్‌లకు, వార్డు మెంబర్‌లకు ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం 73వ రాజ్యాంగ సవరణ ద్వారా గ్రామ పంచాయతీలకు అభివృద్ధికై చేపట్టిన 29 అంశాలలో బదాలయించిన 10 అంశాలు అనగా వీరివీరి విధులు, బాధ్యతలు, సభలు, సమావేశాలు గూర్చి మరియు సెక్షన్ 40 ప్రకారం ఏర్పాటు చేసిన 5 కమిటీలు గూర్చి గ్రామ సభ ప్రాముఖ్యత గూర్చి గ్రామసభలు ఏర్పాటు చేసి నిర్ణయించిన తేదీలలో సమావేశాలు పెట్టి గ్రామస్థాయి సమస్యలు పరిష్కార ప్రయత్నం చేసే దిశలో ఉండాలని కొత్తూరు మండల పరిధిలో ఉన్న వెలుగు అసోసియేషన్ కన్సల్‌టెంట్ కె.దశునాయుడు, ఏరియా కోఆర్డినేటర్ నాగరాజు, కమ్యూనిటీ కోఆర్డినేటర్ జి.జగన్నాధం, మోబలైజర్స్ పి.కళ్యాణి, పి.హరిశ్చంద్రరావు మరియు ఎస్.కామేష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు చేసిన గిరిజన సంఘం నాయకులు

కొత్తూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం డిఎస్సీ, గిరిజన డిఎస్సీ ఉద్యోగ ఖాళీల భర్తీలో విఫలం కారణంగానే గిరిజన యువకుడు ఎన్.దిలీప్ ఆత్మహత్యకు కారణమని గిరిజన సంఘం శ్రీకాకుళం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నిమ్మక అప్పన్న, సవర ధర్మారావులు ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు.ఈ సందర్భంగా గిరిజన నాయకులు మంగళవారం చనిపోయిన బాధిత దిలీప్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. చనిపోయిన దిలీప్ కొత్తూరుమండలం కాకరగూడ పంచాయతీ కాకరగూడ గిరిజన గ్రామానికి చెందిన వాడని, ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కోసమై ఈ మధ్యే ప్రభుత్వం నిర్వహించిన కానిస్టేబుల్ పరీక్ష పూర్తి చేశాడని, సెట్, నెట్ వంటి పోటీ పరీక్షలు కూడా రాయడానికి సిద్ధపడ్డాడని వారన్నారు. శ్రీకాకుళం అంబేద్కర్ యూనివర్శిటీలో పీజీ కూడా పూర్తి చేశాడని అయినా ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకై నోటిఫికేషన్లు విడుదల చేయకపోవడం, ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించకపోవడం వల్ల దిలీప్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని వారు తెలిపారు. కావున వెంటనే ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకై నోటిఫికేషన్లు విడుదల చేయాలని చనిపోయిన బాధిత దిలీప్ కుటుంబాన్ని ఆదుకోవాలని గిరిజన సంఘ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రామకృష్ణ, సోమేష్ తదితర గిరిజనులు పాల్గొన్నారు.

# దేశ భాషలందు తెలుగు లెస్స

జలుమూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



మండలంలోని కెజిబివి పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా సోమవారం మాతృభాషా దినోత్సవం శుభాకాంక్షలు ప్రిన్సిపాల్ శారద తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న ప్రపంచ వ్యాప్తంగా మాతృభాషా దినోత్సవంను 1999 నవంబర్ 17 యూనెస్కో ప్రకటించింది. 2000 ఫిబ్రవరి 21 నుంచి ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నారు. దేశ భాషలందు తెలుగు లెస్స మన పూర్వీకులు చెప్పినట్లు అమ్మపాల రుచులు అక్షరాలుగా మారి అందమైన రూపం దిద్దుకుంటే ఆ రూపమే అమ్మ భాష, అదే మాతృభాష అని ప్రిన్సిపాల్ శారద కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏఐసీసీ సభ్యురాలుగా బొడ్డేపల్లి నియామకం

ఆమదాలవలస, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యురాలుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు, ఆమదాలవలస మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతిని నియమించినట్లు కాంగ్రెస్‌వర్గాలు తెలిపాయి. సోమవారం రాత్రి ఏఐసిసి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 45 మందిని ఏఐసీసీ అఖిలభారత కాంగ్రెస్‌కమిటీ కార్యవర్గంలోకి తీసుకోవడంతో బొడ్డేపల్లికి స్థానం దక్కినట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. బొడ్డేపల్లి కుటుంబానికి జిల్లాలో ప్రజల్లో మంచి ఆదరణ ఉండడంతో కాంగ్రెస్‌పార్టీ ఏఐసిసి కార్యవర్గంలోకి తీసుకోవడంతో ఆమెకు పార్టీలో సముచిత స్థానం దక్కింది. దీంతో ఆమెకు కాంగ్రెస్ శ్రేణులు అభినందనలు తెలిపారు.

22-2Pg10:Layout 1 2/22/23 11:52 PM Page 1






# టీమిండియా 'జెర్సీ'కి ఆడిడాస్ ఒప్పందం!

**ముంబయి:** టీమిండియా జెర్సీ మరోసారి మారుతున్నట్లు సమాచారం. ప్రఖ్యాత యూరోప్ బ్రాండ్ అడిడాస్ రూపొందిస్తున్న జెర్సీల్లో భారతఆటగాళ్లు తర్వలోనే కనిపిస్తారు. బిసిసిఐ అడిడాస్‌తో ఒప్పం దం కూడాచేసుకుందని వినవస్తోంది. 2016:2020 మధ్యకాలంలో నైకీ టీమిండియా కిట్‌స్పాన్సర్‌గా వ్యవహారించింది. నాలుగేళ్లకాలానికిగాను ఎంపిఎల్‌స్పోర్ట్స్ 370 కోట్లరూపాయల భారీ ఒప్పందంతో టీమిండియా జెర్సీ స్పాన్సర్‌గా వ్యవహారించింది. గతేడాది డిసెంబరులో తన హక్కులను మరోసంస్థకు బదలాయించేందుకు అనుమతించాలని ఎంపిఎల్ బిసిసిఐని కోరింది. మార్చివరకూ ఉన్న ఒప్పందం వల్ల కేవల్ కిరణ్‌క్లాతింగ్ లిమిటెడ్ సీన్‌లోకి వచ్చింది. శ్రీలంకతో సిరీస్‌నుంచి కెకెసిఎల్ తమ పాపులర్‌బ్రాండ్ క్లిర్‌జీన్స్‌లోగోను ప్రదర్శించింది. కెకెసిఎల్ ఒప్పందం పూర్తయిన తర్వాత ప్రముఖ బ్రాండ్ అడిడాస్‌తో చేతులుకలిపేందుకు బిసిసిఐ సిద్ధం అయింది. ఈ క్రమంలో జూన్ ఒకటి నుంచి ఒప్పందం అమలుకువచ్చేవిధంగా కసరత్తులు జరుగుతున్నాయి. ఈనేపథ్యంలో జూన్ ఏడు నుంచి జరగనున్న ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో రోహిత్‌సేన ఆడిడాస్‌జెర్సీల్లోకల కనిపించ నున్నట్లు తెలుస్తోంది .ఇప్పటికే ఐపిఎల్‌జట్టు ముంబయి ఇండియన్స్‌సహా ఇంగ్లండ్‌క్రికెట్‌టీమ్‌కు అడిడాస్ జెర్సీ స్పాన్సర్‌గా వ్యవహారించింది. టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ, స్పిన్నర్ కుల్దీప్‌యా దవ్, స్టార్ బ్యాటర్ రిషబ్‌పంత్‌లతో అడిడాస్‌కు గతంలో ఒప్పందం ఉన్న అంశం తెలిసిందే. నాటిం గ్‌హాంషైర్, సౌత్ ఈస్ట్ స్టార్స్, సర్రే జట్లకు జెర్సీ స్పాన్సర్‌గా ఉన్న అడిడాస్ ఇకపై టీమిండియాకు కూడా జెర్సీ స్పాన్సర్‌గా వ్యవహారించనున్నట్లు బిసిసిఐ వర్గాలే పేర్కొంటున్నాయి.

# పృథ్వీపై స్వప్న గిల్ రివర్స్‌కేసు!



**ముంబయి:** క్రికెటర్‌పృథ్వీషా కేసు మరో కొత్తమలుపు తిరిగింది. గత వారం ముంబయిలోపృథ్వీషా తన స్నేహితుడితోకలిసి ఫైవ్‌స్టార్ హోటల్‌కి వెళ్లి వస్తుంటే వారిపై ఎనిమిది మంది దాడిచేసి కారు అద్దం ధ్వంసంచేసిన సంగతి తెలిసిందే. దాంతో పోలీసులకు క్రికెటర్‌తోపాటు ఆతడి స్నేహితుడు ఫిర్యాదుచేస్తే ఇద్దరిని అరెస్టుచేసారు. వారిలో ఒకరైన ఇన్‌ఫ్యూలయెన్సర్ స్వప్నగిల్ బెయిల్‌పై వచ్చింది. ఆమె విడుదలైన వెంటనే రివర్స్‌లో పృథ్వీషాపై కేసు పెట్టింది. క్రికెటర్ తాగి తనను వేధించాడంటూ ఫిర్యాదులో స్వప్నన పేర్కొంది. పృథ్వీషా ఆతడి స్నేహితుడు ఆశిష్ యాదవ్ గత వారం ముంబయిలోని ఓ ఫైవ్‌స్టార్ హోటల్‌కి వెళ్లారు. అక్కడ పార్టీలో ఉండగా క్రికెటర్‌ని గుర్తించిన షోబిత్ ఠాఊకర్ అనే యువకుడు సెల్ఫీకోసం యత్నించాడు. అక్కడే ఠాకూర్, ఫ్రెండ్స్‌మధ్య వాగ్వాదం వచ్చింది. హోటల్ మేనేజర్‌కి పృథ్వీషా ఫిర్యాదుచేయడంతో హోటల్‌సిబ్బంది బలవంతంగా వెలుపలికి పంపించేసారు. అయితే స్వప్నన వెర్షన్ మాత్రం విభిన్నంగా ఉంది. పృథ్వీషా తాగేసి మత్తులో ఠాకూర్‌తో గొడవ పడుతుండటంతో తాను అడ్డుపడినట్లు పోలీసులకు ఫిర్యాదుచేసింది. పృథ్వీషా ఫిర్యాదుతో స్వప్నగిల్‌ను అరెస్టుచేసిన తర్వాత షోబిత్ ఠాకూర్‌ని కూడా అరెస్టుచేసారు. బెయిల్‌పై వచ్చిన స్వప్నన పృథ్వీషా తాగివచ్చి తనని వేధించాడంటూ ఫిర్యాదుచేసింది.

# గవాస్కర్‌ట్రోఫీలో అత్యధిక పరుగుల కోహ్లీ

**న్యూఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో భారతమాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ మరో రికార్డును అందుకున్నాడు. ఆస్ట్రేలియాతో గత ఆదివారం ముగిసిన రెండో టెస్టులో రెండు ఇన్నింగ్స్‌లో కలిపి 44, 20 పరుగులుచేసిన కోహ్లీ గవాస్కర్‌ట్రోఫీలో అత్యధిక పరుగులుచేసిన నాలుగో భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఈ ట్రోఫీలో ఇప్పటివరకూ 22 టెస్టులాడిన కోహ్లీ 46.26 సగటుతో 1758 పరుగులుచేసాడు. వీటిలో ఏడు సెంచరీలు, ఐదు అర్ధశతకాలున్నాయి. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో అత్యధిక పరుగులుచేసిన భారత బ్యాటర్ల జాబితాలో సచిన్ టెండూల్కర్ 3262 పరుగులతో టాప్‌లో ఉన్నాడు. సచిన్ 34 టెస్టుల్లో 56.24 సగటుతో ఆపరుగులుచేస్తే వీటిలో తొమ్మిదిసెంచరీలు, 16 అర్ధశతకాలున్నాయి. అలాగే వివిఎస్ లక్ష్మణ్ 29 టెస్టుల్లో 2434 పరుగులు చేసాడు. రాహుల్‌ద్రవిడ్ 32 టెస్టుల్లో 2143 పరుగులు, ఛతేశ్వర్‌పుజారా 22 టెస్టుల్లో 1931 పరుగులుచేసి టాప్ నాలుగుస్థానాల్లో ఉన్నారు. ఈ రికార్డులో ఆదివారం వరకూ 1738 పరుగులతో సెహ్వాగ్ ఐదోస్థానంలో ఉంటే కోహ్లీ 1758 పరుగులతోసెహ్వాగ్‌ని వెనక్కినెట్టి ఐదోస్థానానికివచ్చాడు. ఇప్పటివరకూ 106 టెస్టులు ఆడిన కోహ్లీ 8195 పరుగులుచేసాడు. టెస్టుల్లో అత్యధిక పరుగులుచేసినారో బ్యాటర్‌గా రికార్డుల్లోకి వచ్చాడు. అలాగే అంతర్జాతీయ క్రికెట్‌లో 25 వేలపరుగుల మార్క్‌ని కూడా అందుకున్నాడు. భారత్ ఆసీస్‌మధ్య మార్చి 1నుంచి మూడో టెస్టు మ్యాచ్‌జగరనుంది. ఈ మ్యా చ్‌కి ఇండోర్ ఆతిథ్యం ఇవ్వబోతుండగా 2019నుంచి విరాట్‌కోహ్లీ టెస్టుల్లో సెంచరీకోసం నిరీక్షిస్తున్న సంగతి తెలిసిందే. నాలుగు టెస్టుల ఈ సిరీస్‌లో ఇప్పటికే భారత్ 2:0తో ఆధిక్యంలోకొనసాగుతోంది.

# కోహ్లీని హగ్‌చేసుకుని లిప్‌కిస్..?

**న్యూఢిల్లీ:** రన్‌మెషిన్‌గాపేరున్న విరాట్‌కోహ్లీ అంటే ఫ్యాన్స్‌తోపాటు యువతుల్లో కూడా మంచి క్రేజ్ ఉంది. క్రికెట్‌పట్ల వీరాభిమానులంతా కోహ్లీ అంటే ఎగబడి చస్తారు. అలాగే ఢిల్లీలో ఒక మహిళ చూపించిన ప్రేమ ఇపుడు వైరల్ అవుతోంది. విరాట్‌మైనపు బొమ్మను వాటేసుకుని లిప్‌కిస్‌చేసింది. ఢిల్లీలోని మేడమ్ టుసాడ్స్ మ్యూజియంలో ఇటీవల ఈ సంఘటన జరిగింది. కోహ్లీ మైనపు విగ్రహాన్ని ఆయువతి ముద్దుపెట్టుకుంటుండగా ఆమధురక్షణాలను ఆమెస్నేమితురాలు సెల్‌ఫోన్‌లో బందించింది. 2018జూన్‌లో ఢిల్లీమేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో కోహ్లీమైనపు బొమ్మను ఏర్పాటుచేసారు. 200కిపైగా కొలతలు ఫోటోలసాయంతో నిర్వాహకులు ఈవిగ్రహం ఏర్పాటుచేసారు. జీవం ఉట్టిపడుతున్నట్లుగా ఉన్న ఈ మైనపు విగ్రహం ఈ మ్యూజియంలో అట్రాక్షన్‌గా నిలిచింది. దీనిపై నెటిజన్లు చిత్రంగా స్పందించారు. కోహ్లీ మైనపు



బొమ్మ ఇలాగే పాడయిపోతోంది అంటూ పోస్టులు పెట్టారు. ఇదిచూసేందుకేనా మేం బతికున్నది అంటూ మరికొందరు పోస్టులుపెట్టారు. విరాట్‌సతీమణి అనుష్క ఎలా రియాక్ట్ అవుతుందో అంటూ మరికొందరుప్రశ్నలు గుప్పించారు. కోహ్లీ పెదాలపై ముద్దుపెట్టేముందు ఆ యువతి తన చేతులను విగ్రహం మెడచుట్టూ వేసి ప్రేమగా హగ్ చేసుకుంది. కోహ్లీకి మంచి లుక్, ఫిజిక్‌వల్లకూడా భారీ ఫ్యాన్‌ఫాలోయింగ్ ఉంది.



# ఆసీస్ డేంజరస్ ద్వయో వచ్చేస్తున్నారు!

**న్యూఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో భారత్‌చేతిలో రెండు టెస్టుల్లో ఘోర పరాభవం పొందిన ఆసీస్ ఇపుడు ఇండోర్‌వేదికగా జరిగే మూడో టెస్టుకు సిద్ధం అవుతోంది. మూడో టెస్టుకు ముందవరకూ ఆసీస్‌కు గాయాల బెడద వెంటాడుతోంది. గాయం కారణంగా స్టార్ ఆటగాళ్లు డేవిడ్ వార్నర్, జోష్ హ్యాజిల్‌వుడ్‌లు దూరం కాగా కెప్టెన్ పాట్‌కమ్మిన్స్ వ్యక్తిగత కారణాలతో స్వదేశం వెళ్లిపోయాడు. ఈక్రమంలోమూడోటెస్టులో ఆసీస్ పలు మార్పులతో బరిలోకి దిగుతోంది. చివరి రెండు టెస్టులకు ఆసీస్‌సారథిగా స్టీవ్‌స్మిత్ కొనసాగుతాడు. గాయాలకారణంగా తొలిరెండు టెస్టుల్లో లేని స్టార్‌పేసర్ మిచెల్‌స్టార్క్ విద్వంసకర ఆల్‌రౌండర్ కామెరాన్‌గ్రీన్‌మూడో టెస్టుకు అందుబాటులోకి వస్తున్నారు. వీరిద్దరూ పూర్తి ఫిట్‌నెస్ సాధించినట్లు ఆసీస్ హెడ్‌కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్ తెలిపాడు. దక్షిణాఫ్రికాతో టెస్టుసిరీస్‌లో కేమరూన్ గ్రీన్‌చేతివేలికి గాయం అయింది. గాయం నుంచి పూర్తిగా కోలుకోకముందే గ్రీన్‌జట్టుతోకలిసి భారత్‌కు చేరుకున్నాడు. ఈ క్రమంలో ఆతడు బెంగళూరులో ఏర్పాటుచేసిన స్పెషల్‌ట్రైనింగ్ క్యాంప్‌లో బ్యాటింగ్‌మాత్రమే ప్రాక్టీస్‌చేసాడు. ఇపుడు గ్రీన్‌నెట్స్‌లో బౌలింగ్‌కూడా ప్రాక్టీస్‌చేస్తున్నాడు. ఆతడని పూర్తిస్థాయి ఆల్‌రౌండర్‌గా జట్టులోకి తీసుకునేందుకు ఆసీస్‌జట్టు మేనేజ్‌మెంట్ భావిస్తోంది. గత ఏడాది భారత్ గడ్డపై టి20 సిరీస్‌లో గ్రీన్ అద్భుతంగా రాణించాడు. ఆతడిని ఐపిఎల్ 2023 మినీ వేలంలో ఏకంగా 17 కోట్లు పెట్టి ముంబయి ఇండియన్స్ కొనుగోలుచేసింది. భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య మూడో టెస్టు ఇండోర్‌వేదికగా మార్చి 1నుంచి ప్రారంభం కానుంది.

# సిఎస్కేకి దీపక్‌చాహార్ రీ ఎంట్రీ!



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ సీజన్‌లో సిఎస్కే ఫ్యాన్స్‌కు మంచి న్యూస్ ఇచ్చింది జట్టు మేనేజ్‌మెంట్. ఆజట్టు స్టార్ పేసర్ దీపక్‌చాహర్ రీ ఎంట్రీ ఇస్తున్నాడు. గాయాల కారణంగా ఐపిఎల్ 2022 మొత్తానికి దూరం అయిన దీపక్‌చాహార్ గత ఏడాదిమొత్తం కేవలం 15 మ్యాచ్‌లే ఆడాడు. ఇందులో ఒక్క ఐపిఎల్ మ్యాచ్‌కూడా లేదు. ఐపిఎల్ 2022లో దీపక్‌చాహర్‌లేని లోటు స్పష్టంగా చెన్నై సూపర్‌కింగ్స్ టీమ్‌లో స్పష్టంగా కనపడింది. ఐపిఎల్‌లో పవర్‌ప్లే స్పెషలిస్టు బౌలర్‌గాపేరుపొందిన దీపక్‌చాహర్ ఇప్పటివరకూ 63మ ఆ్యచ్‌లాడి 59 వికెట్లు తీసాడు. ఆతని అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు 4/13కాగా పవర్‌ప్లేలో కచ్చితంగా వికెట్ తీస్తాడనే పేరు దీపక్‌చాహార్‌కి ఉంది. అలాగే డెత్ ఓవర్లలోనూ పొదుపుగా ఈ పేసర్ బౌలింగ్‌చేస్తాడు. కానీ దీపక్‌చాహార్ కెరీర్ గత ఏడాదిన్నర కాలంగా గాడితప్పింది. వరుసగాయాలు ఆతడి భారత్ జట్టుతోపాటు ఐపిఎల్‌కి దూరంగా ఉంచాయి. రెండుమూడునెలలుగా ఫిట్‌నెస్‌పై ఎక్కువ వర్క్‌వుట్‌చేసాడు. ఇపుడు పూర్తిస్థాయిలో ఫిట్‌నెస్ సాధించానని చెప్పాడు. ఐపిఎల్ 2023కోసం సిద్ధం అవుతున్నట్లు చాహార్ వెల్లడించాడు. సిఎస్కే టీమ్ ఐపిఎల్ 2023 మొదటి మ్యాచ్‌లోనే డిఫెండింగ్ ఛాంపియన్ గుజరాత్ టైటాన్స్‌తో మార్చి 31న తలపడుతోంది. ఈ మ్యాచ్‌కి అహ్మదాబాద్‌లోని మోతేరా స్టేడియం ఆతిథ్యం ఇస్తుంది. దీపక్‌చాహార్ రీ ఎంట్రీ ఇస్తున్నా చెన్నై పొడవాటి బౌలర్ కైల్‌జమీషన్ న్యూజిలాండ్ చెన్నై జట్టుకి గాయంతో దూరం అయ్యాడు.

# వేల కోట్ల అప్పులు అదానీ ముందస్తు చెల్లింపులు

**ముంబై, ఫిబ్రవరి 21:** ఎవరు ఏమనుకుంటున్నా తాను మాత్రం తన పని చేసుకుపోతున్నారు గౌతమ్ అదానీ. హిండెన్ బెర్గ్ నివేదిక తర్వాత ఇన్వెస్టర్లలో నెలకొన్న ఆందోళనలకు తగ్గించాలని నిర్ణయించిన ఆయన దానికి అనుగుణంగా కొన్ని నిర్ణయాలను కూడా ఇటీవల ప్రకటించారు. ఆ ప్రయత్నాలు కొంత మేర సఫలీకృతం అవుతున్నట్లు కనిపిస్తోంది. గౌతమ్ అదానీకి చెందిన అదానీపోర్ట్స్ అండ్ సెజ్ రూ.1,500 కోట్ల రుణాన్ని చెల్లించింది. మార్చిలో మరో రూ.100 కోట్లను చెల్లిస్తామని అదానీ గ్రూప్ హామీ ఇచ్చింది. కంపెనీ ఎస్‌బిఐ మ్యూచువల్ ఫండ్‌కు ఉన్న రూ.1,500 కోట్ల బకాయిని చెల్లించింది. ఈ పోర్ట్ ప్రీపేమెంట్ ప్రస్తుతం ఉన్న నగదు నిల్వలు, వ్యాపార కార్యకలాపాల నుంచి వచ్చిన నిధుల నుంచి చెల్లించినట్లు కంపెనీ ప్రతినిధి వెల్లడించారు. ఇది మార్కెట్ విశ్వాసాలను పెంచుతుందని తెలుస్తోంది. దేశంలో అతిపెద్ద పోర్ట్ ఆపరేటర్‌గా కొనసాగుతున్న అదానీ గ్రూప్ ఈ ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.5వేల కోట్ల రుణాన్ని తిరిగి చెల్లించాలని యోచిస్తోంది. డిసెంబరు 31 నాటికి ఎపిసెజ్ నగదు రూ.6,257 కోట్లు ఉండగా, కంపెనీ నికర రుణం మాత్రం రూ.39,277 కోట్లుగా ఉంది. అలాగే గ్రూప్ మొత్తాన్ని పరిశీలిస్తు డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో దాదాపు రూ.1.96 లక్షల కోట్ల నికర రుణాన్ని కలిగి ఉంది. మార్కెట్లో అదానీ గ్రూప్ కంపెనీల ఫ్రీ ఫాల్ వల్ల దాదాపు 75 శాతం వరకు క్షీణించాయి. దీంతో అంతర్జాతీయ సంస్థలైన క్రెడిట్ సూయిస్సే, సిటీ గ్రూప్, స్టాండర్డ్ చార్టర్డ్ అదానీ బాండ్లను కొలేటరల్‌గా అంగీకరించడం నిలిపివేయడంతో గ్రూప్ పెద్ద ఎదురుదెబ్బను ఎదుర్కొంది. రేటింగ్ ఏజెన్సీ మూడీస్ నాలుగు గ్రూప్ కంపెనీల ఔట్‌లుక్‌ను ఇటీవల తగ్గించింది. ఇటీవల అదానీ కంపెనీల విషయంలో ఇన్వెస్టర్లకు ఊరటనిచ్చే వార్త అందింది. అదే మంగళవారం నుంచి ఎసిసి సిమెంట్స్, అంబుజా సిమెంట్స్ సంస్థలు హిమాచల్ రాష్ట్రంలోని తమ ప్లాంట్లలో ఉత్పత్తిని తిరిగి ప్రారంభించాయి. రవాణా ఛార్జీల వ్యవహారంలో ట్రక్కర్ యూనియన్‌ల విభేదాల కారణంగా దాదాపు 67 రోజులుగా ఈ ఫ్యాక్టరీల్లో ఉత్పత్తిని అదానీ గ్రూప్ తాత్కాలికంగా నిలిపివేసింది. అయితే సమస్యను పరిష్కరించిన కంపెనీ మంగళవారం నుంచి కార్యకలాపాలను పునఃప్రారంభిం చింది. దీంతో ఈ రెండు కంపెనీల షేర్లు లాభాల్లో కొనసాగాయి.



# 5జి ఫోన్ ధరలు తగ్గించాలంటున్న ట్రాయ్




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** దేశంలో డిజిటలీకరణకు 5జి స్మార్ట్‌ఫోన్ల అధిక ధరలు అవరోధం కాకూడదనే ఉద్దేశంతో టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) కీలక నిర్ణయం తీసుకుంది. 5జి ఫోన్ల ధరలు తగ్గించేందుకు త్వరలో కొన్ని సూచనలు చేయనున్నట్లు తెలిపింది. ఈ మేరకు ట్రాయ్ చైర్మన్ పిడి వాఘేలా ఓ ప్రకటన చేశారు. అందుబాటు ధరల్లో 5జి స్మార్ట్ ఫోన్లు, డిజిటలీకరణలో అందరికీ భాగస్వామ్యం తదితర అంశాలపై ఓ కన్సల్టేషన్ పేపర్‌ను విడుదల చేస్తామని ఆయన వెల్లడించారు. '2జి, 3జి ధరలు ఇప్పటికే బాగా తగ్గాయి. 4జి ఫోన్ల ధరలూ అందుబాటులోకి వచ్చాయి. అయితే 5జి ఫోన్ల ధరలు మాత్రం అధికంగా ఉన్నాయి. ఈ ఫోన్ల లభ్యత కూడా తక్కువగా ఉండడం మనముందున్న మరో సమస్య. వీటి పరిష్కారం కోసం త్వరలో ఓ కన్సల్టేషన్ పేపర్‌ను విడుదల చేస్తాం అని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే దేశంలోని పలు ప్రాంతాల్లో 5జి సేవలు అందుబాటులోకి వచ్చాయి. 5జి స్మార్ట్‌ఫోన్ల విక్రయాలు కూడా చెప్పుకోదగ్గ స్థాయిలోనే జరుగుతున్నాయి. అయితే వీటి ధరలు అందరికీ అందుబాటులో లేకపోవడం ఓ ప్రధాన సమస్యగా ట్రాయ్ భావిస్తోంది. ప్రస్తుతం 5జి ఫోన్ల సగటు ధర 30వే రూపాయలు, 20 వేల రూపాయలలోపు ధరలకే ఇవి అందుబాటులో వస్తే దేశంలో డిజిటలీకరణ విస్తరించేందుకు, అక్షరాస్యత పెరిగేందుకు దోహద పడుతుందని నిపుణులు చెబుతున్నారు.

# సెన్సెక్స్, నిఫ్టీల్లో పవర్ స్టాక్స్ భారీ ర్యాలీ

**ముంబై, ఫిబ్రవరి 21:** కేంద్ర విద్యుత్ శాఖ చేసిన ఒక ప్రకటన చేసింది. విద్యుత్ చట్టంలోని అత్యవసర నిబంధనల ప్రకారం దిగుమతి చేసుకున్న అన్ని బొగ్గు ఆధారిత పవర్ ప్లాంట్‌లను రాబోయే నెలల్లో పూర్తి సామర్థ్యంతో నిర్వహించాలని ఆదేశించింది. అసలు ఈ ప్రకటన ఎలాంటిప్రభావం చూపుతుందో చుద్దాం. వేసవికాలంలో విద్యుత్ డిమాండ్ తారాస్థాయికి చేరుకుంటుందని మనందరికీ తెలిసిందే. దీనిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు విద్యుత్ సంస్థలు, ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకు సాగాల్సి ఉంటుంది. ఏప్రిల్ 2023లో దేశంలో విద్యుత్ డిమాండ్ గరిష్టంగా 229 గిగావాట్లకు చేరుకోవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. దీన్ని తీర్చేందుకు థర్మల్ స్టేషన్ల నుంచి సుమారు 193 జిడబ్ల్యు ఉత్పత్తి అవసరమవుతుందని మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీచేసింది. అంతర్జాతీయంగా బొగ్గు ధరలు పెరిగిన విషయం విదితమే. దీని కారణంగా ప్రస్తుత విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు దిగుమతి చేసుకున్న బొగ్గు అధిక ధరను అధిగమించడానికి తగిన కేటాయింపులను కలిగి లేనందున, ఆర్డర్‌లో విద్యుత్ మంత్రిత్వ శాఖ ఐసిబిలకు పాస్-త్రూ అంశాన్ని కూడా పేర్కొంది. పిపిఎ హోల్డర్‌లకు విద్యుత్ సరఫరా చేసే రేట్లను విద్యుత్ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన కమిటీ ద్వారా నిర్ణయిస్తుంది. ప్రస్తుత బొగ్గు ధర, షిప్పింగ్ ఖర్చులు, నిర్వహణ అండ్ నిర్వహణ ఖర్చులు, అలాగే సరసమైన మార్జిన్‌తో సహా దిగుమతి చేసుకున్న బొగ్గు ప్లాంట్లను విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగించాలని ఆర్డర్ పేర్కొంది. దేశంలోని ప్రైవేట్ పవర్ తయారీ సంస్థలైన టాటా పవర్, అదానీ పవర్ కంపెనీలతో సహా కనీసం 15 ఐపిబిలు రాబోయే నెలల్లో పూర్తి సామర్థ్యంతో పనిచేస్తాయని ఈ ఆర్డర్ నిర్ధారిస్తుంది. ఈ ప్రభుత్వ నిర్ణయం వెలువడడంతో టాటా పర్, ఎన్‌టిపిసి, జిందాల్ స్టీల్ అండ్ పవర్, అదానీ పవర్ కంపెనీల షేర్లు మార్కెట్లో 1-5 శాతం మధ్య పుంజుకున్నాయి. అధిక చమురు డిమాండ్ పెరగడం దేశంలోని రిఫైనరీ రిలయన్స్ ఇండస్ట్రీస్ భారీగా లాభపడనుందని నోమురా సంస్థ అంచనా వేసింది. ఇదే సమయంలో ఒఎన్‌జిసి, ఆయిల్ ఇండియా, హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్, ఐఒసిఎల్ వంటి కంపెనీల షేర్లు ప్రభావితం కానున్నాయి.



# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం స్వల్ప నష్టాల్లో ముగిసాయి. ద్రవ్యోల్బణం ఇంకా గరిష్ట స్థాయిలోనే కొనసాగు తున్న నేపథ్యంలో వడ్డీరేట్లపెంపు ఇంకా ఉండొచ్చనే సంకేతాలు సూచీ ల సెంటిమెంటును దెబ్బతీశాయి. ఉదయం సెన్సెక్స్ 60,770.43 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 18.82 పాయింట్లు క్షీణించి 60,672.72 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 17,905.80 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 17.90 పాయింట్లు నష్టపోయి 17,826.70 పాయింట్ల వద్ద నిలిచింది. ఎన్‌టి పిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు, ఐసిఐసిఐబ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టాటా మోటార్స్, సన్‌ఫార్మా, విప్రో, అల్ట్రా టెక్ సిమెంట్స్, టిసిఎస్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. గుజరాత్‌లోని సమాఖ్యాలి నుంచి సంతాల్‌పూర్ వరకు జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించిన ప్రాజెక్టుకు వేసిన బిడ్లలో ఐఆర్‌ఐ ఇన్‌ఫ్రా బిడ్ ప్రాధాన్య క్రమంలో ముందు వరుసలో ఉంది. ఈ ప్రాజెక్టు విలువ రూ.2,132 కోట్లు. దీంతో ఈ షేరు మంగళవారం 4.52శాతం పెరిగి రూ.296.95 పాయింట్ల వద్ద నిలిచింది.




# వాణిజ్యం

# కళతగ్గిన బులియన్ మార్కెట్

**ముంబై, ఫిబ్రవరి 21:** బంగారం వెండి ధరలు క్రమంగా పడిపోతున్న పరిస్థితి కనిపిస్తుంది. గత ఎనిమిది రోజులుగా తగ్గుతున్న బంగారం ధరలు కొనుగోలుదారులకు ఊరటనిస్తున్నాయి. జాతీయంగా, అంతర్జాతీయంగా బంగారం ధరలు తగ్గుముఖం పట్టడంతో, దేశీయంగానూ బంగారం ధరల తగ్గుదల కనిపిస్తుంది. అంతర్జాతీయంగా స్పాట్ గోల్డ్ రేట్ ఔన్స్‌కు ప్రస్తుతం 1843.60 డాలర్ల వద్ద కొనసాగుతుండగా, స్పాట్ సిల్వర్ రేటు 21.81 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇక అంతర్జాతీయంగా గోల్డ్ ధరలు తగ్గుదల ప్రభావం దేశీయంగానూ కనిపిస్తుంది. ఇక దేశంలో సోమవారంతో పోలిస్తే మంగళవారం రూ.100 మేర తగ్గింది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మంగళవారం 52వేలుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,730గా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.52,150గాఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.56,880గా ఉంది. ముంబైలో 22 క్యారెట్లు 10 గ్రాములకు రూ.52వేలుగా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.56,730 గా ఉంది. విశాఖపట్నంలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.52వేలుగా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాములు రూ.56,730గా ఉంది. ఒక దేశంలోనే అత్యధికంగా బంగారం ధరలు ఉండే తమిళనాడు రాష్ట్రంలో బంగారం ధరల విషయానికి వస్తే, చెన్నై, మధురై, కోయంబత్తూర్‌లలో బంగారం ధర 22 క్యారెట్లు 10 గ్రాములు రూ.52,700లుగా ఉండగా, 24 క్యారెట్లు 57,500లుగా ఉంది.



# ఓలా, ఉబేర్‌కు ఢిల్లీ ప్రభుత్వం ఝలక్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** ప్రముఖ క్యాబ్ అగ్రిగేటర్లు ఓలా, ఉబేర్, ర్యాపిడోకు ఢిల్లీ ప్రభుత్వం షాకిచ్చింది. బైక్ టాక్సీ సేవలను నిలిపివేయాలని ఆదేశించింది. ఆదేశాలను ఉల్లంఘిస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించింది. నాన్-ట్రాన్స్‌పోర్ట్ కేటగిరీకి చెందిన వాహనాలను టాక్సీల కోసం వినియోగిస్తుండడంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఇది మోటారువాహనాల చట్టం, 1988 ను ఉల్లంఘించడమే అవుతుందని ఢిల్లీ రవాణా శాఖ తన ఆదేశాల్లో పేర్కొంది. తక్షణమే ఈ ఆదేశాలు అమల్లోకి వస్తాయని తెలిపింది. ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా ఎవరైనా బైక్ టాక్సీలు నడిపితే రూ.5వేలు జరిమానా విధిస్తామని ఢిల్లీ ప్రభుత్వం హెచ్చరించింది. పునరావృతం అయితే రూ.10వేల జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందని హెచ్చరించింది. డ్రైవింగ్ లైసెన్సు కూడా మూడేళ్ల పాటు సస్పెండ్ చేస్తామని తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఢిల్లీ ట్రాఫిక్ సిబ్బంది ఇప్పటికే తనిఖీలు ప్రారంభించినట్లు తెలిసింది. బైక్ టాక్సీల్లో ఎమర్జెన్సీ బటన్‌కు సంబంధించి ఎలాంటి ఏర్పాటూ ఉండదు. దీనివల్ల మహిళా ప్రయాణికుల భద్రత పట్ల ఆందోళనలు వ్యక్తమవుతున్న వేళ ఢిల్లీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం కేవలం ఫోర్ వీలర్లు, ఆటో రిక్షాలు, ఈ-రిక్షాలు మాత్రమే టాక్సీ సర్వీసుల కింద నడపడానికి అనుమతి ఉందని, బైకులకు అనుమతి లేదని రవాణా శాఖ అధికారులు పేర్కొంటున్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.